తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-1-2018 సోమవారం సంపుటి :23 సంచిక : 345 పేజీలు :16 వెల : 5.00

సంక్రాంతి శుభాకాంక్షలు

సంక్రాంతి పర్వదిన సందర్భంగా
మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు,
శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



సెలవు

పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. 16వ తేదీ మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.

పట్నం వెలవెల.. పల్లెలు కళకళ



రాజధానిలో రోడ్లన్నీ నిర్మానుష్యం..!

పండుగ సంబరాల్లో తేలిన జనం

ప్రయాణ ప్రాంగణాల్లో తగ్గిన రద్దీ

శుక్ర, శని వారాల్లోనే ఉద్యోగస్తులు, ప్రజలు పల్లెబాటపట్టారు. విద్యార్థులు వారం రోజుల ముందే గ్రామాల బాటపట్టారు. మిగతావారు ఆదివారం పయనమయ్యారు. సంక్రాంతి పండగకు ఇప్పటి వరకూ సుమారు 30 లక్షల మంది ప్రజలు తమ తమ సొంత ఊర్లకు వెళ్లినట్లు సమాచారం. చిన్నా.. పెద్దా.. ముసలి.. ముతక అందరూ తమ స్వగ్రామలకు తరలి వెళ్లారు.

ఆదివారం కర్ఫ్యూను తలపిస్తున్న హైదరాబాద్‌లోని రహదారులు

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాంతి పండగకు నగర ప్రజలు సొంతూళ్లకు పయనమవ్వటంతో రోడ్లన్నీ బోసిపోయాయి. ఎప్పుడూ ట్రాఫిక్ రద్దీతో నిండుగా ఉండే రహదారులు ఆదివారం వాహనాలు, జనంలేక నిర్మానుష్యంగా కనబడ్డాయి. వీకెండ్ రావడంతో ఉద్యోగులందరికి కలిసొచ్చింది. దీంతో శుక్ర, శని వారాల్లోనే ఉద్యోగస్తులు, ప్రజలు పల్లెబాటపట్టారు. విద్యార్థులు వారం రోజుల ముందే గ్రామాల బాటపట్టారు. కొంత మంది పోనివారు సైతం ఆదివారం పయనమయ్యారు. సంక్రాంతి పండగకు ఇప్పటి వరకూ సుమారు 30లక్షల మంది ప్రజలు తమ తమ సొంత ఊర్లకు వెళ్లినట్లు సమాచారం. సంక్రాంతి పండగకు చిన్నా.. పెద్దా.. ముసలి.. ముతక అందరూ తమ స్వగ్రామలకు తరలి వెళ్లారు. రెండు రోజులుగా వాహనాలతో నగర దారులన్నీ కిటకిటలాడాయి. శుక్ర, శనివారాల్లో ప్రయాణికులతో కిటకిటలాడిన ప్రయాణ ప్రాంగణాలు ఆదివారం సాయంత్రానికి రద్దీ తగ్గుముఖం పట్టింది. ఆదివారం తెల్లవారుజామున ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లలో, కాచిగూడ, సికింద్రాబాద్, నాంపల్లి రైల్వేస్టేషన్లలో రద్దీ ఎక్కువగా కనబడినప్పటికీనీ సాయంత్రానికి పూర్తిగా తగ్గింది. తెలుగు

≫2

బిళ్ల మింగితే పైలోకమే!



తెలంగాణలో కల్తీ మందుల బాగోతం

ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యేలకు నాసిరకం టాబ్లెట్లు

నాణ్యత ప్రమాణాలను పట్టించుకోని టిఎస్ఎంఎస్ఐడిసి

ఔషధ నియంత్రణ విభాగం అధికారుల తనిఖీలు శూన్యం

హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త: తెలంగాణలో కల్తీ మందుల బాగోతం బయటపడింది. ప్రభుత్వ డిస్పెన్సరీలో ఏకంగా ఎమ్మెల్యేలకే నాసిరకం టాబ్లెట్లు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఓవైపు సీఎం కేసీఆర్ తెలంగాణను నకిలీ రహిత రాష్ట్రంగా మారుస్తామనీ, కల్తీలపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరికలు జారీ చేస్తుంటే మరోవైపు శాసనసభ్యులకు ఔషధాలు ఇచ్చే డిస్పెన్సరీలోనే కల్తీ మందులు బయటపడ్డాయి. ఇటీవల ఓ ఎమ్మెల్యే ఒళ్లు నొప్పులతో బాధపడుతూ నివాస ప్రాంగణం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా అక్కడ సిబ్బంది అల్ట్రాసెట్ టాబ్లెట్ ఇచ్చారు. కొన్ని టాబ్లెట్లు మింగిన తరువాత ఎమ్మెల్యేకు అనుమానం వచ్చింది. తాను ఎప్పుడూ వాడే టాబ్లెట్ల మాదిరి లేక పోవడంతో అనుమానం వచ్చి డ్రగ్ కంట్రోల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదుతో టాబ్లెట్లను పరిశీలించిన డ్రగ్ కంట్రోల్ అదికారులు అవి నాసిరకం మందులని తేల్చారు. మరుసటి రోజు మరో వ్యక్తికి సైతం ఇదే తరహా అనుభవం ఎదురైంది. పాతబస్తీలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రికి జీర్ణ సంబంధ సమస్యతో వచ్చిన ఓ రోగికి ఆసుపత్రి సిబ్బంది ఆంటాసిడ్ ఇచ్చారు. అప్పటికే ఆ మాత్ర వేసుకున్న రోగికి అనుమానం వచ్చింది.మరో వైద్యుడి దగ్గరికి ఆ టాబ్లెట్‌ను తీసుకు వెళ్లి చూపించగా,అది నకిలీదని తేలింది. దీంతో ఏం చేయాలో తెలియని ఆ రోగి కొత్త మందులు కొనుక్కున్నారు. కాగా, శాసనసభ్యులకు ఔషధాలు ఇచ్చే డిస్పెన్సరీలోనే నకిలీ మందులు సరఫరా చేసే కాంట్రాక్టుపై ఏళ్లకేళ్లుగా గుత్తాధిపత్యం సంపాదించిన కొందరు అక్రమార్కులు యధేచ్ఛగా నకిలీ మందులు సరఫరా చేస్తున్నట్లు సమాచారం.కాసులే పరమావధిగా మందుల కంపెనీలు ప్రజలకు నకిలీ మందులు అంటగడుతున్నాయి. బహిరంగ మార్కెట్‌తో పాటు ప్రభుత్వం ఉచితంగా మందులు సరఫరా చేసే డిస్పెన్సరీలలో సైతం ఇదే తంతు కొనసాగుతోంది. అయినప్పటికీ వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాదికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కడా డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీలు లేకపోవడంతో ఔషధాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా తయారైంది. ఎమ్మెల్యేలే నకిలీల బారిన పడితే ఇక సామాన్యుని సంగతి ఏంటనే ప్రశ్నలు

≫2



2లో

ఆదివారం న్యూఢిల్లీలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు విమానాశ్రయం వద్ద ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రధాని మోడీ

ఇజ్రాయెల్‌తో భారత్ భారీ ఒప్పందాలు

రక్షణ,వాణిజ్య,పారిశ్రామిక రంగాలలో పలు ఒప్పందాలు

130 మంది వ్యాపారవేత్తల భారీ బృందం పర్యటన

రాష్ట్రంలో భారీగా నగదు కొరత

బ్యాంకులు, ఏటిఎంలలో నిల్వలు నిల్

డిపాజిట్లు వెనక్కి తీసుకుంటున్న వైనం

తక్షణమే రూ.5 వేల కోట్లు ఇవ్వండి: ఆర్‌బిఐకి ఆర్థిక శాఖ అధికారుల వినతి



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి14: గత కొన్ని రోజులుగా ఏటిఎంలలో డబ్బులు రాలడం లేదు. ప్రజలు ఏటిఎంల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. సంబంధిత బ్యాంకులు ఏటిఏంలలో డబ్బు పెట్టకుండా దాదాపుగా ఉపసంహరించుకున్నాయి. దాదాపు 3వేల ఏటిఎంలు అలంకార ప్రాయంగా మారాయి. మిగతావి సాధారణంగా పనిచేస్తున్నాయి.బ్యాంకులు తమ సంబంధిత ఏటిఎంలలో గతంలో కంటే తక్కువ నగదు ఉంచుతున్నా మొన్నటి వరకు పెద్దగా సమస్యలేదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. బ్యాంకులలో నగదు నిల్వ ఉండటం లేదు. దీంతో ఏటిఎంలలోకి నగదు రావడం లేదు.అటు బ్యాంకుల్లోనూ,

≫2

బిసి సబ్‌ప్లాన్ లేనట్లే!

బిసిల కోసం బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు

ఇక ఎంబిసి జాబితాలో 96 కులాలు

పంచాయతీరాజ్ చట్ట సవరణపై పరిశీలన

ఈ నెలాఖరులో ప్రత్యేకంగా అసెంబ్లీ భేటీ

వై.నాగేశ్వరరావు / హైదరాబాద్

ఈసారి బడ్జెట్ రూపకల్పన సమయంలోనే బీసీలకు న్యాయం చేసే విధానంపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీవ్ర కసరత్తు చేస్తున్నారు. భారీ బడ్జెట్ కేటయించే అంశంపైనే దృష్టి సారించారు. క్రితం సారి బడ్జెట్ ఈయర్ నుంచే కేంద్రం ప్లాన్,నాన్ ప్లాన్ విధానాన్ని ఎత్తివేసిన క్రమంలో బీసీ సబ్‌ప్లాన్ అంటూ ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం కుదరని అధికార వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రజనాభాలో 70 శాతంకు పైగా బీసీలే ఉన్నారని సమగ్ర ఇంటి సర్వేలో తేలిన నేపథ్యంలో బడ్జెట్‌లో అనేక కేటాయింపులు బీసీల కేంద్రీకృతంగానే ఉంటాయని తెలుస్తోంది. బీసీలకు సబ్ ప్లాన్ అవసరమే ఉండదని పేర్కొంటున్నారు. బీసీల్లో మొత్తం 112 కులాలు ఉండగా, అనాథలతో కలిపి 113 కులాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. ఇందులో నుంచి మొత్తం 96 కులాలను ఎంబిసి కార్పొరేషన్ జాబితాలో చేర్చే అవకాశం ఉంది. ఎంబీసీల జాబితాలో చేర్చే కులాలపై, ఇతర బీసీ కులాల సంక్షేమం తదితర అంశాలపై ప్రగతి భవన్‌లో త్వరలోనే సిఎం కెసిఆర్ సమీక్షా సమావేశం జరిపే అవకాశం ఉంది.నాయిబ్రాహ్మణ,రజక,విశ్వబ్రాహ్మణ కులాలకు కులవృత్తులకు అనుగుణంగా బడ్జెట్‌లో ప్రత్యేక కార్యక్రమాలను ప్రతిపాదించవచ్చని తెలుస్తోంది.

ఈసారి రాష్ట్ర బడ్జెట్‌లో ఎంబీసీలకు రూ.1000 కోట్లు, ఇతర బీసీ కులాలకు రూ.4వేలకోట్లు, బడ్జెట్‌లో మొత్తం రూ.5వేల కోట్లతో పాటు కొత్తగా మరికొన్ని అదనపు కేటాయింపులు చేసే అవకాశం ఉంది. సంచార జాతులకు ప్రత్యేక రాయితీలు ప్రకటించే అవకాశం ఉందని, ఎంబీసీలకు రూ.లక్షలోపు బ్యాంకు రుణాలు, 80శాతం సబ్సిడీ ప్రకటించే అవకాశం, బెనిఫిషి యరీ కాంట్రిబ్యూషన్ స్కీమ్ తదితరమైనవి ఉంటాయని అంటున్నారు. ఎమ్మెల్సీ గంగాధర్ నేతృత్వంలో బీసీల సంక్షేమంపై నివేదికను అసెంబ్లీ కమిటీ సిద్ధం చేసింది. బీసీ ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో సిఎం కెసిఆర్ నేతృత్వంలో జరిగిన బీసీ ప్రజాప్రతినిధుల సమావేశం తాలూకు తుది నివేదికను కూడా మంత్రులు, ప్రజాప్రతినిధుల కమిటీ సిద్ధం చేసింది. అసెంబ్లీ కమిటీ, మంత్రులు, ప్రజాప్రతినిధుల కమిటీల నివేదికలన్నీ సిఎం కెసిఆర్ వద్దకు చేరిపోయాయి కూడా. సంక్రాంతి పండుగ తర్వాత బీసీల సంక్షేమంపై నివేదికలను పరిశీలించే అవకాశం ఉంది. ఇదే సమయంలో పంచాయతీరాజ్ చట్టంలో తేవాల్సిన మార్పులకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘ నివేదికను సిఎం కెసిఆర్‌కు అందజేసింది. బీసీలకు మేలు చేసే అంశాలపై, పంచాయతీరాజ్ చట్టంలో మార్పులపై త్వరలో ప్రత్యేకంగా ఈనెల లోనే ఒకటి,రెండు రోజులు అసెంబ్లీ సమావేశం జరిపే నిర్ణయం కూడా సిఎం కెసిఆర్ తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు శీతాకాల అసెంబ్లీ సమావేశాలు ప్రోరోగ్ కాలేదు.

పండుగ తీపి పేదలకు దూరం

రేషన్ చక్కెర నిలుపుదలతో సామాన్యుల అవస్థలు

హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త : పండుగ తీపి పేదలకు దూరం అయ్యింది. బహిరంగ మార్కెట్‌లో చుక్కలనంటే ధరలతో సతమతమయ్యేపేదలు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడ సరుకులతో పండుగ చేసుకోవడం ఆనాదిగా వస్తోంది. గతంలో పండుగల సందర్భంగా అదనపు కోటా విడుదల చేసేవారు. నేడు అదనపు కోటా పద్ధతిని పూర్తిగా నిలుపుదల చేవారు. రేషన్‌షాపుల ద్వారా అందించే సబ్సిడీ సరుకులు కూడా ఒక్కొక్కటిగా కోత విధిస్తూ వచ్చారు. కిరోసిన్‌ను నామమాత్రంగా కార్డుకు లీటరుకు పరిమితం చేశారు. ఇక కార్డుపై ఇచ్చే అరకిలో చక్కెరను కేంద్రం నిలుపుదలచేసింది. దీంతో తెలుగురాష్ట్రాల్లో చక్కెరపంపిణి నిలిచిపోయింది. కాగా ఎపి ప్రభుత్వం జనవరి నెల నుండి ధర పెంచి ఆరకిలో చక్కెర పంపిణీ చేస్తోంది. తెలంణలో మాత్రం అంత్యోదయ అన్నపూర్ణ కార్డులు మినహా ఆహార భద్రతా కార్డులపై చక్కెర పంపిణీనీ పూర్తిగా నిలుపుదల చేశారు. సంక్రాంతి సందర్భంగా తీపి వంటకాలు చేసుకునే పేదలు చక్కెర నిలిచిపోవడంతో అవస్థలు పడుతున్నారు. తీపి పేదల పాలిట చేదుగా మారింది.పండుగ సందర్భంగా నైనా ప్రభుత్వం అదనపు కోటా విడుదల చేయాల్సి ఉండేదని అభిప్రాయం వ్యక్తంఅవుతోంది.మధ్యతరగతి, ఉన్నత వర్గాలకు సమస్య లేకున్నా సామాన్య ప్రజలు కూలీలకు మాత్రం పండగ ఆనందం లేకుండా పోయింది. గతంలో రేషన్‌షాపుల నుండి నెలకు సరిపడే పలురకాల సరుకులను పేదలుపొందేవారు. అయితేక్రమేణా సరుకుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం బియ్యం మాత్రమేరాయితీ ధరలపై ఇస్తున్నారు. కిరోసిన్ కేవలం లీటరుకు పరిమితం చేశారు. చక్కెరను నిలుపుదల చేశారు. అంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరకిలో చక్కెర ఇస్తున్నా తెలంగాణలో మాత్రం అదికూడా ఇవ్వడం లేదు. తెలంగాణలో బతుకమ్మ తర్వాత అత్యంత వైభవంగా జరుపుకునే సంక్రాంతి పండుగకు రాయితీ చక్కెర లేకపోవడంతో ఇంట్లో తీపి వంటలు లేకుండా పోయాయి.

పట్నం వెలవెల.. పల్లెలు కళకళ

ప్రజలు ఎక్కువ ఇష్టంగా జరుపుకునే పండగ..సంక్రాంతి. ఎంతో మంది సుదూర ప్రాంతాల నుండి నగరానికి వచ్చి బతుకుదెరువు కోసం నివసిస్తున్నారు. సంక్రాంతి సెలవులవులు పాఠశాలలు, కాలేజీలకు ఈ నెల 12 నుంచి 16 వరకు విద్యాలయాలకు సెలవులు కావడంతో ప్రజలు పల్లెబాటపట్టారు. గత రెండు రోజులుగా పండగ రద్దీతో జన సంద్రమయిన ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లు ప్రయాణికులు లేక నిర్మానుష్యంగా మారాయి. కానీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మాత్రం నిన్న అర్ధరాత్రి వరకు రద్దీ కొనసాగింది. హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవేపై టోల్‌గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వేలాది వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్, పతంగి టోల్‌ప్లాజాల వద్ద వాహనా లను నియంత్రించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రెండు మూడు గంటలు వాహనదారులు ట్రాఫిక్ దిగ్బంధంలోనే చిక్కుకున్నారు. ఎప్పుడూ రణగొణ ధ్వనులతో రద్దీగా ఉండే రోడ్లు జనం లేక వెలవెలబోయాయి. సంక్రాంతి హాలిడే సోమవారం కావడం ఉద్యోగస్తులకు ఆదివారం కలిసి రావడంతో చాలా మంది శుక్రవారమే ఊళ్లకు పయనమయ్యారు. షాపింగ్‌మాల్స్, వస్త్రభరణాల దుకాణాలు బోసిపో యాయి. రద్దీకి సరిపడా బస్సులను ఆర్టీసీ నడపకపోవడంతో బస్టాండ్లలో ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. నగరంనుంచిదాదాపు 30 లక్షలమంది తమతమ సొంతూళ్లకు వెళుతున్నట్లు తెలుస్తోంది.

నాంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లలో ప్రయాణికులు సీట్ల కోసం కుస్తీపట్లు.. సర్కస్‌ఫీట్లను తలపించేలాప్రయాణికులు పోటీపడ్డారు. సంక్రాంతి పండగకు ఊళ్లకు వెళ్లాలనే వాళ్లకు చుక్కలు కనిపిస్తున్నాయి. నగరం నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్సుల్లో, రైళ్లలో సీట్లు దొరకకా నానా ఇబ్బందులు పడుతున్నారు. సరిపోను బస్సులు ఉన్నా అధిక



ఆదివారం హైదరాబాద్‌లో వెలవెల బోతున్న రోడ్లు

చార్జీలు వసూలు చేస్తుండటంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. స్పెషల్ బస్సుల పేరుతో దాదాపు డబుల్ చార్జీలు వసూలు చేస్తోందని ప్రయాణికులు ఆర్టీసీపై ఆరోపిస్తున్నారు. ఇక ప్రైవేటు ఆపరేటర్లు అదే అదనుగా రెచ్చిపోతున్నారు. ఈ పండగ సీజన్‌లో దాదాపు 30 లక్షల మంది ప్రయాణికులు సిటీ నుంచి సొంత ఊళ్లకు వెళ్తున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. సంక్రాంతి పండగ ప్రయాణికులకే కాదు...ఈ సారి ఆర్టీసీకి కూడా సంక్రాంతి పండగే కానుంది. సంక్రాంతి పండగ ఆర్టీసీకి ఆదాయం బాగా కలిసొచ్చే పండగ. సొంతూరులోనే పండగ జరుపుకోవాలని చాలా మంది అనుకుంటారు. అందులో భాగంగానే ఉద్యోగ, విద్యా, వ్యాపార ఇతర కారణాలతో వేరే ప్రాంతాల్లో స్థిర పడిన వారందరూ...సంక్రాంతి పండగకు మాత్రం ఎక్కడున్నా సరే...సొంతూళ్లకు చేరుకుంటారు. దీనిని క్యాష్ చేసుకోవడానికే ఆర్టీసీ ప్రయాణికుల కోసం ప్రత్యేక బస్సులను వేసింది. దీని ద్వారా ఆర్టీసీ భారీగా ఆదాయాన్ని దండుకోవాలని ప్రణాళికలు వేస్తోంది. ఆదాయాన్ని ప్రైవేట్ ట్రావెల్స్ ఖాతాలో పోనీయకుండా తన ఖాతాలో వేసుకోవడానికి ఆర్టీసీ ప్రైవేట్‌కు ధీటుగా అదనపు బస్సులను నడిపిస్తోంది. హైదరాబాద్ నుంచి విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి, శ్రీకాకుళం, రాజమండ్రి, విజయనగరంతో పాటు తెలంగాణలోని పది జిల్లాల(పాతవి)లకు అదనపు బస్సులను నడుపుతోంది. వివిధ ప్రాంతాలకు 3,262 ప్రత్యేక బస్సులను నగరం నుంచి నడుపుతోంది. ఈ నెల 10 నుంచి 13వ తేదీల్లో ఆంధ్రాకు 1,352, తెలంగాణకు 1,910 బస్సులు నడుస్తున్నాయి. ఇందులో భాగంగానే టీఎస్ఆర్టీసీ టికెట్ ధరలపై 50 శాతం మేర అదనపు చార్జీలను కూడా వసూలు చేస్తుంది. గతేడాది సం క్రాంతి పండగకు 3,100పైగా బస్సులను నడిపిన ఆర్టీసీ ఈ సంక్రాంతికి 3,262 బస్సులను నడుపుతోంది.

ఇజ్రాయెల్‌తో భారత్ భారీ ఒప్పందాలు

రక్షణ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో పలు ఒప్పందాలు

130 మంది వ్యాపారవేత్తల భారీ బృందం పర్యటన

వందకు పైగా కంపెనీల ప్రతినిధులు

న్యూఢిల్లీ,జనవరి14,ప్రభాతవార్త: ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు ఆరురోజులు భారత పర్యటనకు ఆదివారం ఉదయం నూ ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ప్రధాని మోదీ ఆయనను సాదరంగా ఆహ్వానించారు. నెతన్యాహును మంచి మిత్రుడుగా పేర్కొంటూ సాదరంగా ఆలింగనం చేసుకొని ఆహ్వానం పలికారు. ఇరుదేశ నేతలూ సోమవారం విస్తృతంగా ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రక్షణ, వ్యవసాయం, టెక్నాలజీ, చమురు,గ్యాస్, సంప్రదాయేతర విద్యుత్ వంటి రంగాలతో పాటు పరస్పర సహ కారం అందిపుచ్చుకొనే మరిన్ని రంగాల అన్వేషణకై చర్చలు జరపనున్నట్లు అధికారులు తెలిపారు. ఆయుర్వేద వైద్యాన్ని ఇజ్రాయిల్‌లో ప్రవేశపెట్టేందుకు అక్కడ మరింత పరిశోధనలు జరిగేందుకు భారత- ఇజ్రాయిల్ ఆరోగ్యమంత్రులు పలు ఒప్పందాలపై సంతకాలు చేయనున్నట్లు తెలుస్తోంది.బెంజిమిన్ నెతన్యాహుతో బాటు 102కు పైగా ఇజ్రాయిల్ సంస్థల ప్రతినిధులతో బాటు 130మంది వ్యాపారవేత్తల బృందం పర్యటిస్తోంది. వర్తక,వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో భారతీయ సంస్థలతో పలు ఒప్పందాలు ఖరారయ్యే అవకాశముందని ఇరు దేశాల అధికారులు తెలిపారు.



ఆదివారం న్యూఢిల్లీలోని తీన్‌మూర్తి చౌక్ వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ప్రధాని మోడీ



రన్‌వే నుంచి సముద్రంలోకి!

టర్కీ రాజధాని అంకారాలో ఆదివారం ఓ విచిత్ర ఘటన సంభవించింది. రన్‌వేపై మంచు ఎక్కువగా ఉండడంతో విమానం అదుపుతప్పి పక్కనే ఉన్న సముద్రంలోకి దూసుకుపోయింది. విమానంలోని **162** మంది ప్రయాణికులు సురక్షితమే. కొండ అంచున మట్టిలో విమానం ఇరుక్కుపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

వారం - వర్జ్యం

15-1-2018 సోమవారం

హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం
పుష్యమాసం కృష్ణపక్షం
చతుర్దశి తె. 5.11
మూల సా. 4.19
రా. ఉ. 7.30-9.00
యమ. ఉ. 10.30-12.00
వ.మ. 2.31-4.19
పున: వ. తె.3.09-4.57

16-1-2018 మంగళవారం

అమావాస్య పూర్తి
పూర్వాషాఢ రా. 7.23
రా. మ. 3.00-4.30
యమ. ఉ. 9.00-10.30
వ. తె. 4.21-6.09

బిళ్ల మింగితే పైలోకమే!

ఉత్పన్నమవుతున్నాయి. నాసిరకం మందులపై ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. రాష్ట్రంలో పీహెచ్‌సి, కమ్యూనిటీ, సబ్ సెంటర్లు, ఏరియా, జిల్లా, బోధనాసుపత్రులు అన్నీ కలిపి 5660 ఉన్నాయి. అన్ని ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య ఏటా సగటున దాదాపు 4.5 కోట్ల దాకా ఉంటుంది. 2016-17లో 4.6 కోట్ల మంది ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చారు. ఆ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ప్రభుత్వం ఉచితంగా ఔషధాలను సరఫరా చేస్తోంది. ఇందుకు రూ. 200 కోట్లను కేటాయిస్తోంది.టీఎస్ఎంఎస్ఐడీసీ మందులను కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసపత్రులకు సరఫరా చేసే బాధ్యతను చూస్తోంది. ఔషధాల కొనుగోలు, ఆసుపత్రులకు పంపడం తప్పిస్తే టీఎస్ఎంఎస్ఐడీసీ ఆ అంశంపై సరిగా దృష్టి సారించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యత పరిశీలన విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన ఔషధ నియంత్రణ మండలి (డీసీఏ) అధికారులు చాలా రోజులుగా తనిఖీలను నిర్వహించడం మరచిపోయారు. దీంతో రోగులకు నాసిరకం మందులే దిక్కవుతున్నాయి. నకిలీ ఔషధాల తయారీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. నకిలీ, నాసిరకం మందుల సరఫరా సైతం రాష్ట్రంలోనే ఎక్కువగా జరుగుతోంది.నాసిరకం, నకిలీ మందుల తయారీ దారులపై, పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖను ఆదేశించింది. నేషనల్ డ్రగ్ సర్వే పేరుతో దేశవ్యాప్తంగా 8286 ఔషధాల నమూనాలు సేకరించింది. వాటిలో 62 కంపెనీల 946 రకాల మందులు నాసిరకంగా ఉన్నట్లు నిర్ధారించింది. అయినప్పటికీ, నకిలీ, నాసిరకం మందులు తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోంది. తెలంగాణ నుంచి సరఫరా అయ్యే మందులలో ఇది 21 శాతం వరకు ఉందని నివేదిక పేర్కొంది. ప్రభుత్వ ఆసుపత్రులలో నకిలీ మందుల బాగోతంపై ఔషధ నియంత్రణ విభాగం సంయుక్త సంచాలకుడు కైలాసం వివరణ కోసం ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

రాష్ట్రంలో భారీగా నగదు కొరత

ఇటు ఏటిఎం లో డబ్బులు రాలక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మొత్తంగా రాష్ట్రంలో మళ్లీ కరెన్సీ కష్టాలు తలెత్తాయి. ఈ నేపథ్యం లో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తక్షణమే రూ.ఐదు వేల కోట్ల నగదు పంపాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ)ని కోరింది. అందులో తక్కువ విలువ కలిగిన చిన్న నోట్లను ఎక్కువగా పంపాలని కోరినట్లు తెలిసింది. దీనికి తోడు రైతులకు ఎకరాకు రూ.4వేల చొప్పున అందించనున్న పెట్టుబడి పథకానికి మరో రూ.ఆరువేల కోట్ల దాకా అవసరం. అయితే, పెట్టుబడి సహాయాన్ని తమకు చెక్కుల రూపంలో ఇస్తే మంచిదని రైతులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి వర్గ ఉపసంఘం కూడా చెక్కుల రూపంలో ఇవ్వటానికే మొగ్గు చూపుతూ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. చెక్కులు అంది చే కార్యక్రమంలో రైతు సమన్వయ సమితీల ప్రతినిధులు,మంత్రులు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులంతా పాల్గొనే అవకాశం ఉంది. ఓవైపు పెట్టుబడి సహాయం రూపంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్న సమయంలో మళ్లీ నోట్ల సమస్య తెరమీదకు వచ్చింది. బ్యాంకుల నుంచి డబ్బులు తీసుకున్నవారు తిరిగి డిపాజిట్ చేయ కుండా దాచుకోవడం ఫిక్స్‌డ్, రికరింగ్ డిపాజిట్లను వాపసు తీసుకుని వివిధ రంగాలలో పెట్టుబడులకు మళ్లించడంతో నగదు నిల్వలు తరిగిపోయాయి.రూ.2000 నోట్లు చాలా వరకు తిరిగి రావడం లేదు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి. పెద్దనోట్ల రద్దు తర్వాత అర్‌బిఐ దాదాపు రూ.15లక్షల 90వేల కోట్ల వరకు ముద్రించగా అందులో కేవలం ఆరు నుంచి ఏడు రూ.లక్షల కోట్ల వరకు మాత్రమే ప్రస్తుతం బ్యాంకులలో అందుబాటులో ఉన్నట్లు అధికారిక అంచనా.దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఫైనాన్షియల్ రిసల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్(ఎఫ్‌ఆర్‌డిఐ)బిల్లును తీసుకు రావాలని నిర్ణయించటంతో చాలా మంది బ్యాంకులలో ఉన్న తమ ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఉపసంహరించుకున్నారు. ఇంతవరకు డిపాజిట్ల రూపంలో ఉన్న నగదును బంగారం కొనుగోలు, రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్లకు మళ్లించారు.దీంతో నగదు నిల్వలు బ్యాంకులలో మరింత తగ్గిపోయాయి.రాష్ట్రంలో రూ.70వేల కోట్లు బ్యాంకులలో ఉండాల్సి ఉండగా ప్రస్తుతం రూ.20వేల కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వాస్తవానికి 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసిన తర్వాత కొన్ని నెలల వరకు నగదు కొరత వెంటాడింది. సాధారణ స్థితికి రావటానికి అరు నెలలకు పైగా పట్టింది, మొత్తం రూ.15. 90లక్షల కోట్లలో దాదాపు రూ.8 లక్షల కోట్ల వరకు రూ.2,000 నోట్లు ముద్రించారు. మూడు నుంచి నాలుగు రూ.లక్షల కోట్ల వరకు రూ.500 నోట్లు ఉన్నాయి. మిగతా సూమారు రూ.నాలుగు లక్షల కోట్ల వరకు రూ.500 నోట్లు ఉన్నాయి. మిగతా సుమారు రూ.4 లక్షల కోట్ల వరకు తక్కువ విలువ కలిగిన నోట్లు ఉన్నాయి. బ్యాంకుల నుంచి రూ. 2000 నోట్లను డ్రా చేసిన వారిలో చాలా మంది తిరిగి వాటిని డిపాజిట్ చేయకుండా ఇండ్లలో నిల్వ ఉంచి బ్లాక్ చేయడంతో నగదు కొరత తీవ్రమవుతున్నదని అధికారులు చెబుతున్నారు. ముద్రించిన రూ.2000 నోట్లలో 30శాతం మాత్రమే బ్యాంకుల ద్వారా సర్క్యులేషన్‌లో ఉన్నాయని,మిగతావన్నీ నల్లధనం రూపంలో చేతులు మారుతున్నాయనే అందోళన వ్యక్తమవుతున్నది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎఫ్‌ఆర్డిఐ బిల్లు ప్రజలలో అపోహాలను పెంచింది. డిపాజిటర్ల అనుమతి లేకుండా ప్రభుత్వం నగదు వాడుకోవచ్చని, బ్యాంకులు నిండా మునిగితే డిపాజిట్లకు ప్రభుత్వం బాధ్యత వహించదన్న ప్రచారం బలంగా జరిగింది. దీంతో బ్యాంకులలో తమ సొమ్ముకు భద్రత ఉంటుందో లేదోనన్న అందోళనలో కొంతమంది తమ ఫిక్స్‌డ్ డిపాజిట్లను వాపసు తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అటువంటిదేమీ లేదని ఈ బిల్లు మరింత భద్రత ఉంటుందని వివరణ ఇచ్చినా ఇంకా అనుమానాలు తొలగిపో వడం లేదు. పెద్ద నోట్లను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం అంతకంటే పెద్ద నోట్లను రూ.2000 రూపంలో చెలామణిలోకి తీసుకురావడం సమస్యను జటిలం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల బ్యాంకులకు కలిపి 5,400 బ్రాంచీలున్నాయి. అందులో చాలా చోట్ల నగదు కొరత తీవ్రంగానే ఉంది. దాదాపు 9వేల వరకు ఏటిఎంలున్నాయి. మొన్నటి వరకు బ్యాంకు లలో సేవింగ్స్ కరెంట్ అకౌంట్‌లున్న బడా ఖాతాదారులకు రోజుకు రూ.రెండు లక్షల వరకు నగదు ఇచ్చిన బ్యాంకులు గత కొన్ని రోజులుగా రూ. లక్ష నుంచి యాభై వేలకు మించి ఇవ్వడం లేదు. ఈమేరకు ప్రస్తుతం దేశంతో పాటు రాష్ట్రంలో కూడా నగదు కొరత ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి రూ.5వేల కోట్ల నగదు తక్షణమే కావాలని ఆర్‌బిఐని కోరామని ఆర్థిక శాఖ అధికారులు వెల్లడించారు.

ఇప్పటికే పార్లమెంట్ ఎఫ్‌ఆర్‌డిఐ-2017 బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించారు. ఈ సెలక్ట్ కమిటీలో ఏపి నుంచి టిడిపి ఎంపీగల్లా జయదేవ్, తెలంగాణనుంచి టిఆర్ఎస్ ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి సభ్యులుగా ఉన్నారు.డ్రాఫ్ట్ రూపంలో ఉన్న ఈ ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లు తమకు ఉపయోగకరం కాదని బ్యాంకుల ఖాతాదార్లు బయపడుతున్నారు. డిపాజిట్లకు రక్షణలేని పరిస్థితి వుందనే భాయంతోనే డిపాజిట్లను,నగదును బ్యాంకుల్లో నుంచి ఖాతాదార్లు ఉపసంహరించుకుంటున్నారు. దీంతో బ్యాంకుల్లోనూ,ఏటిఎంల్లోనూ నగదు కొరత ఏర్పడింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.

సోమవారం 15-1-2018 వార్తాఫలం

వార్తాఫలం

మేషం: కొన్ని ప్రమాదాలకు అవకాశం. మిత్రద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం. వృత్తి యందు ధనలాభాలను పొందుతారు.

వృషభం: కొన్ని కుటుంబ వ్యతిరేకతలకు అవకాశం. వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. బంధుమిత్రులతో వైరానికి అవకాశం. మిత్రద్రోహం వల్ల నష్టాలకు అవకాశం.

మిథునం: వృథాసంచారం చేస్తారు. ఉద్యోగులు ధనాదాయాన్ని పొందుతారు. ఉమ్మడి వ్యాపారాలు లాభాలనిస్తాయి. వృత్తిరీత్యా ధనలాభాలను పొందుతారు.

కర్కాటకం: వృథాధనవ్యయంతో సంచారం చేస్తారు. కొన్ని ఆర్థిక ఇబ్బందులకు అవకాశం. మానసిక చంచలత్వంతో ఇబ్బందులకు అవకాశం.

సింహం: వృత్తియందు సామాన్యధనలాభాలను పొందుతారు. మానసిక సమస్యలకు అవకాశం. సంతానంపై చర్చలు చేస్తారు. కొన్ని శారీరక సమస్యలకు అవకాశం.

కన్య: మానసిక సమస్యలతో సతమతమవుతారు. వృత్తిలో ధనలాభాలను పొందుతారు. ఆదాయం పెరుగుతుంది. మీలోని భావోద్వేగాలను అదుపులో వుంచుకోవడం మంచిది.

తుల: కొన్ని శారీరక శ్రమలకు అవకాశం. భార్యాపుత్ర విరోధాలకు అవకాశం. ఉద్యోగంలో ప్రమోషన్స్ పొందగలరు. దారిద్ర్య సమస్యలకు అవకాశం.

వృశ్చికం: వృత్తియందు సామాన్య విజయాలను పొందుతారు. యత్నకార్యసిద్ధి. ఆకస్మిక సంఘటనలకు అవకాశం. మిత్ర ద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం.

ధనుస్సు: కొన్ని అనారోగ్యసమస్యలకు అవకాశం. ఉత్సాహంగా వుంటారు. మీ ప్రతిష్టపెరిగి, గౌరవం పెరుగుతుంది. ధార్మిక చింతనతో గడుపుతారు.

మకరం: అధికారుల ఒత్తిడి మీపై ఉంటుంది. రుణాలు తీర్చక ఇబ్బందులకు అవకాశం. బంధుమిత్ర కలహాలకు అవకాశం. వృత్తియందు సామాన్య విజయాలను పొందుతారు.

కుంభం: ఉద్యోగంలో అభివృద్ధికి నోచుకుంటారు. సౌఖ్యం, యత్నకార్య సిద్ధి. దూరదేశప్రయాణాలు చేస్తారు. వృథా కాలక్షేపం చేస్తారు.

మీనం: వ్యాపారంలో ద్వేషాలకు అవకాశం. కాబట్టి ఎవరినీ నమ్మకుండా వ్యాపారం చేసుకోవడం మంచిది. ఆకస్మిక కోర్టు వ్యవహారాల వల్ల చికాకులకు అవకాశం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

మంగళవారం 16-1-2018 వార్తాఫలం

వార్తాఫలం

మేషం: యత్నకార్యజయం, బంధుమిత్రులతో వైరానికి అవకాశం. రుణాలు కొంత వరకు తీరుస్తారు. నలాభాలను పొందుతారు. శారీరక మానసిక శ్రమలకు అవకాశం.

వృషభం: అధికారుల ఒత్తిడి మీపై ఉంటుంది. దుష్టులతో కలయిక మీకు శ్రమ. కొన్నిచోట్ల ధనహానికి అవకాశం. సౌఖ్యాలు కలుగును.

మిథునం: దూరదేశప్రయాణాలు చేస్తారు. మానసిక బాధలకు అవకాశం. సామాన్య ధనలాభాలను పొందుతారు. వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు.

కర్కాటకం: దారిద్ర్యబాధలకు అవకాశం. రుణాలు చేస్తారు. కావున వాహనం నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలను పాటించడం మంచిది. రుణబాధలకు అవకాశం.

సింహం: గొప్పవారిని దర్శించుకుంటారు. వ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. మానసిక ఆనందాన్ని పొందుతారు. సుఖసౌఖ్యములు.

కన్య: వ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. ఉన్నతవ్యక్తులను కలుసుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

తుల: వృత్తియందు ధనలాభాలను పొందుతారు. అధికార సందర్శనం చేస్తారు. దూరదేశప్రయాణాలు చేస్తారు. కీర్తి, సంఘగౌరవం. ధనలాభాలు.

వృశ్చికం: దూరదేశప్రయాణాలు చేస్తారు. కొత్త సామగ్రిని కొనుగోలు చేస్తారు. వృత్తియందు ధనలాభాలను పొందుతారు. సౌఖ్యం, ఉద్యోగప్రాప్తి.

ధనుస్సు: ఉద్యోగాభివృద్ధి, విలాస జీవితానికి అవకాశం. మిత్ర సందర్శనం చేస్తారు. మిత్రుల సహాయం అందుకుంటారు. వివాదాలకు, కోపతాపాలకు అవకాశం.

మకరం: దూరప్రయాణాలు చేస్తారు. ఉమ్మడి కుటుంబ వ్యవహారాలు చికాకునిస్తాయి. ధనలాభాలను పొందుతారు. విందు వినోదాల్లో పాల్గొంటారు.

కుంభం: బంధువుల యోగక్షేమాలను అడిగితెలుసుకుంటూ వుండడం మంచిది. వృత్తివ్యాపారంలో సామాన్యధనలాభాలను పొందుతారు.

మీనం: ప్రయత్నకార్యసిద్ధి, వివాహాది యోగ్యతలకు అవకాశం. అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:135 DrawDate on:14/01/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 996045
2nd Prize Rs.7,000/- 84061
3rd Prize Rs.3,500/-
35000 38615 51531 53066 64190
66974 80863 89744 97728 98407
4th Prize Rs.200/-
2154 2715 2719 3519 6491 7854 7928
8119 8840 9400
5th Prize Rs.100/-
0182 0379 0412 1959 2267 2550 2915
4155 5678 9328
6th Prize Rs.50/-
0057 2065 3527 4946 6350 7547 8926
0155 2232 3637 5094 6428 7736 8972
0293 2242 3700 5180 6525 7739 9042
0434 2275 3737 5342 6632 7800 9247
0773 2470 3902 5350 6654 7830 9394
1121 2642 3948 5516 6672 7914 9505
1146 2669 3958 5532 6716 7983 9520
1158 2834 4106 5592 6827 8092 9534
1213 3038 4326 5616 6896 8138 9620
1364 3047 4331 5701 7005 8157 9705
1395 3133 4341 5754 7104 8565
1691 3254 4480 5806 7274 8600
1693 3333 4677 6125 7276 8693
1895 3335 4719 6231 7391 8860
2050 3442 4936 6288 7519 8889

KUIL SERIES
1st Prize Rs.50,000/- 144915
2nd Prize Rs.7,000/- 01196
3rd Prize Rs.3,500/-
11416 13229 17955 21821 33211
53511 69676 78974 97774 98220
4th Prize Rs.200/-
0572 0585 2069 3855 4403 5377 7343
7720 8103 9766
5th Prize Rs.100/-
0110 2712 3736 3946 5388 6042 7173
7545 8698 9785
6th Prize Rs.50/-
0139 1072 3091 4605 6200 7901 9192
0148 1240 3125 4650 6268 8065 9420
0204 1286 3130 4885 6346 8076 9422
0267 1301 3498 4960 6370 8164 9545
0276 1524 3535 5048 6388 8425 9603
0312 1739 3551 5096 6495 8428 9682
0338 1932 3605 5374 6628 8587 9738
0342 2074 3725 5380 6754 8634 9780
0396 2087 3787 5467 6850 8652 9868
0430 2128 3856 5681 6865 8794 9997
0648 2366 4054 5707 7013 8814
0679 2611 4317 5734 7091 8892
0822 2780 4325 5750 7176 9017
0887 2792 4404 6054 7599 9110
1003 2883 4604 6098 7777 9139

ROSA DEER SILVER SUNDAY
Draw No:135 DrawDate on:14/01/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 426989
2nd Prize Rs.7,000/- 46784
3rd Prize Rs.3,500/-
03201 13398 16337 21128 30694
48646 55938 81749 87060 96070
4th Prize Rs.200/-
0053 2479 3340 3343 3621 4104 4416
6532 6619 8078
5th Prize Rs.100/-
2207 3600 4955 6845 7336 8644 9108
9458 9612 9781
6th Prize Rs.50/-
0203 1757 2901 4207 5375 6520 8462
0213 1795 2946 4405 5429 6633 8558
0223 1846 2954 4434 5470 6682 8702
0296 1864 3072 4486 5572 6693 8720
0577 2017 3132 4522 5593 6952 8827
0627 2097 3389 4545 5640 7034 8941
0819 2101 3396 4752 6051 7279 9106
1074 2183 3491 4792 6065 7339 9226
1159 2309 3582 4954 6084 7676 9454
1195 2370 3719 4977 6266 7808 9787
1208 2481 3744 5058 6292 7856
1233 2557 3816 5068 6307 8012
1326 2684 3911 5165 6416 8275
1622 2820 3915 5181 6435 8315
1651 2856 3919 5305 6466 8334

DEER SERIES
1st Prize Rs.50,000/- 587341
2nd Prize Rs.7,000/- 66762
3rd Prize Rs.3,500/-
04891 05632 10747 48233 63939
64418 84532 85644 97915 99907
4th Prize Rs.200/-
1091 2363 3080 3304 5201 6088 6149
7596 7867 8291
5th Prize Rs.100/-
2237 2767 2995 3799 5309 5861 7002
7138 8755 9795
6th Prize Rs.50/-
0015 1253 2411 4233 5446 7311 9024
0101 1341 2439 4489 5617 7491 9100
0151 1385 2661 4593 5716 7508 9107
0270 1387 2951 4670 5749 7535 9277
0390 1493 3051 4672 5914 7660 9302
0413 1564 3052 4702 6074 7932 9670
0581 1791 3096 4949 6342 8478 9740
0847 1944 3246 5003 6358 8538 9776
0867 1956 3574 5038 6396 8594 9900
0975 2041 3731 5042 6399 8601 9933
1007 2136 3824 5064 6560 8625
1115 2193 4005 5149 6574 8711
1142 2213 4086 5155 6842 8796
1156 2279 4182 5173 7200 8799
1229 2356 4227 5280 7250 9000

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:135 DrawDate on:14/01/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 678430
2nd Prize Rs.7,000/- 23237
3rd Prize Rs.3,500/-
01879 15574 16741 20333 37761
48859 52405 58587 92475 99063
4th Prize Rs.200/-
0620 1810 2169 2927 3502 4077 5472
7308 8219 9991
5th Prize Rs.100/-
0439 2200 3732 3773 3820 5114 5624
7529 8785 9233
6th Prize Rs.50/-
0082 1539 3296 4857 6053 7931 9278
0157 1570 3312 4858 6197 7985 9402
0224 1590 3460 4865 6344 8104 9426
0375 1615 3585 4878 6472 8322 9530
0387 1721 3590 4881 7079 8401 9626
0398 2054 3678 4933 7130 8501 9687
0433 2055 3709 5083 7327 8506 9728
0477 2202 4045 5100 7417 8663 9860
0754 2236 4089 5215 7551 8902 9901
0828 2326 4219 5241 7573 9039 9915
0994 2437 4385 5430 7578 9040
1255 2833 4463 5449 7614 9064
1430 3058 4562 5542 7715 9072
1433 3205 4614 5947 7721 9203
1479 3271 4639 5977 7894 9272

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 035987
2nd Prize Rs.7,000/- 50578
3rd Prize Rs.3,500/-
00572 03636 10315 13442 16453
27697 30050 36054 44479 97781
4th Prize Rs.200/-
0429 1888 2031 4600 5226 5923 7217
7719 8002 8760
5th Prize Rs.100/-
0108 0616 3928 5172 6156 6625 7132
8409 8674 8682
6th Prize Rs.50/-
0212 1627 3306 4899 6072 8248 9120
0230 1653 3391 5091 6359 8266 9149
0414 1753 3461 5130 6603 8449 9343
0420 1852 3509 5216 6616 8468 9387
0442 1946 3644 5456 6721 8504 9513
0452 2091 3651 5484 6863 8559 9536
0682 2312 4006 5489 6901 8605 9646
0744 2456 4113 5512 6978 8616 9696
0858 2516 4339 5596 7052 8788 9847
1077 2556 4427 5601 7671 8828 9863
1418 2689 4499 5658 7875 8915
1504 2747 4556 5702 7902 8927
1525 3204 4591 5775 7992 8957
1565 3227 4664 5812 8057 8986
1626 3232 4821 5951 8095 9101

KUMARAN VISHNU THUNDER SUNDAY
Draw No:135 DrawDate on:14/01/18

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 508684
2nd Prize Rs.7,000/- 77901
3rd Prize Rs.3,500/-
05798 10316 11393 13162 36088
48118 54439 57575 80364 81597
4th Prize Rs.200/-
1710 2036 2947 5686 6321 6768 7355
8305 8734 9845
5th Prize Rs.100/-
1297 2138 2487 3846 4015 4033 4761
7338 8710 9081
6th Prize Rs.50/-
0071 1399 2945 3999 6021 7041 8875
0183 1612 3054 4053 6039 7050 9131
0287 1672 3074 4122 6100 7153 9155
0320 1763 3283 4382 6393 7260 9199
0441 1785 3447 4503 6430 7337 9371
0559 2042 3536 4649 6476 7451 9565
0688 2067 3553 4651 6477 7598 9638
0701 2162 3561 4711 6519 7653 9755
0712 2231 3626 4743 6573 7662 9876
0876 2244 3640 4809 6588 7785 9977
1032 2289 3839 4840 6609 8010
1161 2371 3895 5133 6622 8223
1234 2404 3913 5580 6783 8440
1273 2407 3926 5917 6914 8495
1312 2446 3953 5960 6971 8691

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 447271
2nd Prize Rs.7,000/- 77641
3rd Prize Rs.3,500/-
05916 14402 38710 41021 49947
57203 71759 78825 87381 94275
4th Prize Rs.200/-
0921 1075 1990 2388 3377 3578 6478
8557 9095 9267
5th Prize Rs.100/-
1000 1473 1619 2455 2551 4725 4730
5264 7425 9586
6th Prize Rs.50/-
0105 1222 2464 4337 5858 7438 9143
0129 1356 2558 4543 6128 7693 9381
0240 1483 2612 4582 6604 8088 9575
0250 1644 2614 4596 6634 8215 9589
0324 1652 2630 4709 6715 8260 9601
0345 1790 2748 5200 6764 8341 9648
0348 1830 2816 5252 6809 8348 9655
0366 1975 2850 5366 6844 8354 9824
0731 2158 2865 5432 6968 8368 9888
0791 2181 2929 5539 7023 8435 9934
0794 2214 3168 5661 7146 8479
0866 2258 3363 5739 7235 8483
0951 2301 3898 5753 7252 8819
1064 2382 3929 5774 7302 8829
1103 2394 4277 5833 7379 8978

తెలంగాణ పోలీస్ విభాగాన్ని వెంటాడుతున్న సిబ్బంది కొరత



మొత్తం పోస్టుల్లో 20 శాతానికి పైగా ఖాళీలు

ప్రతి విషయానికి లండన్, అమెరికాలను పోల్చుతున్న సర్కారు -ఖాళీల భర్తీలో అక్కడి పద్ధతులను అనుసరించడంలో విఫలం

హైదరాబాద్‌లో 40 శాతం, సైబరాబాద్‌లో 40 శాతం, రాచకొండలో 30 శాతం ఖాళీలు

హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త: తెలంగాణ పోలీసు శాఖను సిబ్బంది కొరత వెంటాడుతోంది. మొత్తం పోస్టుల్లో 20 శాతానికి పైగా ఖాళీలు వుండడం ఒక ఎ త్తయితే నూతన భర్తీలు చేబట్టి, కొత్త వారు ఉద్యోగాల్లో చేరే సమయానికి పదవీ విరమణ చేస్తున్న వారితో ఖాళీల సంఖ్య పూర్వపు స్థితికి చేరుతుండడం మరో ఎత్తు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్, సైబరాబాద్, రాచ కొండ కమిషనరేట్ల పరిధుల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా వుండడం చెప్పుకోదగ్గ అంశం. ప్రస్తుతం శిక్షణ లో వున్న పదివేల మందికి పైగా యువ పోలీసులు మరో రెండు నెలల్లో ఉద్యోగాల్లో చేరనున్నా ఇదే సమయంలో ఖాళీల సంఖ్య కూడా అంతే స్థాయిలో పెరగడం మరో విశేషం. సిబ్బంది కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం మరో 17 వేల పైచిలుకు కొత్త పోస్టులను మం జూరు చేసినా ఈ పోస్టుల భర్తీ పూర్తయి, కొత్త వారు శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరడానికి కనీసం ఏడాదిన్నర నుంచి రెండేళ్ల వ్యవధి పట్టే వీలుండడంతో అప్పటి వరకు సమస్య మరింత జటిలం కానుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరోవైపు టి. పోలీసు విభాగాన్ని బలోపేతం చేసే విషయంలో ప్రతీసారి లండన్, అమెరికాలో వున్న విధానాలతో పోల్చే ప్రభుత్వం ఖాళీల భర్తీ విషయంలో మాత్రం అక్కడి పద్ధతులను అనుసరించక పోవడంపై విమర్శలు వస్తున్నాయి.

రాష్ట్ర పోలీసు శాఖ వ్యవహారం ఊపర్ షేర్వాని...అందర్ పరేషాని...అన్నట్లుగా వుంది. పోలీసు శాఖను మానస పుత్రికగా భావించే సర్కారు ఇందు కోసం వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తుండడం తెలిసిందే. ఇదే సమయంలో శాంతి భద్రతల నిర్వహణ, నేరాల నివారణకు అధికారులు కూడా తమ వంతుగా కృషి చేస్తున్నా సిబ్బంది కొరత వల్ల చాలా పనులు అనుకున్న సమయానికి పూర్తవడం లేదు. ఇదే సమయంలో ప్రస్తుతం వున్న సిబ్బందిపై అదనపు భారం తప్పడం లేదు. చాలా చోట్ల నైట్ బీట్లు (రాత్రి వేళల్లో గస్తీ) పూర్తి స్థాయిలో జరగడం లేదు. ఉమ్మడి ఎపి హయాంలో కూడా సిబ్బంది కొరత తీవ్రంగా వుండడం గమనార్హం. ఇప్పుడు తెలంగాణ పోలీసు విభాగానికి సిబ్బంది కొరత అంశం వారసత్వంగా వచ్చిందని చెప్పాలి. రాష్ట్ర పోలీసుశాఖలో మొత్తం పోస్టులు 68, 631 కాగా అధికారిక లెక్కల ప్రకారం 7731 పోస్టులు ఖాళీగా వున్నాయి. అంటే మొత్తం ఖాళీలు 12 శాతానికి పైగానే వున్నా యన్న మాట. అయితే అనధికార లెక్క ల ప్రకారం ఈ ఖాళీలు 15 వేల పైచిలుకు అని అధికారులే చెబుతున్నారు. అంటే ఖాళీల శాతం 20 శాతం పైమాటేనన్న మాట. అధికారికంగా వున్న ఖాళీలు అనధికార ఖాళీల మధ్య వున్న వ్యత్యాసానికి గల కారణాలు ఏమిటంటే చాలా కాలంగా విధులకు దుమ్మా కొడుతున్న వారు, నెలల తరబడి సిక్ లీవ్‌తో విధులకు దూరం గా వున్న వారు, క్రమ శిక్షణారాహిత్యం కింద ఆరు నెలల నుంచి ఏడాది కాలం పాటు సస్పెండ్ అయిన వారు లేదా విధుల నుంచి తొలగించబడ్డ వారు, ఎసిబి కేసు ల్లో ఇరుక్కు పోయి సస్పెండ్ లేదా డిస్మిస్ అయిన వారి వివరాలు. ఈ తరహాలో నెలకొన్న ఖాళీలను పోలీసు శాఖ పరిగణలోకి తీసుకోదు. ఇక ఇదే సమయంలో ప్రతీ నెల పోలీసు శాఖలో రెండు నుంచి మూడు శాతం వరకు అన్ని కేటగిరీల ఉద్యోగులు పదవీ విరమణ చేస్తుంటారు. ఈ లెక్కన ప్రతీ నెల ఏర్పడే ఖాళీలు వెయ్యి వరకు వుం టాయన్నది మాట. ఇలా అనేక కారణాలుగా ఏర్పడుతున్న ఖాళీల సంఖ్య 20 శాతం పైగానే వుందనేది నిర్వివాదాంశం. సిబ్బంది కొరత ఎక్కువగా వున్నది హైదరాబాద్ పోలీసు విభాగంలోనేనని చెప్పాలి. సిటీ పోలీసు విభాగంలో ఇదివరకెన్నడూ లేనంతగా 40 శాతం పోస్టులు ఖాళీగా వుండడం గమనార్హం. హైదరాబాద్ పోలీసు విభాగంలో 13 వేల పైచిలుకు పోస్టులుంటే సుమారు ఐదువేల పైచిలుకు పోస్టులు ఖాళీగా వున్నాయి. సైబరాబాద్‌లో నాలుగు వేల పోస్టులకు గాను 1700కు పైగా పో స్టులు ఖాళీగా వున్నాయి. రాచకొండ పరిధిలో నాలుగు వేల రెండు వేల పైచిలుకు పోస్టులకుగాను 1300 పైగా పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇదే సమయంలో ఇతర జిల్లాలు, కమిషనరేట్లలో కూడా ఖాళీల సంఖ్య ఎక్కువగానే వుండడం విశేషం. ఖాళీ పోస్టులను భర్తీ చేసే క్రమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పదివేల పైచిలుకు పోస్టులను సర్కారు భర్తీ చేయగా ఇందులో ఎంపికైన అధికారులు, కానిస్టేబుళ్లు ప్రస్తుతం శిక్షణలో వున్నారు. వీరంతా వచ్చే మార్చిలో విధుల్లో చేరే వీలుంది. వీ రంతా విధుల్లో చేరితే సమస్య కొంత వరకు తీరే వీలుంది. అయితే ఇదే సమయంలో పదవీ విరమణచేసే వారితో ఏర్పడ్డ ఖాళీలతో కలిపితే మొత్తం ఖాళీలు మరోసారి పెరిగే వీలుంది.

ప్రతీ ఏటా ఖాళీలను అంచనా వేసీ భర్తీలు నిర్వహించే పద్ధతి లండన్, అమెరికాలో వుంటే ఇక్కడ... సిబ్బందిపై అదనపు పని భారం తగ్గేదెన్నడు...?

ఇదిలావుండగా తెలంగాణ పోలీసు విభాగాన్ని ప్రతీ విషయానికి లండన్, అమెరికా పోలీసు విభాగంతో పోలుస్తున్న సర్కారు ఇదే సమయంలో ఖాళీల భర్తీ విషయం లో మాత్రం మరో రకంగా వ్యవహరిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో ఖాళీలు మూడు శాతం నుంచి ఐదు శాతానికి మించవని స్వయంగా పోలీసు అధికారులే చెబుతున్నారు. అక్కడ జరిగే పోలీసు భర్తీలు ప్రతీ ఏడాది ముందస్తు అంచనాలతో జరుగుతాయి. అంటే పదవీ విరమణ చేసే వారి స్థానంలో కొత్తవారు అదేరోజున విధుల్లో చేరతారన్న మాట. అంటే ఏడాది ముందుగానే వీరి భర్తీలు జరుగాయి. ఇక తెలంగాణకు వచ్చే సరికి ఆ మాటకు వస్తే మొత్తం దేశ వ్యాప్త ంగా అన్ని చోట్ల దీనికి భిన్నంగా ఖాళీల భర్తీలు ఆయా ప్రభుత్వాల ఇష్టానుసారం జరుగుతాయి. ఇదే పద్ధతి ఒకప్పుడు ఉమ్మడి ఎపిలో ఇప్పుడు తెలంగాణ లోనూ కొన సాగుతుండడం గమనార్హం. ఇతర రాష్ట్రాల విషయం ఎలా వున్నా తెలంగాణలో సిబ్బంది కొరత తీవ్రంగా వుండడం వల్ల వున్న సిబ్బందిపై అదనపు భారం పడుతోం ది. ముఖ్యంగా హైదరాబాద్‌లో జరిగే గణేష్ ఉత్స వాలు, ముఖ్యమైన వేడుకల సందర్భంగా జిల్లాల నుంచి పెద్ద ఎత్తున పోలీసు బలగాలను ఇక్కడికి తరలిస్తున్నారు. దీంతో ఆయా జిల్లాలలో వారం పదిరోజుల పాటు పోలీసు శాఖ ఒక రకంగా చెప్పాలంటే సుప్త చేతనావస్థ స్థాయిలో వుంటుంది. అసలే అత్తెసరు సిబ్బందితో నెట్టు కు వస్తున్న జిల్లా పోలీసు విభాగాలు హైదరాబాద్‌లో ముఖ్యమైన వేడుకలు జరిగే ప్రతీసారి వారం పది రోజుల పాటు ముఖ్యమైన పనులు మినహా సాధారణ విధులను దూరంగా పెడుతున్నాయి. ఈ పరిస్థితులను అధిగమించాలంటే ప్రస్తుతం వున్న ఖాళీలకు తోడు, వచ్చే ఏడాదిలో జరిగే పదవీ విరమణ ద్వారా ఏర్పడే ఖాళీలను కూడా పరిగణలోకి తీసుకుని కొత్త భర్తీలు చేబట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల పోలీసు శాఖ నిరంతం బలంగా వుండే వీలుంటుందని వారం టున్నారు. ఇక సిబ్బంది కొరతవల్ల చాలా ప్రాంతా లలో రాత్రి వేళ గస్తీ బృందాలు కేవలం కొన్ని ప్రాంతాలలోనే విధులు నిర్వహించే పరిస్థితి నెలకొంది. పోలీసు పరిభాషలో నైట్ బీట్‌లుగా పిలిచే గస్తీ వ్యవస్థ మరింత పటిష్టం కావాలంటే ఖాళీల సంఖ్యను వెంటనే పూరిం చాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఈ విషయంలో సర్కారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి వుంది.



కుషాయిగూడలో కిడ్నాప్ కేసుకు సంబంధించిన వివరాలను మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో వెల్లడిస్తున్న రాచకొండ పోలీస్ జాయింట్ కమిషనర్ తరుణ్‌జోషి తదితరులు

లైంగిక వేధింపులకు పాల్పడిన క్యాబ్ డ్రైవర్ అరెస్ట్

హైదరాబాద్ (బోడుప్పల్), జనవరి 14 ప్రభాతవార్త: కిడ్నాప్‌లు చేసి లైంగిక వేధింపులకు పాల్పడే క్యాబ్ డ్రైవర్‌ను కుషాయిగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాచకొండ పోలీస్ జాయింట్ కమీషనర్ తరుణ్ జోషి ఆదివారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. సికింద్రాబాద్ లాలాపేటలో నివసించే కందకూరి నాగ మధు కిరణ్ (29) ఎస్ఎస్‌సి వరకు చదివి కారు డ్రైవింగ్ నేర్చుకొని గత సంవత్సర కాలం నుండి ఓలా క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 5వ తేదీన రాత్రి 10.50 గంటల సమయంలో రాధికా థియేటర్ వద్ద ఒంటరిగా ఉన్న యువతిని గమనించాడు. వెంటనే ఆమెను లిఫ్ట్ ఇస్తానని నమ్మించి కారులో ముందు సీటులో ఎక్కించుకున్నాడు. రూట్ మార్చి వెళ్తున్న విషయం గమనించిన యువతి ప్రశ్నించగా ఇక్కడ మా స్నేహితులు కలుస్తారని చెప్పి వెనుక సీటులో కూర్చోవాలని కోరారు. కారు డోర్లు లాక్ చేసి ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ప్రారంభించాడు. యువతి బలవంతంగా కారులో నుండి బయట పడి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. అదే విధంగా గత సంవత్సరం అక్టోబర్ 17వ తేదీన సాయంత్రం 6.15 గంటల సమయంలో కాప్రాలోని అశోక్ కాలనీలో 10 సంవత్సరాల విద్యార్థినిని కిడ్నాప్ చేసి యాప్రాల్ కౌకూర్ దర్గా వద్దకు తీసుకెళ్లి కాళ్లు, చేతులు కట్టేసి అమ్మాయి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ కేసులో సైతం ఎలాంటి ఆధారాలు లభించ లేదు. రెండు కేసుల విషయంలో రాచకొండ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు మల్కాజిగిరి డిసిపి ఉమామహేశ్వర శర్మ, కుషాయిగూడ ఎసిపి పర్యవేక్షణలో కుషాయి గూడ పోలీసులు ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు. ఇందులో కుషాయిగూడ సిఐ కె.చంద్రశేఖర్, ఎస్ఐలు ఎస్ చంద్రశేఖర్, జె. అశోక్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ గౌతమ్, హోంగార్డ్ పాండు తదితరులు ఉన్నారు. నిందితుని కోసం తీవ్రంగా గాలించిన ప్రత్యేక బృందం శనివారం సాయంత్రం నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించి ఎలాంటి ఆధారాలు లేని కేసులలో నిందితున్ని పట్టుకున్న కుషాయిగూడ పోలీసులను జాయింట్ కమీషనర్ తరుణ్‌జోషి అభినందించారు.

అమెజాన్‌లో పిడకల విక్రయాలు

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో భోగి పండుగను గ్రామాల్లో సంప్రదాయ రీతిలో జరుపుకొన్నారు. గ్రామాల్లో భోగి పండుగ రోజు ఆవు పేడతో చేసిన పిడకలతో భోగి మంటలు వేయడం గ్రామాల్లో ఆనవాయితీగా కొనసాగుతోంది. కానీ నగరాల్లో ఉన్నవారికి ఆవు పేడతో చేసిన పిడకలు దొరకడం చాలా కష్టం. దీంతో నగరాల్లో ఉండే ప్రజలు ఇంట్లోని పాత వస్తువులు, చెత్త వంటి వాటితో భోగి మంటలను వేస్తున్నారు. అయితే నగరాల్లో ఉండే వారు కూడా సంప్రదాయ రీతిలో పండుగను జరుపుకోవచ్చని అంటోంది ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ దిగ్గజం అమెజాన్. ప్యూర్ కౌడంగ్ కేక్ పేరుతో ఆన్‌లైన్‌లో అమెజాన్ ఆవు పేడతో చేసిన పిడకలను విక్ర యిస్తోంది. దీంతో చాలామంది సిటీ ప్రజలు వీటిని ఆర్డర్ చేసేందుకు ఆశక్తి చూపిస్తున్నారు. ఆన్‌లైన్‌లో పిడకలు అమ్ముతున్నారని తెలియగానే తాము ఆశ్చర్యపోయామని హైదరాబాద్ వాసులు పలువురు అంటున్నారు. ఈ భోగి పండుగను సంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని తాను వెంటనే పిడకలకు ఆమెజాన్‌లో ఆర్డర్ చేసి తెప్పించుకున్నట్లు హైదరాబాద్‌కు చెందిన కె. వెంకటేశ్వరావు తెలిపారు. ఈ విధంగానే పిడకల కోసం పలువురు అమెజాన్‌ను ఆశ్రయించినట్లు చెబుతున్నారు.

డీజిల్ ట్యాంకర్ పేలుడు ఘటనలో ఇద్దరు నిందితులకు రిమాండ్

హైదరాబాద్ (బోడుప్పల్), జనవరి 14 ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో గత శుక్రవారం డీజిల్ ట్యాంకర్ పేలి భారీ అగ్ని ప్రమాదం జరిగిన ఘటనలో బాధ్యులైన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రాచకొండ పోలీస్ సంయుక్త కమీషనర్ తరుణ్ జోషి తెలిపారు. దక్షిణ భారత దేశంలో ఇలాంటి ప్రమాదం ఇప్పటి వరకు జరుగలేదని అన్నారు. ఇది చాలా తీవ్రమైన పేలుడని అన్నారు. ఇక్కడ జరిగిన వ్యవహారం పెద్ద ఆయిల్ మాఫియా అని వర్ణించారు. ఆదివారం మధ్యాహ్నం మల్కాజిగిరి డిసిపి ఉమామహేశ్వర శర్మ, మల్కాజిగిరి ఎసిపి గోనె సందీప్‌రావు, మేడిపల్లి సిఐ జగన్నాథ్‌రెడ్డిలతో కలిసి మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జోషి కేసు వివరాలను వెల్లడించారు. నిందితులకు సంబంధించిన 10 ఆయిల్ ట్యాంకర్లు, రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ ఫోన్లు, రూ.7,49,780 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితులు మేడిపల్లి నివాసి రాజు కులాల్ (37), చెంగిచెర్ల నివాసి జగదీప్ కులాల్ అలియాస్ జగ్గు (34) సొంత అన్నదమ్ములు. వీరి తండ్రి బాబు రావు కర్ణాటక రాష్ట్ర చించోళి గ్రామం నుండి వీరు పుట్టక ముందే వచ్చి నగరంలోని బోరబండలో స్థిరపడ్డారు. నిందితులు ఇద్దరితోపాటు మరో ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. గత 10 సంవత్సరాల క్రితం వీరి తండ్రితోపాటు నిందితులు ఇద్దరు మేడిపల్లికి వచ్చారు. వీరి తండ్రి బాబురావు బ్రతుకు దెరువు కోసం ట్యాంకర్ల నుండి ఆయిల్ తీస్తూ అమ్మి జీవనం కొనసాగించాడు. మేడిపల్లి సర్వే నెం. 29, ప్లాట్ నెం.10, 11లో 800 చదరపు గజాల స్థలం కొన్నాడు. నిందితులు ఇద్దరు మొదట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. అందులో రాణించలేక తండ్రిచేసే అక్రమవ్యాపారాన్ని ఎంచుకున్నారు. తండ్రి నుండి వచ్చిన 800 గజాల స్థలంలో రోడ్డు వైపు 400 గజాలు కిరాయికి ఇచ్చి, వెనుక వైపు వెల్డింగ్ షెడ్డు, రిపేరు గ్యారేజీ ఏర్పాటు చేశారు. తెలిసిన డ్రైవర్లు నడిపే ఆయిల్ ట్యాంకర్ల నుండి అక్రమంగా డీజిల్, పెట్రోలు తీసి తక్కువ ధరలకు అమ్మడం ప్రారంభించారు. ఈ క్రమంలో వారు 12 ట్యాంకర్లు కొనుగోలు చేశారు. వాటిని డీజిల్, పెట్రోలు రవాణాకు ఉపయోగిస్తున్నారు. వీరి ట్యాంకర్లతోపాటు ఇతర ట్యాంకర్ల డ్రైవర్లతో పరిచయం పెంచుకొని నిండు ట్యాంకర్లను మరమ్మత్తుల నెపంతో షెడ్డుకు రప్పించి వెల్డింగ్ ద్వారా సీల్ తొలగించి ప్రతి ట్యాంకర్ నుండి 100 నుండి 200 లీటర్ల ఆయిల్ తీసేవారు. తెలిసిన వాహన దారులకు కాస్తా తక్కువ ధరకు డీజిల్, పెట్రోల్ అమ్మి అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారు. ఈ సంపాదనతో నగర శివార్లలో పలు ఆస్తులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆస్తుల వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో కాకినాడలో డీజిల్ నింపుకొని నగరంలోని ఎస్ఆర్ నగర్‌లోని పెట్రోల్ పంపుకు వెళ్లాల్సిన ట్యాంకర్‌ను గత శుక్రవారం షెడ్డులో ఆపి డీజిల్ తీస్తుండగా మంటలు అంటుకొని ట్యాంకర్ పేలింది. ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. ఐదు బైక్‌లు కాలిపోయాయి. అక్రమంగా పెట్రోలు తీసే విషయంలో ప్రధాన నిందితులు ఇద్దరితోపాటు ట్యాంకర్ల డ్రైవర్లు, పెంట్రోలు బంకులలో పని చేసే సిబ్బంది హస్తం ఉంటుందని తెలిపారు. ఈ విషయంలో లోతుగావిచారణ చేస్తున్నామని అన్నారు. ఇందులో స్థానిక అధికారులకు సంబంధం ఉంటే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొర్రెముల గ్రామంలో వీరికి చెందిన మరో ఆయిల్ దంప్‌పై దాడి చేశామని తెలిపారు. అక్కడి నుండి 300 లీటర్ల కిరోసిన్, 400 లీటర్ల రబ్బర్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రధాన నిందితులపై గతంలో మేడిపల్లి, ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు ఖదీర్, షర్ఫుద్దీన్, నయీమ్‌లతోపాటు కొందరు డ్రైవర్లు పరారీలో ఉన్నారు. నిందితులపై 338, 406, 379, 411, పెట్రోలియమ్ చట్టం 1934, ప్రజల ఆస్తికి నష్ట కలిగించే చట్టం సెక్షన్ 3, 4 కింద (క్రైమ్ నెం.30/2018) కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



డీజిల్ ట్యాంకర్ పేలిన ఘటన వివరాలను మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో వెల్లడిస్తున్న రాచకొండ పోలీస్ సంయుక్త కమిషనర్ తరుణ్ జోషి, డిసిపి ఉమామహేశ్వర శర్మ, ఎసిపి సందీప్‌రావు తదితరులు

పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాల వివరాలు: డీజిల్ ట్యాంకర్ పేలిన ఘటనలో ప్రధాన నిందితుల నుండి మేడిపల్లి పోలీసులు రూ.7,49,780 నగదు, రెండు కార్లు (టిఎస్ 08 ఇఎన్ 9154 ఎటియోస్, ఎపి 09 బిజె 4778 స్కార్పియో), రెండు ద్విచక్ర వాహనాలు (టిఎస్ 08 ఇజె 2656 స్కూటి, టిఎస్ ఇఎక్స్ 6814 హోండా షైన్), 10 ఆయిల్ ట్యాంకర్లు టిఎస్ 08 యుఎ 3167, టిఎస్ 08 యుఎ 3446, ఎపి 16 టిఎక్స్ 9239, ఎపి 29 డబ్ల్యు 3535, ఎపి 28 ఎక్స్ 7235, ఎపి 31 వై 1589, ఎపి 29 వి 3553, ఎపి 29 డబ్ల్యు 3163, టిఎస్ 08 యుఎ 3169, ఎపి 31 టియు 6888లతోపాటు ఒక ఐ ఫోన్, రెండు శ్యాంసంగ్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

గాయపడిన వారి వివరాలను వెల్లడించిన పోలీసులు

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం డీజిల్ ట్యాంకర్ పేలి జరిగిన అగ్ని ప్రమాదంలో 15 మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. చెంగిచెర్ల ఆర్టీసి బస్సు డిపోలో సూపర్‌వైజర్‌గా పనిచేసే వెంకటేస్ నాయక్ (25), చెంగిచెర్ల నివాసి మేస్త్రీ పని చేసే మదావత్ స్వామి (35), మల్లాపూర్ నివాసి డ్రైవర్ కుప్పల వాసు బాబు (25), రామంతాపూర్ నివాసి టైలర్ పనిచేసే ఎస్‌కె ఇబ్రహీం (65), చెంగిచెర్ల నివాసి డ్రైవర్ పనిచేసే ఎండి జలీల్‌ఖాన్ (50), చెంగిచెర్ల నివాసి బంగారం పనిచేసే నల్లనాగుల గోపాలచారి (40), ఘటకేసర్ నివాసి ప్రైవేట్ ఉద్యోగి కందెన శివప్రసాద్ (22), చెంగిచెర్ల నివాసి ఎలక్ట్రిషియన్ పని చేసే డప్ప శివకుమార్ (25), మేడిపల్లి నివాసి విద్యార్థి వేలూరు నిరంజన్ నవనీత్ (26), పటేల్ నగర్ నివాసి జి.చంద్రశేఖర్ (37), మేడిపల్లి నివాసి ప్రశాంత్ (25), బోడుప్పల్ నివాసి ప్రవీణ్‌కుమార్ (23), మేడిపల్లి నివాసి నిఖిల్ రెడ్డి (23), చెంగిచెర్ల నివాసి రమేష్ చౌదరి (21), ఘట్‌కేసర్ నివాసి కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎఎస్ఐ గువ్వ మురళిదాస్ (53)లకు గాయాలయ్యాయి. వీరిలో ఒకరు 76 శాతం కాలిన గాయాలతో ఉన్నారని తెలిపారు.

అభివృద్ధి ఫలాలు అందరికి అందాలి :బండారు దత్తాత్రేయ

కులాల మధ్య చిచ్చుపెడుతున్నారు:ఎమ్మెలే చింతల రాంచంద్రారెడ్డి



ఆదివారం నెక్లెస్‌రోడ్డులో గాలిపటాలను ఎగురవేస్తున్న ఎంపి బండారు, ఎమ్మెల్యే చింతల

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ప్రజలందరికి అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని పార్లమెంట్ సభ్యులు బండారు దత్తాత్రేయ అన్నారు. రైతుల అభివృద్ధే దేశాభివృద్ధని ఆయన చెప్పారు. ఆదివారం సంక్రాంతి పండగను పురస్కరించుకొని నగరంలోని నెక్లెస్‌రోడ్డు, పీపుల్స్ ప్లాజా సమీ పంతో ఎంపీ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి గాలిపటాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ తెలుగు ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. పంటలు బాగా పండి దేశాన్ని సుభిక్షంగా ఉంచే పండగ ఇదన్నారు. రైతులు సంతోషంగా ఉంటెనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే దిశగా ప్రధాని పాలన ఉండబోతుందన్నారు. రాజకీయాల్లో మార్పు రానుందని, ఆ మార్పు బిజెపికి అనుకూలంగా రానుందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కులాలను, మతాలను విడదీసి వారి మధ్య చిచ్చు పెడుతోందని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనుగడను సాగించలేవన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి 320 పైగా స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం బిజెపియేనని, ఈసారి ఎన్నికల్లో బిజెపి మెజార్టీ స్థానాలను గెలుచుకుంటుందన్నారు. సుప్రీంకోర్టులో జరుగుతున్న పరిణా మం చర్చలతో పరి క్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. బిజెపి నాయకులు బద్దం బాల్‌రెడ్డి, మాజీ నగర అధ్యక్షులు బి.వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణలో క్రాప్ కాలనీలు

కూరగాయల కొరత లేకుండా చర్యలు

హైదరాబాద్ జనవరి 14 ప్రభాతవార్త : తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో కూరగాయలు స్థానికంగా సాగు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రాప్ కాలనీలకు శ్రీకారంచుట్టింది. ఇందుకోసం ఉద్యాన శాఖ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఒక్కో క్రాప్ కాలనీ కింద 15 నుండి 20 గ్రామాలను ఎంపిక చేసి ప్రణాళికను సిద్ధం చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించింది. ఆ దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలోని జిల్లాల్లోని జనాభాకు సరిపడా కూరగాయలను పండించే లక్ష్యంగా ఈ క్రాప్ కాలనీలను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని జయశంకర్ జిల్లాను పరిగణలోకి తీసుకుంటే జిల్లాలో 7,11,280 మంది జనాభా ఉండగా, వీరికి ప్రతీ రోజూ ఒక్కొక్కరికి దాదాపు 300 గ్రాములు కూరగాయలు అవసరం ఉంటుంది. ఈ లెక్కన జిల్లా ప్రజలకు సంవత్సరానికి 84,683 మెట్రిక్ టన్నుల కూరగాయలు, 1,093 మెట్రిక్ టన్నుల ఉల్లిపాయలు అవసరం అవుతాయి. జిల్లాలో గత ఖరీఫ్ సీజనులో అన్ని రకాల కూరగాయల పంటలు కలుపుకుని 2.474 హెక్టార్లలో జిల్లాలోని రైతులు సాగు చేశారు. దీంతో కేవలం 37,129 మెట్రిక్ టన్నుల కూరగాయలు మాత్రమే దిగుబడి వస్తోంది. ఇది పోను ఇంకా 47,551 మెట్రిక్ టన్నుల కూరగాయలు జిల్లా ప్రజలకు అవసరం అవుతాయి. ఇందులో టమోట ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, అనంతపురం జిల్లాల నుండి ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్నారు. ప్రతీ రోజూ కూరగాయల వ్యాపారులు ఇతర ప్రాంతాల నుండి రవాణా చేసుకుంటున్నారు. అలాగే ఉల్లిగడ్డలను కూడా ఇతర ప్రాంతాల నుండి జిల్లా అవసరాలకు తగినట్లుగా దిగుమతి చేసుకుంటున్నారు. ఈవిధంగా ప్రతీ రోజూ ఇతర ప్రాంతాల నుండి కూరగాయలు, ఉల్లిపాయలను దిగుమతి చేసుకోకుండా ఉండాలనే ప్రధాన ధ్యేయంతో కూరగాయల ఉత్పత్తి కోసం క్రాప్ కాలనీలను ఏర్పాటుతో స్థానకంగా రైతులు కూరగాయలు పండించి జిల్లా ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టారు. ఇందులోభాగంగా జిల్లా పరిధిలోని భూపాలపల్లి, మహదేవపూర్, ములుగు, ఏటూరునాగారం ప్రాంతాల్లో క్రాప్ కాలనీలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈవిధంగా రాష్ట్రం మొత్తం మీద ఆయా జిల్లాల్లో కూరగాయలు, ఉల్లిపాయల అవసరాలకు తగినట్లుగా క్రాప్ కాలనీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది.

అడుగడుగునా పతంగుల సంబరాలు..

జనసందోహంగా మారిన హైదరాబాద్‌లోని పెరేడ్‌మైదానం

కైట్ ,స్వీట్ ఫెస్టివల్‌కు భారీగా తరలివచ్చిన ప్రజలు

విదేశీ యువకులతో సందడిచేసిన స్థానికులు



హైదరాబాద్,జనవరి 14 ప్రభాతవార్త : పంతగుల పండుగ నగరవాసులకు మరిన్ని సంబురాలను తీసుకువచ్చింది. శనివారం ప్రారంభమైన పండుగ నేటితో ముగియనుంది. సికి ంద్రాబాద్ పరేడ్ మైదానంలో స్వీట్స్,కైట్ పెస్టివల్‌ను పర్యాటక శాఖ ఘనంగా నిర్వహిస్తుంది. వివిధ రాష్ట్రాలు, దేశాల ప్రజలు తయారుచేసిన స్వీట్లు దాదాపు 1000రకాల అందుబాటులో ఉంచాయి. దీంతో పాటు నిర్వహిస్తున్న కైట్ ఫెస్టివల్‌లో 12దేశాలకు చెందిన 46మంది కైటర్స్ పాల్గొన్నారు. ఇందులో ప్లాస్టిక్ ఉపయోగించకుండా తయారుచేసిన గాలిపటాలను మాత్రమే ఎగువేస్తున్నారు. సౌత్ ఆఫ్రికా, సింగపూర్, నెదర్లాండ్స్, చైనా, వియత్నాం, ఇండోనేషియా తదితర దేశాలకు చెందిన కైట్‌ప్లేయర్స్ ఈపెస్టివల్‌కు వచ్చి సందడి చేశారు. ఉదయమే కాకుండా నైట్‌కైట్ ఫ్లయింగ్ కూడ నిర్వహిస్తున్నారు. చీకట్లో కాంతులు వెదజల్లే గాలిపటాలు ఎంతోచూడ ముచ్చటగా ఉన్నాయి... సంక్రాంతి పండగంటే గుర్తుకొచ్చేంది పతంగుల పండగ, విద్యార్థులకు సెలవుల ప్రారంభమైన మరుసటిరోజు నుంచే స్థానికంగా ఉంటే ప్రాంతాల్లో పంతగుల ఎగురవేసి ఆనందం పంచుకుంటారు. దీనిని గత కొన్నిఏళ్ల ప్రభుత్వాలు అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను సంక్రాంతి పండగ వేళల్లో మూడురోజుల పాటు ఘనంగా నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఈఏడాది నిర్వ హించే కైట్‌పెస్టివల్‌కు నగర ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆదివారం సెలవుదినం కావడంతో యువకులతో పాటు పెద్దలు కూడా చాలామంది వచ్చి రంగురంగుల గాలిపటాలను కొనుగోలు చేసి సరదాగా ఎగురవేస్తున్నారు. గత ఏడాదికంటే ఈ సంవత్సరంలో కొత్తరకమైన పతంగులు అమ్మకాలు చేస్తుండటంతో యువతీ, యువకులు కొనుగోలు చేసేందుకు ఎగబాడ్డారు. రాజకీయ ప్రముఖలచిత్రాలు, పక్షులు, జంతువులు, దేశాల మ్యాప్‌లుఉన్న పతంగులను ఎంతో ఆకట్టుకున్నాయి.

కైట్‌ఫెస్టివల్‌కు రావడంతో ఎంతో ఆనందంగా ఉంది : వియత్నాంకు చెందిన జాన్‌కెర్రీ: తెలంగాణలో నిర్వహించే కైట్ ఫెస్టివల్‌కు రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, ఇక్కడి యువకులు ఎంతో సంతోషంగా పతంగులు ఎగురవేస్తున్నారని వియత్నాకు చెందని జాన్‌కెర్రీ పేర్కొన్నారు. తాను ఇక్కడికి రావడంతో రెండోసారి ప్రభుత్వం ఏర్పాట్లు చక్కగా చేసిందని, 12దేశాల నుంచి తరలిరావడంతో గొప్ప విషయమన్నారు. అదే విధంగా స్వీట్ ఫెస్టివల్ ఎక్కడలేని విధంగా మొదటిసారి తెలంగాణ ప్రారంభించారని, ఇందులో వేల రకాల స్వీట్లు ఏర్పాటు చేయడం ఆహుతులను అబ్బురపరించిదన్నారు.

పండగలకు ప్రాధాన్యత ఇస్తే సంస్కృతిని కాపాడుకోవచ్చు : అల్వాల్‌కుచెందిన రాజేష్

తెలంగాణ ప్రభుత్వం పండగలకు ప్రాధాన్యత ఇచ్చి ఘనంగా జరుపుకునేలా ఏర్పాటు చేస్తే మన సంస్కతి ప్రపంచదేశాలకు విస్తరిస్తుందని అల్వాల్‌కు చెందిన రాజేష్ వెల్లడించారు. తాను ప్రతిఏటా నగరంలో ఎక్కడ కైట్ ఉత్సవాలు నిర్వహించి వెళ్లి కొత్త రంగులు కైట్‌లను తీసుకుని ఎగురవేస్తానని చెప్పారు. పర్యాటకశాఖ మూడురోజుల పాటు నిర్వ హించి ఈవేడుకలకు నగర ప్రజలు తండోపతండోలుగా తరలిరావడం అబ్బురపరుస్తుం దన్నారు. ఈఫెస్టివల్‌ను తెలంగాణలోని అన్నిజిలాల్లో నిర్వహిం చాలని సూచించారు.

నోరురిస్తున్న స్వీట్లు : వెయ్యి రకాల స్వీట్లు విభిన్న రకాల అకృతుల్లో నోరూరిస్తున్నాయి. 20రాష్ట్రాలకుపైగా ప్రముఖ సీ ్వట్లను 315పైగా స్టాల్స్ టేబుల్స్ పెట్టారు. ఇతర రాష్ట్రాల స్వీటుల్తోపాటు తెలుగురాష్ట్రాలల పిండివంటలు ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బళ్లవద్ద మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన స్వీట్లను విక్రయిస్తున్నారు. ఇందులో బెంగాల్, పంజాబీ, ఒరిస్సా, గుజరాత్, మహారాష్ట్ర, సింధూ, కేరళ మిఠాయిలు ఎక్కువ కొనుగోలు చేస్తున్నారు.

వార్త

కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకొని దానికి లొంగిపోయిన వారికి అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.

-తిరుక్కురళ్


సంక్రాంతి కూడా వివాదమేనా?

ఏ శాస్త్రమైనా మదించిన కొద్దీ కొత్త విషయాలను ఆవిష్కరిస్తుంది. శాస్త్రాలను అధ్యయనం చేసిన పండితులు,స్వామీజీలు, పీఠాధిపతులు, తదితర వైజ్ఞానిక సంపద వాటిలోని అంతర్యాన్ని మారిన కాలమానపరిస్థితులకు అనుగుణంగా సామాన్య ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి అర్థమయ్యేరీతిలో అందించాలి. అప్పుడే ఆ శాస్త్రాలపైన వాటిని బోధించే పెద్దలపైన, వాటన్నింటికి మూలమైన దైవంపైన విశ్వాసం మాత్రమే కాదు ఆరాధనాభావన కూడా పెరుగుతుంది. ఇందులో దైవం కంటే పెద్దల పాత్రే కీలకం. అందుకే వారు ప్రవచించడం,ప్రబోధించడమేకాదు వీలైనంతవరకు ఆచరించి చూపించే విధంగా ఆదర్శప్రాయంగా అనుకరణీయంగా వారి వ్యవహారశైలి, ప్రవర్తన ఉండాలి. అందుకు భిన్నంగా ప్రవర్తన ఉన్నట్లు ప్రజలు గ్రహిస్తే వారిబోధనలకు విశ్వసనీయత ఉండదు. అందుకే కొందరు మఠాధిపతులకు, స్వాములకు ఎక్కడ లేని ప్రజాదరణ ఉండి జనంవారి ప్రవచనాలకు, పురాణకాలక్షేపాలకు వినేందుకు తండోపతండాలుగా తరలివస్తుండగా, మరికొందరు స్వామీజీల ప్రసంగాలకు రాజకీయ సమావేశాలకు తరలించినట్లు కూలిజనాన్ని తరలించాల్సి వస్తున్నది. శాస్త్రాలకు మనకు కొరతలేదు. ఎలా చేయాలనే వివరాలను చాలాస్పష్టంగా శాస్త్రాలు ఘోషించాయి. అధ్యయనంచేసి, అర్థం చేసుకొని అన్వయించుకోవడంలోనే అసలు విషయం దాగి ఉంది. తెలుగు ప్రజలకు అత్యంత ప్రధానమైన ముఖ్యమైన పండగల్లో సంక్రాంతి ఒకటి. అంత పవిత్రమైన ఈ పెద్ద పండగను ఏ రోజు చేసుకోవాలనే విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం దురదృష్టకరం. సంక్రాంతి కొన్ని పంచాగాలు, క్యాలెండర్లు, జనవరి 14 చేసుకోవాలని ఎంతో ముందుగా ప్రకటించినా కాదు 15వతేదీ సంక్రాంతి ఉంటుందని మరికొన్ని పంచాగాలు స్పష్టం చేస్తున్నాయి.దానికి ఎవరి కారణాలు వారికి ఉన్నాయి. ఇదే కాదు ఉగాది విషయంలో కూడా ఎన్నోసార్లు వివాదాలు తలెత్తాయి. 1926 నుంచి మొన్నటి వరకు డజన్‌సార్లకుపైగా అభిప్రాయబేధాలు ఏర్పడ్డాయి. కొన్ని సందర్భాల్లో అయితే రాష్ట్ర ప్రభుత్వాలే ఇరకాటంలో పడ్డాయి. దేన్ని ప్రామాణికంగా తీసుకొని ఈ పండగలు ప్రకటించాలనే విషయం ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. చివరకు రెండు రోజులు పండుగ జరుపుకొన్న సందర్భాలు లేకపోలేదు. ఇప్పుడు సంక్రాంతి విషయంలో కూడా అదే జరుగుతున్నది. కొందరు 13వ తేదీ భోగీ చేసి 14వ తేదీన సంక్రాంతి పండుగ, 15న కనుమపండ నిర్వహిస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో 14నభోగీ, 15న సంక్రాంతి, 16కనుమపండగ నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా 15వ తేదీ సంక్రాంతి పండగని ప్రకటించింది. మొత్తం మీద తెలుగు ప్రజల్లో పండగల విషయంలో ఇటువంటి గందరగోళ పరిస్థితులు ఎదురుకావడం తరచుగా జరుగుతూనే ఉన్నాయి. అంతేకాదు పంచాంగాలు చూడండి. ఒక పంచాంగానికి,ఒక పంచాంగానికి పొంతన ఉండటంలేదు. రాశిఫలాలు గూర్చి ఎంతతక్కువ మాట్లాడితే అంత మంచిదేమో.ఇవి మూఢనమ్మకాలకు విశ్వాసాలకు సంబంధించినవే కావచ్చు. కానీ కోట్లాదిమంది వీటిని చూస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరుగుతున్నా అంతకు రెట్టింపుస్థాయిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి నుంచి బయటపడి ప్రశాంతత కొరకు దైవం పట్ల మొగ్గుచూపే వారి సంఖ్య క్రమేణా పెరుగుతున్నది. గతంలో 60ఏళ్ల దాటిన వారే గుడికి వెళ్లేవారు.ఈ వయసులో గుడులు, గోపురాలు ఎందుకని పిల్లలను వారించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.వయసుతో నిమిత్తం లేకుండా అందరూ దేవాలయానికి వెళ్తున్నారు. దేవుడికి సమర్పించే కానుకలు ఏ మేరకు సద్వినియోగం అవుతున్నాయో, మరి ఎంత మేరకు ఇతరులు కైంకర్యం అవుతున్నాయోనన్న అనుమానాలను ఆరోపణలను పట్టించుకోకుండా కోట్లాదిరూపాయలు సమర్పించుకుంటున్నారు. అదే సమయంలో దేవుడి సొమ్మును మింగి భూములను ఆక్రమించుకుంటున్న పెద్దల సంఖ్య కూడా పెరుగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో వేలాది దేవాలయాలుఅనేక సమస్యలతో సతమతమవుతున్నాయి. వందలాది ఎకరాలు ఉన్నదేవాలయాలు సైతం దీపంపెట్టే దిక్కులేదు. ప్రాచీన ఆగమశాస్త్రాలు ఇలా దేవుడి సొమ్మును భోంచేసిన వారు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటారో చాలా స్పష్టంగా పేర్కొన్నాయి. దేవుడి సొమ్ము దొంగలించినవారు ఎలాంటి బాధలు అనుభవిస్తారో కశ్యపశాస్త్రం వెల్లడిస్తున్నది. సంసారనిమగ్నుడైన మానవుడి మనోవేతలను పోగొట్టేందుకు సుఖదుఃఖాలను సమానంగా చూసేందుకు, పాపపుణ్యాలను వివరించి వాటి వల్ల సంభవించే ఫలితాలను తెలిపే సన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మకర్మిష్టులైన మనపూర్వీకులు ఎన్నో గ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యేరీతిలో తత్త్వ రహస్యాలతో ఎన్నో ఇతిహాసాలను అందించారు. వీటి ప్రామాణికతను,ప్రాముఖ్యతను ఆచరించడంలో ప్రజలకు అందించడంలో స్వామీజీలు, మఠాధిపతులుపోటీపడాలి. మఠాధిపతులు, స్వామీజీలు,సంతులు, యోగులు, సిద్ధాంతులు, పంచాంగకర్తలు తదితర పెద్దలు అందరూ పెద్ద మనసుతో ఆలోచించాలి. రాజకీయ నేతలు పాలకుల మెప్పుకోసం కొందరు స్వామీజీలు శాస్త్రాలను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో బలపడిపోతున్నది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పండుగల విషయంలో కూడా వివాదాలు సృష్టిస్తే మన శాస్త్రాలమీదనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది. పాలకులు కూడా ఇలాంటి ఆధ్యాత్మిక విషయాల్లో నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఆ విద్యలో ఆరితేరి సత్ప్రవర్తన కలిగి జనామోదం పొందిన పండితుల సలహా సంప్రదింపుల మేరకే నిర్ణయాలు తీసుకోవాలి.



సహనశీల లక్షణం సరికొత్త ఆలోచనలను రేకెత్తిస్తుంది. అది దేశానికి, సమాజానికి ఎంతో ప్రయోజనకరం.

- నరేంద్రమోడీ
ప్రధాన మంత్రి



కాశ్మీర్‌లో ప్రభుత్వ పాఠశాలలు, అసత్యాలను ప్రచారంచేస్తూ యువత ఉగ్రవాదంవైపు మళ్లేలా ప్రోత్సహిస్తున్నాయి. ఈ పరిస్థితి మారాలంటే మసీదులు, మదరసాలపై స్వల్ప నియంత్రణ అవసరం.

బిపిన్ రావత్
భారత ఆర్మీ ఛీఫ్ జనరల్

ప్రజావాక్కు



పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలు

పలు ప్రాంతాల్లో మాదక ద్రవ్యాల విక్రయాలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా మన దేశంలో గోవాలో ఈ జాడ్యం ఎక్కువగా ఉంది. అక్కడ విదేశీయులు బీచ్‌లో డ్రగ్స్ తీసుకుంటున్న దృశ్యాలు విచ్చలవిడిగా కనిపిస్తున్నాయి. వాటి బారిన పడి అనేక మంది యువకులు ఆరోగ్యం కోల్పోతున్నారు. ఒళ్లు తెలియనస్థితిలో అనేక నేరాలకు పాల్పడుతున్నారు. ధూమపానం, మద్యపానం, నల్లమందు, కొకైన్, హెరాయిన్ వంటి పదార్థాల వాడకం ఇంటినీ,ఒంటినీ ఎంతగా నాశనం చేస్తున్నాయో అందరికి తెలుసు. అలాంటి డ్రగ్స్ ఉత్పత్తి,రవాణా వినియోగాలను నియంత్రించాల్సిన ప్రభుత్వశాఖలు నిద్రమత్తులో జోగుతుండటమే పరిస్థితిని మరింత తీవ్రతరంచేస్తోంది.డ్రగ్స్ వల్ల యువత చెడిపోతోంది. సమాజంలో అశాంతి ప్రబలడానికి మూలకారణమవుతున్న మత్తుమందులపై సమరభేరి మోగించాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

ప్రజల సమస్యలను పట్టించుకోండి

ఇటు తెలంగాణ రాష్ట్రానికి అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వారధిగా ఉన్న నాగలదిన్నె బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలి. నాగలదిన్నె వంతెన 2009వ సంవత్సరంలో వచ్చిన వరదలకు పూర్తిగా పడిపోయినది. ఈ బ్రిడ్జి ఉన్నప్పుడు ఎమ్మిగనూర్, ఆదోని, మంత్రాలయం, బళ్లారికి ప్రాంతాలకు వెళ్లడానికి సౌకర్యవంతంగా ఉండేది. ఈ బ్రిడ్జి కూలిపోవడంతో చుట్టూ తిరిగిపోవలసి వస్తుంది. దీనివల్ల సామాన్య మానవులకు అధిక డబ్బు ఖర్చు అవుతుంది. అంతేకాక సమయం కూడా ఎక్కువవుతోంది. ఈ వంతెన లేని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలి

విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు తెలంగాణ సర్కారు నడుం బిగించడం హర్షణీయం. అనేక మార్గాల ద్వారా అక్రమంగా విద్యుత్‌ను దొంగతనంగా వాడుకుంటున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించడమూ ముదావహం. అయితే ఇంటి దొంగల పనిబట్టాలి.విద్యుత్ శాఖ సిబ్బంది లంచాలు తీసుకుంటూ ఇలాంటి అక్రమాలకు చోటు ఇస్తున్నారు. అక్రమంగా వినియోగిస్తున్న వారిఆస్తులు జప్తు చేస్తామని ఐదు ఏళ్లపాటు కనెక్షన్ రద్దుచేస్తామని అంటున్నారు.

-కె.నాగరాజు, హైదరాబాద్

సందేశాత్మక సినిమాలు రావాలి

నాటితరంలో సినిమాలు వినోదభరితంగా, కళాత్మకంగా ఉండేవి. చక్కని సాహిత్యం,సంగీతం, ముచ్చట గొలిపే నటీనటుల వేషధారణ, మనస్సులను ఆకట్టుకునే నటన, వెరసి కుటుంబమంతా కలిసి చూసి ఆనందించే చక్కని సినిమాలు నాటి తరానికే సొంతం.కొన్ని సినిమాలు 50సంవత్సరాల క్రితం వచ్చినా నేటికీ టివిలో కుటుంబ సభ్యులతో కూర్చొని చూసి ఆనందించే వెసులుబాటుఉంది.దురదృష్టవశాత్తు నేడుపరిస్థితిమొత్తం మారిపోయింది. మన సంప్రదాయాలు, కట్టుబాట్లు, విదేశీ సంస్కృతి వెంట పరుగులు ప్రారంభించారు మన సినీ పరిశ్రమ వారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

గుట్కాలను నిషేధించాలి

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా గుంటూరుజిల్లాలో జోరుగా సాగుతోంది. నిషేధిత గుట్కాలు, ఇతర పొగాకు పదార్థాల విక్రయాలు బహిరంగంగా సాగుతున్నాయి. ముఖ్యంగా ఆస్పత్రులు, బస్టాండ్, రైల్వేస్టేషన్, దేవాలయాలు, విద్యాసంస్థలు ఇతర ముఖ్య కూడళ్ల వద్ద పాన్‌షాపులలో గుట్కా పాకెట్లు వేలాడుతూ కనిపిస్తున్నా పట్టించుకునే నాధుడే లేడు.

-ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

వెనుకబడిన విద్యావ్యవస్థ

ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలలో కోట్లాది రూపాయల వ్యయంతో అమలు చేసిన బయోమెట్రిక్ విధానం అపహాస్యం పాలవుతోంది. వేలాది పరికరాలను ఒకటి,రెండు కంపెనీల నుండి మాత్రమే కొన్నారని, ఇందులో గణనీయమైన అవినీతి జరిగిందన్న ఆరోపణలపై ప్రభుత్వం తక్షణం స్పందించి సమగ్ర దర్యాప్తు చేపట్టాలి.ఈ విధానంద్వారా టీచర్ల హాజరు గత 2 నెలల్లో పది శాతం దాటకపోవడం పర్యవేక్షణా వైఫల్యాన్ని సూచిస్తోంది.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఇసుక అక్రమరవాణాను నిరోధించాలి

పచ్చనిపొలాలు, ప్రకృతిసిద్ధమైన అడవులు,సముద్రతీరప్రాంతాలు ఆంధ్రప్రదేశ్‌కు లభించిన వరం. వీటితో పర్యావరణ సమతుల్యం, సమస్త జీవరాసులకు ఆలవాలంగా నిలుస్తుంది. ఇసుకతోకూడిన తిన్నెలతో సముద్రతీరం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుంది. తీరప్రాంతంలోగల ఇసుకను అక్రమార్కులు లక్షల క్యూబిక్ మీటర్లు రాత్రికిరాత్రే సుదూర ప్రాంతాలకు తరలిపోతున్నా పాలకులు పట్టించుకున్న జాడలేదు.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

నిధుల కొరతలో నగరాభివృద్ధి సంస్థలు



గుత్తా హరిసర్వోత్తమ నాయుడు

'దేశంలో పట్టణీకరణ వేగంగా జరుగుతోంది. వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాలూ అది లాభసాటి కాదని పట్టణబాట పడుతున్నాయి. ఫలితంగా ఏ పట్టణం చూసినా జనాభాతో రద్దీగా ఉంటోంది. జనాభా పెరుగుతున్న స్థాయిలో పట్టణాల్లో అభివృద్ధిలేదు. మౌలిక వసతులనేవి పెద్ద సమస్యగా మారాయి. వాటిని అధిగమిస్తేనే పట్టణాల్లో వాతావరణం బాగుంటుంది. లేకపోతే ఢిల్లీ తరహాలో కాలుష్యం పెరిగిపోయి ప్రజలు ఇబ్బంది పడాల్సివస్తుంది.' అని ప్రముఖ ఆర్థికవేత్త మాంటెక్‌సింగ్ అహ్లువాలియా హెచ్చరించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇటీవల జాతీయ ఆర్థికసంఘం (ఐఈఏ) సమావేశాల ముగింపు సభలో ఆయనచేసిన కీలకోపన్యాసం చర్చనీయాంశమైంది.పంచసూత్రాల ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లో పురపాలక సంఘాల అభివృద్ధికి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిధుల పంట పండించనుంది. రెండేళ్లలో రూ.10వేల కోట్లమేర ప్రోత్సాహకంగా అందించేందుకు ప్రణాళికలు రచించింది. పురపాలక సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వాలకు 2019 నాటికివీటిని అందచేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పురపాలక సంఘాలు నాణ్యమైన సేవలందించడంతోపాటు వనరులను పెంపొందించుకునేలా ప్రోత్సహించడమే దీని లక్ష్యం. ఇందుకోసం పురపాలక సంఘాలు ఐదు అంశాల్లో అర్హత సాధించాల్సి ఉంటుంది. మౌలిక విధుల్లో కార్యదక్షత, రుణసామర్థ్యం, చరిత్రలో సుప్రసిద్ధ సంస్థలచే గుర్తింపు, గత ఐదేళ్లలో ఆర్థిక క్రమశిక్షణ, భూ వ్యవహారాల్లో చక్కని పనితీరు, పురపాలక సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యం ప్రాతిపదికగా నిర్ణయిస్తుంది. ఇందులో మొదటి అంశానికి సంబంధించి నిర్దేశిత సమయానికి జనన, మరణ ధృవపత్రాలు జారీ, దరఖాస్తు చేసిన 24 గంటల్లోగా నిర్మాణ అనుమతులు వంటివి పరిశీలిస్తారు. ఒకవేళ దరఖాస్తును తిరస్కరిస్తే ఆ సమయంలోనే పూర్తి చేయాలి. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా భూహక్కుల చట్టాన్ని సమర్థంగా అమలు చేయాల్సి ఉంటుంది. రుణసామర్థ్య చరిత్రకు సంబంధించి కేంద్ర మంత్రిత్వశాఖ ఆయా పురపాలక సంఘాలను,బ్యాంకులు, ఇతర సంస్థలచే మదింపు చేయిస్తుంది. వాటి ఆర్థికాభివృద్ధి సామర్థ్యాన్ని అంచనా వేయిస్తుంది. అలాగే పురపాలక సంఘాలు ఆర్థిక స్వయం సమృద్ధిని సాధించేలా రాష్ట్రాలు విధానాలను రూపొందించాల్సి ఉంటుంది. ఆదాయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు, పురపాలక సంఘాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలోవాటా ఉంటుంది. పురపాలక సిబ్బందిలో వృత్తిపరమైన సమర్థత, నైపుణ్యాలు కూడా అవసరమవుతాయి. తొలిసారి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ 2014,2015 సంవత్సరాల్లో పురపాలక సంఘాల పనితీరు ఆధారంగా రూ. 900 కోట్ల ప్రోత్సాహకాలను అందచేసింది. నగరాల్లో ప్రజారవాణాకు విద్యుత్ వాహనాలు కొనుగోలు చేయాలని కేంద్రం 'ఫేమ్ ఇండియా' పథకాన్ని ప్రవేశపెట్టింది. పది లక్షలకుపైబడి జనాభా కలిగిన నగరాల నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలను ఆహ్వానించింది. వీటి వినియోగం వల్ల పెద్దనగరాల్లో కాలుష్యం తగ్గుతుందని పేర్కొంది. విద్యుత్ బస్సులు, నాలుగుచక్రాల వాహనాలు, ప్రయాణీకుల కార్లు, మూడుచక్రాల వాహనాలను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి కేంద్ర భారీ పరిశ్రమల శాఖా ప్రతిపాదనలు కోరింది. ఫేమ్ ఇండియా పథకం కింద నగరాల్లో బహుళఅంచెల ప్రజారవాణా వ్యవస్థలో విద్యుత్ వాహనాలను ప్రోత్సహించడానికి చేపడుతున్న ప్రయోగాత్మక ప్రాజెక్టు ద్వారా వీటిని ఆహ్వానించారు.ఎంపికైన నగరానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.105కోట్లకు మించకుండా నిధులందిస్తారు. గరిష్టంగా ఒక్కో నగరంలో విద్యుత్‌తో నడిచే వంద బస్సులతో పాటు నాలుగు చక్రాల ప్రయాణీకుల కార్లు, మూడు చక్రాల వాహనాలను కొనుగోలు చేస్తారు. ఈ నిధులకు తోడు ఛార్జింగ్‌కు సంబంధించిన మౌలిక వసతుల ఏర్పాటుకు ఒక్కో నగరానికి గరిష్టంగా రూ. 15 కోట్లు అందిస్తారు. నగర జనాభా, అక్కడ సరాసరి కాలుష్య స్థాయి, నమోదైన వాహనాల సంఖ్య, స్వచ్ఛ అభియాన్‌లో ర్యాంకు, ప్రతిపాదిత ఆకర్షణీయ నగరాల్లో ఆ నగరం ఉందా వంటి అంశాలను ఎంపిక కోసం పరిశీలిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పాటుచేసిన ఐదు నగరాభివృద్ధి సంస్థల (యుడిఏ) పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ప్రభుత్వం ఒక్కో సంస్థకు ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ఏడాది క్రితం రూ. 10 కోట్లు చొప్పున కేటాయించినా నిధులు విడుదల కాలేదు. అరకొర సిబ్బంది,చాలీచాలని సౌకర్యాలతో ఈ సంస్థలు కొట్టుమిట్టాడుతున్నాయి. చాలాచోట్ల కనీసం సమాచార నమోదు ఉద్యోగులూ లేరు. కేటాయించిన ఇతర కొద్దిపాటిఅధికారులు ఏ పనిచేయడానికి అవకాశం లేక మిన్నకుండిపోతున్నారు. ఏపీలో ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడ,తిరుపతి, పుట్టపర్తి కేంద్రాలుగా నాలుగు నగరాభివృద్ధి సంస్థలుఉన్నాయి. పట్టణీకరణ పెరుగుతున్న దృష్ట్యా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి,మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ, ప్రభుత్వం కొత్తగా అనంతపురం, కర్నూలు, కాకినాడ, నెల్లూరు, మచిలీపట్నం ప్రధాన కేంద్రాలుగా ఐదు నగరాభివృద్ధి సంస్థలను ఏర్పాటుచేసింది. చుట్టుపక్కల ఉన్న నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు,మండలాలను కలిపి వీటినిగతంలో ప్రారంభించారు. ఆయా నగరపాలక సంస్థల కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న భవనాల్లో నగరాభివృద్ధి సంస్థ తాత్కాలిక కార్యాలయాలను ప్రారంభించారు. కొత్తగా ఏర్పాటు అయిన ఈ సంస్థలకు రూ. 100 కోట్లు చొప్పున వివిధ కార్యక్రమాల కోసం కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం అప్పట్లో ప్రకటించింది. కార్యాలయాలు, ఉద్యోగులు, సదుపాయాల కోసం రూ.10 కోట్లు చొప్పున మొదట విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. అయితే ఆర్థికశాఖ అభ్యంతరాలతో ఆ నిధులు విడుదల కాలేదు. పట్టణ ప్రణాళికా విభాగం నుంచి ఐదుచోట్ల కలిపి పది మందికిపైగా వివిధస్థాయిల్లోని అధికారులను ఈ నగరాభివృద్ధి సంస్థలకు బదిలీ చేశారు.సాంకేతిక కారణాలతో గత కొన్ని నెలలుగా వీరికి జీతాలు కూడా అందడంలేదు. అభివృద్ధి నిధుల విడుదల కోసం పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో తదుపరి కార్యకలాపాలపైఅధికారులు దృష్టిసారించడం లేదు.

నగరాభివృద్ధి సంస్థలకు కొత్త లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులపై వచ్చే రుసుములే ప్రధాన ఆదాయవనరు. కొత్తగా ఏర్పడిన సంస్థల్లో పట్టణ ప్రణాళిక అధికారులకు అధికారాలు బదలాయించినా, ప్రభుత్వ ఆదేశాలతో కొత్తప్లాన్లు యధావిధిగా వాటి పరిధిలోని నగరపాలక, పురపాలక సంఘాలు,పంచాయతీల అధికారులే ఆమోదిస్తున్నారు.వీరువసూలుచేసే అభివృద్ధి రుసుములను నగరాభివృద్ధి సంస్థలకు జమచేయాల్సి ఉన్నా ప్రభుత్వం నుంచి ఆదేశాలు లేవంటూ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో కార్యాలయ నిర్వహణ ఖర్చులకూ నగరాభివృద్ధి సంస్థల్లో వెంపర్లాడే పరిస్థితి నెలకొంది. కొత్తగా ఏర్పాటైనవి కావడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా వీటికి ప్రత్యేకంగా ఎలాంటి కేటాయింపులు లేవు. ఈ సంస్థల్లో అభివృద్ధిపనులకు మాస్టర్‌ప్లాన్ తయారు చేయాలని గత ఏడాది చివర ఏపీ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. మచిలీపట్నం పట్టణాభివృద్ధి సంస్థ రూపొందించిన బృహత్ ప్రణాళిక తరహా ముసాయిదా తయారీకి చర్యలు తీసుకోవాలని సూచించింది. నగరాభివృద్ధి సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాలకూ స్వయంగా వెళ్లి అక్కడ ప్రస్తుత భౌగోళిక పరిస్థితులు, భవిష్యత్ అవసరాలు గుర్తించి మాస్టర్‌ప్లాన రూపొందించాలి. ప్రస్తుతం ఈ సంస్థల్లో పట్టణ ప్రణాళిక విభాగాల నుంచి వచ్చిన ఒకరిద్దరు అధికారులు తప్పితే క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన సిబ్బంది కూడా లేరు. ఖర్చుతో కూడిన విషయమైనా ప్రభుత్వం నుంచి రూపాయి కేటాయింపు జరగలేదు. దీంతో తదుపరి చర్యలు తీసుకోవడానికి అధికారులు సాహసించడం లేదు. కర్నూలు, నెల్లూరుల్లో తప్ప మిగతా చోట్ల వీటికి పాలకవర్గాలు లేకపోవడంతో కలెక్టర్ ఛైర్మన్‌గా, నగరపాలక సంస్థల కమిషనర్లు వైస్ ఛైర్మన్లుగా వ్యవహరిస్తున్నారు. నిధుల కొరత కారణంగా వీరు కూడా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు.

ఏపీలోని వివిధనగరాభివృద్ధి సంస్థల ఛైర్మన్లు, వైస్-ఛైర్మన్ల బృందం 'పట్టణ ప్రణాళిక, పట్టణాభివృద్ధి' అనే అంశంపై అధ్యయన యాత్ర చేపట్టింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఈ బృందం పర్యటించేందుకు వీలుగా గత ఏడాది చివరిలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముంబాయి, అహ్మదాబాద్, జైపూర్, హరియాణా, నోయిడా తదితర ప్రాంతాల్లో 13మంది సభ్యుల బృందం అధ్యయనం చేసేందుకు అనుమతించింది. ఈ ఏడాది జనవరి 20లోగా అధ్యయన యాత్రను పూర్తి చేయాలి. తర్వాత 15 రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక అందచేయాల్సి ఉంది. మరోవైపు జాతీయ రహదారుల వెంట ఉన్న నగరాలు, పట్టణాల్లో ఔటర్, ఇన్నర్ రింగురోడ్లను ఏర్పాటు చేయాలని ఏపీ తెలంగాణ రాష్ట్రాలు నిర్ణయించాయి.భారీ వాహనాలు, ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాలు నగరాలు, పట్టణాల్లోకి రాకుండా బయటి నుంచే వెళ్లిపోయేలా బాహ్య వలయ రహదారులను నిర్మించనున్నారు. పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆయా నగరాలు, పట్టణాల్లో అంతర్ వలయ రోడ్లు ఏర్పాటు చేస్తారు. నగరాలు, పట్టణాల నుంచి వెళ్తున్న జాతీయ రహదారులను విస్తరించడం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు కష్టతరమవుతోంది. భూసేకరణ ఖరీదైన ప్రక్రియ కావడంతోపాటు,ఇళ్లుదుకాణ సదుపాయాలను కోల్పోతున్న ప్రజలకు పునరావాసం కల్పించడం సంక్లిష్టంగా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో నగరాలు,పట్టణాలకు ఔటర్‌రింగ్ రోడ్లు ఉండాలని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. వీటి నిర్మాణంలో ఆయా ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి, స్థిరాస్థి వ్యాపారం భారీగా పుంజుకుంటుందని, కొత్తగా పరిశ్రమలు, కంపెనీలుకూడా భారీగా తరలివచ్చే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నాయి. కేంద్రప్రభుత్వ అనుమతులు, ఆర్థిక సాయంతో పాటు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) బిల్డ్ ఆపరేట్ ట్రాన్సిట్(బిఓటీ) పద్ధతుల్లో నిర్మించనున్నారు.జాతీయ, రాష్ట్రరహదారులున్న నగరాలు, పట్టణాల,గ్రామాల్లో విపరీతంగా శబ్ద, వాయుకాలుష్యం పెరిగిపోతోంది. వీటిని అధిగమించడంతో పాటు ప్రజల ట్రాఫిక్ కష్టాలను తొలగించవచ్చు. రహదారులు నిర్మాణం ఎంతోఅవసరం. సమగ్రాభివృద్ధి మౌలికసదుపాయాల కల్పనకు ప్రభుత్వాలు పాటు పడాలి.

పేరుకుపోయిన వినియోగదార్ల కేసులు

కె.అమర్

దేశం మొత్తం మీద వినియోగదారుల కోర్టుల్లో 4.5 లక్షలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో ఎక్కువ శాతం జిల్లా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నవే. 29 రాష్ట్రాలు, ఏడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ కేసులు పేరుకుపోయాయి. జిల్లాస్థాయి ఫోరమ్‌లలో సరైనసిబ్బంది లేకపోవడమే దీనికి కారణం. ఆగస్టు రెండవ తేదీ వరకు తాజా పరిస్థితిని పరిశీలిస్తే జిల్లా వినియోగదారుల కోర్టుల్లో 20 శాతం వరకు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.500 జిల్లాకోర్టు ఫోరమ్‌లలో మొత్తం 1884 ఉద్యోగాలు మంజూరుకాగా, 383 ఉద్యోగాలు భర్తీ కాకుండా ఉన్నాయి. ప్రతి జిల్లా వినియోగదారుల ఫోరానికి ప్రెసిడెంట్, సభ్యులు ఉంటారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల సంఖ్య గతకొన్నాళ్లుగా పెరిగిపోతుండడంతో కొన్ని రాష్ట్రాల కమిషన్లు, జిల్లా ఫోరాలు కేసులుత్వరగా పరిష్కారం కావడానికి లోక్ అదాలత్‌ల సహకారం తీసుకొంటున్నాయి.కేంద్రప్రభుత్వం ఈసమస్యను దృష్టిలోపెట్టుకుని జిల్లా ఫోరాల్లో అధ్యక్షుడు, సభ్యుల స్థానాలను భర్తీ చేయడానికి తగినచర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు సూచించింది. అలా భర్తీఅయితే ఏ వినియోగదారుల ఫోరమ్ కూడా పని చేయకుండా ఖాళీగా ఉండవని సూచించింది. ఒకవైపు కేసుల సంఖ్య పెండింగ్‌లో పెరుగుతుండగా మరోవైపు ఈ కోర్టుల పటిష్టతకు ప్రభుత్వం మంజూరుచేసే నిధులశాతం రానురాను తగ్గిపోతోంది.2015-16లోరూ.2331.08లక్షలవరకు నిధులు మంజూరు కాగా2016-17లో 965.75లక్షలకు తగ్గడం గమనార్హం.

వినియోగదారుల ఫిర్యాదుల దస్త్రాలు కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉండడానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, హర్యానా వంటిరాష్ట్రాల్లో రాజకీయవర్గాల పెత్తనం,ముఠాల సంస్కృతి వినియోగదారుల వేదికలను నీరుకారుస్తున్నాయి. అందుకనే కేంద్రం వినియోగదార్ల వేదికలకు న్యాయస్థానాల స్థాయిలో అధికారాలను కట్టబెట్టడానికి నడుంకట్టింది. జిల్లా,రాష్ట్ర స్థాయి ఫోరాలన్నిటికీ పటిష్ఠంగా హక్కులు కల్పించడానికి ప్రయత్నిస్తోంది. సాధారణంగా వినియోగదారుల ఫిర్యాదులు అందిన తర్వాత మూడునెలల్లో వాటిని పరిష్కరించాల్సి ఉన్నా ఏళ్లు గడుస్తున్నా పరిష్కారం కావడం లేదు. జిల్లా,రాష్ట్రస్థాయి వినియోగదార్ల వేదికల్లో వందలకొలది సిబ్బంది ఖాళీలు భర్తీ కావడంలేదు.ఫలితంగా దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు లక్షల కేసులు పేరుకుపోయాయి. ప్రతి ఫోరానికి తగిన సిబ్బందిని, పోలీస్‌అధికారిని నియమించి ఎప్పటికప్పుడు వారెంట్లు జారీ అయ్యేలా చూడాలని కేంద్రం యోచిస్తోంది. ఈ విధానం సత్వరం అమలులోకి వస్తే వినియోగదారులకు జరుగుతున్న మోసాలు చాలా వరకు తగ్గుతాయి. దోషులకు శిక్షపడుతుంది.

వినియోగదారుల ఫోరాల ఉత్తర్వుల్లో ఏమాత్రం జాప్యం పనికిరాదని, అవసరమయితే అదనంగా కొన్ని ఫోరాలను ఏర్పాటు చేయడానికి కూడా కేంద్రం యోచిస్తోంది.ఈ ఉత్తర్వుల అమలులో జాప్యం, వైఫల్యం ఏమాత్రం జరిగినా 'కోర్టు ధిక్కరణ'గా భావించి శిక్ష విధించడం జరుగుతుంది. ఇవన్నీ సక్రమంగా అమలు జరగడానికి ప్రత్యేకవ్యవస్థను ఏర్పాటు చేసే యోచన ఉంది. దాదాపు అన్నిరాష్ట్రాల్లో వినియోగదార్ల ఫోరాలు, వేదికలు ఉన్నా కనీస వసతులు లేవు.ప్రస్తుతం ఇ-కామర్స్ వంటి అత్యంత ఆధునిక సాంకేతిక పద్ధతులు అమలులోకి వచ్చాయి. ఈ పద్ధతులను సరిగ్గా అన్వయించుకుంటే వినియోగదార్ల ఫిర్యాదుల పరిష్కారం ఏమంత కష్టం కాదు. డెబిట్, క్రెడిట్ కార్డులు, ఇంటర్నెట్ ద్వారా నగదు రహిత సేవలు అందుతున్నాయి.అలాగే ఆన్‌లైన్ ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఈ వ్యవహారాలపై తలెత్తే వివాదాల పరిష్కారానికి ఇటీవలనే బెంగళూరు జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటయింది. ఇటువంటి కేంద్రాలను దేశంలోని నగరాలన్నిటిలో విస్తరింపచేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ మేరకు కొత్తగా శాసనాన్ని అమలులోకి తేడానికి బిల్లును ప్రతిపాదించింది. ఈ బిల్లు అమలులోకి వస్తే వస్తు నాణ్యతలో తేడా ఉండదు. సేవల్లోలోపాలు ఉండవు. వినియోగదారులు సంతృప్తి పడేలా అన్నీ సవ్యంగా జరుగుతాయి. ఒకవేళ ఏవైనా అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు వస్తే వాటిని వెన్వెంటనే పరిష్కరించి న్యాయం చేకూరుస్తారు. దగాలు, మోసాలకు పాల్పడిన వారికి కోర్టుల రీతిలో శిక్షలు విధిస్తారు. వినియోగదారులు ఇప్పుడు ఏ సర్వీస్‌కైనా ఆన్‌లైన్ విధానాన్ని వినియోగిస్తున్నారు. ఉదాహరణకు హైదరాబాద్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీసంస్థ (టిఎస్‌పిడిసిఎల్)లో ఇటీవల ఆన్‌లైన్ బిల్లింగ్‌సరిగ్గా జరగడంలేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అందువల్ల వినియోగదారులు చాలామంది ఎలక్ట్రికల్ రెవెన్యూ ఆఫీస్ (ఈఆర్‌ఒ),ఈ సేవా కేంద్రాలనే ఆశ్రయించవలసి వస్తోంది. ఈ సందర్భంగా వినియోగదారులు ఫిర్యాదు లుచేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. గ్రేటర్ హైదరాబాద్‌లో 40 లక్షల విద్యుత్ కనెక్షన్ల నుంచిప్రతినెలా విద్యుత్ బిల్లుల రూపంలోరూ.440 కోట్ల నుంచి రూ.445 కోట్లవరకు లభిస్తోంది. కానీ డిస్కం ఖాతా ఆన్‌లైన్ ద్వారా 11శాతం మాత్రమే ఆదాయం చేరుతోంది. రంగారెడ్డి నార్త్ సర్కిల్‌లో ఆన్‌లైన్ బిల్లింగ్ రికార్డుస్థాయిలో 20.5 శాతం నమోదవుతుండగా,హైదరాబాద్‌నార్త్‌సర్కిల్‌లో17శాతం, సెంట్రల్ సౌత్‌లో 12 శాతం,రంగారెడ్డి ఈస్ట్ సర్కిల్‌లో 6 శాతం, సౌత్‌లో అత్యల్పంగా రికార్డవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో వినియోగదారులకు కొత్తచట్టంన్యాయం చేకూరుస్తుందన్న ఆశకలుగుతోంది. రూ.50 వేలకుపైగా బకాయిపడిన వినియోగదారల పేర్లు,సర్వీస్ నెంబర్, తదితర వివరాలు ఎప్పటికప్పుడు పరిష్కరించకపోవడంతో బకాయిదారుల పేర్లు జాబితాలో కన్పిస్తున్నాయని కొందరు ఆగ్రహిస్తున్నారు. ఇలాంటి పొరపాట్లు జరిగేటప్పుడే వినియోగదారులు ఫోరాలను ఆశ్రయించవలసి వస్తుంది.అటువంటి ఫోరాలకు న్యాయ పరిరక్షణ అధికారాలను కట్టబెడితే వినియోగదారులకు రక్షణకవచంలభించినట్టే.



వార్తల్లోని వ్యక్తి

ఆంధ్రకు ప్రత్యేక గవర్నర్ అవసరమే!

డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

రెండు తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసింహన్‌పై మొన్న కేంద్రంలో అధికార పార్టీకి చెందిన ఇద్దరు ప్రముఖులు తీవ్రమైన విమర్శలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీ అయిన తెలుగుదేశం పార్టీకి బి.జె.పి మిత్రపక్షం. గవర్నర్‌పై తీవ్ర విమర్శలు చేసి ఆయనను మార్చాలని కోరిన బిజెపి నాయకులు ఒకరు విశాఖపట్నం ఎమ్.పి. కంభంపాటి హరిబాబు. ఆయన ఆంధ్రప్రదేశ్ బిజెపికి అధ్యక్షులు కూడా. రెండవ వారు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బిజెపి ఫ్లోర్ లీడర్ పెనుమత్స విష్ణుకుమార్ రాజు. వీరిద్దరు కూడా ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన 'నాలా' బిల్లును అంతకు పూర్వం ఆర్డినెన్స్ రూపంలో పంపితే, గవర్నర్ తిరస్కరించారని దాన్నే రెండు సభలు అసెంబ్లీ, కౌన్సిల్ బిల్లు రూపంలో ఆమోదించినా, గవర్నర్ నెల రోజులుగా తొక్కిపట్టారని ఆ ఇద్దరు నాయకుల ఆరోపణ. అంతేకాక, రెండు రాష్ట్రాలను సమానంగా చూడవలసిన ఉమ్మడి గవర్నర్ ఆంధ్రప్రదేశ్‌ను 'సవతి తల్లి ప్రేమ'తో చూస్తున్నారని సరిగా అవే మాటలలో కాకపోయినా -విమర్శించారు. (ఈ వ్యాసం రాస్తున్న సమయంలో 'నాలా' బిల్లును గవర్నర్ ఆమోదించారని వార్త) అదిఅలావుంచితే, ఇటీవల తెలంగాణాలోని కాంగ్రెసు పార్టీ ప్రముఖులు కొందరు గవర్నర్‌ను కలుసుకున్నప్పుడు ఆయనతో తీవ్రమైన వాగ్వాదానికి దిగారు. నిష్పాక్షికంగా వుండవలసిన గవర్నర్ అధికార పార్టీ అయిన టి.ఆర్.ఎస్‌ను వెనకేసుకుని వస్తున్నారని ఆరోపించారు. అంతేకాదు 'మీరు ముఖ్యమంత్రిని, మంత్రి అయిన ఆయన కుమారుని అతిగా విమర్శిస్తున్నా'రని కాంగ్రెస్ నాయకులను గవర్నర్ విమర్శించే సరికి వారు గవర్నర్‌పై ప్రతి విమర్శ చేశారు. 'ప్రతిపక్షంగా అది మా బాధ్యత. గవర్నర్‌గా రాజకీయాలకు, రాజకీయపార్టీలకు అతీతంగా వుండవలసిన మీరు ప్రభుత్వాన్ని వెనకవేసుకు రావడమేమి'టని కాంగ్రెసు నాయకులు ఆయనను ప్రశ్నించారు.

ఏదిఏమైనా, తెలంగాణా కాంగ్రెస్ నాయకులతో గవర్నర్ వ్యవహరించవలసిన తీరు 'అది' కాదనడం నిర్వివాదం. కాగా, గవర్నర్ నరసింహన్ సమర్థుడు, సౌమ్యుడనడంలో సందేహం లేదు. ఆయన ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమలో పోలీసాఫీసరుగా జీవితాన్ని ప్రారంభించినందువల్ల నేమి, రాష్ట్ర విభజన జరిగే సరికే దాదాపు నాలుగేళ్లుగా ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ గా ఆయన పని చేసినందు వల్లనేమి ఆయనకు రెండు తెలుగు ప్రాంతాల పరిస్థితులు, ప్రభావాలు, రాజకీయాలు కరతలామలికం కాబట్టి, ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఆయననే ఉమ్మడి గవర్నర్‌గా కొనసాగించడం సముచితమని కేంద్ర ప్రభుత్వం భావించింది. అప్పటి కది సముచితమైన నిర్ణయమే. అయితే, ఆయన ఉమ్మడి గవర్నర్‌గా అప్పుడే మూడున్నర సంవత్సరాలు పూర్తి చేశారు. కాని, గవర్నర్‌మరో రాష్ట్ర రాజధానిలో వుండి, ఆంధ్రప్రదేశ్ 'ఇన్‌చార్జి' గవర్నర్‌గా, తాత్కాలిక గవర్నర్‌గా వ్యవహరిస్తున్నట్లు అభిప్రాయం కలగడం సహజం. మొన్న బిజెపి శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు అన్నట్టు గవర్నర్‌గారు ఈ మూడున్నర సంవత్సరాలలో ఇంతవరకు ఎప్పుడైనా పట్టుమని పది రోజులు ఆంధ్రప్రదేశ్‌లో వున్నారా? అంటే లేదు. ఏదో పొరుగు రాష్ట్రం గవర్నర్ 'చుట్టపుచూపుగా' పక్క రాష్ట్రాన్ని అప్పుడప్పుడు సందర్శించినట్టుగా వున్నది. కాని ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా ఒక గవర్నర్ వున్న భావన కలగడం లేదు. అందుకు తగ్గట్టు ఆయన ఆంధ్రప్రదేశ్ పట్ల విచక్షణా భావంతో వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం కూడా ఆ రాష్ట్రంలో కలుగుతున్నది. ప్రత్యేకంగా గవర్నర్ లేకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు కొన్ని విషయాలలో నష్టం జరుగుతున్నదన్న భావం కూడా ఆ రాష్ట్ర రాజకీయ వర్గాలలో కలుగుతున్నట్టు మొన్నటి బిజెపి నాయకుల ప్రకటన వల్ల తేటతెల్లమవుతున్నది.

ఎనిమిది సంవత్సరాలుగా

నిజానికి ఇప్పటికి సరిగా ఎనిమిది సంవత్సరాల నాడు 2010 జనవరిలో అప్పటికి ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గా వున్న ఇ.ఎస్.ఎల్. నరసింహన్‌ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు. అంతకు పూర్వం ఆయన ఆ రాష్ట్రానికి డి.జి.పిగాను, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గాను పనిచేసిన సుదీర్ఘ పరిపాలనానుభవం సంపాదించారు. సాధారణంగా గవర్నర్ పదవి కాలపరిమితి అయిదేళ్లు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఆ పరిమితిని కొద్ది కాలం కేంద్రం పొడిగించవచ్చు.కాని, నరసింహన్ గవర్నర్ పదవీకాలపరిమితి ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గా కూడా కలుపుకుంటే మొత్తం ఆయన 11 సంవత్సరాలుగా గవర్నర్ పదవిలోవున్నారు. అంటే రెండు టెరంలు మించి పోయింది. దేశంలో ఇంతకాలం గవర్నర్‌గా వున్న వారెవ్వరూ కనిపించడం లేదు. ఒక్క పద్మజానాయుడు తప్ప! ఆమె ప్రధాని నెహ్రూ హయాంలో పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా ఏడు సంవత్సరాలు పనిచేశారు! కాగా, కావాలంటే కేంద్రం నరసింహం గారిని తెలంగాణా గవర్నర్‌గా కొనసాగిస్తూ పెద్ద రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా గవర్నర్‌ను నియమించే విషయాన్ని పరిశీలించడం అత్యవసరం. వాంఛనీయం కూడా.

సగటు తండ్రిగా..తాతగా..నారావారిపల్లిలో సిఎం



హెరిటేజ్ సంస్థలో కుటుంబ సమేతంగా ఉద్యోగులతో గడుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



నారావారిపల్లిలో ఎడ్ల బండిని తోలుతున్న నటుడు బాలకృష్ణ

తిరుపతి, ప్రభాతవార్త ప్రతినిధి: సాధారణ కుటుంబాల్లో సగటు తండ్రి ఏ విధంగా ఉంటారో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారావారిపల్లిలో అలాగడుపుతున్నారు. శనివారం సాయంత్రం నారా వారిపల్లికి వెళ్లిన ముఖ్యమంత్రి తన బంధువులను అందరిని ఆప్యాయంగా పలకరించారు. అప్పటికే అక్కడకు చేరుకున్న సతీమణి భువనేశ్వరి బంధువులతో కలవిడిగా గడుపుతూ వచ్చారు. గ్రామస్థులను పలకరిస్తూ, వారిని ఆట పాటలతో ముంచెత్తారు. నారావారిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి కూడా తన బంధవులను అందరినీ పలకరించారు. బావ బాగున్నారా, చిన్నాన్న ఎలా ఉన్నారు. మామ ఆరోగ్యం బావుందా అంటూ బంధువలను పేరు పేరునా పలకరించారు. రాత్రి భోజనం ముగించారు. ఉదయం భోగి మంటలు వేసుకున్నారు. ఇందులో చంద్రబాబు పాల్గొనకపోయినా, భువనేశ్వరి, నటుడు, హిందుపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, ఆయన సతీమణి భోగిమంటల్లో చలికాచుకున్నారు. సంక్రాంతి సందర్భంగా భోగి పండుగ రోజు తయారు చేసే ఆహార పదార్థాలను తయారు చేయించారు. అయితే ముఖ్యమంత్రి మాత్రం అతి తక్కువ ఆహారం తీసు కున్నట్లు తెలిసింది. అల్పాహారం తీసుకునే సమ యంలో మంత్రి లోకేష్, బాలకృష్ణ, భువనేశ్వరి సోదరీమణులు లోకేశ్వరి, ఉమామహేశ్వరి, బాలకృష్ణ సోదరుడు రామకృష్ణ, లోకేష్ సతీమణి బ్రాహ్మణి, మనుమడు దేవాన్ష్ కలసి అల్పాహారం తీసుకున్నారు. ఆ సమయంలో మనుమడికి కొసరి కొసరి తినిపించారు. అక్కడ నుంచి కుటుంబు సమేతంగా తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలో దర్శనం అయిన తరువాత నేరుగా కొంగర వారి పల్లి సమీపంలోఉన్న హెరిటేజ్ కార్యాలయం చేరుకున్నారు. అక్కడ ఉద్యోగులకు కొద్దిసేపు గడిపారు. అదే సమయంలో నటుడు బాలకృష్ణ తిరుపతికి చేరుకుని, కృష్ణతేజ థియేటర్‌లో జైసింహా సినిమాను తిలకించారు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన అభిమానులతో ఫోటోలు, సెల్ఫీలు దిగారు. తరువాత ఆయన నారావారిపల్లికి చేరుకుని, ఎండ్ల బండిని సరదాగా నడిపారు. ముఖ్యమంత్రి మాత్రం హెరిటేజ్ నుంచి నారావారిపల్లి చేరుకుని, మధ్యాహ్నం భోజనం చేశారు. తరువాత మళ్లీ బంధువులతో గడిపారు. సాయంత్రం తన మేనమామ చిన్నబ్బ నాయుడు కుమార్తె ఇటీవల మరణించగా, ఆ కుటుంబాన్ని సతీసమేతంగా వెళ్లి పరామర్శించారు. అక్కడ నుంచి ఇంటికి చేరుకుని, కుటుంబ సభ్యుల మధ్యే గడుపుతూ వచ్చారు. ఆయనను చూసేందుకు అనేకమంది నాయకులు రాగా, పలకరించి మళ్లీ లోపలకు వెళ్లిపోయారు.ఎక్కడా ముఖ్యమంత్రి హోదాను ప్రదర్శించకుండా, అందరితో కలవిడిగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సమయాన్ని గడపడాన్ని బంధుమిత్రులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.



భోగి పండుగలో పాల్గొన్న మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు

సంక్రాంతి తెలుగువారి జీవితాల్లో నవ్యకాంతులు నింపాలి: మంత్రి దేవినేని

విజయవాడ సిటి, జనవరి 14 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ ఈ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆకాంక్షించారు. ఆదివారం తెల్లవారుజామున దత్తత గ్రామమైన అమరావతి మణిహారం గొల్లపూడిలో మంత్రి దేవినేని బోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన సంస్కృతిని భావితరాలకు చాటటానికి ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతిలో పాల్గొంటున్నారన్నారు. వ్యవసాయ సంస్కృతి సౌభాగ్యానికి పట్టం కడుతూ మట్టివాసనను పట్టి చూపించే పండుగ ఏదైనా వుంటే అది మకర సంక్రమణమే అన్నారు. ఇంటికి చేరిన ధాన్యం రాసులతో తెలుగు లోగిళ్ళు కళకళలాడుతాయన్నారు. పట్టిసీమ ద్వారా మూడేళ్ళలో కృష్ణాడెల్టాలో 13 లక్షల ఎకరాల్లో 18వేల కోట్ల విలువైన పంట ఇంటికి చేరిందని మంత్రి తెలిపారు. ఇటీవల ముగిసిన ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసిన ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాన్ని కరువు రహిత ఆంధ్రప్రదేశ్‌గా చేయడానికి ముఖ్యమంత్రి నడుం బిగించారని,మూడేళ్ళనాడు చెప్పిన మాటల్ని నిజం చేస్తూన్నామన్నారు. పండుగ సమయం లోనైనా పుట్టిన ఊరికి కొంతయినా సేవచేయాల న్నారు. కుటుంబసభ్యులతో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా వుంటుందన్నారు.

జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా దోకిపర్రును అభివృద్ధి చేస్తా!

-రూ.4కోట్లతో సోలార్ మంచినీటి పథకం ప్రారంభం - త్వరలో ఆసుపత్రిని నిర్మిస్తామని హామీ
- కార్పొరేట్ స్థాయిలో జూనియర్ కళాశాల ఏర్పాటు - 1500కుటుంబాలకు సురక్షిత మంచినీరు



సోలార్ మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న మేఘా ఇంజనీరింగ్ చైర్మన్ పిపి రెడ్డి

గుడ్లవల్లేరు, జనవరి 14 ప్రభాతవార్త: గ్రామ ప్రజలు సంపూర్ణ సహకారం అందిస్తే దోకిపర్రు గ్రామాన్ని దేశంలోనే డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని మేగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ చైర్మన్ పిపి రెడ్డి, పిపి కృష్ణారెడ్డి అన్నారు. పుట్టిన ఊరికి మేలు చేయాలనే ఉద్ధేశ్యంతో తాము ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఆదివారం గుడ్లవేల్లేరు మండలం దోకిపర్రు గ్రామంలో పామిరెడ్డి కృష్ణారెడ్డి, భద్రమ్మల స్మారకార్థం ఎంఈఐఎల్ సంస్థ తరుపున రూ. 4కోట్లతో తెలుగు రాష్ట్రాల్లో సౌరవిద్యుత్‌తో నడిచే తొలి సురక్షిత మంచినీటి పథకాన్ని సంస్థ చైర్మన్ ఎండి పిపి రెడ్డి, పిపి కృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ పుట్టిన ఊరిపై ఉన్న మమకారంతో తాము అభివృద్ధి చేస్తున్నామన్నారు. కులం, మతం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి సహకరిస్తే రానున్న 5సం॥లో దోకిపర్రు గ్రామం అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలుస్తుందన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని కుటుంబసభ్యులుగా భావించి వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే దృఢసంకల్పంతో గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. పట్టణాల్లో మాత్రమే పరిమి తమైన ర్యాపిడ్ ఫిల్టర్ బేడ్ సౌకర్యాన్ని దోకిపర్రులో ఏర్పాటు చేశామన్నారు. ఫిల్టర్ బేడ్‌ల ద్వారా శుద్ధి చేసిన నీటిని, శుద్ధి చేయని నీటిని ఆయన సభలో ప్రదర్శించారు. గ్రామంలో ప్రతి ఇంటికి ఉచితంగా మంచినీటిని అందిస్తామన్నారు. 1985లో గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరాకు టెండర్లు పిలిస్తే తాను అప్పుడు పనిచేసే కంపెనీ తరపున టెండర్ వేద్దామని ప్రయత్నిస్తే కొందరు ఈ పని మీరు చేయలేరని చెప్పారన్నారు. ఊరికి మంచినీటిని అందిచాలని అప్పుడే ఒక నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో తాము చదువుతున్న పాఠశాలలను అభివృద్ధి చేసి, సన్న చిన్నకారు రైతులు వ్యవసాయకూలీలు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు వీలుగా జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేస్తామన్నారు. జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వెంటనే ప్రారంభిస్తామన్నారు. మేఘా ఎండి పిపి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాము ఎలాంటి ప్రతి ఫలాన్ని ఆశించకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. తమకు రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదన్నారు. ఈ కార్యక్రమంలో పి.బుచ్చిరెడ్డి, పిపి రెడ్డి సతీమణి రమారెడ్డి, పిపి కృష్ణారెడ్డి సతీమణి సుధారాణి, నాగేశ్వరరెడ్డి, క్షీరసాగరరెడ్డి, గ్రామ సర్పంచ్ జోగి వెంకటేశ్వరరావు, ఎమ్మార్వో స్వర్ణకుమారి, పంచాయితీ కార్యదర్శి రమణ, రామిరెడ్డి, శివప్రసాద్, పూర్ణమాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

వివాదంలో బాలకృష్ణ: తిరుమలలో జైసింహా,జైబాలయ్య అభిమానుల నినాదాలు



తిరుమల,జనవరి 14 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల పవిత్రతను కాపాడటంలో అత్యంతప్రాధాన్యత నిచ్చే ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మీడియాతో మాట్లాడుతున్న సమయంలో ఆయన పక్కన వున్న ఎమ్మెల్యే,బావమరిది సినీనటుడు బాలకృష్ణను చూసి అభిమానులు చేసిన నినాదాలు తీవ్రంగా వివాదాస్పదంగా మారాయి. తిరుమలకొండపై ఒక్క "గోవింద" నామం,శ్రీవారి భక్తితప్ప మరెలాంటి నామం జపించకూడదని టిటిడి నిబంధనలు వున్నాయి. అయితే తిరుమల పవిత్రను కాపాడటంలో ముందుండే ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎదుటే టిడిపి కార్యకర్తలు, సినీనటుడు,ఎమ్మెల్యే బాలకృష్ణ అభిమానులు "జై బాలయ్య, జైసింహా" అంటూ నినాదాలు చేయడం వివాదానికి కారణంగా మారింది. ఈ సంఘటన ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆలయంవెలుపలకు వచ్చిన సిఎం చంద్రబాబునాయుడు మీడియాతో మాట్లాడుతున్న సమయంలో ఆయన పక్కనే బావమరిది,వియ్యంకుడు బాలకృష్ణ వుండటంతో ఆయనను చూసి అభిమానులు "జైసింహా,జైబాలయ్య"అంటూ గట్టిగా నినాదాలు చేశారు. అభిమానులు గట్టిగా అరుస్తున్నా సిఎం వారించే ప్రయత్నంచేయలేదు. అయితే దీనిపై మాత్రం భక్తులు తీవ్రంగా చర్చించుకోవడం జరిగింది. బాలయ్య వివాదాల్లోకి వెళతారా లేక దీనిని ఇలాగే సద్దుమణిచేస్తారా అనేది చూద్దాం.గతంలో ప్రతిపక్షనేత,వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమలకు వచ్చిన సమయంలో ఆయన అభిమానులు, పార్టీకార్యకర్తలు చేసిన నినాదాలపై అప్పట్లో స్వయంగా ముఖ్యమంత్రే స్పందించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయరాదని టిటిడికి సూచించారు. అయితే ఆయన ముందే జరిగిన ఈ వివాదానికి ఎలా తెరదించుదారోనని భక్తులు చర్చించుకోవడం విశేషం.

ఎపిఎస్‌ఆర్టీసీ ఎండి సంక్రాంతి శుభాకాంక్షలు

హైదరాబాద్ జనవరి 14, ప్రభాతవార్త: రాష్ట్రంలోని బస్ ప్రయాణీకులకు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్‌ఆర్టీసీ) ఎండి డాక్టర్ ఎం మాలకొండయ్య సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటనలో వివిధ దూర ప్రాంతాల నుంచి ప్రయాణీకులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సాగించినందుకు వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏపీఎస్ ఆర్టీసీ తిరుగు ప్రయాణానికి సంబంధించి అన్నిఏర్పాట్లు చేసిందని, ప్రయాణీకులు వీటిని విని యోగించుకోవాలనిసూచించారు. అంతేకాకుండా తిరుగు ప్రయాణానికిగాను హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ తదితర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.సంక్రాంతి, కనుమపండుగల సందర్భంగా ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలుతీసుకున్న సంస్థ అధికారులు, ఉద్యోగులు, కార్మికులకు అభివందనలు తెలియచేశారు.

టిటిడి చైర్మన్‌గా పుట్టా సుధాకర్‌ను నియమించాలి

అఖిల భారత యాదవ మహాసభ డిమాండ్
యాదవులపై బిజెపి కుట్రలు సాగనివ్వం
ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలతో కలిసి పోరాడతామని హెచ్చరిక
బిజెపి అనుబంధ మతోన్మాదశక్తుల ఆట కట్టించాల్సిందే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తులసీరాం యాదవ్

విజయవాడ సిటి, జనవరి 14, ప్రభాతవార్త: దేవాది దేవుడు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి, యాదవ సమాజానికి వున్న చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక అనుబంధాన్ని దృష్టిలో వుంచుకుని పుట్టా సుధాకర్ యాదవ్‌కు టిటిడి చైర్మన్ పదవి ఇస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని తాము హర్షిస్తున్నామని, ఆ మేరకు పుట్టా సుధాకర్ యాదవ్‌ను తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు చైర్మన్‌గా నియమించాల్సిందేనని అఖిల భారత యాదవ్ మహాసభ డిమాండ్ చేసింది. ఆదివారం ఈ మేరకు విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో యాదవ మహాసభ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ వై.తులసీరామ్ యాదవ్ మాట్లాడుతూ సుధాకర్ యాదవ్ అసలు హిందువే కాదని, క్రైస్తవ సంస్థలకు విరాళాలు ఇచ్చాడనో, క్రైస్తవ చర్చిల ప్రారంభోత్స వాలకు వెళ్ళాడనే నెపంతో ఆయనకు టిటిడి చైర్మన్ పదవి ఇవ్వకుండా సిఎం చంద్రబాబుపై ఆర్‌ఎస్‌ఎస్ వత్తిడి పెంచడాన్ని యాదవ మహాసభ రాష్ట్ర నాయకత్వం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల సమస్యలను పార్లమెంటులో లేవనెత్తి, బిజెపి ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటున్న యాదవ త్రయం లల్లూ, శరద్, ములాయంలను బలహీనపరిచి ప్రజల్లో వారిని అభాసుపాలు చేయాలని బిజెపి చేస్తున్న ప్రయత్నాలపై ఆయన మండిపడ్డారు. సుదాకర్ యాదవ్‌కు టిటిడి చైర్మన్ పదవి ఇచ్చే విషయంలో అన్యాయం జరిగితే అఖిల భారత యాదవ మహాసభ చూస్తూ ఉరుకోదని హెచ్చరించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలను ఏకం చేసి గల్లీ నుండి ఢిల్లీ వరకు బిజెపిపై పోరాడతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పిఎం కొండయ్య యాదవ్, కోశాధికారి ఆలా బాలయ్య యాదవ్, ఉపాధ్యక్షులు వెంకట సత్యనారాయణ యాదవ్, ఎన్నికల ప్రధానాధికారి తట్టి అర్జునరావు యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

విశాఖ మన్యాన్ని కమ్మేసిన పొగ మంచు



చలి మంచులో మన్యం దృశ్యం

పాడేరు (విశాఖపట్నం) జనవరి 14, ప్రభాతవార్త : విశాఖ మన్యంలో చలి తీవ్రత క్రమేపి తగ్గుతూ వస్తుంది.ప్రతిరోజు ఉదయం 10 గంటల వరకూ పొగమంచు వదలడంలేదు. బుధవారం 10.00 వరకూ పొగ మంచు వీడలేదు. రోజు సాయంత్రం నాలుగు గంటలకే చలి వేయడం ప్రారంభిస్తుంది. బయటకు రావాలంటే జర్కినీలు, స్వెట్టర్లు, మంకీ టోపీలు, శాలువాలు ధరించి బయటకు వచ్చే పరిస్థితి నెలకొని ఉంది. ఒకవేళ వీటన్నింటినీ ధరించినా చేతులకు, కాళ్లకు షూలుగానీ గ్లౌజులు గానీ లేకపోతే చేతులు కాళ్లు చలికి చల్లబడి తిమ్మిర్లు ఎక్కుతున్నాయి. మన్యంలో చలిగాలులు, చలితీవ్రతను తట్టుకోలేక చలి మంటలను వేసుకొని యువకులు సైతం కొంత ఉపసమనం పొందుతున్నారు. ఆదివారం మన్యంలో పొగమంచు కురుస్తుండటంతో వాహన చోదకులు లైట్లు వేసుకుంటూ జాగ్రత్తగా వాహనాలు నడిపారు. మంచు మాత్రం విపరీతంగా కురిసింది.

బరితెగించిన రాజకీయ 'కోడ్డీ'

-పశ్చిమలో జోరందుకున్న కోడిపందాలు
-అడ్డుకోలేకపోతున్న పోలీసులు



కొమడవోలు గ్రామంలో ఏర్పాటు చేసిన కోడిపందాలు వద్దకు భారీగా పందాలరాయుళ్ళు చేరుకున్న దృశ్యం



కోడి కాళ్ళకు కట్టేందుకు కత్తులు సిద్దం చేస్తున్న వ్యక్తి ప్రక్కనే కోడి కాళ్ళకు కత్తి కడుతున్న దృశ్యం

ప్రభాతవార్త-ఏలూరు: ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా కోడిపందాల చదరంగంలో రాజకీయ కోడ్డీ' గెలిచింది. ఆది నుండి కోడిపందాలను నిర్వహించకుండా అడ్డుకుంటామని చెబుతూ వచ్చిన పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా భారీ కోడిపందాల నిర్వహణ జోరందుకున్నాయి. ప్రధానంగా జిల్లాలో పోలీసులు గుర్తించిన భారీ బరుల్లోనే కోడిపందాలను నిర్వాహకులు భోగి పండుగ సందర్భంగా నిర్వహించారు. అక్కడకు వెళ్ళిన పోలీసులతో వాగ్వాదానికి దిగడమే కాకుండా కోడిపందాలను నిలుపుదల చేసేది లేదంటూ తెగేసి చెప్పుకొచ్చారు. మరికొన్ని చోట్లకు పోలీసులు సాహసించలేనంత విధంగా రాజకీయ ఒత్తిడులు పెరిగాయి. దీంతో చిన్నపాటి బరులు మినహా మిగిలిన అన్ని ప్రధాన పట్టణాలు, మండలాల్లో కోడిపందాలు ఘనంగానే ప్రారంభమయ్యాయి. సరస్వతీనిలయాలుగా చెప్పుకునే పాఠ శాలల ఆవరణలో సైతం కోడిపందాలు విచ్చల విడిగా నిర్వహిస్తున్నారంటే జిల్లాలో కోడిపందాల నిర్వహణను ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో అర్థం చేసుకోవచ్చు. చాలీ చాలని సిబ్బందితో పోలీసులు దాడి చేస్తున్నప్పటికీ రాజకీయ అండదండలతో నిర్వాహకులు పోలీసుల హెచ్చరికలను లెక్క చేయడంలేదు. దీంతో కోడిపందాలను అడ్డుకోవడం పోలీసులకు తలకు మించిన భారంగా పరిణమించింది. జిల్లాలో వందల సంఖ్యలో బరులు సిద్దం చేసి కోడిపం దాలు నిర్వహిస్తుంటే అక్కడకు చేరుకునే పోలీ సులు మాత్రం పదుల సంఖ్యలోనే వుంటున్నారు. దీనికి కారణం పశ్చిమగోదావరి జిల్లా జనాభాకు సరిపడా పోలీసులు లేకపోవడమే అని చెప్పవచ్చు. ఒక్కొక్క మండలంలో సుమారు 10 బరులు వేసి కోడిపందాలు నిర్వహిస్తుంటే ఆయా ప్రాంతాలకు పూర్తిస్థాయిలో పోలీసులు చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కోడిపందాలు నిర్వహించే బరుల వద్ద భారీగానే పేకాట, గుండాటలు ఏర్పాటు చేయగా అడ్డుకోవడానికి వెళుతున్న పోలీసులతోనే నిర్వాహకులు వాగ్వాదానికి దిగుతుండటం గమ నార్హం. కొన్ని ప్రాంతాల్లో పోలీసులు వెళ్ళి కోడిపందాలను అడ్డుకుంటున్నప్పటికీ వెంటనే మరొక ప్రాంతంలో కోడిపందాలకు నిర్వాహకులు తెరలేపుతున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో కోడిపందాల నిర్వహణ ప్రాంతంలో పేకాట, గుండాటలను అడ్డుకునేందుకు వెళ్ళిన పోలీసులపై నిర్వాహకులు వాగ్వాదానికి దిగారు. అదే విధంగా భీమవరం మండలం వెంప గ్రామంలో కోడిపందా లను అడ్డుకోవడానికి వెళ్ళిన పోలీసులతో నిర్వాహకులు వాగ్వాదానికి దిగారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే జిల్లాలో అనేక ప్రాంతాల్లో కోడిపందాలను అడ్డుకోవడానికి వెళ్ళిన పోలీసులకు ఇదే పరిస్థితి ఎదురవుతుంది. కొన్ని ప్రాంతాల్లో జరిగే కోడిపందాలు, పేకాట, గుండాటలను పోలీసులు అడ్డుకున్నప్పటికీ భారీ బరుల వద్దకు పోలీసులు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో భారీగానే కోడిపందాలు జరుగుతున్నాయి. అదే విధంగా ఏలూరు రూరల్ మండలం కొమడవోలు, జాలి పూడి గ్రామాల్లో, పెదపాడు మండలం తాళ్ళ మూడి గ్రామంలో, ఉంగుటూరు మండలం భీమడోలు గ్రామంలో, దెందులూరు మండలం శ్రీరామవరం గ్రామంలో, లింగపాలెం మండలం శింగగూడెం, కలరాయన గూడెం గ్రామంలో, చింతలపూడి మండలంలో సీతానగరం ఇలా అన్ని మండలాల్లో భారీ బరులు ఏర్పాటుచేసి కోట్లలో కోడిపందాలు నిర్వహించారు. కోడి కాళ్ళకు కత్తులు కట్టి రాక్షస క్రీడను ఆనందించారు. కోర్టు ఆదేశాలు ఉన్నతాధికారుల హెచ్చరికలు ఖాతరు చేయకుండా నిర్వాహకులు పందాల్లో మునిగి తేలారు. భోగి పండుగ రోజు ఉదయం నుండి ఒక మోస్తరుగా ప్రారంభమైన కోడిపందాలు మధ్యా హ్నం 1 గంటల నుండి విచ్చలవిడిగా ప్రారంభమయ్యాయి. అదేమిటంటే తమకు అనుమతులు వచ్చాయంటూ నిర్వాహకులే బహిరంగంగా పోలీసుల కు చెబుతూ పందాలు నిర్వహించడం తీర్చ చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 15వ తేదీ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పందాల రాయుళ్ళు మరింతగా కోడిపందాలు నిర్వహించడా నికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏలూరు సబ్ డివిజన్ పరిధిలో ఏలూరు వన్‌టౌన్, టు టౌన్, త్రీ టౌన్, పెదవేగి, పెదపాడు, ఏలూరు రూరల్, భీమడోలు, దెందులూరు పోలీసులు అప్పనవీడు, కొమడవోలు, పైడిచింతపాడు, హనుమాన్‌నగర్‌తో పాటు మరో రెండు ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ ఎం.రవి ప్రకాష్ ఆదేశాల మేరకు ఏలూరు డిఎస్పీ కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఈ ప్రాంతాల పేకాట, గుండాట, కోడి కాళ్ళకు కత్తులు కట్టే అనేక మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్ని దాడులు జరిగినప్పటికీ పందాల నిర్వాహకులు మాత్రం నిర్వహణలో మునిగితేలారు. కాగా ఏలూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్ట్ చేసి వారి నుండి రూ.1.80 లక్షలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అత్యాచారానికి పాల్పడిన పోలీసులను కఠినంగా శిక్షించాలి
వాకపల్లి గ్రామంలో ర్యాలీ చేపట్టిన ఆదివాసి గిరిజనులు



వాకపల్లి బాధిత మహిళలు స్థానిక విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం, ర్యాలీ చేపట్టిన ఆదివాసి గిరిజన ప్రజలు

జి.మాడుగుల(విశాఖపట్నం),జనవరి 14 ప్రభాత వార్త: తమపై అత్యాచారానికి పాల్పడిన పోలీసులను ఉద్యోగాల నుంచి తొలగించి వారికి శిక్షలు కఠినంగా విదించాలంటూ వాకపల్లి బాదిత మహిళలు డిమాండ్ చేశారు. జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయితీ వాకపల్లి గ్రామంలో బాధిత మహిళలు గ్రామంలో సభ సమావేశం ఆదివారం ఏర్పాటు చేసి స్థానిక కమ్యూనిటి భవణం నుంచి పురవీధుల గుండా ర్యాలి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బాధిత మహిళలు మాట్లాడుతూ తమపై అత్యాచారం జరిగి 10 సంవత్సరాలు గడుస్తున్న తమకు న్యాయం జరగలేదని వారు అన్నారు. తమకు న్యాయం జరిగినంత వరకు పోలీసులు తమ ప్రాణాలను తీసిన సరే మా ప్రాణాలను కుడా లెక్కచేయకుండా పోరాడతామని, అత్యాచారానికి పాల్పడిన పోలీసులకు విధుల నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. తమకు కోర్టు ద్వారా న్యాయం జరుగుతుందని కోర్టును విశ్వసంతో గౌరవంగా నమ్ముతున్నామని వారు అన్నారు. ఈ సందర్భంగా సభకు హాజరైన పలు ఆదివాసి గిరిజనులు మాట్లాడుతూ 2007 ఆగస్టు 21న వాకపల్లి గ్రామ మహిళలపై పోలీసులు అత్యాచార ఘటనపై స్వేచ్ఛాయుత వాతావరణంలో ఆదివాసి మహిళలకు న్యాయవిచారణ జరిపించాలని, వాకపల్లి న్యాయ విచారణను అడ్డుకోవడానికి పోలీసులు చేస్తున్న అరెస్టు బెదిరింపులను వెంటనే నిలిపి వేయాలని, వాకపల్లి బాధిత మహిళల తరపున వాదించడానికి బాధితులు కోరుకున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని, వాకపల్లి అత్యాచార ఘటనతో పాటు బల్లుగూడ మహిళలపై జరిగిన అత్యాచారంపై కూడా న్యాయ విచారణ జరిపించాలని, వాకపల్లి, బల్లుగూడ ఆదివాసి మహిళలపై పోలీసులు జరిపిన అత్యాచారం ఆదివాసి మహిళల ఆత్మగౌరవంపై దాడిగా భావించి ఆదివాసి గిరిజనుల మంతా పోరాడుదామని, ఆదివాసి మహిళలకు అండగా ప్రజలు ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థి, మేదావులు అందరం తీవ్రంగా ఖండిస్తున్నామని, అత్యా చార బాధితులకు ఆర్థికంగా, అండగా నిలబడదామని, శిక్షపడాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకపల్లి బాధిత మహిళలతో పాటు ఆదివాసి గిరిజన ప్రజలు పాల్గొనడం జరిగింది.

24గంటల విద్యుత్‌తో పెరిగిన వినియోగం

ఈ మాసాంతానికి భారీగా పెరుగనున్న విద్యుత్ డిమాండ్



హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: కొత్త సంవత్సరం నుంచి ప్రారంభించిన వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం యాసంగి పంటలకు కరెంటు కష్టాలు రాకుండా చూసేందుకు విద్యుత్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోంది. ఒక్క ఎకరా కూడా ఎండి పోవద్దని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించడంతో పూర్తి స్థాయిలో విద్యుత్ అందించేందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు సన్నద్ధమవుతున్నాయి. విద్యుత్‌శాఖ వ్యవసాయరంగానికి 24గంటల విద్యుత్ సరఫరాతో పాటు అన్ని రంగాలకు విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో అందించేందుకు 12,136వేల కోట్ల వ్యయంతో విద్యుత్ పంపిణీ వ్యవస్థను పటిష్టం చేస్తోంది. యాసంగి సీజన్‌లో 24గంటల విద్యుత్ సరఫరా వలన గరిష్టంగా డిమాండ్ 11500మెగావాట్లకు చేరుతుందని, దానికి అనుగుణంగా విద్యుత్ కొనుగోలు, విద్యుత్ పంపిణీ వ్యవస్థలను పటిష్టం చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. తెలంగాణ జెన్‌కోతో ఉత్పత్తి చేసే విద్యుత్‌ప్లాంట్‌లతో పాటు, సింగరేని 1200మెగావాట్‌లు, అదే విధంగా చత్తీస్‌ఘడ్ నుంచి విద్యుత్ తీసుకుంటోంది. జాతీయ విద్యుత్ ఉత్పత్తి సంస్థలతో నుంచే కాకుండా సెంట్రల్ ఎనర్జీ ఎక్ఛేంజ్ ద్వారా విద్యుత్ కొనుగోళ్లు చేపడుతోంది.

తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక భారీ విద్యుత్ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినప్పటికీ ప్రస్తుత అవసరాల దృష్ట్యా పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ కొనుగోళ్లు తప్పడం లేదు. అయితే ప్రతి ఏటా విద్యుత్ పంపిణీ సంస్థలు వేలకోట్ల రూపాయలు వెచ్చించి విద్యుత్ కొనుగోళ్లు చేపడుతున్నాయి. ప్రభుత్వ భరోసాతో చేపట్టిన అదనపు కొనుగోలు భారంతో ఆర్థిక లోటు రూ.9700కోట్లకు చేరుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఉదయ్ పథకంలో చేరడంతో రుణభారం పూర్తిగా తగ్గడంతో పాటు తిరిగి రుణం తీసుకునేందుకు ప్రభుత్వమే ష్యూరిటీ కల్పింస్తుంది. దీంతో ఈ యాసంగికి అవసరమయ్యే కొనుగోల్లు చేపడుతోంది జలవిద్యుత్ కేంద్రాల నుంచి రావాల్సిన 3200 మిలియన్ విద్యుత్ అందకపోవడంతో వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్ సమకూర్చడానికి పంపిణీ సంస్థలు ఏటా సుమారు రూ.6,800కోట్ల వరకు విద్యుత్ కొనుగోలుపై వెచ్చించాల్సి వస్తోంది. ఈ దఫా 24గంటల విద్యుత్ అమలు చేస్తున్న నేపథ్యంలో మరో 2500కోట్ల అదనపు భారం పడే అవకాశం ఉంది. ఈ రెండు పంపిణీ సంస్థలు అవసరాలకు అనుగుణంగా డిమాండ్‌కు తగ్గట్లు విద్యుత్ సరఫరా చేయడానికి బయటి నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తున్నాయి. అత్యధిక విద్యుత్ వినియోగ సమయంలో అదనపు విద్యుత్‌ను సరఫరా చేయడానికి ప్రయత్నాలు చేసుకుంటున్నాయి. అయితే ఈ ఏడాది విద్యుత్ అంచనాలకు మించి వినియోగం ఉండే అవకాశం ఉంది. వర్షాలు పడడంతో భూగర్భ జలాలు పెరగడం, బోర్లు రీచార్జ్ కావడంతో ఈ ఏడాది యాసంగికి వ్యవసాయ సాగు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో విద్యుత్ వినియోగం అదనంగా పెరిగింది. ఈసారి వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా, ఎల్‌టి వినియోగంలో 11శాతంపైగా వృద్ధి తదితర అంచనాలతో విద్యుత్ కొనుగోలుకు సన్నాహాలు చేసింది. 24 గంటల వ్యవసాయ విద్యుత్ సరఫరాకు దాదాపు 10వేలకోట్లకు వ్యయం అవుతుందని అంచనాలు ఉన్నాయి. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో వ్యవస్థాపక సామర్థ్యం 7300 మెగావాట్‌లు ఉంది. దీనితో పాటు అదనంగా కావాల్సిన విద్యుత్‌ను కొనుగోలు చేస్తోంది. ప్రస్తుతం పరిస్థితుల దృష్ట్యా ఈ వేసవిలో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ 11500 మెగావాట్‌లకు పైగా పెరిగే అవకాశం ఉంది. దీంతో ఉత్పత్తి సరిపోక పోవడంతో అదనంగా కొనుగోలు చేసి లోటును భర్తీ చేస్తున్నారు. రానున్న రోజుల్లో లోటు మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే 11500 మెగావాట్‌లకు తగిన విధంగా విద్యుత్ అందించడానికి విద్యుత్ పంపిణీ సన్నద్ధమైయ్యాయి. అయితే ఇప్పుడిప్పుడే యాసంగి వరినాట్లు ఇటీవలే పూర్తయ్యాయి. రానున్న రోజుల్లో మరింత వరికి మరింత నీరు అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలో నీరు సంవృద్ధిని లభిస్తే 24గంటల విద్యుత్ సరఫరా ఉన్న నేపథ్యంలో ఎక్కువ నీరు తోడే అవకాశం ఉంది. ప్రస్తుతం విద్యుత్ పీక్ డిమాండ్ 180మిలియన్ యూనిట్‌లకు పైగా చేరుతోంది. కానీ తెలంగాణ జెన్‌కో నుంచి దీంట్లో సగం మాత్రమే ఉత్పత్తి అవుతోంది. రానున్న రోజుల్లో విద్యుత్ గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఈ మాసాంతానికి పీక్ డిమాండ్ చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. ఫిబ్రవరిలో మరింత విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. అయితే 197మిలియన్ యూనిట్ల పీక్ డిమాండ్‌కు తగిన విధంగా కొనుగోళ్లు చేపడుతోంది. సంస్థలకు మరిన్ని కొనుగోలు ప్రయత్నాలు చేస్తున్నాయి.



కాంగ్రెస్ సీనియర్ నేత ఎమ్మెస్సార్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కెవిపి.రామచంద్రరావు

ప్రతిపక్షాలపై కక్ష్య సాధింపు దోరణిని ప్రభుత్వం విడనాడాలి: సిపిఐ



హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలనేతలు, ప్రజాసంఘాల నాయకులపై ప్రభు త్వం కక్ష్యసాధింపు దోర ణితో వ్యవహరిస్తుందని సీపీఐ ఆరోపించింది. తెలుగు రైతు అధ్యక్షులు ఒంటేరు ప్రతాప్‌రెడ్డి భూ నిర్వాసితుల సమస్యలపై క్రియాశీ లకంగా ఉద్యమించిన మాట వాస్తవమేనని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి అన్నారు. అయితే ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసిన తీరు మాత్రం దారుణంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతటీ కక్ష్య సాధింపు అవసరమాని ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఉస్మానియా యూనివర్శిటీలో ఇటీ వల ఒక విద్యార్థి చనిపోయిన సందర్భంలో ప్రతాప్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్, తదితర నేతల మీద కేసులు పెట్టి ఉద్యమాలను అణచివేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని మండి పడ్డారు. గత ప్రభుత్వ కాలంలో ఇలాంటి పరిస్థితి ఉంటే ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఎలాంటి అవాంతరాలు వచ్చేవో ఉద్యమ పార్టీ అయినా అధికార టీఆర్ఎస్ ప్రభుత్వం అర్థం చేసుకోవాల న్నారు. అలాగే మంద కృష్ణ మాదిగ మీద కూడా ప్రభుత్వం కక్ష్య సాధింపు దోరణితో వ్యవహరి స్తున్నదన్నారు. ప్రతిపక్షాలను తూడ్చి పెట్టడమే పరమావధిగా సర్కార్ భావిస్తు ందని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి అది ఆరోగ్యకరమైన పరిణామాం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల ప్రభుత్వ కక్ష్య సాధింపు దోరణిని విడనాడలని, అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని. అక్రమ కేసులను ఉపసంహారించు కోవాలని చాడ డిమాండ్ చేస్తున్నారు.

కెటిఆర్‌వి ఉత్తర కుమార ప్రగల్భాలు చర్చకు రమ్మని తోక ముడిచారు: మల్లురవి



హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు జరిగా యని అన్ని రకాల ఆధారాలతో ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి నిరూపించడంతో మంత్రి కెటిఆర్‌కు మతి పోయిందని దాంతో ఆయన ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. కెటిఆర్ రేవంత్‌ని ఉద్దేశించి చిప్పకూడు తిన్నాడని మాట్లాడడం ఆయన అవివేకానికి పరాకాష్ట అని అనా న్నరు. రేవంత్ ఆరోపణలు మాత్రమే ఉన్నాయని, దాన్ని ఆధారంగా చేసుకుని కెటిఆర్ మాట్లాడారని ఇది విద్యుత్ అంశాన్ని పక్కదారి పట్టించడానికి చేస్తున్న ప్రయత్నమని మల్లు అన్నారు. విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి జరిగిన అక్రమాలపై బహిరంగ చర్చకు ఎంపి బాల్క సుమన్ చాలెంజ్ చేశారని అందుకు రేవంతరెడ్డి సిద్ధంగా ఉన్నామని చెప్పడంతో తేలుకుట్టిన దొంగలాగా దొరికి పోయిన టిఆర్ఎస్ నాయకులు ఆ అంశం నుంచి తప్పించుకోవడానికి అనవసర అంశాలను ముందు పెడుతున్నారని వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే విద్యుత్ అంశంపై చర్చకు రావాలని మల్లు సవాల్ చేశారు.

నాగోబా జాతరకు సర్వం సిద్ధం

మర్రిచెట్లకు చేరుకున్న మెస్రం వంశీయులు

లక్షలాదిగా తరలిరానున్న గిరిజనం

హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త: ఆదిలాబాద్ జిల్లాలో ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న నాగోబా జాతరకు సర్వం సిద్ధమైంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా సమీపంలోని ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఝార్ఖండ్ తదితర రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు ఈ జాతరకు హాజరవుతారు. జిల్లాలోని కేస్లాపూర్‌లో సంప్రదాయబద్ధంగా జరిగే ఈ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఎదురు కాకుండా మంత్రి జోగు రామన్న ఎప్పటికప్పుడు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. జాతర నిర్వహణ కోసం రూ. 80 లక్షలు అవసరం అవుతాయని జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా, ఇప్పటికే రూ. 20 లక్షలు మంజూరయ్యాయి. మరిన్ని నిధులు కూడా ప్రభుత్వం త్వరలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం. తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు భక్తులకు తాగునీటి సౌకర్యం, ప్రాథమిక చికిత్స కోసం వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జాతరకు చేరుకునేందుకు అవసరమైన చోట్ల రోడ్ల నిర్మాణం చేపట్టి పూజకు అవసరమైన సామాగ్రిని సమకూరుస్తున్నారు. జాతరలో చెత్తను వేయడానికి డస్టుబిన్‌లను ఏర్పాటు చేసి శానిటేషన్ సిబ్బందిని నియమిస్తున్నారు. జాతరకు వచ్చి వెళ్లే దారులలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి మత్తు పదార్థాలు రాకుండా ముందు జాగ్రత్తలు చేపడుతు న్నారు. ప్రత్యేక సిసి కెమెరాలు కేటాయించి కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించ నున్నారు. అలాగే, లక్షలాది మంది హాజరయ్యే జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దాదాపు 700 మంది పోలీసులతో ఆ విభాగం ఉన్నతాధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు, పవిత్ర గంగాజలంతో మెస్రం వంశీయులు కుటుంబ సమేతంగా నాగోబా జాతర జరగనున్న కెస్లాపూర్‌కు చేరుకున్నారు. నాగోబా ఆలయ పరిసర ప్రాంతంలోని మర్రిచెట్ల వద్ద విశ్రాంతి పొందుతు న్నారు. మర్రిచెట్ల వద్ద గంగాజలంతో బస చేస్తున్న మెస్రం వంశీయులు శనివారం సంప్రదాయ ప్రత్యేక పూజలు చేశారు. హస్తల మడుగు నుంచి తీసుకున్న పవిత్ర గంగాజలం ఝరిను మర్రిచెట్ల ప్రాంతంలోని మోత్కాకు చెట్టుపై గంగాజలం ఝారిని పెట్టి తెల్ల వస్త్రంతో కట్టి భద్రపరిచారు. నైవేద్యాలతో కూడిన బుట్టలను మెస్రం వంశీయుల మహిళలు తమ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలకు ఉంచారు. గంగాజలంతో ఇంద్రాదేవి ఆలయానికి చేరుకుని అక్కడి నుంచి సంప్రదాయ వాయిద్యాలు వాయించారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. మెస్రం వంశీయులు తమ ఎడ్లబండ్లను మర్రిచెట్ల వద్ద వదిలి ప్రత్యేక గుడారాలను ఏర్పాటు చేసుకున్నారు. రాత్రి 8 గంటల తరువాత వివిధ గ్రామాల నుంచి మెస్రం వంశీయులకు చెందన పటేళ్ల కెస్లాపూర్ గ్రామానికి చేరుకున్నారు. పటేళ్ల కెస్లాపూర్‌కు చేరుకిని బస చేస్తున్న విషయం మెస్రం వంశీయులకు కోత్వాల్ మెస్రం తిరుపతి సమాచారం అందించారు. మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావుతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మెస్రం వంశీయులు మర్రి చెట్ల వద్దకు రావాలని ఆహ్వానించారు.రాత్రి మర్రిచెట్ల వద్ద ఉన్న ఖాళీ స్థలంలో గద్దెను ఏర్పాటు చేశారు. పటేళ్ళ, పర్ధంజిలు ఒక్కచోట సమావేశమై కచేరి నిర్వహించారు. నాగోబా జాతర ప్రారంభం కానున్న ఈనెల 16న మహాపూజలతో పాటు సిరికొండ మండలంలో తయారు చేసి ఉన్న మట్టికుండలను తీసుకు రావడం, పెద్దల పేరిట నిర్వహించే తుమ్ (కర్మకాండ) నిర్వహణపై చర్చించారు.

నినాదం పంపండి బహుమతి గెలవండి

17తో ముగియనున్న తడి, పొడి చెత్తను స్లోగన్ పోటీలు

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: నినాదాలు పంపండి...బహుమతి గెలవండి...అంటూ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ప్రవేశపెట్టిన స్లోటన్ పోటీలలకు చివరి తేది ఈనెల 17గా జిహెచ్‌ఎంసి ప్రకటించింది. గడువులోపు స్లోగన్‌లను పంపాలంటూ జిహెచ్‌ఎంసి పేర్కొంది. హైదరాబాద్ మహానగరంలో తడి, పొడి చెత్తను విడదీసేందుకు చేపట్టిన చైతన్య కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని పలు వర్గాల ప్రజలు పాల్గొనేందుకు జిహెచ్‌ఎంసి స్లోగన్ కాంపిటీషన్ చివరి తేది 17, జనవరి, 2018గ పేర్కొంది. ఉత్తమ స్లోగన్ ఎంపిక చేసి రూ.10వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. పొడి చెత్తను విడిదీసేందుకు నగర వాసుల్లో స్ఫూర్తి నిపేందుకు బల్దియా స్లోగన్ కాంపిటిషన్, ఇంటిలోనే తడి, పొడి చెత్తను విడదీసి స్వచ్ఛ ఆటోలకు అందించేందుకు చైతన్య కార్యక్రమాలలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేసేందుకు జిహెచ్‌ఎంసి కృషిలో భాగంగా స్లోగన్ కాంపిటేషన్ ఉంటుం దన్నారు. నగరంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చే ే స ం ద ు క ు జిహెచ్‌ఎంసిలో కృషిలో భాగంగా స్లోగన్ కాంపిటేషన్ ఏర్పాటు చేశారు.



ఇంటిలోనూ తడి, పొడి చెత్తను విడదీసి స్వచ్ఛ ఆటోలకు అందించేందుకు చైతన్య కార్యక్రమానికి ఈ స్లోగన్ పోటీలను ప్రవేశపెట్టారు. 10 విభాగాలకు స్లోగన్ కాంపిటీషన్, ఒక్కొక్కరికి రూ.10వేల నగదు బహుమతి ఇవ్వనున్నారు. జవవరి 17వ తేదీలోగా స్లోగన్ పంపాలి, స్లోగన్‌లు సంక్షిప్తంగా ఉండాలి. పాఠశాల, కళాశాల విద్యార్థులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, జర్నలిస్టులు, మార్కెట్ కమిటీలు, షాప్ కీపర్లు, నగర ప్రజాప్రతినిధులు, ఆర్‌డబ్ల్యుఏఎస్ ఉద్యోగులు వేర్వేరుగా ఈ స్లోగన్ పోటీల్లో పాల్గొనవచ్చు. తగిన ధృవీకరణ ద్వారా సంక్షిప్తంగా స్లోగన్లు sbm.ghmc@gmail. comన అనే మెయిల్ పంపడంతో పాటు సిపిఆర్‌ఓ కార్యాలయంలో అందజేయాలని కమిషనర్ సూచించారు.

బిసిలను అణచివేసిందే కాంగ్రెస్ పాలకులు

సిఎం కెసిఆర్ అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి

రాష్ట్రంలోనూ కేరళ తరహా కల్లు గీత విధానం:

టిఆర్ఎస్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మీడియా సమావేశం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,జనవరి14: ఎన్నికలు సమీస్తున్న కొద్ది కాంగ్రెస్ నాయకులకు వెనుకబడిన వర్గాలపై వల్లమాలిన ప్రేమ పుట్టు కొట్టుస్తున్నదని మహబూబ్‌నగర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ఎద్దేవా చేశారు.ఆదివారం టిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరు దశాబ్దాలకు పైగా పాలించిన కాంగ్రెస్ నాయకులు వెనుకబడిన జాతిని నిర్ధాక్షిణ్యం గా అణచివేసి ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే ఏదో వెలగబెడతామని మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకేం చేసిందని ప్రశ్నించిన పిసిసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఇతర కాంగ్రెస్ నేతలు అసలు వారు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో ఒక్క బీసీ ఎమ్మెల్యే లేడు. కనీసం పిసిసి చీఫ్ పదవి రేసులో ఒక ్క బీసీ నాయకుడి పేరు కూడా కనిపించడం లేదు. కాంగ్రెస్ హయాంలో కేవలం 23 రెసిడెన్షియల్ స్కూళ్లు మాత్రమే ఉన్నాయి.ఉన్న స్కూళ్లను మూతబెట్టి 91శాతం ఉన్న ఎసీ ్సలు,ఎస్టీలు,బీసీలు,మైనారిటీలు చదువుకోకుండా అణచివేశారు.' అని ఆయన



దుయ్యబట్టారు. మహాత్మాజ్యోతిరావు పూలే ఆశయాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఒక్క కెసిఆర్ మాత్రమేనన్నారు.కెసిఆర్ అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అని ఆయన అభివర్ణించారు. అక్షరాస్యులు కానిదే వెను కబడిన వర్గాలు బలోపేతం కావన ్న భావనతో ఆ దిశగా చర్యలు ప్రారంభించిన కెసిఆర్ బీసీలకు 120 గురు కులాలను ఏర్పాటు చేయడమే కాకుండా మండలానికో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నారన్నారు. 2017 బడ్జెట్ లో బీసీలకు వేల కోట్ల రూపాయలను కేటాయించి అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. 70బీసీ హాస్టళ్లకే సన్నబియ్యం సరఫరా జరుగుతున్నదని 2016-17 సంవత్సరానికి రూ.1250.62 కోట్ల ఫీజ్ రియంబర్స్‌మెంట్ కోసం ఇచ్చారని,ఓవర్సీస్ విద్యకు రూ.20లక్షలు ఇస్తున్నారని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు అంటే వారిని బీసీలకు దూరం చేయడం కాదని, అత్యంత వెనుకబడిన ఆ వర్గాలకు సత్వర అభివృద్ధికి కోసమే వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు అని ఆయన స ్పష్టం చేశారు. బీసీ మంత్రులు,ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులను సిఎం కెసిఆర్ సమావేశ పరిచి మీ తలరాత మీరే మార్చుకోండి అంటూ బీసీలు మరింత అభివృద్ధి చెందడానికి ఏం చేయాలో చెబితే అదే చేస్తానని చెపా ్పరన్నారు. గత పాలకులు చితకకొట్టిన చేతివృత్తుల పునరుద్దరణ జరుగుతున్న దన్నారు. నీళ్లు లేని చోట సొరంగాలు తవ్వి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో మెక్కిన అవినీతి చరిత్ర కాం గ్రేస్‌దేనన్నారు. కానీ తమ ప్రభుత్వం కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, తుమిళ్ల, తదితర ప్రాజెక్టులను చేపట్టి శరవేగంగా పనులు సాగిస్తున్నదని ఆయన పేర్కొంటూ ఇటీవల కేంద్ర జల సంఘం ప్రతినిధులు వచ్చి కాళేశ్వరం పనులు జరుగుతున్న తీరును చూసి అబ్బురపడా ్డరన్నారు. వెనుకబడిన జాతుల ఉనికే లేకుండా చేయాలని చూసినోళ్లు ఇవ్వాళ్ల కల్లుగీత కార్మికులపై మొసలికన్నీరు కారుస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు

ప్రభుత్వంపై జెెసి ఎదురుదాడి

తప్పుడు ప్రచారంతో దెబ్బతీసే కుట్ర చేస్తున్నదని ఆరోపణ

హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త: ప్రభుత్వంపై ఎదురు దాడికి పొలిటికల్ జేఏసీ సిద్ధమవుతున్నది. ఏపీలో ఓ కేసులో అరెస్టయిన కో కన్వీనర్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ జేఏసీ ప్రతిష్టను ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా దెబ్బతీసేకుట్ర చేస్తున్నదని ఆరోపిస్తున్నది. న్యాయవాది అయిన జేఏసీ కో కన్వీనర్ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడానికి వెళితే దోషిగా చిత్రీకరిస్తున్నదని ఆరోపించింది. మరోవైపు, ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్న రైతు అధ్యయన యాత్రను ఈనెల 20 కల్లా పూర్తి చేయాలని జేఏసీ నిర్ణయించింది. ఆ తరువాత 22 నుంచి వారం రోజుల పాటు పాత పది జిల్లాల పరిధిలో అధ్యయనాలలో తేలిన విషయానికి చర్చించుకోనుంది. ఆ తరువాత మరో వారం రోజుల పాటు అధ్యయనాలలో తేలిన విషయాలను చర్చించడానికి సదస్సులు నిర్వహించనుంది. మరోవైపు, ఈ సదస్సులన్నింటినీ ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసి ఫిబ్రవరి 3 లేదా 4 తేదీలో జేఏసీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణతో పాటు ప్రత్యేకించి రైతాంగ సమస్యల పరిష్కారానికి చేపట్టవలసి ఉద్యమ కార్యక్రమాలను జేఏసీ నేతలు ఖరారు చేయనున్నారు. ఇదిలా ఉండగా, కొత్త పార్టీని ప్రకటించే విషయంపై ఫిబ్రవరి మూడో తేదీన జరుగనున్న విస్తృత స్థాయి సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. రాజకీయ పార్టీని ప్రకటించాలని జేఏసీపై తీవ్రమైన ఒత్తిడి వస్తున్నదని చైర్మన్ కోదండరాం ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై జేఏసీ నేతలు ఇప్పటికే పలు అంశాలపై చర్చిస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న పార్టీకి ఏ పేరు పెట్టాలి ? పార్టీ పేరును ఎక్కడ ప్రకటించాలి ? అనే విషయాలపై లోతుగా చర్చిస్తున్నట్లు తెలిసింది. జేఏసీ లోని కొందరు ముఖ్య నేతలు పార్టీ పేరును తెలంగాణ పొలిటికల్ జేఏసీగానే ప్రకటించాలనీ, ఈ పేరు ఇప్పటికే ప్రజలలో క్షేత్ర స్థాయిలో వెళ్లినందున వచ్చే ఎన్నికలలో పోటీ చేసిన పక్షంలో ప్రజల మద్దతు సాధించడానికి సులభమవుతుందని పేర్కొంటున్నట్లు తెలిసింది.

నాసిరకం విత్తనాలకు అడ్డేది?

విత్తన చట్టానికి తూట్లు !, ఒత్తిడి తెస్తున్న ప్రైవేటు కంపెనీలు

ఊగిసలాటలో ప్రభుత్వం, ముందుకు సాగని కాంపెన్సేషన్ చట్టం



హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త: నకిలీ విత్తనాలతో ఆర్థికంగా నష్టపోయిన రైతులను ఆదుకునే ఉద్దేశ్యంతో కాంపెన్సేషన్ చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ దాన్ని పక్కనపెట్టి తాజాగా నాసిరకం విత్తనాలకు అడ్డుకట్ట వేయనున్నట్లు వెల్లడిస్తోంది. ఇందుకు దేశంలోనే తొలిసారిగా మార్గదర్శకాలను రూపొందించిన వ్యవసాయ శాఖ అధికారులు అన్ని రాష్ట్రాల్లోనూ అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతోంది. ఒక పక్క రాష్ట్రంలో నకిలీ విత్తనాలు జోరుగా మార్కెట్‌లోకి ప్రవేశించి రైతులను ఆర్థికంగా నష్టాల పాల్జేస్తున్నా వాటిపై చర్యలు తీసుకోకుండా పత్తి విత్తనాల విషయంలో కట్టుదిట్టంగా విత్తన జన్యు స్వచ్ఛత పరీక్షలకు ముందుకు రావడం అది ఎంత వరకూ అమలు జరుగుతుందనేది సందేహాస్పదమే అవుతోంది. రాష్ట్రంలో నకిలీ విత్తనాలను అరికట్టి, వాటి వల్ల నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు కొత్తగా నష్టపరిహా చట్టాన్ని తీసుకురానున్నట్లు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లవుతున్నా దాన్ని మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పుడు నాసిరకం విత్తనాలను కట్టడి చేసేందుకు మార్గదర్శకాలను రూపొందించడం అది ఎంత వరకూ అమలు జరుగుతుందనేది సందిగ్ధంగా తయారైంది. గ్రో ఔట్‌టెస్ట్‌ల్లో నాసిరకం విత్తనాలని వెల్లడవుతున్నా మార్కెట్‌లో అవి విచ్చల విడిగా లభిస్తున్నాయి. విత్తన ధృవీకరణ ప్రమాణాల ప్రకారం హైబ్రీడ్ పత్తి విత్తన జన్యు స్వచ్ఛత 80 శాతం ఉండాలి. అంతకంటే తక్కువగా ఉంటేవాటిని నాసిరకపు విత్తనంగా పరిగణిస్తారు. అటువంటి విత్తనాలను మార్కెట్‌లో ప్రవేశపెట్టకూడదనే నిబంధనలు ఉన్నాయి. అంతేకాకుండా దళారుల ప్రమేయం లేకుండా కంపెనీలే రైతులతో విత్తనోత్పత్తి చేయించాలి. విత్తనోత్పత్తిదారులకు, వ్యాపారులకు మధ్య ఒప్పందం ఉండాలి. దీనివల్ల ఎవరు అక్రమాలకు పాల్పడినా అందుకు సంబంధిత వ్యక్తులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. గ్రో ఔట్ టెస్ట్‌ల్లో విఫలమైన విత్తనాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలి. ఈవిధమైన మార్గదర్శకాలను అన్ని రాష్ట్రాల్లోనూ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని తెలంగాణ వ్యవసాయ శాఖ కోరింది. అయితే ఈ మార్గదర్శకాల్లో ఇప్పటికే పలు అంశాలు ఉన్నా అవి రాష్ట్రంలో ఎక్కడా అమలు జరుగడం లేదు. ఫలితంగా ప్రతీ ఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో నకిలీ, నాసిరకం విత్తనాలు జోరుగా అమ్మకాలు సాగుతుండడం సర్వసాధారణమైంది. కాగా నకిలీ, నాసికరం విత్తనాలకు అడ్డుకట్ట వేసేందుకు కాంపెన్షేషన్ చట్టాన్ని తీసుకురావాలని రెండేళ్ల క్రితం వ్యవసాయ శాఖ పట్టుదలతో ఉన్నా దీన్ని తీసుకురాకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతుండడంతో ఇప్పటికీ అది కార్యారూపం దాల్చ లేదు. ఈ చట్టాన్ని తీసుకురానీయకుండా పలు పేరెన్నికగన్న విత్తన కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వత్తిడి తెస్తున్నట్లు అధికారవర్గాల ద్వారా వెల్లడవుతోంది. దీంతో ఈ చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ప్రభుత్వం ఒకింత వెనుకాడుతున్నట్లు సమాచారం.

కాగా కాంపెన్షేషన్ చట్టం కార్యారూపం దాల్చితే నకిలీ విత్తనాల సరఫరాకు సంబంధించి రైతులకు నష్టపరిహారం ఎక్కడ ఇవ్వాల్సి వస్తోందననే దానిపై కొన్ని కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ ఏటా రైతాంగం నకిలీ విత్తనాల బారినపడి భారీగా నష్టపోతున్నారు. నకిలీ విత్తనాలను అరికట్ట లేకపోవడంతోపాటు, వాటివల్ల నష్టపోయిన రైతులను ఎవరూ ఆదుకోవడం లేదు. నకిలీ, నాసిరకం విత్తనాలను సరఫరా చేస్తున్న కంపెనీలు, వాటిని నియంత్రించ లేని ప్రభుత్వం రెండూ కలిసి రైతులను నట్టేట ముంచుతున్నాయనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఈనేపథ్యలో ప్రతీ ఏటా నకిలీ విత్తనాలతో భారీ స్థాయిలో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని నకిలీ విత్తనాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా కాంపెన్షేషన్ చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించినా దానికి అతీగతీ లేకుండా పోయింది. నకిలీ విత్తనాల ద్వారా రైతులకు నష్ట పరిహారాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నూతన చట్టాన్ని రూపొందించేందుకు గత ఏడాది కసరత్తు చేసినా అది మరుగున పడిపోయింది. హరిత విప్లవంతో వివిధ పంటల్లో హైబ్రీడ్ విత్తనాల ఉత్పత్తి, వినియోగం పెరిగిన నేపథ్యంలోనే విత్తన కంపెనీలు జన్యు మార్పిడి చేసిన విత్తనాలను రైతులకు అందుబాటులోకి తెస్తున్నాయి. అయితే రైతులకు సరిపడా విత్తనాలను అందించడంలో వ్యవసాయ శాఖ అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. దీంతో ప్రతీ ఏటా విత్తనాల కోసం రైతాంగం ప్రైవేటు కంపెనీలను ఆశ్రయించాల్సి వస్తోంది. దాన్ని అవకాశంగా చేసుకుని కొందరు ప్రభుత్వ అధికారుల సహకారంతో వివిధ కంపెనీలు రైతులకు నకిలీ, నాసికరం విత్తనాలను సరఫరా చేస్తున్నాయి. ప్రతీ ఏటా రాష్ట్రంలో ఖరీఫ్, రబీ సీజన్లలో నకిలీ విత్తనాలు జోరుగా విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు వాటిని అరికట్ట లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఉత్పన్నమవుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత అనుభవాలను పరిగణలోకి తీసుకుంటే గత ఏడాది నకిలీ పత్తి విత్తనాలతో భారీగా నష్టపోయిన రైతులకు సంబంధిత కంపెనీల నుండి పరిహారం అందడం లేదు. రాష్ట్రంలో నకిలీ, నాసిరకం మిర్చి, పత్తి, వరి, కూరగాయలకు సంబంధించిన విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు తమ పంటను వదులుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నకిలీ విత్తనాల ద్వారా నష్టపోతున్న రైతులకు పరిహారం అందించేందుకు పకడ్బందీగా లొసుగులు లేని నూతన చట్టాన్ని తీసుకురావాలిన రాష్ట్ర ప్రభుత్వం భావించినా అది ఇప్పటికీ అమలులోకి రాలేదు. ప్రస్తుత ఖరీఫ్ సీజనులో భారీగా నకిలీ, నాసికరం విత్తనాలను అధికారులు పట్టుకున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో దాదాపు రెండు వేల మంది రైతులు ఈ నకిలీ విత్తనాలను వినియోగించినట్లు లెక్క తేల్చారు. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టిన పెట్టుబడులు వృధాకాగా, మళ్లీ పంటలు వేసుకునేందుకు అవసరమైన సొమ్ము లేక నకిలీ విత్తనాల బారిన పడిన రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఇప్పుడు నాసిరకం పత్తి విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ ముందుకు వచ్చినా అది ఆచరణలో అమలవుతుందా లేదా అనేది ప్రశ్నార్థకమేనని రైతాంగం భావిస్తోంది.

సంక్రాంతి లక్ష్మీ! స్వాగతం!!

హిందూ సంస్కృతికి సంబంధించిన గొప్ప పండుగ సంక్రాంతి. దీనిని పెద్ద పండుగ అంటారు. జనవరి నెల నుండి డిసెంబరు నెల వరకు వచ్చే హిందూ పండుగలలో అతిపెద్ద పండుగ యిది. కొన్ని చోట్ల నాలుగు రోజులు భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ అని నాలుగు పండుగలు జరుపుకుంటారు. స్వగ్రామం నుండి పొరుగూళ్లు వెళ్లేవాళ్లు కనుమ పండుగనాడు ప్రయాణం చేయరు. కారణం- కనుమనాడు కాకైనా కదలదు అనే నుడి వలన. ముక్కనుమ నాడో, తరువాత రోజో ప్రయాణం చేస్తారు.

సంవత్సరం పొడుగున వచ్చే తెలుగు పండుగలు చాంద్రమానం ప్రకారం వస్తుంటే సంక్రాంతి పండుగ మాత్రం సౌరమానం ప్రకారం వస్తుంది.

సూర్యభగవానుడు ధనుస్సు రాశి నుండి మకర రాశిలో ప్రవేశించడం వలన దీనిని మకర సంక్రమణమని, మకర సంక్రాంతి అని పిలుస్తారు. సంక్రాంతినాడు దక్షిణాయనం ముగింపు జరిగి ఉత్తరాయణం ప్రారంభమౌతుంది. ఇది ఆరు నెలలుండే పుణ్యకాలం. ఈ కాలంలో చనిపోయినవారు స్వర్గానికి వెళతారని ఒక నమ్మకం. దీనికి అనుగుణంగా శాస్త్రాలు కూడా ఆ విధంగా చెబుతున్నాయి. కురుక్షేత్ర సంగ్రామంలో దోఇణాయన కాలంలో నేలకొరిగిన భీష్ముడు ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చేవరకు అంపశయ్యపై నుండి ఏకాదశి రోజు (అష్టమి దినమున) ప్రాణాలను విడిచిపెట్టాడు. తండ్రి శంతన మహారాజు భీష్మునకు స్వచ్ఛంద మరణం ప్రసాదించాడు. అందువల్ల ఆయన ఏకాదశి రోజున ప్రాణాలను విడిచిపెట్టాడు. ఈ సంక్రాంతి పండుగ హేమంత రుతువులో పుష్యమాస ప్రారంభంలో వస్తుంది. పాడి పంటలతో ముడిపడిన పండుగ సంక్రాంతి. అన్నదాతలైన రైతులకు ఇది ప్రధానమైన పండుగ. పొలాల్లో కష్టపడి పంటలు పండించి ధాన్యాన్ని ఇంటికి తెచ్చుకొని ఆనందంతో రైతులు, ఇతరులు జరుపుకొనే పండుగ అవ్వడం వలన దీనికి ఎంతో ప్రాముఖ్యం వచ్చింది. ఈనాడు ఈ పండుగ అంతర్జాతీయ స్థాయిలో జరుపుకొంటున్నారు. ఇది కుటుంబంలో ఉన్నవారినందరిని ఒక చోటుకు చేర్చేది, ఒక్కటిగా చేసేది. ఇది పెద్ద పండుగ అనే విశిష్టతను దక్కించుకున్నది. సంక్రాంతి అంటే వెలుగుతో కూడుకొన్న పండుగ. ఈ పండుగ ఆబాలగోపాలానికి, పాడి పశువులకు, వ్యవసాయానికి ఉపయోగించే జీవాలకు ఈ పండుగ ఆనందాన్ని చేకూరుస్తుంది. ప్రధానంగా ఇది గ్రామాలలో నున్నవారు అత్యంత ఆనందంతో ఈ పండుగ జరుపుకుంటారు.

భోగి పండుగ, తదితర పండుగలు చలికాలంలో వచ్చే పండుగలు కనుక భోగినాడు



తెల్లవారుఝాముననే లేచి పెద్ద ఎత్తున మంటలు వేసుకుంటారు. పాత కఱ్ఱ సామానంతా ఈ మంటలలో వేస్తారు. పాత సామానునంతా కాల్చడం, పాతను వదలి, కొత్తదానిని ఆహ్వానించడం అనీ, తాత్త్విక భావాలను

పర్వదినం

ప్రోత్సహించడం అనీ చెబుతారు. కొందరు మంటల దగ్గర బిందెలు, కాగులు పెట్టి నీల్లు కాచుకొని ఆ నీళ్లతో ఉదయమే అభ్యంగన స్నానాలు చేస్తారు. పెద్దలు, పిన్నలు, స్త్రీలు, పురుషులు నూతన వస్త్రాలు ధరిస్తారు.



స్త్రీలు ఇంటిముందు రంగు రంగుల ముగ్గులు, రంగవల్లులు పెడతారు. చిత్రవిచిత్రమైన ముగ్గులు పెడతారు. ముగ్గుల మధ్యలో ఆవుపేడతో చేసిన గొబ్బెలను పెడతారు. కన్నెపిల్లలు ఆ గొబ్బెమ్మలకు పసుపు కుంకుమలతో బొట్లు పెడతారు. ఆ తరువాత ఆడపిల్లలు గొబ్బెమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాటలు పాడుతారు. గొబ్బెమ్మలతో బంతి, చామంతి, గుమ్మడి, బీర, పొట్ల మొదలైన పూలను, రేగుపండ్లను పెడతారు. తమ కోరికలు నెరవేర్చుమని గొబ్బెమ్మలను కోరుతారు. పిల్లలు కొత్త జీవితం ఇవ్వమని కోరడం వలన కన్నెపిల్లలకు మనసుకు నచ్చి వారితో వివాహం జరుగుతుందనే నమ్మకం తరతరాల నుండి వస్తున్నది.

బాలురు భోగి పండుగ నాటి నుండి గాలి పటాలు(పతంగులు) ఎగురవేస్తుంటారు. కొన్ని చోట్ల పెద్దవారు కూడా గాలిపటాలు ఎగురవేస్తుంటారు. గాలిపటం ఖరీదు 5 రూపాయల నుండి 100 రూపాయల వరకు ఉంటుంది. వాటి మీద దేశ నాయకులు, రాష్ట్ర నాయకుల బొమ్మలు, స్పైడర్‌మెన్ ఫొటోలు ఉంటాయి. బాలురు ఈ పతంగులను ఉత్సాహంతో వేడుకగా ఎగురవేస్తుంటారు. భోగి పండుగ రోజున స్త్రీలు బొమ్మల కొలువులు ఏర్పాటు చేస్తారు. ముత్తైదువులను బొమ్మల కొలువులకు రావలసినదిగా ఆహ్వానిస్తారు. ఐదు సంవత్సరాల బాలబాలికలకు నానమ్మలు, అమ్మమ్మలు భోగిపండ్లు, చిల్లర నాణెములు, చెరకు ముక్కలు తలపైపోస్తారు. ఆ సందర్భంలో ముత్తైదువులకు పసుపు, కుంకుమ, అరటిపండ్లు తాంబూలాలిచ్చి సాగనంపుతారు. ఇది భోగిపండగ నాడు చేసే ముఖ్యమైన కార్యక్రమాలలో ఒకటి. భోగినాడు చేసే కారక్రమాలలో గోదాదేవి కల్యాణం ఒకటి. మార్గశిరమాసంలో ప్రారంభమయ్యే 30 రోజులు వ్రతం -పాశురాల పఠనం భోగి రోజున అంతమౌతుంది. ఈ రోజున గోదాదేవి రంగనాథుల వివాహం ఘనంగా జరుగుతుంది. నూతనంగా పెండ్లైన కుమార్తె, అల్లుడు ఈ సంక్రాంతి పండుగకు వస్తారు. వారు ఉభయులు నూతన వస్త్రాలు ధరించి ఆనందంతో ఉంటారు. వారు తినడానికి అమ్మాయి తల్లిదండ్రులు అరిసెలు, సకినాలు, నేతిగారెలు, కారప్పూసలు, నువ్వులుండలు, సున్నుండలు, కజ్జికాయలు, అమృతజిలేబీలు, పల్లీల ఉండలు మొదలైనవి తయారు చేస్తారు.

ఈ నాలుగురోజుల్లో గ్రామాలలో పెద్ద ఎత్తున కోడిపందాల ఆటలు జరుగుతాయి. ప్రత్యేకించి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరు జిల్లాలలో పలు గ్రామాలలో జరుగుతాయి. వేలలో, లక్షలలో డబ్బు



పందాలపై కాపులు కాస్తారు.

భోగిరోజురాత్రి 7 గంటల సమయంలో అయ్యప్ప మకరజ్యోతి దర్శనం భక్తులకు అన్ని ప్రాంతాల వారికి కలుగుతుంది. శబరిమలైలో ఉన్న భక్తులు ప్రత్యేకంగా అయ్యప్ప జ్యోతి దర్శనం చేయగలుగుతారు. పొంగలిని సూర్యదేవునకు నివేదించడం భోగినాడు భక్తులు చేసే కార్యక్రమాలలో ఒకటి. కొత్తబెల్లం, కొత్తబియ్యం, పాలు, నెయ్యి కలిపి కొత్త కుండలో పొంగలిని తయారు చేస్తారు.

హరిలో రంగ హరీ అంటూ హరినామ కీర్తనలు పాడుతూ హరిదాసులు తలపై గుమ్మడికాయ ఆకారంలో కుదురుపై ఇత్తడి పాత్రపెట్టుకొని, గృహస్థులిచ్చే బియ్యం, డబ్బు, తీపిపదార్థాలు స్వీకరిస్తారు.

బుడబుక్కలోళ్లు: తెల్లటి ధోవతి, చొక్కా ధారించి, దాని మీద నల్లటి కోటు వేసుకుని, ఎర్రని బొట్టుపెట్టుకొని ఇంటి యజమానుల భవిష్యత్తును పాటల రూపంలో చెబుతూ ఇంటింటి తిరుగుతారు.

సంక్రాంతి రోజున ఉదయమే లేచి అభ్యంగన స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి పితృదేవతలకు పూజలు చేస్తారు. సంక్రాంతి రోజున పరమశివుని నెయ్యితో అభిషేకించడం వల్ల అనంతమైన పుణ్యఫలాలు లభిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

ధాన్యం, పెరుగు, నువ్వులు, బెల్లం, గుమ్మడికాయలు దానం చేయడం వలన విశేషమైన ఫలితాలు పొందవచ్చని శాస్త్రాలు చెబుతున్నాయి.


సంక్రాంతి రోజున చాలా గ్రామాలలో రైతులు ఎద్దుల బళ్లలో ఊరేగుతారు. మూడవరోజు పండగ కనుమ. ఈ రోజు పాడిపశువులను, దున్నే పశువులను అలంకరిస్తారు. పసుపు, కుంకుమ పశువుల ముఖాలపై పూసి మెడలో గంటలతో నున్న పటకాలను కడతారు. పూజలు సలుపుతారు. పశువులకు భక్ష్యములను తినిపిస్తారు. కొత్తధాన్యాలతో వంటలు చేస్తారు. ఈ రోజున గ్రామ దేవతలకు అన్నం, కూరలు, మాంసాహారం సమర్పిస్తారు. **-రాపాక ఏకాంబరాచార్యులు**

ముత్యాల ముగ్గు




శాంతి నర్వా
పి అండ్ టి కాలని
దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్


14 చుక్కలు
4 వరుసలు
4 వరకు



శాంతి,
హైదరాబాద్




కాసర లక్ష్మీసరోజారెడ్డి, జంగారెడ్డిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా,
21 చుక్కలు , 21 వరుసలు



గోడవర్తి శ్రీలక్ష్మి,
పొన్నూరు
గుంటూరుజిల్లా




ఎర్ర పద్మావతి
బుచ్చిరెడ్డిపాలెం,
నెల్లూరుజిల్లా
17 చుక్కలు
1 వరకు
సరిచుక్క



టి.యమ్.దమయంతి
హైదరాబాద్

22 చుక్కలు
2 వచ్చేవరకు
సరిచుక్క

పిల్లల జ్వరంతో ఫిట్స్



డా॥కె. ఉమాదేవి,
తిరుపతి

జ్వరంతో వచ్చే ఫిట్స్‌నే ఫెబ్రైల్ కన్వల్షన్స్ అంటారు. ఇది 5 సంత్సరాల పిల్లల్లో ఎక్కువ. ఇది ఇండియా, జపాన్, హాంగ్‌కాంగ్, చైనా వంటి దేశాల్లో పిల్లల్లో జ్వరంతో ఫిట్స్ రావడం ఎక్కువగా ఉంటుంది. 2.5 శాతం యూరోపియన్ పిల్లల్లో ఎక్కువగా వస్తుంది.

కారణాలు: 1. తల్లిదండ్రుల్లో ఫిట్స్ వ్యాధి వున్నప్పుడు, వారికి జ్వరంతో ఫిట్స్ వచ్చినట్లయితే వారి పిల్లలకు కూడా జ్వరంతో ఫిట్స్ వచ్చే అవకాశముంది. తల్లికి ఫిట్స్ వుండే 27 శాతం తండ్రికి ఫిట్స్ వచ్చే అవకాశముంది. తల్లికి ఫిట్స్ వుండే 27 శాతం, తండ్రికి ఫిట్స్ వ్యాధి వుండే 6 శాతం మందిలో జ్వరంతో ఫిట్స్ వస్తాయి.

2. జెనిటిక్ ప్రాబ్లమ్స్ వున్నప్పుడు, ఆటోజోమల్ డామినెంట్ మ్యూటేషన్ వల్ల సోడియం న్యూరాన్స్‌పై ప్రభావం చూపడం వల్ల, 8,19,2 క్రోమోజోములు ఫెబ్రైల్ సీజల్స్‌కు కారణమవుతాయి.

3. పిల్లల్లో సరిగా డెవలప్‌మెంట్ లేనప్పుడు, రోగనిరోధకశక్తి తక్కువగా వున్నప్పుడు, తరుచు అనారోగ్యాలు, జబ్బుతో బాధపడే పిల్లల్లో ఎక్కువగా వస్తుంది.

4. 25 శాతం మంది పిల్లల తోబుట్టువుల్లో జ్వరంతో ఫిటస్ రావడం జరిగి వుంటే వీరికి కూడా జ్వరంతో ఫిట్స్ వస్తాయి.

5. ఇన్ఫెక్షన్స్- టానిసలైటిస్, న్యూబోనియా, చెవి ఇన్ఫెక్షన్, చికెన్‌పాక్స్, జీర్ణకోశ ఇన్ఫెక్షన్, ఫ్లూ, శ్వాసకోశ ఇన్ఫెక్షన్స్ వల్ల వస్తుంది.

6. వాక్సిన్స్ వేయడం వల్ల వచ్చే జ్వరంతో ఫిట్స్ వస్తాయి. న్యూమోకాకల్, హెచ్ ఇన్‌ఫ్లుయెంజా, డిఫ్తీరియా, డిపిటి. గవదబిళ్లలు-మీజిల్స్ వల్ల కాకుండా జ్వరం వల్ల ఫిట్స్ వస్తాయి. దీన్నే పోస్ట్ ఇమ్యూనైజేషన్ సీజర్స్ అంటారు. 3-4 వేల మందిలో ఎమ్ఎమ్ఆర్ వాక్సిన్ వల్ల ఒకరికి ఫిట్స్ వస్తాయి. జ్వరం మైల్డ్‌గావుంటే కొందరిలో తీవ్రంగా వుండి కండరాల అదురువుంటుంది.

7. పోషకాహారలోపం, రక్తహీనత , ముఖ్యంగా ఐరన్ లోపం వున్నప్పుడు ఫీట్స్ వస్తాయి. వందమందిలో 3-4 గురికి వస్తుంది.

రిస్క్ ఫ్యాక్టర్స్:

1. వంశపారం పర్యత

2. చిన్న పిల్లలు మొదటి 2 సంవత్సరాలలోపు పిల్లలకి ఫిట్స్ వస్తే 15-70 శాతం మళ్లీ ఫిట్స్ వచ్చే అవకాశముంది.

3. సంత్సరంలోపు పిల్లలకి ఫిట్స్ వస్తే 50 శాతం మళ్లీ రెండవసారి వస్తుంది. సంవత్సరం దాటిన వారిలో ఫిట్స్ వస్తే 30శాతం మళ్లీ రెండవసారి వస్తుంది.

4. 5 శాతం మందిలో ఫెబ్రైల్ స్టాటిస్ ఎపిలెప్టిహస్ వచ్చినప్పుడు ఫిట్స్ 30 నిమిషాలుంటుంది.

5. ఇవి మెటిబాలిక్ వున్నప్పుడు ఫీట్స్ వస్తాయి.



జ్వరంతో వచ్చే ఫిట్స్, ఇతర కారణాలతో వచ్చే ఫిట్స్ రెండూ ఒకలాగా కన్పించినా కారణాలు వేరుగా ఉంటాయి. పిల్లల్లో జ్వరంతో ఫిట్స్ రావడానికి ముఖ్య కారణం ఉష్ణోగ్రతని నియంత్రించే హైపోథాలమస్ వృద్ధి చెందకపోవడం, పిల్లల్లో మెదడు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందకపోవడం మెదడులోని నరాలలో విద్యుత్ కంపనీల వల్ల ఫిట్స్ కల్గుతాయి. ❑

సంక్రమణ నోములు

సంక్రమణం ప్రవేశించిన తరువాత, శివాలయానికి వెళ్లి, నేతితో ఒక దీపాన్ని, నూనెతో ఒక దీపాన్ని వెలిగించాలి. ఇలా ఏడాదికి ఒక్కొక్క శేరు చొప్పున నేతిని, నూనెను, హెచ్చించుతూ దీపాలు పెట్టాలి. నేతిదీపాన్ని భమిడి పత్తితోను, నూనెదీపాన్ని కొంతపత్తితోను పెట్టాలి. ఒత్తులను కూడా ఏడాదికి ఒక వరహాయెత్తు చొప్పున హెచ్చిస్తూ దీపాలు పెట్టాలి. ఈ నోము నోచితే అంతరంగ శుద్ధి కలిగి, నేను అనే అహంకారం పటాపంచలయిపోతుందని ఐహిక, ఆముష్మిక, సుఖములను పొందవచ్చునని అంటారు. ఈ నోమును ఒక సోమయాజి, తన కుమార్తె అడుగగా చెప్పాడట.

ప్రతీనెలా వచ్చే సంక్రమణం నాడు, వరహాయెత్తు పైడిపత్తితో, శేరుంపావు మంచినూనెతో, దీపారాధన చేస్తూ, దీపం కొండెక్కే వరకూ భోజనం చెయ్యకుండా ఉండాలి. ఇలా ఒక ఏడాది పాటు చేశాక శక్తికొద్దీ బీదలకు అన్నదానం చెయ్యాలి. ఇలా ఒక ఏడాది నెల సంక్రమణం నోము నోచితే వారు జీవితమంతా పాడిపంటలతో, చక్కని సంతానంతో సౌభాగ్యంతో వర్ధిల్లుతారట.

సంక్రాంతినాడు గుమ్మడిపండు దానం ఇస్తే మంచి జరుగుతుందని అంటారు. గుమ్మడిపండ్లు విరివిగా దొరికే రోజులు కాబట్టి సాధారణంగా గుమ్మడిపండ్లతో నోము నోచుకుంటారు. సువర్ణంతో కలిపి దానం చేస్తే ఇంకా ఉత్తమం. కానీ బంగారం ధర ఆకాశాన్ని అంటుతున్న ఈ రోజుల్లో చెయ్యగలిగే కొన్ని నోములు చూడండి.

గుమ్మడి గౌరీ నోము:

మూడు గుమ్మడి పళ్లను, రవికెల బట్టలను, పసుపు-కుంకుమలను, ఒక పెద్ద ముత్తయిదువకు వాయనం ఇవ్వాలి. ఇలాచేస్తే, భర్తకు అపమృత్యు దోషం నుండి రక్షణ లభిస్తుందట. ఒక బ్రాహ్మణ యువకుడికి పెండ్లి అయిన అయిదవనాడే అతడి ప్రాణాలు తియ్యడానికి యమభటులు రాగా, అతడి భార్య అతడి శరీరాన్ని మోసుకుంటూ పరుగెత్తి, అడవి దారి పట్టిందట. ఒక ఆలయంలోకి ప్రవేశించి చూడగా, అది పార్వతీదేవి ఆలయమట. అమ్మవారిని ప్రార్థించగా, ఆ అమ్మవారికి దయకలిగి ఈ నోము నోయించి, పండు ముత్తయిదువ రూపంలో తానే వాయనాన్ని పుచ్చుకుందట. ఆమె ఆశీర్వాద ఫలితంగా, భర్త మృత్యుబారి నుండి రక్షింపబడ్డాడట. ❑



సంక్రాంతి సంబరాల్లో తారాలోకం











న్యూ లుక్
-తమన్నా

మార్చిలో వస్తున్న ఎమ్మెల్యే

నందమూరి కల్యాణ్‌రామ్ హీరోగా నూతన దర్శకుడు ఉపేంద్ర మాధవ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఫుల్‌లెంగ్త్ ఎంటర్‌టైనర ఎమ్మెల్యే . మంచి లక్షణాలున్న అబ్బాయ్ అనేది క్యాప్షన్.. ఈచిత్రంలో అందాల తార కాజల్ హీరో యిన్‌గా నటిస్తోంది.. టిజి విశ్వప్రసాద్ సమర్పణలో బ్లూప్లానెట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి , పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌ల సంయుక్త నిర్మాణంలోఈ చిత్రం రూపొందుతోంది.. ఈచిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. టాకీ పార్ట్ మొత్తాన్ని పూరి చేసుకున్న ఈచిత్రం వచ్చే నెల ఫారిన్‌లో షెడ్యూల్‌లో పాటల చిత్రీకరణతో షూటింగ్ మొత్తాన్ని పూర్తిచేసు కుంటుంది.. ఆధ్యంతం వినోదభరితంగా సాగే ఈచిత్రం హీరో కల్యాణ్‌రామ్ కెరీర్‌లో ఒక మంచి చిత్రం అవుతుందని నిర్మాతలు తెలిపారు.. నూతన దర్శకుడు ఉపేంద్ర ఈచిత్రాన్ని చాలా వినోదాత్మకంగా మలిచారని, ఈచిత్రం టీజర్‌ను భోగిరోజున విడుదల చేయగా మంచి స్పందన వచ్చిందన్నారు.. టోటల్ న్యూలుక్‌లో ఎంతో స్టైలిష్‌గా కళ్యాణ్‌రామ్ ఈసినిమాలో కన్పిస్తారన్నారు.. రవికిషన్, పోసాని, జయప్రకాష్‌రెరడ్డి, అజయ్ , వెన్నెల కిషోర్, పృధ్వీ, శివాజీరాజా ప్రభాస్ శ్రీను , లాస్య, మనాలి రాథోడ్ ప్రధాన తారాగణం.

‘ఎందరో మహానుభావులు’



శ్రీ అన్నపూర్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై తల్లాడా శ్రీనివాస్ నిర్మాతగా, తల్లాడా సాయి కృష్ణ దర్శకత్వం చేస్తూ నటిస్తున్న చిత్రం ఎందరో మహానుభా వులు.. ఇందులో కొందరు కేటుగాళ్లు.. నేటి తరంలో జరుగు తున్న సమకాలీన పరిస్థితులను ప్రేమ, రాజకీయం, హాస్యం లాంటిపలు అంశాలను ఎంచుకుని నిర్మిస్తున్న ప్రయోగాత్మక చిత్రమని నిర్మాత తెలిపారు. ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక మంచి అనుభూతి నిస్తుందని అన్నారు.. తనికెళ్ల భరణి, కిషోర్ దాస్, రామ సత్య నారా యణ, ప్రధాన తారాగణంగా సాయి కృష్ణ, అనిషా, షాలిని హీరో హీరో యిన్లుగా చేసిన ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంద న్నారు. ప్రముఖ దర్శకుడు మారుతి ఈచిత్రానికి వాయిస్ ఓవర్ ఇచ్చారని తెలిపారు. త్వరలో సెన్సార్ పూర్తికాగానే చిత్రాన్ని విడుదల చేయనున్నామన్నారు..

ఒక



న్యూ ఫొటో లుక్
- ఆకాంక్ష

మెగాస్టార్ గెస్ట్‌గా ‘ఛలో’ ప్రీరిలీజ్



ఫ్యామిలీ ఆడియెన్స్‌లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాగశౌర్య, వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్నచిత్రం ఛలో.. శంకర ప్రసాద్ మూల్పూరి సమర్పణలో నిర్మాత ఉషా ముల్పూరి ఈచిత్రాన్ని ఐరా క్రియేషన్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం1గా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఈనెల 25న గ్రాండ్‌గా చేయను న్నారని తెలిపారు. మెగాస్టార్‌చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపు కుంటోంది.. ఫిబ్రవరి 2న ఛలో చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, ఇప్పటి వరకు రిలీజ్ చేసిన ఛలో ఫస్టులుక్, సాంగ్స్, టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఈనెల 25న గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఇప్పటి వరకు ఎవ్వరుచేయని విధంగా వినూత్నంగా ప్లాన చేశామన్నారు.. మహతి స్వర సాగర్ అందించిన పాటలు అద్భుతంగా వచ్చాయన్నారు. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ ఈసినిమాకు ప్రధాన బలమన్నారు. హీరో నాగశౌర్య ఫెర్ఫామెన్స్ కొత్తగా ఎనర్జిటిక్‌గా ఉంటుందన్నారు. తన కెరీర్‌లో ఫర్ఫెక్ట్ కమర్షియల్ మూవీగా నిలుస్తుందని అన్నారు. అలాగే హీరోయిన్ రష్మిక మండన్న, నాగశౌర్య కెమిస్ట్రీ బాగా కుదిరిందన్నారు.. సినిమా బాగా వచ్చిందని, అందరూ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు.

‘మిఠాయి’




డార్క్ కామెడీ నేపథ్యంలో రూపొం దుతున్న కొత్త చ్ఛిరం ‘మిఠాయి’.. రెడ్ యాంట్స్ బ్యానర్‌పై ప్రశాంత్ కుమార్ దర్శక, నిర్మా ణంలో సినిమా తెరకెక్కనుంది. ఆదివారం ఈసినిమా హైదరాబాద్‌లో ప్రారం భమైంది.. విజయ్ దేవరకొండ, సందీప్‌రెడ్డి, క్రాంతిమాధవ్‌లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. విజయ్ దేవరకొండ క్లాప్ ఇచ్చారు. ఈసందర్భంగా సందీప్‌రెడ్డి మాట్లాడుతూ, ఈసినిమా ద్వారా దర్శక, నిర్మాతగా ప్రశాంత్ పరిచయం అవుతున్నారన్నారు.. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారని, రాహుల్, రామకృష్ణ, కమల్ కామరాజు, ప్రియదర్శి, శ్వేత, గాయత్రి కీలకపాత్రలు పోషిస్తున్నారన్నారు. డిఫరెంట్ కథ, తెలుగులో డార్క్ కామెడీ నేపథ్యంలో చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న సినిమా అన్నారు.

వైఫ్ ఆఫ్ రామ్

మంచు లక్ష్మి మరోసారి ఓ సరికొత్త కాన్సెప్ట్‌తో ముందుకు రాబోతున్నారు.. చాలా రోజులక్రితమే షూటింగ్ ప్రారంభించుకున్న ఈ మూవీ టైటిల్‌ను సంక్రాంతి సందర్భంగా ప్రకటించారు.. వైఫ్ ఆఫ్ రామ్ ఈచిత్రం పేరుగా నిర్ణయిం చారు.. కథకు ఖచ్చితంగా సరిపో తుందని భావించి ఈ టైటిల్‌ను నిర్ణయిం చినట్టు తెలిపారు. టైటిల్ బాగుందని చిత్రం యూనిట్‌తో పాటు చాలా మంది నుంచి మంచి అప్రి సియేషన్ వస్తోం దన్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఇందులో మంచు లక్ష్మి పాత్ర చాలా భిన్నంగా సాగుతుందని, అబద్ధాలను నిజమని నమ్మేపాత్రలో మంచు లక్ష్మి కన్నిస్తుందన్నారు. .ఈ పాత్రలో ఆమె నటన చాలా సహజంగా, అద్భుతంగా ఉంటుందని పేర్కొన్నారు.. పూరి వైవిధ్యంగా మానవ సంబంధాలు, భావోద్వేగాల చుట్టూ తిరిగే కథ అన్నారు. విజయ్ యలకంటి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. కృతి ప్రసాద్, విద్యా నిర్వాణ మంచు, ఆనంద్ సమర్పిస్తోన్నఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి..



ఓ రాజకుమారుడు



నవీన్‌బాబు, సంజన, అమృత హీరో హీరోయిన్లుగా శ్రీమతి రమాదేవి సమర్పణలో రామ్‌సాయి గోకుల్ క్రియేషన్స్ పతాకంపై షాలిని ఫేం షెరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్నచిత్రం అనగనగా ఓ రాజకుమారుడు.. పివి రాఘవులు నిర్మాత.. కమెడియన్ సుమన్‌శెట్టి ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈసినిమా గోవాలో మొదటి షెడ్యూల్ పూర్తిచే సుకుంది. దర్శకుడు మాట్లాడుతూ, లవ్, కామెడీ, అండ్ థ్రిల్లర్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న చిత్ర మిదని అన్నారు. ఇప్పటికే మొదటి షెడ్యూల్ ను గోవా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో షూటింగ్ పూర్తిచేశామన్నారు.. సరికొత్త పాయింట్‌తో తెరకెక్కే ఈసినిమాలో కథకు సరిపోయేలా హీరో హీరో యిన్లు బాగా సెట్‌అయ్యారన్నారు. ప్రేమకథతో గోవా నేపథ్యంలో కథ సాగుతుందన్నారు.



9 కంపెనీల టర్నోవర్ టాప్!

న్యూఢిల్లీ, జనవరి 14: మార్కెట్ విలువల పరంగా టాప్ పది కంపెనీల్లో తొమ్మిది కంపెనీల మార్కెట్ విలువలు 66,619.4 కోట్లు పెరిగాయి. గత వారం మార్కెట్లకు మంచి బూస్ట్ లభించడంతో కంపెనీల మార్కెట్ విలువల్లోసైతం పెరుగుదల నమోదయింది. టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ అతపిఎద్ద లాభాలుపొందిన సంస్థలుగా నిలిస్తే ఎస్‌బిఐను మినహాయించి మిగిలిన తొమ్మిది కంపెనీలుహెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, ఐటిసి, హిందూస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్ తమ మార్కెట్ విలువల్లో పెరుగుదలను నమోదుచేసాయి. టిసిఎస్ మార్కెట్ విలువలు రూ.16,931.88 కోట్లు పెరిగి 5,30,812.81 కోట్లకు చేరింది. రిలయన్స్ విలువలు 15,042.08 కోట్లుపెరిగి 5,99,624.45కోట్లకు చేరాయి. ఇన్ఫోసిస్ రూ.14,479.59 కోట్లకు పెరిగి మొత్తం మార్కెట్ విలువలు 2,35,517.15కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సి మార్కెట్ విలువల పరంగా 5639.5కోట్లుపెరిగి 2,81,375.80 కోట్లకు పెరిగాయి. ఐటిసి విలువల పరంగా 5607.61 కోట్లుపెరిగి 3,26,094.72 కోట్లుపెరిగాయి. మార్కెట్ విలువల పరంగా హిందూస్థాన్‌యూనిలీవర్ 3506.45 కోట్లుగాపెరిగింది. 2,97,117.97 కోట్లకుచేరింది. ఒఎన్‌జిసి 3272.47 కోట్లు పెరిగి 2,56,985.53కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1346.86 కోట్లుపెరిగి 4,83,224.41కోట్లకు చేరింది. మారుతి సుజుకి ఇండియా విలువల్లో 792.96 కోట్లుపెరిగి 2,85,776.80 కోట్లకుచేరింది. ఇక ఎస్‌బిఐ మాత్రం 3798.11కోట్లు మార్కెట్ విలువలు పతనం అయ్యాయి. 2,60,515.38 కోట్లుగా మార్కెట్ విలువలు నమోదయ్యాయి. గతవారంలో సెన్సెక్స్ 438.54 పాయింట్లుపెరిగింది. నిఫ్టీ కూడా 122.40 పాయింట్లుపెరిగింది. టాప్ పది సంస్థలపరంగా రిలయన్స్ మొదటిస్థానంలో ఉంటే ఆ తర్వాత స్థానాల్లోవరుసవెంబడి టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, ఐటిసి, హిందూస్థాన్ యూనిలీవర్, మారుతి, హెచ్‌డిఎఫ్‌సి, ఎస్‌బిఐ, ఒఎన్‌జిసి ఇన్ఫోసిస్ కంపెనీలు నిలిచాయి.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	90
డ్రెస్స్‌డ్	(Dressed)	112
విత్ స్కిన్	(with skin)	162
స్కిన్‌లెస్	(Skinless)	185

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (15 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60	(Retail Price Rs.4.60)	
విజయవాడ	400	Vijayawada
గోదావరి	400	Godavari
విశాఖపట్నం	400	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	444	Mumbai
న్యూఢిల్లీ	443	New Delhi
కోల్‌కతా	440	Kolkata
బెంగళూరు	405	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	14 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30180	30090
22 క్యారెట్లు (10గ్రా)99.5	28300	28210
వెండి .999 (కేజీ)	41832	42051
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30150	30070
22 క్యారెట్లు (10గ్రా)99.5	28270	28190
వెండి .999 (కేజీ)	41815	42045
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30210	30090
22 క్యారెట్లు	28330	28210
వెండి బార్ (కేజీ)	41824	42066
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30250	30010
22 క్యారెట్లు (10గ్రా)	28370	28220
వెండి (కేజీ)	41864	42074
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30210	30090
22 క్యారెట్లు (10గ్రా)99.5	28330	28210
వెండి .999 (కేజీ)	41832	42051
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30210	30090
22 క్యారెట్లు	28330	28210
వెండి బార్ (కేజీ)	41832	42059

ఏడాదిలో కార్పొరేట్ బాండ్ల టర్నోవర్

17.72 లక్షల కోట్లు



బ్యాంకులకంటే బాండ్లపైనే ఆసక్తిపెంచుకుంటున్న ఇన్వెస్టర్లు

ముంబయి,జనవరి 14: మార్కెట్లపరంగా వచ్చిన నిర్మాణాత్మక, అంచనాలు కార్పొరేట్ డెట్ సెక్యూరిటీస్ రాబడులను పెంచాయి. బిఎస్‌ఇ ఎన్‌ఎస్‌ఇల్లో కార్పొరేట్ డెట్ సెక్యూరిటీస్ 37శాతంపెరిగి 2017లో 17.72 లక్షలకోట్లుగా ఉన్నాయి. అదే 2016లో ఈ రెండు ఎక్ఛేంజిల్లోను కేవలం 13 లక్షలకోట్లు కార్పొరేట్ బాండ్లు మాత్రమే ట్రేడ్ అయ్యాయి. గత ఏడాదిలో నేషనల్ స్టాక్ ఎక్ఛేంజిలో అత్యధికశాతం అంటే 75శాతం కార్పొరేట్ బాండ్లట్రేడింగ్ నమోదయింది. బాండ్లపరంగా కూడా రూ.13.41 లక్షలకోట్లు వరకూ ఎక్ఛేంజిలోఎట్రేడింగ్ జరిగింది. స్టాక్ ఎక్ఛేంజిపరంగా 2016లో జరిగిన ట్రేడింగ్‌ను చూస్తే కేవలం 10.5 లక్షలకోట్ల రూపాయలుగా ఉంది. ఆఏడాది కార్పొరేట్ బాండ్ లావాదేవీల్లో 80శాతంగా నమోదయింది. మిగిలిన 4.30 లక్షల కోట్ల బాండ్లు బిఎస్‌ఇలో 2017లో ట్రేడింగ్‌జరిగాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 80శాతం ట్రేడింగ్‌జరిగింది. ఈ విభాగంలో ఎక్ఛేంజి తన మార్కెట్ వాటానుసైతం పెంచుకోగలిగింది. సుమారు25శాతం గత ఏడాదితోప ఓలిస్తే పెరిగింది. అంతకుముందు 2016లో కేవలం 18 శాతం మాత్రమే ఉంది. 2011 తర్వాత నుంచి కూడా వరుసగా ప్రతి ఏడాది బాండ్ల ట్రేడింగ్ పెరుగుతూ వస్తోంది. అయితే 2011 ఒక్క సంవత్సరంలోమాత్రమే 15శాతం దిగజారింది. ఇక నిర్మాణాత్మకంగాను,ట్రేడింగ్‌సైకిల్స్ కారణంగాను చెప్పుకోదిగిన వృద్ధి బాండ్లమార్కెట్లలో ఉందని, వాణిజ్యపత్రాల మార్కెట్‌లలో కూడా పెరిగిందని క్రిసిల్ ముఖ్య విశ్లేషకుడు పవన్ అగర్వాల్ వెల్లడించారు. వడ్డీరేట్లలో తగ్గుదల బాండ్ల మార్కెట్లు, వాణిజ్యపత్రాల మార్కెట్లకు డిమాండ్‌ను పెంచాయి. బ్యాంకులకంటే బాండ్ల రాబడులు పెరుగుతుండటంతో వీటిపైనే ఇన్వెస్టర్లు ఎక్కువ దృష్టిపెట్టారు. ఇక నిర్మాణాత్మక అంశాలపరంగా ఆర్థికరంగంలో పొదుపు పథకాలు, దివాలా చట్టం అమలు వంటివి బాండ్ల మార్కెట్లలో పెట్టుబడులను రెట్టింపుచేసాయి. వచ్చే నాలుగైదేళ్లలో జిడిపికి బాండ్ల నిష్పత్తి రెట్టింపు అవుతుందని అంచనాలునానయి. భారీ కొర్పరేట్ సంస్థలుసైతంబాండ్లమార్కెట్‌వైపు దృష్టిపెడుతున్నాయి. బ్యాంకులనుంచి కాకుండా గ్రీన్‌బాండ్లు, మున్సిపల్ బాండ్ మార్గదర్శకాల తరహాలో కొత్త బాండ్లను విడుదలచేస్తున్నట్లు పవన్ అగర్వాల్ వివరించారు. బాండ్ల మార్కెట్లలో వృద్ధి వాణిజ్యపత్రాలకు సైతం ఎగబాకింది. వీటిలో మరింతగా జారీచేసే కంపెనీలు, సంస్థలు ముందుకువస్తుండటంతో బాండ్లకు గిరాకీ పెరిగింది. బ్యాంకింగ్‌వ్యవస్థలో ఫండింగ్‌కు ఆంక్షలు ఉండటం వల్ల ఎక్కువశాతం బాండ్లమార్కెట్‌కు వస్తున్నారు. దీనికితోడు బ్యాంకులువడ్డీరేట్లను తగ్గించడం కూడా బాండ్ల మార్కెట్‌ను వృద్ధిచేసిందనే చెప్పాలి. మౌలిక వనరుల పరంగా చూస్తే భారత్‌లో వచ్చే ఐదేళ్లలో 50లక్షలకోట్లరూపాయలు పెట్టుబడులు అవసరం అవుతాయని అంచనా. కార్పొరేట్ బాండ్లు, లేదా డెట్ సెక్యూరిటీ ఇష్యూల ద్వారా కంపెనీలు వివిధ వాణిజ్య అవసరాలకోసం బాండ్లను జారీచేసి నిధులు సమీకరిస్తాయి. కొత్త ప్లాంట్ల నిర్మాణం లేదా యంత్రసామగ్రికొనుగోళ్లకు వీటిని వినియోగిస్తున్నాయి. ప్రభుత్వం బ్యాంకులకు పునఃమూలధనీకరణ కార్యక్రమంకింద నిధులు సమకూర్చుతుండటంతో బ్యాంకింగ్ వ్యవస్థలో కొంత మేర రుణపరపతిజారీలో వృద్ధి ఉంటుందని ఇక్రా వైస్ ప్రెసిడెంట్ అనిల్‌గుప్తా పేర్కొన్నారు. రాబడుల ఆధారంగానే ఈ బాండ్ల జారీ ఉంటుందని మార్కెట్లలో పరిస్థితులకు అనుగుణంగా బాండ్లను జారీచేసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఆర్థికరంగంపై ఎక్కువ ఆదారపడకుండా కార్పొరేట్ బాండ్లపైనే ఎక్కువ నిధులు సమీకరణకు వీఉలగా ప్రభుత్వపరమైన ప్రోత్సాహంకూడా పెరగాల్సి ఉంటుంది. కార్పొరేట్ బాండ్లలో రెపోరేట్‌ను పెంచితే రానున్న కాలంలోమరింతపెరుగుతాయి. ఇందుకోసం బాండ్‌గ్యారంటీ ఫండ్‌ను ఇష్యూఏసే కంపెనీలు ఏర్పాటుచేసేలా చర్యలుతీసుకోవాలి. రుణపరపతినివేదికల యంత్రాంగం కూడా ఏర్పాటయితే బాండ్ల మార్కెట్లలో మరింత వృద్ధి కనిపిస్తుందని అంచనా. ఇక కార్పొరేట్ బాండ్ మార్కెట్ ఎక్కువగా సంస్థాగత ఇన్వెస్టర్లపైనే ఆధారపడి ఉంటున్నది. 95శాతం డెట్ సెక్యూరిటీల జారీలు కేవలం ప్రైవేటు ప్లేస్‌మెంట్ పద్ధతిలోనే ఉంటాయి. దీనివల్లరిటైలర్ల భాగస్వామ్యం పరిమితంగా ఉంటున్నది. ఈక్విటీ మార్కెట్లతరహాలో రిటైలర్ల భాగస్వామ్యం తక్కువ ఉంటున్నది. అంతేకాకుండా ప్రైవేటు ప్లేస్‌మెంట్ బాండ్లపరంగా చూస్తే వీటిసైజు అంటే మొత్తం బాండ్లపరిమాణంపరంగా కూడా గరిష్టంగా ఉంటున్నది. రిటైల్ బాండ్లతోపోలిస్తే ప్రైవేటు ప్లేస్‌మెంట్ బాండ్లసైజు ఎక్కువ ఉంటుంది అందువల్లనే రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం ఈ కార్పొరేట్ బాండ్లలో పరిమితంగా మాత్రమే ఉంటుందని క్రిసిల్ ఇతర రేటింగ్ సంస్థలు పేర్కొంటున్నాయి.

ఇకపై కార్పొరేట్ బాండ్ల మార్కెట్‌లో రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెరిగినపక్షంలో మరింతగా వృద్ధి ఉంటుందని నిపుణుల అంచనా. దీనివల్లట్రే డింగ్ పరిమాణం కూడా పెరుగుతుంది. ద్రవ్యలభ్యతకూడా మరింతగా సానుకూలంగా ఉంటుందని క్రిసిల్ అనిల్‌గుప్తా వెల్లడించారు.

ఆటోమొబైల్స్‌కు రాబడి గ్రామీణ మార్కెట్లే!



డిమాండ్‌తో మార్కెట్ విస్తరణ

ముంబయి,జనవరి 14: ఆటోమొబైల్ కంపెనీలు డిసెంబరు త్రైమాసికంలోమంచి రాబడులు సాధించేఅవకాశం ఉంది. గ్రామీణ డిమాండ్‌ను పెంచుకోవడం, ఇప్పటి వరకూ తక్కువగా ఉనన మార్కెట్ బేస్‌ను మరింతగా పెంచుకోవడంద్వారా ఆటోమొబైల్స్‌కు డిసెంబరు త్రైమాసికం కలిసొచ్చేదిగా భావిస్తున్నాయి. పెద్దనోట్ల రద్దు, ఎక్కువ ఉత్పత్తి వ్యయం, ఏడాదిచివరిలో ఇచ్చే ఆఫర్లతో వాటి మార్జిన్లను కొంత తగ్గించాయి. వాటి నుంచి అధిగమించేందుకు ఆటోమొబైల్‌కంపెనీలు అమ్మకాల్లోబూస్‌కోసం గ్రామీణమార్కెట్‌పై ఎక్కువ దృష్టిపెట్టాయి. ఎక్కువ ఆటో కంపెనీలుఅనుబంధసంస్థలు ఈ త్రైమాసికంలో రెండంకెల ప్రగతిని ప్రకటించగలవన్నది అంచనా. 14-51శాతం వరకూ మూడోత్రైమాసికంలో వృద్ధి ఉంటుందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్‌వారాంతపు నివేదిక ప్రకటించింది. అయితే ఎక్కువ ఉత్పత్తుల ధరలు, పండగుల, ఏడాదిచివరి ఆఫర్లు,మార్కెట్ వ్యయాలు వంటివి మార్జిన్లను కరిగిస్తాయని కూడా ఒక అంచనావేసింది. దీనివల్ల ఎక్కువకంపెనీలు 84 బేసిస్ పాయింట్లు అంటే 15.4శాతం వరకూ తగ్గే అవకాశం ఉంటుంది. వీటిన్నింటినీ అధిగమించేందుకు గ్రామీణ మార్కెట్లపైనే ఎక్కువ దృష్టిపెట్టిన కంపెనీలకు డిసెంబరు త్రైమాసికం భారీ వృద్ధి ఉంటుందని హెచ్‌డిఎఫ్‌సి అంచనావేసింది. అమ్మకాలు పెరగడం, రిటైల్ సేల్స్ క్రమేపీ పెరగడంతో వీటికి ఆదాయవనరులు పెరిగే అవకాశం ఉంది. అయితే ఉత్పత్తివ్యయం, ఉత్పత్తుల ముడివనరులధరలు పెరగడం వల్ల డిస్కౌంట్లు, ప్రోత్సాహకాలవల్ల కొంతమార్జిన్లు తగ్గుతాయని నివేదికలో వివరించారు.ప్యాసింజర్ వాహనాల విక్రయాలు ఏడుశాతం పెరుగుతుందని, మరింతగా వృదిధకి వాణిజ్యవాహనాల అమ్మకాలు 28శాతంగా వృద్ధి ఉంటుందని అంచనా వేసింది. రవాణాఛార్జిలు ధరలు పునరుద్ధరణ, పికప్, మౌలికవనరులరంగంలో వ్యయాలువంటివి ఎక్కువ విక్రయాలను సూచిస్తున్నాయి. అంతేకాకుండా భారీ టన్నేజి ఉన్న ట్రక్కులు, టిప్పర్లకు డిమాండ్‌పెరిగే అవకాశం ఉంది. ఇక చిన్నస్థాయి,భారీ వాహనాల మార్కెట్లతోపాటు ద్విచక్రవాహనాలపరంగాచూస్తే 18శాతం వరకూ మార్కెట్‌పెరిగిందని, కేవలం గ్రామీణ డిమాండ్ పెరగడం వల్లనే వృద్ధి సాధించాయని అంచనా వేస్తున్నారు. ప్రత్యేకించి బీహార్,యుపి, ఒడిశా, ఎంపిలలో గ్రామీణమార్కెట్ భారీ వృద్ధినిసాధించింది. ఉక్కుధరలు 6.2శాతంపెరిగాయి. అల్యూమినియం, లెడ్ ఖనిజాల ధరలు ఏడుశాతం, 12.4శాతంచొప్పున పెరిగాయి. ఇక సహజంగా లభించే రబ్బరు ధరలు వీటన్నింటినీ రికవరీచేసినట్లు చెపుతున్నారు. రబ్బరు ధరలు స్వల్పంగా 1.4శాతంతగ్గినట్లుఅంచనా. వాణిజ్యవాహనాల ఎవిక్రయాలు సంఖ్యాపరంగా ఈ త్రైమాసికంలో 30శాతం ఉంటుందని అంచనా. చట్టపరంగా వస్తున్న మార్పులఫలితంగా జనవరి ఒకటినుంచి వచ్చిన మార్పులను పరిగణనలోనికి తీసుకుని కంపెనీలు డిస్కౌంట్లను కూడా పెంచాల్సి వచ్చింది. ఎక్కువశాతం ఆటో విడిభాగాల కంపెనీలలో కూడా డిసెంబరు త్రైమాసికం వృద్ధి ఉంటుందని అంచనాలున్నాయి.

ఉత్పత్తి వ్యయం, ముడిసురుకులధరల పెరుగుదల ఈ కంపెనీలకు కొంత కలిసొచ్చింది. ఎక్కువశాతం ఆటో విడిభాగాలకంపెనీలు ఈ త్రైమాసికంలో వృద్ధిని నిమోదుచేసే అవకాశం ఉందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ వెల్లడించింది.మొత్తంగాచూస్తే ఆటోమొబైల్‌పరిశ్రమ పరంగాచూస్తే మంచి డిమాండ్‌ఉన్నట్లు వెల్లడించింది. ప్రభుత్వ ప్రాజెక్టులపై వ్యయాలు పెంచడం, మౌలిక వనరులరంగంపై వ్యయం పెంచడం వల్ల వాహన మార్కెట్‌కు డిమాండ్‌పెరుగుతుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో తలసరి ఆదాయం పెరగడం, పట్టణీకరణ పెరగడం, వడ్డీరేట్ల తగ్గుతున్నకారణంగా ఫైనాన్స్ సౌకర్యం ఉండటం వల్ల వీటికి మరింత మంచిరోజులుంటాయని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ అంచనావేసింది. అశోక్‌లేల్యాండ్ ఈ త్రైమాసికంలో ఎక్కువ వృద్ధిని సాధిస్తుందని, నికరలాభాల్లో 81శాం వృద్ధిని సాధించే అవకాశం ఉంది. మంచి టన్నేజి వాహనాల్లో అమ్మకాలు 41శాతం వృద్ధి ఉంటుందని అంచనా వేసింది. అలాగే టాటామోటార్స్ కూడా 54శాతం పనున్లకు ముందస్తు లాభాలు సాధించే అవకాశం ఉంది. ఇకరికార్డుస్థాయిలో అమ్మకాలు సాధించిన సియాజ్,బ్రెజ్జా, మాలెనో వంటి వాటి అమ్మకాలు కొత్తగా వచ్చిన డి జైర్ వెర్షన్లతో ఆటోమొబైల్ లీడర్‌గా ఉన్నమారుతిసుజుకికి 14శాతం వృద్ధి రావచ్చని అంచనావేసింది. ఇక టూ వీలర్ బేస్‌పరంగాచూస్తే బజాజ్ ఆటో మార్జిన్లు 50 బేసిస్ పాయింట్లుపెరుగుతాయి.

త్రీవీలర్ విక్రయాలు టాప్‌లైన్‌లో ఉంటాయని 24శాతంపెరుగుతుందని అంచనావేసింది ఇక హీరో మోటోకార్ప్ 76బేసిస్ పాయింట్ల క్షీణత చవిచూస్తుందని, మార్కెట్ వ్యయం పెరగడమే ఇందుకుకారణమని విశ్లేషకుల అంచనా. టాటామోఆర్స్ మార్జిన్లపరంగా 10.3శాతం వెల్లడించే అవకాశం ఉంటే మహీంద్ర మార్జిన్లపరంగా మూడు శాతం మాత్రమేప్రకటించే అవకాశం ఉన్నట్లుమార్కెట్ నిపుణుల అంచనాలున్నాయి.

రూ.20లక్షల వరకూ గ్రాట్యుటీ పెంపు

బడ్జెట్ సమావేశాల్లోనే సవరణ బిల్లు



న్యూఢిల్లీ, జనవరి 14: గ్రాట్యుయిటీ చెల్లింపులకు అవసరమైన గాట్యుటీ సవరణ బిల్లును బడ్జెట్ సమావేశాల్లోనేప్రభుత్వం ప్రవేశపెడుతోంది. సంఘటిత రంగంలోని కార్మికులకు పన్నులులేని 20 లక్షల గ్రాట్యుటీ పొందే అవకాశం కలుగుతున్నది. ప్రస్తుతం సంఘటితరంగ కార్మికులు ఐదు లేదా అంతకుపైబడిన సర్వీసు ఉన్నవారికి పదిలక్షల రూపాయలు వరకూ పన్నుల్లేని గ్రాట్యుటీ పొందేవీలుంటుంది. సూపరాన్యుయేషన్ లేదా ఉద్యోగం వీడి వెళ్లే సమయంలో కానీ ఈ మొత్తం లభిస్తుంది. గ్రాట్యుటీ సవరనబిల్లు 2017ను బడ్జెట్‌సమావేశాల్లో పార్లమెంటుకు వస్తుందని ఆర్థికశాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రభుత్వం పన్నుల్లేని 20 లక్షల రూపాయలగ్రాట్యుటీ పొందేందుకువీలుగా సంఘటిత రంగ కార్మికులకు ప్రయోజనం చేకూరుస్తుందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతోసమానంగా ఈ మొత్తం లభిస్తుంది. గతనెలలోనే లోక్‌సభలో శీతాకాలసమావేశాల్లో ప్రవేశపెట్టారు. పార్లమెంటు ఈ బిల్లును ఆమోదిస్తే మరోసారి ప్రభుత్వం గ్రాట్యుటీ మొత్తంపై పునరాలోచన చేసే అవసరం ఉండదు.ఈ బిల్లుఅమలుకు వస్తేప్రభుత్వం ప్రసూతి సెలవు అవధి, గ్రాట్యుటీలను నిర్దిష్టమైన నిబంధనలకులోబడి ఉపయోగించుకునే అవకాశం కలుగుతుంది. కార్మికమంత్రి సంతోష్‌కుమార్ గాంగ్వార్ గత ఏడాది డిసెంబరు 18వ తేదీ లోక్‌సభలో ఈబిల్లునుప్రవేశపెట్టారు. గ్రాట్యుటీ చెల్లింపులచట్టం 1972లోప్రవేశపెట్టారు. ఫ్యాక్టరీలు, గనులు, చమురుక్షేత్రాలు, ప్లాంటేషన్స్, ఓడరేవులు, రైల్వే కంపెనీలు షాపులు, ఇతర సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకోసం ఈ చట్టాన్ని తెచ్చారు. కనీసం ఐదేళ్లపాటు పనిచేసిన ఉద్యోగులకు ఈ వర్తింపు అమలవుతుంది. మహిళా ఉద్యోగులకైతే ప్రసూతి శెలవు కాలాన్ని కూడా నిరంతరాయసర్వీస్‌కాలంగా పరిగణనలోనికితీసుకుంటారు. ప్రస్తుతం ఉన్న 12వారాల అవధిని తొలగించి మహిళా ఉద్యోగుల ప్రసూతి సెలవును కూడా సర్వీసులోనికి పరిగణిస్తారు. సర్వీసుకాలంపూర్తిచేసిన సంవత్సరాల్లో గ్రాట్యుటీ మదింపును 15రోజుల వేతనం ప్రతి ఏటా కొలమానంగాతీసుకుంటారు. గరిష్టంగా రూ.10లక్షలకు పరిమితి విధించారు. ఈ పరిమితిని 2010లో అమలుచేసారు. కేంద్రం ఏడో వేతన కమిషన్ సిఫారసులు అమలుచేసినతర్వాత గ్రాట్యుటీ సీలింగ్ కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు పదిలక్షలనుంచి రూ.20లక్షలకు పెంచింది.

పాక్, చైనాలు వదిలేసిన ఆస్తులు రూ.లక్షకోట్లు



న్యూఢిల్లీ, జనవరి 14: కేంద్ర ప్రభుత్వం, పాకిస్తాన్, చైనా దేశాల పౌరసత్వం పొంది ఉన్న వ్యక్తులు భారత్‌లో వదిలివెళ్లిన స్థిరాస్తులను వేలం వేసేందుకు నిర్ణయించింది. భారత్ ఎనిమీ ప్రాపర్టీ చట్టంపరిధిలో ఈ ఆస్తులు 9400కుపైగా ఉన్నాయి. వీటివిలువ లక్షకోట్ల రూపాయలకుపైబడి ఉంటుందని హోం మంత్రిత్వశాఖ అంచనా వేసింది. రాష్ట్రాలవారీగా ఈ ఆస్తుల గుర్తింపును చేపటి ంది. 49 ఏళ్ల ఎనిమీ ప్రాపర్టీ సవరణ, మదింపు చట్టం ప్రకారం ఈ ఆస్తుల వారసులు పాకిస్తాన్,చైనాలకు విభజన సమయంలోవెళ్లిపోతే వీటిని ఎవ్వరూ తమవిగా హక్కులు కోరేందుకు ముందుకు రానిపక్షంలో వీటినివేలం వేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. విభజనసమయంలో వీటిని యధాతథస్థితిలో భారత్‌లో వదిలేసి వెళ్లిన వసలదారుల ఆస్తులను ప్రభుత్వమే స్వాధీనంచేసుకుంటుంది. కేంద్రహోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మొత్తం 6289 ఎనిమీ ఆస్తులను సర్వేచేసేందుకు ఆదేశాలిచ్చారు. మిగిలిన 2991 ఆస్తుల కస్టోడియన్ల గుర్తింపు జరుగుతోంది. వీటిని నగదురూపంలో మార్చేందుకు సత్వరమేచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మొత్తం ఆస్తుల విలువ రూలక్ష కోట్లువిలువగా తేల్చారు. పాకిస్తాన్‌లో సైతం అదే తరహా ఆస్తులు భారతీయులకు ఉన్నవాటిని తక్షణమే విక్రయించడం జరిగింది. రాష్ట్రప్రభుత్వాలు ఈ ఆస్తుల విక్రయానికి నోడల్ అధికారులను నియమించి గుర్తింపు ప్రక్రియలో సమన్వయంచేయాలని హోంశాఖ వెల్లడించింది. పాకిస్తాన్ దేశవస్తులు 4991 స్థిరాస్తులను ఎక్కువగా ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌రాష్ట్రాల్లో వదిలి వెళ్లారు. బెంగల్‌లో 2735 ఎస్టేట్లు పాకిస్తానీయులవే ఉన్నాయి. ఢిల్లీలో కూడా ఇలాంటి ఆస్తులు 487కుపైగా ఉన్నాయి. 126 స్థిరాస్తులు చైనాదేశీయులవి కాగా మేఘాలయలో 57 ఉనానయి. మిగిలినవి పశ్చిమబెంగాల్‌లో 29వరకూ ఉన్నట్లు గుర్తించారు. అస్సాంలో ఏడు స్థిరాస్తులున్నట్లు కనిపెట్టారు. 1965లో జరిగిన ఇండోపాకిస్తాన్‌యుద్ధంలో ఎనిమిప్రాపర్టీ చట్టం 1968లో అమలుచేసారు. ఇలాంటిఆస్తులను జాబితాచేసి ప్రభుత్వానికి కస్టోడియన్ అధికారాలు కల్పిస్తుంది. మహమూదాబాద్‌రాజాగా చెపుతున్న రాజా మొహ్మద్ అమీర్, మహ్మద్‌ఖాన్ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఉన్న ఆస్తులు తమవేనని హక్కులు ఉన్నట్లు వాదించడంతోప్రభుత్వం ఈచట్టాన్ని సవరించింది.

ప్రపంచ ఉత్పత్తిరంగ సూచీల్లో భారత్‌కు

30వ ర్యాంక్



దావోస్ సదస్సు నేపథ్యంలో ప్రపంచ ఆర్థికవేదిక స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 14: ప్రపంచ ఉత్పత్తిరంగసూచీలో భారత్‌కు 30వ ర్యాంకు లభించింది. ప్రపంచ ఆర్థికవేదిక ప్రతి ఏటా ప్రకటించే సూచీల్లో చైనాకుఐదో స్థానం లభిస్తేఇతర బ్రిక్స్ దేశాలు బ్రెజిల్, రష్యా,దక్షిణాఫ్రికాలకంటే కూడా ఎక్కువ ర్యాంకును సాధించింది. ప్రపంచ ఆర్థికవేదిక తాజా ర్యాంకింగ్‌లను సదస్సులోప్రకటించింది. జపాన్ ఉత్పత్తిపరంగామంచి సానుకూలత ర్యాంకును దక్కించుకుంది. జెనీవా కేంద్రంగా జరిగిన ప్రపంచ ఆర్థికవేదిక మొదటి భవిష్యత్ ఉత్పత్తిరంగ సన్నద్ధతపై నివేదికలో దేశాలవారీగా ర్యాకింగ్‌లను ప్రకటించింది. దక్షిణకొరియా, జర్మనీ, స్విట్జర్లాండ్,చైనా, చెక్‌రిపబ్లిక్, అమెరికా, స్వీడెన్ ఆస్ట్రియా, ఐర్లాండ్ వంటి టాప్ పదిదేశాలు వరుసవెంబడి ర్యాంకులుసాధించాయి. ఇక బ్రిక్స్ దేశాల్లో రష్యా 35వ ర్యాంకు, రబెజిల్ 41వ ర్యాంకు, దక్షిణాఫ్రికా 45వ స్థానంలోనిలిచింది.ఆధునిక పారిశ్రామిక వ్యూహాలను వృద్ధిచేయడంద్వారా వేగవంటమైన కార్యాచరణలు అమలు చేయడంవంటి వాటిలో 100కుపైగా దేశాలనునాలుగుగ్రూపులుగా విభజించింది. భవిష్యత్తుకు సన్నద్ధత, ప్రస్తుత స్థాయి వంటి వాటిని బేరీజువేస్తూ ఈకేటగిరీలు ఏర్పాటుచేసింది. ఎక్కువ సౌలభ్యత, కంపెనీ గత వైభవం, మందగమనంతో ఉన్న సన్నదధత వంటివి కూడా కొన ఇన గ్రూపుల్లో ఏర్పాటుచేసింది. ఇకలెగసీ గ్రూప్ పరంగా హంగరీ,మెక్సికో, ఫిలిపైన్స్, రష్యా, థాయిలాండ్, టర్కీ దేశాలున్నాయి. ఇతరత్రా చైనా గణాంకాలు అగ్రరాజ్యాల సరసన నిలబెట్టింది. బ్రెజిల్ దక్షిణాఫ్రికా దేశాలు మందగమనంతోఉన్న కేటగిరీలోఉన్నాయి. 25 అగ్రదేశాలు భవిష్యత్ సన్నద్ధత పరంగా మంచి స్థాయిలోఉన్నాయి. దావోస్‌లో జరుగనున్న సదస్సు సందర్భంగా ప్రంచ ఆర్థికవేదిక ఈ నివేదికను విడుదలచేసింది. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఉత్పత్తిరంగదేశంగా నిలిచిన భారత్‌కు ఉత్పత్తిరంగ విలువలు 2016లో 420 బిలియన్‌డ ఆలర్లుగా ఉంది. ఉత్పత్తిరంగం వృద్ధి ఏడాదికి ఏడుశాతం వృద్ధితో ఉందని, గడచిన మూడు దశాబ్దాలుగా భారత్ జిడిపిలో 16-20 శాతం వాటాగా ఉందని ఆర్థిక సంస్థ వెల్లడించింది. జనాభాపరంగా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా భావిస్తున్న భారత్ ఇపుడు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన నిలిచింది. ఉత్పత్తిరంగపరంగాభారత్‌లో మరింత వృద్ధికి అవకాశం ఉందని, డిమాండ్ వాతావరణం పరంగాచూస్తే టాప్‌ఐదుస్థానాల్లో ఒకటిగా నిలిచిందని ప్రపంచ ఆర్థికవేదిక వెల్లడించింది.

ఇరుగుపొరుగుదేశాలతోపోలిస్తే భారత్ మెరుగ్గా ఉంది. శ్రీలంక 66వస్థానం, పాకిస్తాన్ 74వర్యాంకు, బంగ్లాదేశ్ 80వ ర్యాకుల్లో ఉన్నాయి. ఇతరత్రా భారత్‌కంటే తక్కువ ర్యాంకుల్లో ఉన్నదేశాలు టర్కీ, కెనడా, ఇండోనేసియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, హాంకాంగ్,మారిషస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలున్నాయి. ఇక భారత్‌కంటేమెరుగైన ర్యాంకులుసాధించిన దేశాల్లో సింగపూర్, థాయిలాండ్, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, మలేసియా, మెక్సికో, రొమేనియా, ఇజ్రాయిల్, నెదర్లాండ్స్, డెన్మార్క్, ఫిలిపైన్స్, స్పెయిన్‌దేశాలు నిలిచాయి. నాలుగో పారిశ్రామిక విప్లవంద్వారా ఉత్పత్తివ్యవస్థలను మరింతమెరుగుపరుచుకునేదిశగా అమెరికా టాప్‌ర్యాంక్‌లో నిలిస్తే ఆ తర్వాత సింగపూర్, స్విట్జర్లాండ్,యుకె, నెదర్లాండ్స్ టాప్ ఐదు దేశాలుగా నిలిచాయి. భారత్‌ర్యాంకు ఈ జాబితాలో 44వ స్థానంలోఉంది.

ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ పోస్టు భర్తీకి కసరత్తు



న్యూఢిల్లీ, జనవరి 14: రిజర్వుబ్యాంకులో ఖాళీగా ఉన్న డిప్యూటి గవర్నర్ పోస్టును భర్తీచేసేందుకు బ్యాంకు ప్రభుత్వం కసరత్తులుప్రారంభించింది. డిప్యూటిగవర్నర్ ఎస్ఎస్ ముంద్రా గత ఏడాది జులై 31వ తేదీ రిటైర్ అయ్యారు. గత ఏడాది జులై 29వ తేదీనే ఇంటర్వ్యూలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం మొత్తం విధానం మళ్లీ షురూ చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ వ్యాపార ప్రకటనలుజారీచేస్తుందని అంచనా. ఆర్థికరంగ నియామకాల సెర్చ్‌కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటి గవర్నర్ పోస్టుకు అభ్యర్థిని ఎంపికచేస్తుంది. కేబినెట్ కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ కమిటీ పనిచేస్తుంది. రిజర్వుబ్యాంకులో నలుగురు డిప్యూటి గవర్నర్లుంటారు. ఇద్దరుబ్యాంకు పరిధిలోనే పదోన్నతులపై వస్తారు. ఒకరు వాణిజ్య బ్యాంకులనుంచి మరొకరు ఆర్థికవేత్త విభాగానికి సంబంధించి ఉంటారని అంచనా. ఈయన మానిటరీ పాలసీ విభాగాన్ని పర్యవేక్షిస్తారు. సెర్చ్‌కమిటీలో ఆర్‌బిఐ గవర్నర్, ఆర్థికసేవల కార్యదర్శి, మరో ఇద్దరు స్వతంత్ర సభ్యులుంటారు. అంతకుముందు నోటిఫికేషన ప్రకారం చూస్తే పూర్తికాలపు డైరెక్టర్ లేదా బోర్డు సభ్యులుగా పనిచేసి ఉండాలి. మూడేళ్లకాలానికి ఈ నియామకం జరుగుతుంది. పనితీరు ఆధా రంగా అవసరమైతే పునర్నియామకం కూడా ఉం టుంది. డిప్యూటిగవర్నర్‌కు నెలసరి జీతం రూ. 2.25 లక్షలు ఇతర భత్యాలు ఉంటాయని ఆర్‌బిఐ వెబ్‌సైట్ నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

రెండేళ్లలో 'వోల్వో'కు రెట్టింపు మార్కెట్ వాటా

న్యూఢిల్లీ, జనవరి 14: స్వీడిష్ లగ్జరీకార్ల తయారీ సంస్థ వోల్వోకార్స్ కొత్త ఉత్పత్తులను భారత్‌కోసం రూపొందిస్తోంది. వచ్చే ఏడాదిపూర్తిగా విద్యుత్ వాహనాలను విడుదలచేయాలనినిర్ణయించింది. 2020 నాటికి తన మార్కెట్ వాటాను రెట్టింపు చేసుకునే లక్ష్యంతో కొత్తప్రణాళికలు అమలు చేస్తోంది. కంపెనీ దేశంలో 2029 యూనిట్లను గత ఏడాది విక్రయించింది. మార్కెట్ వాటా ఐదు శాతంగా ఉంటుందని అంచనా. విద్యుత్‌కార్లతో తమ మొత్తం మార్కెట్ వాటా మరింతపెరుగుతుందని హైబ్రిడ్‌కార్ల ఉత్పత్తిని పెంచుతూ ప్రత్యేకించిప్లగ్‌ఇన్ హైబ్రిడ్‌కార్లకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించింది. 2019లోనే ఈకార్లను భారత్‌లో విడుదలచేస్తామని, ఇలగ్జరీ స్పేస్‌లో హైబ్రిడ్ కార్లనే ఎక్కువ ఉత్పత్తిచేస్తామని వోల్వో ఆటో ఇండియా ఎండి చార్లెస్ ఫ్రంప్ వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా 2025నాటికి పదిలక్షల విద్యుత్‌కార్లను మార్కెట్‌చేయాలనిన లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లో కూడా తమ లక్ష్యంలో సింహభాగం విక్రయించాలనినిర్ణయించినట్లు తెలిపారు. వీటితోపాటు భారత్‌మార్కెట్‌కు సాంప్రదాయ మోడళ్లను కూడా విడుదలచేస్తామని, కొత్తగా కంపాక్ట్ లగ్జరీ ఎస్‌యువి ఎక్స్‌సి40 ఈ



ఏడాది విడుదలచేసినట్లు ఎండి వివరించారు. 2020 నాటికి తమ పోర్టుఫోలియో మొత్తం అన్ని వెరైటీలతో ఉంటుందన్నారు. ఎస్‌యువిలు, సెడాన్‌లు, లగ్జారీ హ్యాచ్‌బ్యాక్‌లు కూడా ఉత్పత్తి చేస్తామని వివరించారు. మార్కెట్ వాటా ఐదు శాతంగా ఉందని, 2020 నాటికి పదిశాతానికి పెంచుకోగలమని ధీమా వ్యక్తంచేసారు. వోల్వో కార్లు పరంగామార్కెట్‌లో లక్ష్యానికి చేరువగా ఉన్నాయని 2017లో 28శాతం అమ్మకాల్లో వృద్ధి నిసాధించామని ఫ్రంప్ వెల్లడించారు. అమ్మకాల లక్ష్యాన్ని సాధించగలమని భారత్‌లో వచ్చే రెండేళ్లలో తమ విక్రయాలనెట్‌వర్క్‌ను రెట్టింపు చేస్తామని చెపుతున్నారు. దేశవ్యాప్తంగా వోల్వో కార్లకు 18 డీలర్‌షిప్‌లు నడుస్తున్నాయి.

చైనాలో 9.59మిలియన్ల రుణబకాయిదార్లు

27.7 బిలియన్‌డాలర్ల డిపాజిట్ల స్తంభన



బీజింగ్, జనవరి 14: రుణబకాయిదారుల్లో ఎక్కువ ఎగవేతదారులున్నట్లు గుర్తించిన చైనా ప్రభుత్వం సుమారు9.59 మిలియన్‌ల బకాయిదారులను గుర్తించింది. అంతేకాకుండా 27.7 బిలియన్ డాలర్ల డిపాజిట్లను సైతం స్తంభింపచేసింది. ఈ బ్లాక్‌లిస్టులో ఉన్న బకాయిదారులు కార్పొరేట్‌ప్రతినిధులుగా కానీ, ఎగ్జిక్యూటివ్‌లుగా కానీ పనిచేసేందుకు వీలులేదు. చైనాలో వివిధ న్యాయస్థానాలు 9.59 మిలియన్లమంది రుణాల్లో బకాయిదారులుగా ఉన్నారని తేల్చిచెప్పాయి. 2017 చివరి నాటికి వారికిచెందినవిగా ఉన్న 27.7 బిలియన్ డాలర్ల డిపాజిట్లను సైతం స్తంభింపచేసినట్లు చైనాలోని అత్యున్నత సుప్రీం పీపుల్స్‌కోర్టు వెల్లడించింది. ఈ డిపాజిటర్లు ఇకపై 9.36మిలియన్ల విమాన టికెట్లు కొనుగోలుచేసేందుకువీలులేదు. అలాగే 3.67 మిలియన్ల హైస్పీడ్ రైలు టికెట్లు కూడా కొనేందుకు నిషేధం విధించినట్లు ఎస్‌పిసి వెల్లడించింది. రుణబకాయిదారులు ఈ టికెట్లు కొనుగోలుకు వీలులేకుండా రైలు, విమాన కంపెనీలు సహకరించాలని సూచించింది. ఐడికార్డు సమాచారం ద్వారా వారి పాస్‌పోర్టులను స్తంభింపచేసింది. ఎస్‌పిసి బ్యాంకులతో కలిసి పనిచేసి రుణాల తిరస్కృతి క్రెడిట్‌కార్డు ధరఖాస్తులను సైతం తిరస్కరించేందుకు నిర్ణయించింది. ప్రభుత్వ అధికార పత్రికి గ్జిన్‌హువాన్యూస్ ఏజెన్సీ ఈ కథనాలనుప్రచురించింది. దేశవ్యాప్తంగా కోర్టులు ఈ డిపాజిట్లను స్తంభింపచేసాయి. 180 బిలియన్ల యువాన్‌లు అంటే 27.7 బిలియన్ డాలర్లు బకాయిదారులకు చెందినవిగా ఎస్‌పిసి గుర్తించింది. వీరు ఇకపై కార్పొరేట్‌ప్రతి నిధులుగా కానీ, ఎగిక్యూటివ్‌లుగా కానీ పనిచేసేందుకు వీలులేదని సుప్రీంపీపుల్స్ కోర్టు ప్రకటించింది.

మకరజ్యోతి దర్శనంతో పులకించిన భక్తులు

శబరిమలలో వీక్షించిన లక్షలాది భక్తులు

మిన్నంటిన శరణు ఘోష

శబరిమల,జనవరి14,ప్రభాతవార్త: అశేష భక్త జన శరణు ఘోష నడుమ.. శబరిమల కొండల మాటున.. ఆనంద స్వరూపుడు.. అయ్యప్ప మకర జ్యోతి రూపంలో భక్తులను అనుగ్రహించాడు. విశ్వాంతరాళాలు దద్దరిల్లేలా అయ్యప్ప నామ భజనతో భక్తులు మకరజ్యోతిని దర్శించుకొని పులకాంకితులు అయ్యారు. అశేష భక్త జన వాహిని ఈరోజు ఉదయంనుండే శబరిమల కొండల సానువులకు చేరుకొన్నారు. అయ్యప్ప నామ జపంతో, భజనతో రాత్రివరకూ వేచిన భక్తులు మకరజ్యోతి దర్శనమవటంతో ఆనందభరితులు అయినారు. మకర సంక్రాంతి, మకరజ్యోతి సందర్భంగా శబరిమల ఆలయం అధికారులు, కేరళ ప్రభుత్వం భక్తుల కోసం భారీ ఏర్పాట్లను చేశారు.



ఆదివారం రాత్రి శబరిమల కొండల మాటున దర్శనమిచ్చిన మకరజ్యోతి

అడ్డూ అదుపులేని సిజేరియన్లు

ప్రైవేటు ఆసుపత్రుల ధనదాహం

హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త : ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో సిజేరియన్లకు అడ్డుకట్ట పడటం లేదు. ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యులు ధనార్జన లక్ష్యంగా అవసరం ఉన్నా లేకపోయినా సిజేరియన్లు చేస్తూ రోగుల జేబులు గుల్ల చేస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల సిజేరియన్ల బాగోతం గతంలోనే వెలుగు చూడగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఆ సమయంలో రాష్ట్రంలో కొంతమేర సిజేరియన్లకు అడ్డుకట్ట పడినప్పటికీ ప్రభుత్వ ఉదాసీన వైఖరితో మళ్లీ ప్రారంభమైనట్లు సమాచారం. దీంతో ఇటీవల తెలంగాణ రాష్ట్ర మెడికల కౌన్సిల్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు సంగారెడ్డి, సిద్దిపేట, కరీంనగర్ వంటి కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలలో మెడికల్ కౌన్సిల్ సభ్యులకు విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. కనీస అవగాహన లేకుండా అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ సిజేరియన్లు నిర్వహిస్తున్న తీరుపై కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులలో ప్రసవాలను తగ్గించడంతో పాటు మాతా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్ల పథకాన్ని సైతం ప్రవేశపెట్టారు. అయినప్పటికీ ప్రైవేటు ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ వైద్యులు ఎక్కువ డబ్బులు వసూలు చేసే ఉద్దేశ్యంతో గర్భిణికి సిజేరియన్ చేస్తున్నట్లు వెల్లడైంది. మరోవైపు, సిజేరియన్లు నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు థియేటర్లను సైతం సరైన రీతిలో నిర్వహించకపోవడం గమనార్హం. ఆపరేషన్ థియేటర్‌లో పాత పరికరాలను వాడటం, స్కానింగ్ సెంటర్లు సరైన విధంగా లేకపోవడం సైతం రాష్ట్ర మెడకల్ కౌన్సిల్ సభ్యులు గుర్తించారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు తమ వద్దకు వచ్చిన గర్భిణులను పరిశీలించి తప్పనిసరిగా సిజేరియన్ చేయాల్సిందేననీ, లేకుంటే తల్లికి, బిడ్డకు ప్రమాదమని మభ్యపెడుతున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితులలో వారు సిజేరియన్లకు అంగీకరిస్తున్నారు. ఇదే అదనుగా తీసుకుని ప్రైవేటు ఆసుపత్రుల యజమానులు గర్భిణుల వద్ద నుంచి అందినకాడికి దోచుకుంటున్నారు.

ఇక నుండి ఢిల్లీలో తీన్‌మూర్తి హైఫా చౌక్

పేరు మారిన తీన్‌మూర్తీచౌక్

ఇజ్రాయెల్-భారత్‌ల స్నేహబంధానికి చిహ్నం

హైఫాలో భారత్ సైనికుల త్యాగానికి నివాళి

2017లో ప్రధాని ఇజ్రాయెల్ పర్యటనలోనే నిర్ణయం

ఆరురోజుల ఇజ్రాయిల్ ప్రధాని భారత్ పర్యటనలో అమలు



ఆదివారం న్యూఢిల్లీలోని తీన్‌మూర్తిచౌక్ వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతెన్యాహ్యూ, ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జనవరి14,ప్రభాతవార్త: ఆదివారం ఢిల్లీ మహానగరం నడిబొడ్డులో ఉన్న తీన్ మూర్తీ భవన్ చౌక్‌ను తీన్‌మూర్తీ హైఫా చౌక్‌గా నామకరణం చేసారు. ఆరురోజుల పర్యటనకు ఆదివారం ఢిల్లీకి చేరుకున్న ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజిమిన్ నితెన్యాహూను భారత ప్రధాని సాదరంగా ఆహ్వానించారు. ఇరువురు నేతలు ఆదివారం ఉదయం తీన్ మూర్తీ భవన్ చౌక్ ప్రాంతంలో ఉన్న యుద్ధ వీరుల స్మారక చిహ్నాన్ని(వార్ మెమోరియల్) సందర్శించి వీర సైనికులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా తీన్ మూర్తీ భవన్ చౌక్‌ను తీన్‌మూర్తీ హైఫా చౌక్‌గా నామకరణం చేసారు. గత ఏడాది జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌ను సందర్శనలో ఇరు దేశాల స్నేహ బంధానికి, సహకారానికి, సాంస్కృతి సంబంధాలకు గుర్తుగా ఢిల్లీలోని తీన్‌మూర్తీ భవన్ కూడలికి తీన్‌మూర్తీ హైఫా చౌక్‌గా నామకరణం చేయాలని నిర్ణయించారు. అయితే ఆ నిర్ణయం ఇప్పటి వరకూ ఓ కొలిక్కి రాలేదు. అయితే ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజిమిన్ నితెనా హ్యహూ భారత పర్యటనలో భాగంగా అప్పటి నిర్ణయాన్ని అమలు చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

శనివారం సాయం త్రమే తీన్ మూర్తీ భవన్‌కు వెళ్లే దారిలో ఉన్న నాలుగురోడ్ల కూడలి దగ్గర కొత్తపేరుతో బోర్డులు వెలిసాయి. ఆదివారం ఇరు నేతలు వార్‌మెమోరియల్ సందర్శించి నివాళులు అర్పిస్తూ సందర్శకుల పుస్తకం(విజిటర్స్ బుక్)లో సంతకాలు చేసారు. భారత సంస్కృతికి చాహ్నాలైన త్యాగం, నిస్వార్థం, ధైర్యంని ప్రతీకలుగా ఆ వీర సైనికులు నిలిచారలని ప్రధాని మోడీ విజిటర్స్ బుక్‌లో రాసారు. సైనికులకు త్యాగానికి వందేళ్లు నిండినందుకు గుర్తుగా ఇజ్రాయిల్ ప్రధాని సమక్షంలో తీన్‌మూర్తీ హైఫా చౌక్‌గా నామకరణం చేసినట్లు రాసారు. 1918లో మొదటి ప్రపంచ యుద్ధం కాలంలో హైఫా పట్టణాన్ని రక్షించేందుకు అప్పటి బ్రిటీష్ ఇండియా ఇంపీరియల్ సర్వీస్ కావర్లీ బ్రిగేడ్‌కు చెందిన 44మంది భారత సైనికులు ఇజ్రాయిల్‌లోని హైఫా పట్టణానికి వెళ్లరు. వారందరూ అప్పటి హైదరాబాదు, జోధ్‌పూర్, మైసూర్ సంస్థానాలకు చెందిన వారు. సెప్టెంబరు, 23,1918న తవ విధులలో భాగంగా జర్మన్-ఆస్ట్రియా-హంగేరిదళాలతో పోరాడుతూ అసువులు బాసారు. వీరజవాన్ల జ్ఞాపకార్థ ఢిల్లీలోని తీన్ మూర్తీ భవన్ చౌక్ దగ్గర ఓ స్మారక స్థూపాన్ని నిర్మించారు.

జన్యువుల వల్లే ఊబకాయం!

వార్త సైన్స్‌డెస్క్ : ఊబకాయానికి అతిగా తినటం అదీ ముఖ్యంగా జంక్ ఫుడ్ కారణమని సాధారణంగా అనుకుంటాం. కానీ కాదంటున్నారు అమెరికా శాస్త్రవేత్తలు. ఊబకాయానికి ఖచ్చితంగా జన్యువులే కారణమని ఖరాఖండీగా నిరూపిస్తున్నారు. సుమారు 7లక్షల మందిపై 125 రకాల జన్యు పరీక్షలు చేసిన 250 వైద్య పరిశోధనా సంస్థల నుండి సేకరించిన సముద్ర మంత డేటాను పరిశోధించి మరీ తేల్చారు. 13 నుండి 15 రకాల జన్యువులు ఊబకాయానికి పరోక్షంగా కారణం అవుతున్నాయట. సాధారణంగా శరీరంలో ఉన్న జన్యువులు అటు జీవకణాలకు ఇటు మెదడుకు సంధాన కర్తలుగా పనిచేస్తాయి. కణాలలో ప్రోటీనులు ఎప్పుడు ఎంత తయారవ్వాలన్న సంకేతాలను మెదడు నుంచి రావాలి. అయితే ఐదువేల మందిలో ఒకరిలో ఉండే ఎమ్.సి.4ఆర్ అనే జన్యువు మెదడుకి శరీరంలోని కణాలకు



ఉన్న లింక్‌ను తెంపుతోందట. దీని ఫలితంగా ఎంత తినాలో బ్రైన్ నుండి సంకేతాలందక ఎక్కువ తినేసి ఊబకాయం బారిన పడతారట. ఇలాంటివే మరికొన్ని ఉన్నాయట. ఈ సమస్యను జన్యువైద్యంతో సరిచేయవచ్చని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇంకేం... ఊబకాయాన్ని జన్యువుల మీదకు తోసేసి మీకు ఇష్టమైనవన్నీ ఓ పట్టు పట్టేయండి.



వితంతువుల సాధికారతపై దృష్టిసారించని పాలకులు

వివక్ష నివారణపై కనపడని చర్యలు

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త : సాంప్రదాయం, మూఢాచారం., కారణం ఏదైనా సమాజంలో వితంతువుల పట్ల వివక్షత కొనసాగుతూనే ఉంది. ఆధునిక సాంకేతిక విప్లవంతో నేడు ప్రపంచం అభివృద్ధి వైపు దూసుకుపోతున్నా వితంతువుల విషయానికి వస్తే పరిస్థితుల్లో రావాల్సిన స్థాయిలో మార్పులు కానరావడం లేదు. వితంతువుల వికాసం కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు కూడా చాలా తక్కువ. ప్రభుత్వాలు వితంతువల సాధికారితకు చేపట్టే కార్యక్రమాలు కూడా అంతంత మాత్రం గానే ఉంటున్నాయనే విమర్శలు వస్తున్నాయి. భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రపంచ చరిత్రలో సముచిత స్థానం ఉన్నా దురా చారాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. మూఢనమ్మకాలు ప్రస్తుత ఆధునిక కాలంలోనూ కొనసాగుతున్నాయంటే మనం ఏ స్థాయిలో ఉన్నామో తెలుస్తూనే ఉంది. భర్తను పోగొట్టుకొని ఆసరా లేక పిల్లలను పోషించుకోలేక సతమతమవుతున్న వితంతువులకు చేయూత నివ్వాల్సిన సమాజం వారిని అంటరానివారుగా ఆమడ దూరంలో పెడుతోంది. వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు కూడా ఏ నాడు పట్టించుకున్న పాపాన పోలేదు. నామ మాత్రపు పింఛన్లతో చేతులు దులుపేసుకుంటున్న ప్రభుత్వాలు వితంతువులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయనే విమర్శలు లేకపోలేదు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇటీవల తెలంగాణ ప్రభుత్వం వితంతువులకు కూడా వెయ్యి రూపాయల పింఛను ప్రకటించింది. ఇంతటితో ఊరుకుంటే ప్రభుత్వ బాధ్యత తీరినట్లు కాదని సామాజిక ఉద్యమ సంస్థలు అంటున్నాయి. వితంతువు వివక్ష తెలుగు రా ష్ట్రాల్లోనే గాకుండా దేశవ్యాప్తంగా కొనసాగుతూనే ఉంది. అక్షరాస్యత పెరుగుతున్నా మూఢ విశ్వాసాలు పాటించే వారు ఇప్పటికీ కొనసాగడం ఆందోళన కల్గిస్తోంది. వితంతు వివక్షపై, సామాజికంగా జరుగుతున్న అన్యాయాలపై గళం విప్పి వారిని చైతన్యపరుచడమే గాకుండా మూఢనమ్మకాల నుండి ప్రజలను బయటపడేసేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. వితంతువులను విధువ గా పరిగణిస్తూ అవమాన పరుచడం, వారిని శుభకార్యాలయాలకు అపశుకనంగా భావించి దూరంగా ఉంచడం లాంటి అనేక దారుణాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఓసంస్థ చేసిన సర్వేలో 3,500 మంది గ్రామీణ వితంతువుల అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేసింది. ఆచారం పేరిట బొట్టు, పూవులు తీయడం చాలా బాధకరమని 80 శాతం మంది వికలాంగులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వితంతువు ముఖం చూస్తే కీడు అని ఎదురుపడ్డవారు దూషిండంపై 43 శాతం మంది, భర్త చావుకి కారణ అని కుటుంబ సభ్యులచే నిందించబడటం ఇబ్బందికరంగా ఉంటుందని 54 శాతం, శుభకార్యాలయాలకు పిలువక పోవడం, పిలిచినా వివక్షతతో కించపరుచడం పై 59 శాతం మంది, అత్తారింటి నంచి తరిమివేయడం ద్వారా నిరా శ్రయులై ఆదరణ లభించడం లేదని 48 శాతం, జీవితంపై విరక్తితో ఆత్మహత్యాయత్నం చేయాలనిపిస్తుందని 29 శాతం మంది తమ ఆవేదనను వెళ్లదీశారు. సమాజంలో వితంతువుల పట్ల ఆచారం పేరిట సృష్టిస్తున్న అరాచకాన్ని రూపుమాపేందుకు 2006 సంవత్సరంలో బాలవికాస అనే సంస్థ ఆవిర్భవించింది. ఈ సంస్థ వితంతు సాధికారిత పథకాన్ని చేపట్టింది. వితంతువులకు కౌన్సిలింగ్ నిర్వహించడం, స్వయం ఉపాధి పథకాల్లో శిక్షణ ఇవ్వడం, ఉపాధిని కల్పించడం, వితంతువుల పిల్లల విద్యకు సహాయం అందించడం, అవగాహనా సదస్సులు నిర్వహించడం, లాంటి కార్యక్రమాలను చేపడ్తు న్నారు. ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాలను ఓ స్వచ్ఛంద సంస్థ చేపట్టడానికి ముందుకు రావడం గమనార్హం. ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వమే చేపట్టినట్లైతే వితంతువుల సాధికారికతకు ముందడుగు పడుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వితంతువల సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పనిచేసే స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున రావాల్సిన అవసరాన్ని పలువురు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. వితంతువు గురించి ఏ ధర్మ సింధువులో గాని, ఏ శాస్రతంలో గాని చెప్పబడలేదని తెలంగాణ రాష్ట్ర అర్చక పంఘం అధ్యక్షులు గంగు ఉపేందర్ వర్మ వ్యాఖ్యానించారు. కొంత మంది పండితులు, పురోహితులు, నాయకులు తమ ఉనికిని చాటుకో డానికే ఇటువంటి స్వార్థపరమైన మూఢాచారాలను రూపొందించి మహిళలను క్షోభకు గురిచేస్తున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. క్రైస్తవ మత గ్రంధమైన బైబిల్‌లో వితంతు స్త్రీకి గౌరవ స్థానం కల్పిస్తూ ఆమె సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు క్రైస్తవ గురువులు వ్యాఖ్యానిస్తున్నారు. ముస్లిం మత ప్రవక్త ముహమ్మద్ ఒక వితంతువును వివాహం చేసుకొని ఆదర్శంగా నిలిచాడని, ఇస్లాంలో వితంతువుకు వివాహం చేయటం ఒక పుణ్య కార్యంగా చెబుతారని ఆయా వర్గాల గ్రంథాలు చెబుతున్నాయి.

కోర్టు వెలుపల వివాదాల పరిష్కారం

వినియోగదారుల వివాదాల పరిష్కారానికి పెరుగుతున్న ఆదరణ

హైదరాబాద్, జనవరి 14ప్రభాతవార్త: న్యాయస్థానాల వెలుపుల వినియోగదారుల వివాదాల పరిష్కారంలో ఆల్టర్నెట్ కన్స్యూమర్ డిస్ప్యూట్ రిడ్రెసెల్ సెల్ సేవలు ఆదరణ చూరగొంటున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాత 13 జిల్లాల ప్రజలకు హైదరాబాద్‌లోని రిడ్రెసెల్ సెల్ ఉచితంగా సేవలు అందిస్తోంది. వినియోగదారుల వివాదాలకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ 180042500333 ద్వారా ఫిర్యాదు చేసినా రిడ్రెసెల్ సెల్ అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. వినియోగదారుల ఫోన్ ఫిర్యాదులపై తగు సలహాలు ఇవ్వడం, అవసరమైతే ఫిర్యాదును నమోదు చేసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ సేవలు ఉచితంగానే లభిస్తాయి. జిల్లాల విభజన తర్వాత కొత్త జిల్లాలకు సిబ్బందిని నియమించాల్సి ఉంది. వినియోగదారుల నుండి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తుంటాయని రిడ్రెసెల్ సెల్ అధికారులు తెలిపారు. జిల్లాల నుంచే అధికంగా ఫిర్యాదులు అందుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇక్కడ పరిష్కారం కాని కేసులను కన్స్యూమర్ కోర్టుకు రిఫర్ చేయడం జరుగుతుంది. రిడ్రెసెల్ సెల్ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి మార్గం సుగమమయ్యింది. రాష్ట్రస్థాయి కన్స్యూమర్ సమాచార కేంద్రంలో అధికార యంత్రాంగం ఉచిత సేవలు అందించే పనిలో ఎప్పుడూ బిజీగా ఉంటారు. కోర్టు కేసుల్లో ఈ సెంటర్ ప్రమేయం ఉండదు. సాధ్యమైనంత మేరకు కోర్టు బయట కేసుల పరిష్కారానికి అధికారులు ప్రయత్నిస్తారు. ఫిర్యాదు తీవ్రతను బట్టి కేసు నమోదు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అనేక రకాలుగా మోసపోతున్న వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేస్తారని, సలహాలు కూడ అడుగుతుంటారని అధికారులు తెలిపారు. నెలకు దాదాపు 600 నుంచి 700 ఫోన్ ఫిర్యాదులు వస్తుంటాయి. వీటిలో వినియోగదారులకు గైడెన్స్ ఇచ్చేవి కూడ ఉంటాయి. మౌఃక పరిష్కారం లభించిన కేసులకు సంబంధించి ఈ కేంద్రంలో కేసు నమోదు చేయడం జరుగుతుంది. జిల్లాలకు సంబంధించిన వాటిని ఆయా జిల్లా కార్యాలయాలకు పంపించడం జరుగుతుందని అధికారుల తెలిపారు. ఇక్కడ నెలకు దాదాపు 50 వరకు కేసులు నమోదు అవుతుంటాయని వెల్లడించారు. కాగా వివాదాల పరిష్కారానికి ఇరు పార్టీలను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. కౌన్సిలింగ్ ద్వారా సమస్య పరిష్కారానికి అధికారులు ప్రయత్నిస్తారు. చాలా వరకు కౌన్సిలింగ్ లోనే సమస్య పరిష్కారం అవుతుంది. కొన్ని కేసులు విషయంలో పరిష్కారం కాని పక్షంలో వారిని వినియోగదారుల కోర్టుకు వెళ్లా లని సూచిచంచడం జరుగుతుందని అధికారులు తెలిపారు. వస్తు సేవలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి కూడ పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తుంటాయని అధికారులు తెలిపారు. ఆస్రా పెన్షన్లు ఇవ్వడం లేదని, లేదా రేషన్ ఇవ్వడం లేదని కొనుగోలు చేసిన వస్తువులు వారంటి సమయంలోనే పాడయ్యాయని ఇలా అనేక ఫిర్యాదులు వస్తుంటాయని అధికారులు తెలిపారు. దాదాపు 80శాతం ఫిర్యాదులు ఫోన్ లోనే గైడెన్స్ ద్వారా పరిష్కారం అవుతాయని మిగితా 20 శాతం కేసులు నమోదు చేసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఫిర్యాదుల ఆధారంగా ఆయా సంస్థలు, అధికారులకు నోటీసులు పంపి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ప్రచార మాధ్యమాల ద్వారా పెద్దగా ప్రచారం లేకపోయినా వ్యక్తుల ద్వారా జరిగే ప్రచారం వల్లే జిల్లాలు మారుమూల గ్రామాల నుండి కూడ ఫోన్ కాల్స్ వస్తుంటాయని అధికార వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్, 2015లో తెలంగాణలో టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించడం ప్రారం భమయ్యింది. నమోదైన కేసులకు సంబంధించి ప్రతివారం కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగు తుంది. వినియోగదారుల పరిరక్షణ చట్టం 1986 ప్రకారం రాష్ట్రాల్లో చిన్న చిన్న సమస్యలు కోర్టుల బయట పరిష్కారానికి కృషి జరుగుతుందని అధికారులు తెలిపారు.

మాతండ్రి మృతిపై

అనుమానాలు లేవు : అనుజ్ లోయా

మీడియాతో బి.హెచ్చ్.లోయా కుమారుడి ఉద్వేగం

మొదట్లో అనుమానాలున్నాఇప్పుడు లేవని ప్రకటన



అనుజ్ లోయా

ముంబాయి, జనవరి14, ప్రభాతవార్త: సిబిఐ న్యాయమూర్తి బి.హెచ్చ్. లోయా మృతిపై ఆయన కుమారుడు అనుజ్ లోయా(21) ఆది వారం స్పందించారు. తన తండ్రి మరణంపై తనకు ఎటువంటి సందేహాలు లేవని, మొదట్లో సందేహపడిన మాటనిజమన్నారు. ఇప్పుడు ఆయన మృతి పట్ల ఎలాంటి సందేహం లేదాన్నారు. డిసెంబరు 1,2014లో ఒక వివాహ వేడుకలో పాల్గొంటున్న సమయంలో ఆయనకు గుండెపోటు వచ్చింది. ఆ తర్వాత మృతి చెందారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన అనుజ్ లోయా.. తన సమీప బంధువులు సందేహాలు వెలుబుచ్చిన మాట నిజమని. అయితే ఆ తర్వాత ఆయనది సహజ మరణమని నమ్ముతున్నట్లు తెలిపారు. రాజకీయలు చేసి తమ కుటంబాన్ని వేధించవద్దని తమకు ఎలాంటి సందేహాలు లేవని ఉద్వేగంగా మాట్లాడారు. ఇటీ వల నలుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రాపై మీడియాలో అసహనం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. అయితే అందులో బి.హెచ్చ్.లోయా మృతిని పరోక్షంగా ప్రస్తావించటంతో ఆయన మృతిపై అనుమానాలు మళ్లీ తెరమీదకు వాచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ఆయన మృతిపై వాచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

Dwaraka

మాదక ద్రవ్యాలపై కొరవడిన నిఘా

కోట్ల విలువైన మత్తు పదార్థాల అక్రమ రవాణా

సంగారెడ్డి,ప్రభాతవార్త ప్రతినిధి: ఓ భారీ అంతరా ష్ట్ర డ్రగ్ రాకెట్ ముఠా గుట్టు రట్టయ్యింది. ఎవరికీ అనుమానం రాకుండా కారులో కర్ణాటక, మహా రాష్ట్రాల నుంచి హైదరాబాద్ మీదుగా చెన్నైకి తరలిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రగ్స్ వ్యావహారం మరో సారి వెలుగులోకి వచ్చింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలీజెన్స్ (డీఆర్ఐ) అధికారులు ఇటీవల సంగారెడ్డి జిల్లా ముని పల్లి మండలం కంకోల్ శివారుల్లోని టోల్ ప్లాజా వద్ద గత ఐదు రోజుల్లో రెండు సార్లు మాటు వేసి పక్క సమాచారంతో కార్లను తనఖీ చేసారు. కారులో డ్రగ్స్ దొరక్క పోవడంతో కారు వెనుక భాగంలో ఉన్న సీట్లను తొలగించి చూస్తే వాటి కింది భాగంలో వందల కొద్ది ప్యాకెట్లు (మెథక్వాలోన్) దొరికాయి. వీటి విలువ అంతర్జాతీయ మార్కెట్లలో కోట్ల రూపాయల్లో ఉంటుందని అధికారులు తెలిపారు. గత ఐదు రోజుల్లో ఈ రహదారి గుండా రెండు సార్లు ఇదే మూఠా డ్రగ్స్ తరలిస్తుందంటే దీని వెనుక పెద్దల హస్తం ఉన్నట్లు అనుమానం కలుగుతుంది. జాతీయ రహదారిపై చెక్ పోస్టులున్నా అధికారులు లంచాలకు ఆశపడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. జిల్లా పోలీసులు సైతం తమకేమి సంబంధం లేనట్లు నిమిత్తమాత్రంగా వ్యవ హారిస్తున్నారు. తరచుగా బీదర్ నుంచి సంగారెడ్డి మీదుగా హైదరాబాద్‌కు డ్రగ్స్ రవాణా అవుతున్నా ఇంత వరకు ఎప్పుడూ పట్టుకోలేక పోయారు. జాతీయ రహదారిపై నిఘా కొరవడడంతో స్మగ్లర్లు ఈ రహదారిని ఎంచుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేక తనఖీల పేరుతో స్పెషల్ పోలీసుల నిర్వహిస్తున్న తనఖీల్లో అక్రమ రవాణా చేసే వారిని పట్టుకోగలుగుతున్నారు. మన పోలీసులు మాత్రం అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకోలేక పోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి నిదర్శనం గత వారం రోజుల్లో కంకోల్ టోల్ ప్లాజా వద్ద మేథక్లాన్ ప్యాకెట్లు లభించిన సంఘటనే నిదర్శనం. ఈ వ్యవహారంలో ఐదు మంది వ్యక్తులు కర్ణాటక నుంచి భీదర్ మీదుగా జహీరాబాద్ దాటిన తరువాత డీఆర్ఐ అధికారులు కంకోల్ వద్ద పక్క సమాచారంతో మాటు వేసి పట్టు కోగలిగారు. కాని అప్పటికే జిల్లా పోలీసులకు సంబంధించిన రెండు చెక్ పోస్టులతో పాటు వాణిజ్య పన్నుల శాఖకు చెందిన మరో చెక్ పోస్టు ఉంది. ఇక్కడ తనఖీలు చేసిన తరువాతనే వాహనంలో ఏ సరుకులు రవాణా చేస్తూన్నారనేది గుర్తించాలి. కాని అక్కడ ఉన్నతాధికారులతో పాటు సిబ్బంది, మామూళ్లు వసూళ్ళు చేసుకొని వదిలేయడం వల్లే యథేచ్ఛగా మాధక ద్రవ్యాల అక్రమ రవాణా జరుగుతుందని ఆరోపణలున్నాయి.



కంకోల్ టోల్ ప్లాజా వద్ద అధికారులు స్వాధీనం చేసుకున్న డ్రగ్స్

పోలీసులకు సవాల్‌గా మారుతున్న అక్రమ డ్రగ్స్ రవాణా

ఇటీవల సినీ పరిశ్రమలో డ్రగ్స్ వ్యవహారం ఒక కుదుపు కుదుపేసింది. పోలీసులకు పెద్ద సవాళు గా మారింది. ఈ వ్యవహారం సర్దుమనగక ముందే సంగారెడ్డి జిల్లాలో కోట్లాది రూపాయాల డ్రగ్స్ పట్టు బడడంతో జిల్లా పోలీసుల నిఘా ఏ మేరకు పనిచేస్తుందో అర్థమవుతుంది. ముత్తంగి నుంచి బీదర్ వరకు ఉన్న జాతీయ రహదారిపై నిఘా కొంవడడంతో స్మగ్లర్లు ఈ రహదారిని ఎంచుకున్నట్లు తెలుస్తుంది. బీదర్ నుంచి హైదరాబాద్‌కు జాతీయ రహదారి మీదుగా గంట ప్రయాణం కావడంతో స్మగర్లకు కలసి వస్తుంది. సంగారెడ్డి మీదుగా ముత్తంగి,అక్కడి నుంచి రింగ్‌రోడ్డు మార్గంలో వారి స్థావరాలకు సులభంగా చేరుకుంటున్నారు. ఇటీవల కర్ణాటక రిజిస్ట్రేషన్‌తో ఉన్న మారుతి సుజికి బ్రెజా కారులో డ్రగ్స్‌ను తరలిస్తున్న ముగ్గురుని ఆదుపులోకి తీసుకొని పోలీసులుప్రశ్నించగా బెంగుళూరుకు చెందిన ఓ గ్యాంగ్ ఈ దందా నడు పుతుందని మహారాష్ట్రలోని ఉస్మానా బాద్ జిల్లా ఓమెర్గాల్లో డ్రగ్స్ తయారీకి చెందిన ఫ్యాక్టరీ ఉందని వారు తెలిపారు.

పంచాయతీరాజ్ చట్ట సవరణ వద్దు

పరోక్ష ఎన్నికలతో బడుగులకు తీరని నష్టం

సిఎం కెసిఆర్‌కు ఆర్. కృష్ణయ్య లేఖ



బిసి సంఘం క్యాలెండర్లను విడుదల చేస్తున్న కృష్ణయ్య

విద్యానగర్, జనవరి 14, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీలకు పరోక్ష ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య వ్యాఖ్యానించారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడంతోపాటు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం విద్యానగర్‌లోని బిసి భవన్‌లో జరిగిన వివిధ బిసి సంఘాల సంయుక్త సమావేశంలో పంచాయతీరాజ్ చట్టసవరణ, మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులపై చర్చించారు. పంచాయతీరాజ్ చట్టసవరణపై పునరాలోచన చేయాలని కోరుతూ సిఎం కెసిఆర్‌కు ఆర్. కృష్ణయ్య బహిరంగ లేఖ రాశారు. అనంతరం ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి తూట్లు పొడవడం సరికాదన్నారు. గ్రామ పంచాయతీలకు పరోక్ష ఎన్నికలు నిర్వహిస్తే ఎస్సీ, ఎస్టీ, బిసిలకు తీరని అన్యాయం జరుగు తుందన్నారు. ప్రజల మద్దతు ఉన్నవారు కాకుండా డబ్బు, పలుకుబడి ఉన్న నేతలకే పదవులు దక్కుతాయని చెప్పారు. పైగా వార్డు మెంబర్ల అపహరణ, ఓట్ల కొనుగోళ్లకు తెరతీసినట్లవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భూస్వాములకు మాత్రమే సర్పంచ్‌లు అయ్యే అవకాశం లభిస్తుందని, రాజ్యాంగ బద్ధంగా బిసి, ఎస్‌సి, ఎస్టీలకు వచ్చే నాయకత్వ వాటా తగ్గిపోతుందని చెప్పారు. ముఖ్యంగా అవిశ్వాస తీర్మానాలు పెరిగిపోయి గ్రామాల్లో శాంతిభద్రతలు క్షీణిస్తాయని,

కక్షలు పెరిగే ప్రమాదం ఉందని ఆర్. కృష్ణయ్య వ్యాఖ్యానించారు. గ్రామ పంచాయతీ వ్యవస్థను నీరుకార్చడం సరికాదన్న ఆయన ప్రజలకే సర్పంచును నేరుగా ఎన్నుకునే అవకాశం ఉండాలన్నారు. గుజ్జ కృష్ణ, గుజ్జ రమేష్, కోట్ల శ్రీనివాస్, నీలా వెంకటేష్‌లతోపాటు వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో భాగంగా బీసీ సంఘాలు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆర్. కృష్ణయ్య విడుదల చేశారు.

ఎపిలో హైకోర్టు ఏర్పాటుకు కసరత్తు షురూ

ఐదుగురు సభ్యులతో కమిటీ

త్వరలో భవనాలు పరిశీలించనున్న కమిటీ

హైదరాబాద్ జనవరి 13, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌కు హైకోర్టు తరలింపు కోసం చురుకుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం లేఖతో ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఐదుగురు సభ్యులతో కూడిన బిల్డింగ్ కమిటీని నియమించారు. త్వరలో ఈ కమిటీ విజయవాడ, గుంటూరులలో పర్యటించి హైకోర్టుకు అనువైన భవనాలను ఎంపిక చేయనుంది. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలకూ హైదరాబాద్ 10 ఏళ్లపాటు ఉమ్మడి రాజధానిగా ఉంటుంది. అలాగే రెండు రాష్ట్రాలకు హైకోర్టు కూడా పదేళ్లపాటు కొనసాగాలని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో స్పష్టంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం పదేళ్లలో హైకోర్టును ఏర్పాటు చేసుకునేంత వరకూ ప్రస్తుతం ఉన్న హైకోర్టునే కొనసాగించాలని సూచించింది. పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అయినా, ఇక్కడ ఉండి పనిచేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సుతారమూ ఇష్టం లేదు. ఇందువల్లే హైదరాబాద్ నుండి అమరామతికి పరిపాలనను మార్చేందుకు పట్టుదలతో వ్యవహారించింది. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం అమరావతి రాజధానిగా అక్కడ నుండేపాలన కొనసాగిస్తోంది. గత ఏడాది రాష్ట్ర పాలనా వ్యవస్థలో అంతర్భాగమైన శాసన, కార్యనిర్వాహక శాఖలు హైదరాబాద్ నుండి ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోయాయి. ప్రధానమైన న్యాయశాఖ మాత్రం హైదరాబాద్‌లోనే కేంద్రీకృతమై రెండు రాష్ట్రాల కార్యకలాపాలను కొనసాగిస్తోంది. హైదరాబాద్‌లో ఉమ్మడి హైకోర్టు పనిచేస్తుండడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు విభజకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈనేపథ్యంలోనే హైకోర్టును విభజిం చాలని, తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టును ఏర్పాటు చేయాలని కేసీఆర్ ప్రభుత్వం పలుమార్లు కేంద్రాన్ని కోరింది. ఆంధ్రప్రదశ్‌లో శాశ్వత భవనాల నిర్మాణం పూర్తయ్యేంతవరకూ హైదరాబాద్ నుంచే ఏపీ హైకోర్టు పనిచేసేలా, అందుకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తా మంటూ ముందుకు వచ్చింది. అయితే ఒకే చోట రెండు హైకోర్టులు ఉండడం సాధ్యంకాదని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రెండూ ఎవరికి వారు హైకోర్టులు ఏర్పాటు చేసుకోవా లన్న ఆలోచనను ముందుకు తీసుకొచ్చాయి. దీంతో సుప్రీంకోర్టు కూడా హైకోర్టు విభజనపై దృష్టిసారించించి. ఇందులోభాగంగానే ఆంధ్ర ప్రదేశ్‌కు హైకోర్టును తరలించే విషయమై శర వేగంగా చర్యలు ప్రారంభించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాధన్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైకోర్టు ఏర్పాటుకు అవసరమైన, అనువన భవనాలను పరిశీలన చేయాలని లేఖ రాసింది. దీనిపై స్పందించిన చీఫ్ జస్టిస్ ఐదుగురు సభ్యులతో కూడిన బిల్డింగ్ కమీటీని ఏర్పాటు చేశారు. ఈ వారంలో ఈకమిటీ సభ్యులు ప్రభుత్వం ప్రతిపా దించిన భవనాలతోపాటుగా, మరికొన్ని భవనాలను పరిశీలన చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాగా హైకోర్టు ఏర్పాటు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు భవనాలను సూచించింది. హైకోర్టు తాత్కాలిక భవనాల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన భవనాల్లో ఆచార్య నాగారుజన యూనివర్సిటీ, విజయవాడలోని మేథా టవర్స్, ఇబ్రహీంపట్నం సమీపంలోని నోవా కాలేజీలు ఉన్నాయి. అలాగే గుంటూరు నగరంలో ప్రస్తుతం ఉన్న కోర్టు భవనాలు, కలెక్టర్ కార్యా లయం, జిల్లా పరిషత్, చుట్టుగుండ సెంటల్ లోని హార్టీకల్చర్ కార్యాలయ భవనాలను కూడా ఈ కమిటీ సభ్యులు పరిశీలించే అవకాశం ఉంది. మరోపక్క హైకోర్టు ఏర్పాటుకు విజయవాడ పరిసర ప్రాంతాలు అంతగా అనుకూలం కాదన్న అభిప్రాయం పలువురిలో వ్యక్తమవుతోంది. సిబ్బంది అద్దె ధరలు, ట్రాఫిక్ సమస్యలు, మౌలిక సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి.

దీంతో గుంటూరు వైపే కమిటీ మొగ్గు చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు అంటున్నారు. ఈనేపథ్యంలో నాగార్జున విశ్వవిద్యాలయం అయితే విజయవాడ, గుంటూరు నగరాలకు మధ్యస్థంగా ఉన్నందున అందరికీ ఆమోద యోగ్యంగా ఉంటున్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

దొంగలుగా మారిన రైతులు

రెండు బైకులు, బంగారం స్వాధీనం



పట్టుబడిన దొంగలతో ఎసిపి ప్రదీప్

విద్యానగర్, జనవరి 13 ప్రభాతవార్త: రైతు వృత్తిని వదిలి జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని ముషీరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రెండు ద్విచక్రవాహనాలతో పాటు 30 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ముషీరాబాద్ పోలిస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిక్కడ పల్లి ఎసిపి ప్రదీప్ కుమార్ రెడ్డి వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. వడ్ల గోపాల్ అనే విద్యార్థి హోండాషైన్ వాహనం ముషీరాబాద్ బాకారంలోని ఇంద్రప్రస్త అపార్ట్‌మెంట్స్ ముందు నిలిపి ఉంచినపుడు అపహారణకు గురైంది. గత ఏడాది ఏప్రిల్ నెలలో 18వ తేదిన వచ్చిన ఈ ఫిర్యాదుపై పోలిసులు దర్యాప్తు చేపట్టారు. అయితే 13వ తేది ఉదయం కనిపించకుండా పోయిన బైక్‌తో ఓవ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో ముషీరాబాద్ పోలిసులు అతన్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. కామారెడ్డి జిల్లా బీబిపేట్‌కు చెందిన మణికె ఆంజనేయులు (38) వృత్తిరీత్యా రైతు. కాని డబ్బులు కోసం దొంగగా మారి బాకారం అపార్ట్‌మెంట్ ముందున్న బైక్‌ను ఎత్తుకుపోయాడు. దొంగిలించిన బైక్‌పై తిరుగుతు చిక్కడపల్లి పోలిస్ స్టేషన్ పరిధిలో ఒంటరిగా వెలుతున్న మహిళల నుంచి బంగారు గొలుసులు తస్కరించేవాడు. ఇలా రెండు చోట్ల ఇతను చైన్ స్నాచింగ్‌లకు పాల్పడగా దొంగిలించిన బైక్‌తోపాటు 30 గ్రాముల బంగారాన్ని రీకవరీ చేసామని ఎసిపి ప్రదీప్ కుమార్ తెలిపారు. అదే కామారెడ్డి జిల్లా బీబిపేట్‌కు చెందిన మరో రైతు దండుల రమేష్ సైతం దొంగతనాలకు పాల్పడుతు అనూహ్యంగా ముషీరాబాద్ చౌరస్తాలో పోలిసులకు పట్టుబడ్డాడు. టిఎస్ 15 ఇహెచ్ 1843 నెంబర్ గల బైక్‌ను రమేష్ నుంచి స్వాధీనం చేసుకున్న పోలిసులు ఇరువురిని రిమాండ్‌కు తరలించారు. ముషీరాబాద్ ఇన్స్‌పెక్టర్ రాంచంద్ర రెడ్డి, డిఐ సంతోష్‌కుమార్,ఎస్ఐ బాల్‌రాజ్, క్రైమ్ పోలిసులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అంతరాష్ట్ర దొంగల ముఠాలపై పోలీసుల నజర్

ఇతర రాష్ట్రాల్లో నేరగాళ్ల పట్టివేతకు ప్రత్యేక బృందాలు

సిసిఎస్‌కు తోడుగా సిఐడి పోలీసులను పంపేందుకు యత్నాలు

పెండింగ్‌లో వున్న పాత కేసుల పరిష్కారానికి చర్యలు

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: తెలంగాణలో వరుసగా నేరాలు చేస్తూ ఇక్కడి పోలీసులకు సవాల్‌గా మారిన అంతరాష్ట్ర దొంగల ముఠాలను పట్టుకునేందుకు మరిన్ని ప్రత్యేక బృందాలను రంగంలో దించాలని పోలీసు ఉన్నతాధికారులు నిర్ణ యించారు. ఈ విషయంలో సిటీ సిసిఎస్ పోలీసులకు సిఐడి పోలీసుల తోడ్పాటు నందించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసు కోసాగారు. గడచిన ఏడాది వ్యవధిలో ఆరు అంతరాష్ట్ర ముఠాలు దొరికిన నేపథ్యంలో ఇదే తరహాలో తెలంగాణలో నేరాలు చేస్తూ పారిపోతున్న ఉత్తరాది నేరగాళ్ల భరతం పట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న వేలాది కేసుల్లో ఇతర రాష్ట్రాలు ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన నేరగాళ్లే ఎక్కువగా వుండడంతో వీరిని అరెస్టు చేసేందుకు రం గం సిద్ధం చేయసాగారు. తెలంగాణలో నేరాలను కనిష్ట స్థాయికి తగ్గించే దిశగా చర్యలు తీసుకున్న పోలీసు శాఖ ఇందుకుగానూ నేరగాళ్ల ఏరివేతను మొదలు పెట్టింది. తెలంగాణలో తీవ్రంగా వున్న నేరాలలో తాళాలు వేసిన ఇళ్లకు కన్నాలు వేసి చోరీలకు పాల్పడుతున్న ఘటనలు, చైన్ స్నాచింగ్‌లు ఎక్కువగా వున్నాయని చెప్పాలి. ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లలో ఒకప్పుడు ఇక్కడి వారే అధికంగా వుండగా ఇందులో చాలా మంది జైళ్లలో మగ్గుతున్నప్పటికీ స్నాచింగ్‌లు ఆగక పోవడంతో దీనిపై దృష్టి సారించిన పోలీసులు ఇదంతా ఇతర రాష్ట్రాల నేరగాళ్ల పనిగా తేల్చారు. ఒకప్పుడు హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాలలోనే స్నాచింగ్‌లు జరిగేవి. ఆ తరువాత ఇతర ప్రాంతాలలోని పట్టణాలకు వ్యాపించి, గ్రామీణ ప్రాంతాలకు కూడా వ్యాపించాయి. దీనిపై లోతుగా ఆరా తీసిన ఉన్నతాధికారులు ఇదంతా ఇతర రాష్ట్రాల నేరగాళ్ల పనిగా తేల్చారు. ఇందులో కర్నాటక, మహారాష్ట్రలకు చెం దిన స్నాచర్లు ఎక్కువగా వున్నట్లు పోలీసుల పరిశీలనలో తేలింది. స్నాచింగ్ కేసుల కు సంబంధించి ఇతర రాష్ట్రాల కు చెందిన పలువురిని అరెస్టు చేసి, కొందరిపై పిడి చట్టం కూడా ప్రయోగించి జైళ్లకు పంపినా ఈ తరహా నేరాలు ఇంకా కొనసాగుతూనే వున్నాయి. దీంతో స్నాచింగ్‌లకు పాల్పడుతూ వెంటనే తమ సొంత రాష్ట్రాలకు పారిపోతున్న ఇతర రాష్ట్రాల నేరగాళ్ల భరతం పట్టాలని పోలీసులు నిర్ణయించారు. స్నాచింగ్‌ల తరువాత పోలీసులకు సవాల్‌గా మారిన నేరాలు ఇళ్లకు కన్నాలు వేయడం. ?ఈ తరహా నేరాలు ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా ఎక్కువయ్యాయి. కొన్ని నెలలుగా శివారు ప్రాంతాలలో హల్ చల్ చేస్తున్న చెడ్డీ గ్యాంగ్‌ల ముఠాలు కూడా ఉత్తరాది రాష్ట్రాలకు చెందినవిగా గుర్తించారు. దీని తరువాత మోసాలు చేయడం, వ్యాపారం పేరిట హైదరాబాద్‌కు చెందన వ్యాపారులను తమ సొంత వూళ్లకు పిలిపించుకుని, అక్కడ వారిని కిడ్నాప్ చేసి, వారి బంధువుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న రాజస్తాన్, యుపి ముఠాలు ప్రధానంగా చెప్పాలి. దీంతో పాటు అదే ప్రాంతాలకు చెందిన ఇంకొందరు నేరగాళ్లు బంగారు ఇటుకల పేరిట తెలంగాణ వ్యాప్తంగా అనేక మందికి టోకరా ఇచ్చిన ఉదంతాలు వున్నాయి. దీని తరువాత తమిళనాడుకు చెందిన రాంజీ ముఠా మరింత కరు దుగట్టిన నేరగాళ్లకు పెట్టింది పేరుగా చెప్పాలి. జంట నగరాలు, శివారు ప్రాంతాల లో దృష్టి మరల్చి దోపిడి చేసే నేరగాళ్లలో 95 శాతం ఈ ప్రాంతానికి చెందిన వారే. ఇదే సమయంలో పూజల పేరిట మహిళలను ఏమార్చి వారి వద్ద నుంచి నగల ను కాజేయడంలోనూ వీరు సిద్ధహస్తులు. ఈ ముఠాల తరువాత ఉత్తరాదికి చెంది న మరికొన్ని ముఠాలు ఇటీవల కాలంలో సెల్‌ఫోన్లలో మెసేజ్‌లు పంపుతూ అమాయలను ఎంచుకుంటూ వారి నుంచి బహమతులు వచా ్చయనే నెపంతో అందినం తా దండుకుంటున్నాయి.

ఇదే సమయంలో మీ పూర్వికుల నుంచి మీకు బహుమతులు వచ్చాయని నమ్మిస్తూ అందినంత దండుకుంటున్నారు. దీంతో పాటు విదేశీ ఉద్యోగాలంటూ, మ్యాట్రిమోనియల్ అంటూ పలు రకాల మోసాలు ఇటీవల కాలంలో పెరిగిపోయాయి. ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్లకు నైజీరియా కు చెందిన ఇంకొందరు నేరగాళ్లు సహకరిస్తుండడం విశేషం.

ఈ తరహా మోసాలు, నేరాలకు చెక్ పెట్టేందుకుగానూ పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. ఇందులో భాగంగా తెలంగాణలో నేరాలు చేస్తూ త ప్పించుకుని తిరుగుతున్న ఇతర రాష్ట్రాల నేరగాళ్ల భరతం పట్టేందుకు ప్రత్యేక పోలీ సు బృందాలను రంగంలో దించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ విషయ ంలో సిటీ సిసిఎస్ పోలీసులు మంచి ఫలితాలు సాధించడంతో వారికి తోడుగా సిఐడి పోలీసులను రంగంలో దించి మరిన్ని ముఠాలను అరెస్టు చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇందుకుగానూ ఆయా రాష్ట్రాల పోలీసులకు ము ందుగానే సమాచారం అందించి, అవసరమైతే నెల రోజుల వరకు రాష్ట్ర పోలీసులు అక్కడే మకాం వేసి మరీ నేరగాళ్ల అరెస్టుకు చర్యలు తీసుకునే దిశగా ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న వేలాది కేసుల్లో ఉత్త రాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది నిందితులు వున్నారు. వీరిని అరెస్టు చేస్తే పెండింగ్‌లో వున్న కేసులు ఒక కొలిక్కి వచ్చినట్లేనని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. త్వరలో దీనికి సంబంధించిన కార్యాచరణ అమల్లోకి వచ్చే వీలుంది.

పరోక్షపద్ధతిలో సర్పంచ్ ఎన్నికలు వద్దు

తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, జనవరి 14,ప్రభాతవార్త: వచ్చే గ్రామపంచాయితీ ఎన్నికల్లో గ్రామ స ర్పంచులను వార్డు మెంబర్ల ద్వారా పరోక్ష పద్ధతి ద్వారా ఎన్నుకోవాలని రాష్ట్ర మంత్రి వర్గ ఉప సంఘం చేసిన సిఫార్స్‌ను బిసి సంక్షేమసంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పంచాయితీరాజ్ చట్టాన్ని సవ రించి పరోక్ష పద్ధతిని తీసుకువస్తే బీసీలకు రాజ కీయంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలి పారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లా డుతూ రాష్టంలో పరోక్ష పద్ధతి తీసుకువస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డబ్బుఉన్న కులాలవారే ఎక్కు వగా క్యాంపు రాజకీయాలు చేసి వారే కైవసం చేసుకుంటారని దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలైన బిసిలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు.

రా ష్ట్రంలో మొత్తం 8,684 గ్రామ పంచాయితీలు ఉంటే బీసీల జనాభా ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు 50శాతం లేకపోవడంతో కేవలం 34శాతమే అమలవుతున్నందున ఉన్నటువంటి రిజర్వేషన్లకు కూడా ముప్పువాటిల్లే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండి ప్రజలకు అందుబాటులో ఉండే నిజాయితీపరులు, సంఘ సేవకులు, బలహీనవర్గాల వారు మాత్రమే సర్పంచి అయ్యే అవకాశాన్ని కోల్పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిధానంతో ప్రజలు కోరుకునే సర్పంచ్ కాకుండా డబ్బులు పెట్టుబడి పెట్టే ధనవంతులే సర్పంచులు అవుతారని, ఇలా అయిన వారు సేవాకోణాన్ని విస్మరించి వ్యాపార కోణంలో పరిపాలన సాగిస్తారని ఆయన మండి పడ్డారు. మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్స్‌లను ముఖ్యమంత్రి పరిగణలోకి తీసు కోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పరోక్ష ఎన్నికల జరిగితే తీవ్రస్థాయిలో బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ పల్లెలు ముఠాకక్షలకు నిలయాలుగా మారుతాయని అందుకే వ్యతిరేకిస్తున్నామని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

సంక్షోభం నుంచి వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

హైదరాబాద్,జనవరి 14 ప్రభాతవార్త : సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న వ్యవసాయరంగాన్ని గట్టెక్కించాలని, జిఎస్టీ గుదిబండగా మారిందని, అవసరమైన పరికరాలు మినహాయించాలని రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ పేర్కొన్నారు. ఆదివారం తమకార్యాలయంలో రైతన్న డైరీ , రైతుపథం క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలందరికి ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.6లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, రైతులు వ్యవసాయం చేసుకోవడానికి రైతన్న డైరీ కరదీపిక నిలుస్తుందన్నారు. ప్రాజెక్టు పేరుతో అడ్డగోలుగా భూములు తీసకుంటూ వ్యవసాయానికి ఉపయోగపడే భూములను టౌన్‌షిప్‌లు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆహారకొరత తప్పదని హెచ్చరించారు.

అదే విధంగా కృషి ఫౌండేషన్ చైర్మన్ ప్రేమ్‌చంద్ మాట్లాడుతూ సుస్థిర వ్యవ సాయాన్ని అబివృద్ధి పరుచుకోవాలని, జాతీయ స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం, పరిశ్రమలు, సేవారంగం ముఖ్యపాత్రలు పోషిస్తున్నాయని, కానీ వ్యవసాయ రంగాన్ని మాత్రం విస్మరించడ తగదన్నారు. 60నుంచి 70శాతం ఉపాధి వ్యవసాయ రంగంలో పొందుతున్నారని అయిన ప్పటికి అన్నదాత ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదని ఆందోళన వెలిబుచ్చారు.

ఈకార్య క్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త సైదులు, రైతు నాయకులు రామకృష్ణారెడ్డి, ప్రభులింగం, రామిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సునంద పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణంకు అడ్డువస్తున్నాడని రిటైర్డ్ ఉద్యోగిపై దాడి

చికిత్సపొందుతూ మృతి

తార్నాక జనవరి 13 (ప్రభాతవార్త): ఇంటి నిర్మాణంపై ఉస్మానియా యూనివర్సిటి సెక్యూరిటి అధికారులకు ఫిర్యాదు చేసాడనే కోపంతో ఓయు రిటైర్ ఉద్యోగిపై దాడిచేయడంలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన ఓయు పోలీస్ స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. ఎస్సై రామక్రిష్ణ కథనం ప్రకారం ఎన్ఆర్‌హెచ్ఎస్ హస్టల్ సమీపంలో హుమాయిన్ కబీర్(60)పై అన్వర్ షరీఫ్, అయన భార్య నజ్మాబేగం, నాజ్మాబేగం సోదరి భర్త మహమ్మద్ దాడి చేయడంలో తీవ్ర గాయాల పాలన కబీర్‌ని నిన్న రాత్రి గాంది అస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ కబీర్ మృతి చెందాడు దానితో అతనిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై రామక్రిష్ణ తెలిపారు.

కేసుల కేటాయింపులో ఎలాంటి వివాదం లేదు : సుబ్రమణ్యస్వామి

-జడ్జీలను వారి పనిని విడదీయలేం

-కేసుల కేటాయింపులో ఎలాంటి వివక్షలేదు

న్యూఢిల్లీ,జనవరి14,ప్రభాతవార్త ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాల(పిల్)లను సు ప్రీంకోర్టు న్యాయ మూర్తులకు కేటాయించే విధానంపై అసహనం వ్యక్తంచేసిన నలుగురు సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయ మూర్తులపై బిజెపి నేత సుబ్రమణ్యస్వామి ఆదివారం అసహనం వ్యక్తం చేసారు. సుప్రీం కోర్టులో కేసులను కేటాయించే తీరులో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేవని, ఈ విషయంలో న్యాయమూర్తుల మధ్య సఖ్యత, సహకారమే అవసరమని వ్యాఖ్యానించారు. జడ్జీలను వారి పనిని విడదీయలేమని కోర్టులో న్యాయమూర్తులు అందరూ సమానమేనని అన్నారు. పని విష యంలో సీనియర్ జూనియర్ అనే తారత మ్యాలు కోర్టులలో జడ్జీల మధ్య ఉండవని అ న్నారు. అటువంటి తారతమ్యాలు ఉంటే దేశంలో న్యాయవ్యవస్థ మనజాలదన్నారు. న్యాయమూర్తుల మధ్య సహకారం ఉండాలని, వారు సీని యర్-జూనియర్ అనే భావనలో ఉండరాదని అన్నారు.

కోళ్ల కాళ్లకు కత్తులు

కోట్లలో కోడి పందాలు...సుప్రీం ఆదేశాలు బేఖాతరు

కిటకిటలాడుతున్న లాడ్జీలు..ఇతర రాష్ట్రాల నుండి అతిధులు

జోరుగా మద్యం, పేకాట, గుండాటలు

దగ్గరుండి ఆడిస్తున్న ప్రజాప్రతినిధులు



హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కోళ్ల కాళ్లకు కత్తులు కట్టేశారు. తెలుగు రాష్ట్రాల్లో సుప్రీం కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ కోట్ల రూపాయల్లో కోడి పందాలు జరుగుతున్నాయి. భోగి పర్వదినమైన ఆదివారం రెండు రాష్ట్రాల్లో సంప్రదాయం పేరిట మొదలైన కోళ్ల పందేలు జోరుగా సాగుతున్నాయి. కోళ్లకు కత్తులు కట్టకుండా (డిక్కీ పందేలు) ప్రారంభించిన ఈ పందేలు ఇప్పుడు కత్తుల పందేలుగా మారిపోయి నిముషాల వ్యవధిలో కోట్ల రూపాయలు మేర చేతులు మారిపోతున్నాయి. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖ రాజకీయ నేతలు, స్థానిక సంస్థలకు చెందిన ప్రజా ప్రతినిధులతోపాటు, ఉన్నత స్థాయి అధికారులు, దగ్గరుండి పందెపు కోడికి కత్తులు కట్టించి బరిలో దింపినట్లు తెలియవచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధానంగా తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల పరిధిలోని పాలకొల్లు, కాకినాడ, భీమ వరం, వెంప, ఏలూరు, తాడేపల్లిగూడెం, గుడివాడ, అమరావతి, తెలంగాణలోని కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం తదితర ప్రాంతాల్లో జోరుగా కోడి పందేలు సాగుతున్నాయి. భీమవరం పరిసర ప్రాంతాల్లో భోగి రోజున ఉదయం నుండి ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన అభయంతో తొలుత కత్తులు కట్టని పందేలాను ప్రారంభించిన నిర్వాహకులు ఆపై కత్తులు కట్టడం ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం కలవ పూడిలో కత్తులు కట్టిన విషయం తెలుసుకున్న పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి అక్కడి పందెం రాయళ్లను తరిమి కొటట్టంతో అక్కడ తాత్కా లికంగా కోడి పందేలు నిలిచిపోయాయి. మరికొన్ని చోట్ల పోలీసులను మేనేజ్ చేసి మరీ కోడిపందేలు ఆడుతున్నారు. సంప్రదాయం పేరుతో కోళ్లకు కత్తులు కట్టకుండా పోటీలు నిర్వహిస్తామని నిర్వా హకులు చెబుతున్నా, కత్తులను కట్టే వారిని ఏర్పాటు చేసుకున్నారు. పందేలను అడ్డుకోవడం ఎవరితరం కాదని నిర్వహకులు తేల్చి చెబు తు న్నారు. ఈనేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ వివిధ జిల్లాల్లో రాజకీయ నేతల ఆధ్వర్యంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో పందెం కోళ్ల ఒక్కో పుంజు ఖరీదు 2 వేల రూపాయల నుండి 5 వేల రూపాయల వరకూ ధర పలుకుతోంది. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో అయితే 10 వేల రూపాయల వరకూ ధర పలుకుతుందని చెబుతున్నారు. కోడి పందేలకు పెట్టింది పేరైన గోదావరి జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని రాజధాని అమరావతి తదితర ప్రాంతాల్లో కోడి పందేల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. చెరకు, అరటి, మామిడి తోటలతోపాటు, శివారు ప్రాంతాల్లో టెంట్లు వేసి మరీ కోడి పందేలను నిర్వహిస్తున్నట్లు తెలియవచ్చింది. తమిళనాడు, కర్నాటక, ఢిల్లీ, ముంబాయి, తెలంగాణ తదితర రాష్ట్రాల నుండి సైతం ఈ పందేలకు తరలివచ్చినట్లు చెబుతున్నారు.

తూర్పు, పశ్చిమ, కృష్ణా గోదావరి జిల్లాల్లో పండుగ మూడు రోజుల్లోనూ కోట్లాది రూపాయల మేర చేతులు మారుతుండడం ప్రతీ ఏటా సర్వసాధారణం. ఇక్కడి పందేలను చూసేందుకు వచ్చినవారి కోసం రాజమండ్రి, కాకినాడ, అమలాపురం, భీమవరం, నర్సాపురం వంటి పట్టణాల్లోని అన్ని లాడ్జీల్లో గదులన్నీ పది రోజుల ముందే బుక్ అయిపోయాయి. ఒక్క భీమవరం పట్టణంలో పేరుమోసిన హెటల్స్, లాడ్జీలు దాదాపు 20 ఉండగా, జనవరి నెల 10వ తేదీ నుండి పండుగ ముందు రోజుల్లోనే గదులను బుక్ చేసుకున్నారు. భీమవరం పట్టణానికి తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో అతిధిలు రావడంతో పట్టణంలోని పేరెన్నికగన్న రెస్టారెంట్లలో సరికొత్త వంటకాలను సిద్ధం చేశారు.

ప్రధానంగా సమద్ర చేపలతో ఎక్కువ రకాలను అందుబాటులో ఉంచినట్లు సమాచారం. జిల్లాలోని తీరంతోపాటు, కాకినాడ, విశాఖపట్నం వంటి నగరాల నుంచి పందేలాకు ముందే సముద్రపు చేపల్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేసి నిల్వ ఉంచారు. తణుకు మండలం తేతలి, వేల్పూరు గ్రామాలు, ఇరగవరం, అత్తిలి, జంగారెడ్డిగూడెం, పోలవరం, పెనుమంట్ర, పెనుగొండ, ఆచంట తదితర మండలాల్లో నిర్వహకులు బరులు గీసి కోళ్లకు కత్తులు కట్టారు. గ్రామాల్లో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేసి మరీ రాత్రి, పగలు పందాలు నిర్వహిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ పందాలతోపాటు, కోసాట, పేకాడ, గుండాట వంటి జూదాలను కూడా యదేచ్ఛగా నిర్వహిస్తుండడం విశేషం. నర్సాపురరం పట్టణ శివారు రుస్తుంబాద, వేములదీవి, లక్ష్మణేశ్వరం, సీతారామపురం, మొగల్తూరు, కేపీపాలెం, పేరుపాలెం, గాళిపట్నం, ఐ భీమవరం, వెంప ప్రాంతాలు ఖరీదైన పందేలాకు పెట్టింది పేరు. ఇక్కడి పోటీలు తిలకించేందుకు సినిమా స్టార్స్, రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుండి రాజకీయ ప్రముఖులు వస్తున్నట్లు వెల్లడవుతోంది. మెట్ట ప్రాంతంలోని ముఖ్యంగా చింతలపూడి మండలం పోతునూరు, సీతానగరం, జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం, లక్కవరం, పంగిడిగూడెం, కామవరపుకోట మండలం కళ్లచెర్వు, రావిపాడు, సాగిపాడు, కామవరపుకోట, లింగపాలెం మండలంలో ములగలంపాడు, కొణజర్ల, కలరాయనగూడెం గ్రామాల్లో ఏటా భారీగా పందేలు వేస్తున్నట్లుగానే ఈసారి కూడా కోళ్లకు కత్తులు కట్టారు. అలాగే కొవ్వూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు ప్రాంతాల్లో పందేలు వేస్తున్నట్లు సమాచారం. కృష్ణా జిల్లా విజ యవాడ సమీపంలోని గన్నవరం, పెన మలూరు, ఉయ్యూరు, దివిసీమ, నాగా యలంక, నూజివీడు, గుంటూరు తదితర జిల్లాల్లో భారీ ఎత్తున కోడి పందాలను నిర్వ హిస్తున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో పందెంరాయుళ్లు కారులు, జీపుల్లో చేరుకుని బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. పెద్దపల్లిలో అయితే ప్రముఖ రాజకీయ నాయకులు దశాబ్దాలుగా గ్రామంలో కోడి పందాలను ప్రోత్స హిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కరీంనగర్ జిల్లాల్లోని చాలా గ్రామాల్లో నాటుకోళ్లు పెంచే వారంతా పందెం కోళ్లను పెంచుతున్నారు. ఇక్కడ పందెం కోడి ధర 2 వేల రూపాయల వరకూ పలుకుతోంది. ఇక్కడి పందెం కోళ్లను నాగపూర్, చంద్రాపూర్, ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ జిల్లాల నుంచి వచ్చిన వారు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు.

ముఖ్యంగా తోటల్లో నిర్వహించే కోడి పందాలకు సకల ఏర్పాట్లు జరుగుతున్నా పోలీ సులు వాటిపై ఎలాంటి దాడులు కూడా చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి.



గాలిపటాలు ఎగురవేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయడు

సొంతూళ్లలో పండుగ చేసుకోవాలి

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయడు

నెల్లూరు (వెంకటాచలం) జనవరి 14 ప్రభాతవార్త బలమైన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ప్రాచీన కాలం నుంచి మెండుగా ఉన్న అధ్యాత్మికతే మన దేశానికి గట్టి జవ సత్వాలని ఈ రెండింటికి కారణంగా దేశానికి ప్రపంచంలో మంచి గుర్తింపు వచ్చిందని ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయడు స్పష్టం చేశారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటా చలంలోని అక్షర విద్యాలయంలో భోగిపండుగ సందర్భంగా తమ కుటుంబ సభ్యులతో కలసి గాలి పటాలు ఎగురవేశారు.

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయడు మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతిలో భాగమని రుఋ వుతలు వర్షాలు ప్రకృతిలో భాగమని ఆధారంగా చేసుకొని పెద్దలు పండుగలను నిర్ణ యించా రన్నారు. సంక్రాంతి పండుగ అ న్నింటికన్నా విశిష్టమైన సంపన్నమైన పండు గన్నారు. ఈ పండుగ దేశవ్యాప్తంగా ప్రజలు వేడు కగా జరుపుకుంటారని చెప్పారు. ప్రజలు వృత్తి, వ్యాపారం, ఉద్యోగాల నిమిత్తం బయట ప్రాంతాలలో స్థిరపడినా పండుగల సమయంలో తప్పక స్వంత గ్రామాలకు వెళ్లాలని తెలిపారు. మిత్రులు బంధువులతో కలసి మాట్లాడితే సంతోషంగా ఉంటుందన్నారు. గ్రామాలలో కొన్ని సమస్యలు కూడా పరిష్కారమవుతాయన్నారు. ప్రతి ఒక్కరు జన్మభూమిని మరువరాదని రామాలయంలో రాముడు చెప్పిన మాటలు గుర్తుచేశారు. సంక్రాంతికి స్వంత గ్రామానికి వచ్చి మిత్రులను బంధువులతో కలసి పండుగ జరుపుకోవటం ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని ఇచ్చిందన్నారు.

గాలిపటాలు ఎగుర వేసిన ఉపరాష్ట్రపతి

ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయడు ఆదివారం అక్షర విద్యాలయంలో తమ కుటుంబ సభ్యులతో కలసి ఉత్సాహంగా గాలిపటాలు ఎగుర వేశారు. స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపావెంకట్, మనవరాలు సుష్మ, మనవడు, ఉపరాష్ట్రపతి సతీమణి ఉషమ్మ అందరు కలిసి కోలహలంగా గాలిపటాలు ఎగుర వేశారు.

టిటిడి చైర్మన్‌గా "పుట్టా"కే అవకాశం!?

టిటిడిధర్మకర్తలమండలి నియామకానికి గ్రీన్‌సిగ్నల్!!



ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: ప్రపంచప్రఖ్యాతి గాంచిన హిందూధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవ స్థానాల పాలనా వ్యవహారాలు పర్య వేక్షించే ఒదుకు అవసరమైన ధర్మకర్తలమండలి నియా మకంపై ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నా యుడు కసరత్తుచేపట్టినట్లు తెలుస్తోంది. టిటిడి ధర్మకర్తలమండలి ఏర్పాటుకుసంబంధించి ప్రకటన చేయనున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. అ యితే ఆదివారం శ్రీవారి దర్శనార్థం కు టుంబంతో సహా తిరుమలకు వచ్చిన సిఎం చంద్ర బాబునాయుడు త్వరలోనే ధర్మకర్తలమండలి నియమిస్తామని ప్రకటించారు. ఇందుకు సంబంధి ంచి టిటిడి చైర్మన్‌గా ప్రస్తుతంరాష్ట్ర కేబినేట్‌లో వున్న ఆర్థికశాఖామంత్రి యనమలరామకృష్ణుడు విియ్యంకుడు పుట్టాసుధాకర్‌యాదవ్ పేరు బలంగా వినిపిస్తోంది. ఆయనకు గతంలోనే టిటిడి చైర్మన్ ఖారరైందని వార్తలు వచ్చాయి. అయితే ఆఖరునిమిషంలో ఆయనకు క్రైస్తవమిషనరీలతో సంబంధాలు వున్నట్లు ఆరోపణలు రావడంతో ఉప సంహరించుకున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో నివేదికలు తెప్పి ంచుకున్న ముఖ్యమంత్రి పుట్టా సుధాకర్‌యాదవ్ పేరు ఖరారుచేసినట్లు తెలు స్తోంది. ఇందుకు సంబంధించి సొంతజిల్లాలో తన స్వగ్రామంలో వుంటున్న చంద్ర బాబునా యుడు సోమవారం ప్రకటన వెలువరించే అవకాశం వుందని భావిస్తున్నారు.

-యనమలకు వియ్యంకుడే ఆయనకు వరం!:

పుట్టాసుధాకర్‌యాదవ్ గత టిటిడి ధర్మ కర్తల మండలిలో సభ్యుడుగా కూడా పనిచేసిన అను భవం వుంది. సుధాకర్‌యాదవ్ కడపజిల్లా మైదు కూరు నియోజకవర్గానికి టిడిపి ఇన్‌ఛార్జిగా వు న్నారు. గత ఎన్నికల్లో ఆయన మైదు కూరు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీచేసి ఓడి పోయారు. రాష్ట్ర ఆర్థికమంత్రి యన మలరా మకృష్ణుడుకు ఆయన వియ్యంకుడు. మైదుకూరులో టిడిపికి కొత్త అభ్యర్థికి అవకాశం కల్పించాలనే యో చనలో వున్న ముఖ్యమంత్రి సుధాకర్‌యాదవ్‌కు టిటిడి చైర్మన్‌గా అవకాశం ఇవ్వాలని నిర్ణ యించారు. ఈ ప్రకటన వెలువడే అవకాశం వుందన్నారు.

-పుట్టా నియమాకంపై ఆర్ఎస్ఎస్ వ్యతిరేకత!:

టిడిపికిచెందిన పుట్టాసుధాకర్‌యాదవ్‌కు టిటిడి చైర్మన్ పదవి కట్టబెడితే క్రైస్తవసంఘాలతో వున్న సబం ధంతో పవిత్రత దెబ్బతినే ప్రమాదం వుందని ఆర్ఎస్ఎస్ నేతలు వ్యతిరేకిస్తున్నారు. క్రైస్తవమతసంఘాలతో ఆయనకు సంబంధాలు వున్నట్లు కూడా విమర్శలు వచ్చాయి. టిటిడిలో 44మంది అన్యమతస్థుల ఉద్యోగులను బయటకు పంపడానికి టిటిడి చర్యలు తీసుకుంటున్న నేప ధ్యంలో సుధాకర్‌యాదవ్ అన్యమతస్థులైన ఉ ద్యోగుల పట్ల అనుకూలంగా వ్యవహరించే అవ కాశం లేకపోలేదని చర్చ సాగుతోంది. ఇదిలావుం డగాపుట్టాసుధాకర్‌యాదవ్‌కు క్రైస్తవ సంఘాలతో సంబంధాలున్నట్లు వచ్చిన ఆరోపణలపై నిఘా సంస్థలు విచారణ చేసినట్లు తెలుస్తోంది. ఈ విచారణలో క్రైస్తవసంఘాలతో సం బంధం లేదని నివేదికలు ప్రభుత్వంకు ఇచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పుట్టా సుధాకర్ యాదవ్‌పేరు టి టిడి చైర్మన్‌గా పరిశీలనలో వుందని, రెండు రోజుల్లో ప్రకటన వెలువడే అవకాశం వున్నట్లు టిటిడిలో చర్చసాగుతోంది.

ఏదీ ఇంటికో ఉద్యోగం? నిరుద్యోగ భృతిలో కూడా కోతే

ఆత్మహత్యల దిశగా నిరుద్యోగులు

నియామకాల కోసం ఎదురు చూపులు

హైదరాబాద్ జనవరి 14, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకూ రైతులకే పరిమితమైన ఆత్మ హత్యలు నిరుద్యోగులనూ తాకుతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్యల వైపు చూ స్తున్నారు. ఉద్యోగాల కోసం ఎదురు చూసి అల సిపోయి అనంతపురంలో నవీన్, విశాఖపట్నంలో పితాని శివదుర్గాప్రసాద్, పాయకరావుపేట్లలో ఆంధ్రా విశ్వవిద్యాలయ గోల్డ్ మెడలిస్ట్ గాంధీ, కడ పలో నాగార్జున, ప్రకాశంలో పాతపాటి సాయిచంద్ ఇలా నిరుద్యోగులు ప్రభుత్వ మోసానికి బలై పోయారనే అభిప్రాయం పలువురిలో వ్యక్త మవుతోంది. ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం మోసం చేయడంతో లక్షల రూపాలయు అప్పు లు చేసి ఉన్నత చదువులు చదివిన యువకులు ఆత్మ హత్యల వైపు దృష్టిసారిస్తున్నారు. ఉద్యోగ నియా మకాలు చేపట్టక రాష్ట్రంలోని యువత తీవ్ర నిరాశ నిశృహాల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిన తెలుగుదేశం మూడేళ్లు దాటుతున్నా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో యువతలో నైరాశ్యం నెలకొంది. ప్రభుత్వం మాటలు నమ్మి ఉద్యోగాల కోసం ఎదురు చూసి నోటిఫికేషన్లు రాక ఇటీవల పలు వురు నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.21 లక్షల పోస్టులను భర్తీ చేస్తే కొంత మందికైనా ఉద్యోగాలు వచ్చేవని అంటున్నారు. యువతలో ఆశలు చిగురించేవి. నైరాశ్యం తగ్గేదని, ఆత్మహత్యలు జరిగేవి కావని వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్ర విభజనలో భాగంగా ఉద్యోగాల పంపకాలపై వేసిన కమలనాథన్ కమిటీ రాష్ట్రంలో 1,42,825 పోస్టులు ఖాళీగా ఉన్నా యని లెక్క తేల్చింది. ఇవి కాకుండా రాష్ట్ర ప్రభు త్వం పెంచిన వయోపరిమితి గడువు ముగి యడంతో ఈ కాలంలో 45 వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయడంతో అవి ఖాళీగా ఉన్నాయి. వీటితోపాటు రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల్లోని రకరకాల విభాగాల్లోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించినవి రాష్ట్ర వ్యాప్తంగా 79,559 పోస్టులు సైతం ఖాళీగా మిగిలాయి. ఇవన్నీ కలుపు కొంటే రాష్ట్రంలో మొత్తం పదవీ విరమణ చేసినవి కాకుండానే 2.21 లక్షల ఉద్యోగాలు ఖాళీగా మి గిలాయి. ఇవి కాకుండా రాష్ట్ర ప్రభుత్వమే విశ్వ విద్యాలయాల్లో పోస్టులు భరీ చేస్తామని రెండేళ్ల నుండి ఆశ పెడుతూ వస్తోంది.

కాగా ఏపీపీఎస్సీ క్యాలండర్ ఏమైందనేది నిరు ద్యోగలు ప్రశ్నిస్తున్నారు. కేరళలో సంవత్సరానికి 40 వేల ఉద్యోగులు కేపీపీఎస్సీ ద్వారా భర్తీ చేస్తు న్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రతీ ఏడాది ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు అను గుణంగా గత ఏడాది ఏపీపీఎస్సీ చరిత్రలో మొదటి సారిగా వార్షిక క్యాలండర్‌ను ప్రకటించింది. దాని ప్రకారం అక్టోబర్ నాటికి 32 నోటిఫికేషన్లు రావల్సి ఉంది. అయితే ఒక్కటీ రాలేదు. అందులో భాగంగానే పంచాయితీ కార్యదర్శి పోస్టులను భర్తీ చేస్తామని క్యాలండర్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఈ పోస్టులను పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా చింతకాయల అయ్యనపాత్రుడు ఉన్నప్పటి నుండి ప్రకటిస్తూనే ఉన్నారు. ఇప్పుడు ఈ శాఖకు నారా లోకేష్ మంత్రి అయ్యాక ఆ పోస్టులను ఔట్ సోర్సింగ్‌లో భర్తీ చేయాలని మంత్రిమండలిలో నిర్ణ యం తీసుకుని నిరుద్యోగులను నిలువునా ము ంచారు. శాశ్వతప్రాతిపదికన భర్తీ చేస్తామన్న వి ఆర్ఏ, పంచాయితీ కార్యదర్శి, విఆర్‌వో పోస్టులను ఔట్‌సోర్సింగ్‌లో భర్తీ చేయనున్నారు. ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూ స్తున్న నిరుద్యోగులకు ఈ వార్త అశనిపాతమే అయ్యింది. ఏపీపీఎస్సీ ద్వారా శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామన్న ఈ ఉద్యోగాల ప్రకటన నిరు ద్యోగులను మోసం చేయడమే నని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క రాష్ట్రంలో 16,653 ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉ న్నాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇదికూడా తప్పుడు లెక్కలేనని ఉపాధ్యాయ సంఘాలు అ భ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇంగ్లీష్ మీడియం, ఎయిడెడ్, కస్తూరిబా, మోడల్ స్కూల్, గు రుకులాల్లో ఖాళీలను కలుపుకొంటే వేలాది పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. పాఠశాలల్లో ఉపా ధ్యాయులు లేరు. విద్యార్థులకు చదువులు లేవు, టీచర్ ట్రైనింగ్ అయిన వారికి ఉద్యోగం లేద. తెలుగుదేశం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతీ ఏడాదీ డిఎస్సీ ఏదని నిరుద్యోగులు ప్రశ్నిసు న్నారు. ఇక గిరిజనులకు ప్రత్యేక డిఎస్సీ, మైనార్టీలకు డిఎస్సీ ప్రకటిస్తామన్నది అమలు కాలేదు. మరోపక్క ఇంటికో ఉద్యోగంతోపాటు, నిరుద్యోగ భృతిని కూడా ఇస్తామని తెలుగుదేశం ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. ఉద్యోగం లేదు సరికదా నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదు. మూడున్నరేళ్ల నుండి అప్పుడిస్తాం, ఇప్పుడిస్తాం అంటూ నిరంతరం వాయిదాలే తప్ప ఇచ్చింది లేదు. రాష్ట్రంలో 10వ తరగతి పైన చదువుకున్న నిరుద్యోగులు 33,88,425 మంది ఉన్నారని ప్రభుత్వ సాధికారిక సర్వేలో తేలింది.

సుప్రీం కోర్టును తాకిన గ్యాంగ్‌స్టార్ సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్

13 ఏళ్ల నాటి ఘటనలో ఎన్నెన్నో మలుపులు

గుజరాత్, ఉమ్మడి ఎపిలో ఎందరో పోలీసు అధికారులకు షాక్

రాజకీయ నాయకులనూ వదలని అప్పటి ఉదంతం

(డి.మురళీధర్ అమర్‌నాథ్,హైదరాబాద్)

దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన 13 ఏళ్ల నాటి గ్యాంగ్‌స్టర్ సోహ్రాబుద్దీన్ షేక్ ఎన్‌కౌంటర్ తాజాగా సుప్రీం కోర్టును తాకింది. గుజరాత్ రాజధాని గాంధీనగర్ శివార్లలో 2005 నవంబర్ 26వ తేదీన జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో సోహ్రాబుద్దీన్ హతమవగా అనంతరం రెండు రోజులకు అతని మిత్రుడు తులసీరాం ప్రజాపతి గుజరాత్, రాజస్తాన్ రాష్ట్రాల సరిహద్దులో పోలీసుల ఎదురు కాల్పులో చనిపోయాడు. కాగా దీని తరువాత నాలుగు రోజులకు సోహ్రాబుద్దీన్ భార్య కౌసర్ బీ గుజరాత్ లోని ఐలాల్ గ్రామ శివార్లలోని గుట్టల్లో కాలిపోయిన స్థితిలో అనుమానాస్పదంగా మరణించింది. ఈ మూడు ఉదంతాలు అప్పట్లో గుజరాత్‌తో పాటు దేశ వ్యాప్తంగా కలకల ం రేపగా అప్పటి నుంచి అనేక మలుపులు తిరుగుతూ వస్తున్న ఈ కేసులో గుజరాత్‌కు చెందిన అనేక మంది ఐపిఎస్ అధికారులు, ఇతర పోలీసులు జైలు పాలవగా సోహ్రాబుద్దీన్ అరెస్టులో సహకరించిన ఉమ్మడి ఎపికి చెందిన కొందరు ఐపిఎస్ అధికారులు సైతం ఇబ్బందుల పాలయ్యారు. ఇదే సమయంలో అనేక మంది రాజకీయ నాయకులను సైతం ఈ ఘటన భూతంలా వెంటాడుతునే వుంది. ఉమ్మడి ఎపిలో దశాబ్దంన్నర కాలం పాటు అసాంఘిక కార్యకలాపాలు సాగించి ఏడాదిన్నర క్రితం పోలీసు కాల్పులో చనిపోయిన గ్యాంగ్‌స్టర్ నయీం, సోహ్రాబుద్దీన్‌ను పట్టుకునేందుకు పోలీసులకు సహకరించాడని వార్తలు వచ్చాయి. ఇక తాజాగా సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రాపై ముగ్గురు జడ్జిలు తిరుగుబాటు ఎగురవేసేందుకు కారణమైన పలు అంశాలలో సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కూడా వుండడం మరో సంచలనంగా చెప్పాలి.

పలు ఉత్తరాది రాష్ట్రాల్లో స్మగ్లింగ్, బలవంతపు వసూళ్లు, వ్యాపారుల కిడ్నాప్‌లతో పాటు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలతో చేతులు కలిపి అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన గుజరాత్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ సోహ్రాబుద్దీన్ షేక్ పోలీసుల కాల్పుల్లో చనిపోయి 13 ఏళ్లు కావస్తున్నా అప్పటి ఘటన అటు పోలీసులను ఇ టు రాజకీయ నాయకులను నీడలా వెంటాడుతూనే వుంది. సోహ్రాబుద్దీన్ తన భార్య కౌసర్ బీ, స్నేహితుడు తులసీరాం ప్రజాపతితో కలిసి 2005 నవంబర్ 20వ తేదీన హైదరాబాద్ నుంచి ఓ ట్రావెల్స్ బస్సులో మహారాష్ట్రలోని సాంగ్లీకి వెళుతున్నారు. దీనిపై పక్కా సమాచారం సేకరించిన గుజరాత్ పోలీసులు అతన్ని పట్టుకునే ందుకు ఉమ్మడి ఎపి పోలీసుల సహాయం ఆర్థించారు. దీంతో ఉమ్మడి పోలీసు శాఖలో అప్పట్లో కీలక హోదాలో వున్న ఐపిఎస్ అధికారులు రాజీవ్ త్రివేది (ప్రస్తుత తె లంగాణ హోం శాఖ ముఖ్య కార్యదర్శి), బాలసుబ్రమణ ్యం (ప్రస్తుతం ఎపిలో కీలక హోదాలో వున్నారు)తో పాటు మరి కొందరు కింది స్థాయి అధికారులు సోహ్రాబు ద్దీన్ వెళుతున్న బస్సును గుర్తించి ఆ బస్సు హైదరాబాద్ నుంచి బయలుదేరగానే వెంబడించి కర్నాటక సరిహద్దుల వరకు వెళ్లి, అక్కడ అంతకు ముందే సిద్ధంగా వున్న గుజరాత్ యాంటి టెర్రరిస్టు బృందం పోలీసులు సోహ్రాబ్‌తో పాటు అతని భార్య కౌసర్ బీని, స్నేహితుడు తులసీరాం ప్రజాపతిని అదుపులోకి తీసుకునేందుకు సహక రించానపి ఆరోపణలు వచ్చాయి. దీని తరువాత అదే నెల 26వ తేదీన గుజరాత్‌లోని గాంధీనగర్‌లో సోహ్రాబుద్దీన్ పోలీసు కాల్పుల్లో చనిపోగా మరో రెండు రోజుల కు అతని స్నేహితుడు తులసీరాం ప్రజాపతి గుజరాత్, రాజస్తాన్ రాష్ట్రాల సరిహద్దులో ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. దీని తరువాత నాలుగు రోజులకు సోహ్రాబు ద్దీన్ భార్య కౌసర్ బీ గుజరాత్‌లోని ఐలాల్ గ్రామ శివార్లలో గుట్టల మధ్య పూర్తిగా కాలిపోయిన స్థితిలో శవమై కనిపించింది. మొదట ఈ కేసును గుజరాత్‌లోని వేరు వేరు ప్రాంతాల పోలీసులు విచారణ చేబట్టారు. సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్‌కు అప్పటి గుజరాత్ పోలీసులు చెప్పిన కారణాలు ఏమిటంటే నాటి గుజరాత్ ముఖ్యమం త్రి నరేంద్ర మోదిని హత్య చేసేందుకు ఉగ్రవాదులు కుట్ర పన్నారని, అందకు సోహ్రాబ్ సహకరించాడు. ఈ క్రమంలో సోహ్రాబ్‌ను గాంధీనగర్‌లోని ఓ స్థావరంలో వుండగా యాంటి టెర్రరిస్టు విభాగం పోలీసులు పట్టుకునేందుకు వెళ్లగా అక్కడ జరిగిన ఎదురు కాల్పుల్లో సోహ్రాబుద్దీన్ హతమయ్యాడు. తులసీరాం ప్రజాపతి కూడా ఈ కేసు లో వున్నాడని, అతను మరో ప్రాంతంలో హతమయ్యాడనేది పోలీసుల కథనం. కౌసర్ బీని గుర్తు తెలియని వ్యక్తులు చంపేశారన్నది పోలీసుల మరో కథనం. అయితే ఈ మూడు ఘటనలు బూటకమని, పోలీసులు వారిని ముందుగానే పట్టుకుని పగడ్బంది పథకం ప్రకారం వేరు వేరు ప్రాంతాలకు తీసుకుపోయి కాల్చి చంపి కట్టుకథ అల్లారని సోహ్రాబుద్దీన్ సోదరుడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు దీనిపై సిబిఐ విచారణకు ఆదేశించింది. అలా సోహ్రాబు ద్దీన్‌తో పాటు అతని భార్య, స్నేహితుడి మరణాలపై 2007లో మొదలైన సిబిఐ విచారణ అనేకానేక మలుపులు తిరిగింది. సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ బూటకమని సి బిఐ విచారణాధికారులు తేల్చడంతో పాటు ఈ ఘటన జరిగిన సమయంలో కీలక హోదాలో వున్న గుజరాత్ సీనియర్ అధికారులు వంజారా, రాజ్‌కుమార్ పాండ్యన్ తో పాటు మరికొందరిని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ ముంబాయి సిబిఐ కోర్టులో సుదీర్ఘంగా జరగడంతో పాటు గుజరాత్‌కు ఎందిన సీనియర్ పోలీసు అధికారు లు వంజారా, రాజ్‌కుమార్ పాండ్యన్, అప్పటి గుజరాత్ హోం మంత్రి, ప్రస్తుత బిజెపి అధ్యక్షుడు అమిత్ షాతో పాటు మరికొందరు పోలీసు అధికారులు రెండేళ్ల నుం చి పదేళ్లకు పైగా జైళ్లలో మగ్గారు. ఇదే సమయంలో ఈ సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి ఎపి పోలీసుల పాత్రను విచారించేందుకు అప్పటి గుజరాత్ సీనియర్ అధికారిణి గీతా జోహ్రిని విచారణాధికారిగా నియమించారు. దీనిపై విచారించేందుకు గీతా జోహ్రీ అప్పట్లో హైదరాబాద్ కు వచ్చి రాజీవ్ త్రివేది, బాలసుబ్రమణ్యంలతో పాటు మరికొందరి వాంగ్మూలం తీసుకున్నారు. సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని, తా ము కేవలం అతని అరెస్టు విషయంలో సాటి పోలీసులుగా సహకరించామని అప్పట్లో ఉమ్మడి ఎపిలో పనిచేసిన రాజీవ్ త్రివేది, బాలసు బ్రమణ్యంలు గీతా జోహ్రీకి వా ంగ్మూలం ఇచ్చారని వార్తలు వచ్చాయి. ఈ విషయమై అప్పట్లో గీతా జోహ్రీ మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. తాను కేవలం సో హ్రాబుద్దీన్ బూటకు ఎన్‌కౌ ంటర్ విషయంలో ఉమ్మడి ఎపి పోలీసుల పాత్రపై విచారించేందుకు మాత్రమే వచ్చానని, దీనిపై మాట్లాడడం సరికాదని సున్నితంగా తిరస్కరించారు. ఇలా అప్పటి నుంచి అనేక మలుపులు తిరిగిన సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ ఉదంతంపై విచారణ చేస్తున్న ముంబాయి సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి బిహెచ్ లోయా 2014 డిసెంబర్ ఒకటవ తేదీన ఆకస్మికంగా చనిపోయారు.

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఒక వివాహ వేడుకలకు వెళ్లిన ఆయన ఉన్నట్లుండి ఛాతిలో నొప్పిగా వుందని తెలపగా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయారు. లోయా చనిపోయిన తరువాత ఈ కోర్టు న్యాయమూర్తిగా గోసవి వ్యవహరించారు. దీని తరువాత 2015 డిసెంబర్ నెలలో సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్‌లో దోషులుగా వున్న అమిత్ షాతో పాటు పలువురు గుజరాత్ పోలీసు అధికారులను సిబిఐ ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా పేర్కొంటూ తీర్పునిచ్చింది. దీని తరువాత సుదీర్ఘ కాలం జైళ్లలో మగ్గిన గుజరాత్ పోలీసు అధికారులు విడుదలయ్యారు. దీని తరువాత లోయా మరణ ంపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ఈ కేసులో అమిత్ షాతో పాటు మరికొందరిని నిర్దోషులుగా తీర్పు చెప్పిన పక్షంలో లోయాకు వంద కోట్ల రూపాయలు ఇస్తానని ముంబాయి హైకోర్టు చీఫ్ జస్టిస్ మోహిత్ షా చెప్పినట్లు లోయా సోదరి అనురాధ బియాని వెల్లడించడం కొన్ని నెలల క్రితం పెను దుమారం రేపింది. ఆ తరువాత బియాని ఆరోపణలు అనేక మలుపులు తిరిగింది. ఇదే సమయంలో రాజకీయ నాయకుల జోక్యం మొదలవడంతో ఈ వ్యవహారం మ రింత వేడెక్కింది. దీని తరువాత లోయా మరణంపై విచారణ జరపాల్సిందిగా ముంబాయి న్యాయవాదుల సంఘం అక్కడి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ సాగుతుండగానే ముంబాయికి చెందిన జర్నలిస్టు బిఆర్ లోన్ సుప్రీం కోర్టులో మ రో పిటిషన్ దాఖలు చేస్తూ జస్టిస్ లోయా మరణంగా సిట్టింగ్ జడ్జిచేత విచారణ చేయాలని కోరారు. దీని తరువాత కాంగ్రెస్ పార్టీ నాయకుడు పూనావాల కూడా లోయా మృతిపై అనేక అనుమానాలు వున్నాయని ఆరోపించారు. ఇక ఇదే కేసు విషయమై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రాతో పాటు ఇతర జడ్జిల మధ్య అభిప్రాయ బేధాలు వచ్చాయని వార్తలు వచ్చాయి. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా తీరును జస్టిస్ చలమేశ్వర్‌తో పాటు మరో ముగ్గురు జడ్జిలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ మీడియా సమావేశం నిర్వహించడం సంచలనం రేపింది. మీడియా సమావేశంలో పాల్గొన్న సుప్రీం కోర్టు జడ్జిలు ఎక్కడా కేసుల విషయాలను వెల్లడించకున్నా సుప్రీం కోర్టు న్యాయవాదులు మాత్రం సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్‌తో పాటు మరికొన్ని కేసుల్లో అభిప్రాయబేధాలు వచ్చినట్లుగా చెబుతున్నారు. మొత్తం మీద సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ వ్యవహారం సుప్రీం కోర్టును కూడా తాకడం సంచలనంగా చెప్పాలి. ఇప్పటికే అనేక మలుపులు తిరిగిన ఈ కేసు చివరకు ఏ మలుపు తిరుగుతుందో చూడాల్సి వుంది.

బరితెగించిన పందాల రాయుళ్లు

హైకోర్టు ఆదేశాలు బేఖాతరు, విచ్చలవిడిగా గుండరాలు, ఏరులై పారిన మద్యం

ప్రభాతవార్త / పాలకొల్లు

చివరకు గోదావరిజిల్లాల్లో పందెంరాయుళ్లే గెలిచారు. హైకోర్టు ఆదేశాలు భేఖారయ్యాయి. పందెంకోళ్లు బరితెగించి మరీ కత్తులు దూశాయి. ఈ సారి కూడా యధావిధిగానే రూ.1000కోట్లువరకు ఉభయ గోదావరిజిల్లాలో మూడురోజుల్లోను చేతులు మారతాయని ప్రచారం. ఇదీ ఉభయగోదావరిజిల్లాల్లో పరిస్థితి. పశ్చిమగోదావరి జిల్లాలో అయితే చివరి నిమిషం వరకు ఎస్పీ రవిప్రకాష్ ఎట్టి పరిస్థితిల్లోను కోడిపందాలను అనుమతించేది లేదని తెగేసి చెప్పారు. తూర్పుగోదావరిజిల్లాలో అయితే ఉదయం 10గంటలకే ప్రారంభమయినట్లు సమాచారం వచ్చింది. పశ్చిమలో అయితే మధ్యాహ్నం 1గంటవరకు కోడిపందాలపై ఉత్కంట కొనసాగుతూనే ఉంది. 1గంటకల్లా జిల్లా అంతటా దావానంలా కోడిపందాలకు అనుమతి వచ్చిందని ప్రచారం రావడంతో అప్పటికే పందెంరాయుళ్లు కాపుకాచి కూర్చున్నవారంతా వెంటనే పందాలను ఆఘమేఘాలపై ప్రారంబించేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలే అండ: సుప్రీంకోర్టు గత యాడాది మాదరిగానే కత్తులు కట్టకుండా డింకీ పందాలు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడంతో హైకోర్టు ఆదేశాలను పక్కన పెట్టేశారు. సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం అయితే రోజుకు ఒకటి రెండుపందాలు కూడా పూర్తికావు



ఆదివారం పశ్చిమగోదావరి పాలకొల్లురూరల్ కోడిపందాల దృశ్యం

దీంతో ఈ ముసుగులో కత్తులు కట్టించి కోళ్లపందాలు నిర్వహించారనే ప్రచారం ఉంది. ఒక్కో పందెం రూ.20వేల నుంచి రూ.20 లక్షలవరకు సాగినట్లు సమాచారం. పాలకొల్లు రూరల్ ప్రాంతంలోను, పూలపల్లి ప్రాంతంలోను, భీమవరం, పాలకొల్లు, నరసాపురం, దెందులూరు, ఉంగుటూరు, తాడేపల్లిగూడెం ప్రాంతాల్లో కోడిపందాలు విచ్చలవిడిగా జరిగినట్లు ప్రచారం జోరుగా సాగింది. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖులుతో పాటు స్థానిక రాజకీయ నేతలు కూడా దగ్గరుండి నిర్వహించడం ఈ సారి విశేషం. కొందరు ప్రవాస భారతీయులు కూడా వచ్చి కోడిపందాల్లో పాల్గొనటం గమనార్హం. అయితే భీమవరం మండలంలో వెంపలో మాత్రం డిఎస్పీ ప్రభాకరరావు కోడిపందాలు జరగనీయ కుండా 500మంది సిబ్బందిని నియమించడంతో అక్కడ కోడిపందాల రాయుళ్ల నిరశన వ్యక్తం చేయడంతో అక్కడ ఉ ద్రిక్త పరిస్థితులు తలెత్తాయని తెల్సింది. విచ్చలవిడిగా గుంటాటలు: కోడిపందాల మాటున గుండాటలు విచ్చలవిడిగా జరిగినట్లు ప్రచారం. ఈ సారి అధికసంఖ్యలో గుండాటలు సాగినట్లు ప్రచారం. ఒక్క కోడిపందాల వల్లే అయితే నిర్వహణా ఖర్చులు తట్టుకోవడం కష్టం కనుక గుండాటలు ద్వారానే ఆదాయం సంపాదించి కోడిపందాలను నిర్వహిస్తారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఎక్సైజ్ అండ్ ప్రొహిభిషన్ అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటకీ అక్రమంగా కోడిపందాల బరిల వద్ద మధ్యం విక్రయాలను నిలువరించలేక పోయారనే ప్రచారం ఉంది. కాగా సొమ్ములు పోగొట్టుకున్న వారి ముఖాల్లో విశాధం కనిపించగా పందెం గెలిచినవారి కళ్లలో ఆనందం వెల్లివిరిస్తూ పార్టీలు చేసుకోవడం గమనార్హం.

రాజకీయనాయ తలొగ్గిన పోలీస్, రెవిన్యూ యంత్రాంగం: హైకోర్టు ఆదేశాలతో ఎక్కడి కక్కడ విఆర్వో, గ్రామకార్యదర్శులతో కమిటీలు వేసిన ఉన్నతాధికార్లు చివరకు రాజకీయ నేతల ఒత్తిళ్లకు తలొగ్గక తప్పని పరిస్థితి. చివరకు 144, సెక్షన్ 30లకు కూడా సడలించక తప్పని పరిస్థితులు. మొత్తంమీద ఈ ఏడాది కోడిపందాలు జరగవంటే జరగవని అనుకున్న తరుణంలో రాజకీయనేతల సిఫార్సులు రామభాణంలా పనిచేశాయని రెవిన్యూ, పోలీస్ అదికారులు తలొగ్గక తప్పలేదని పలువురు వ్యాఖ్యానించడం గమనార్హం.

జాతీయ రహదారుల నిర్వహణపై అధికారుల అలసత్వం

రహదారులపై కనిపించని స్పీడ్‌బ్రేకర్ల హెచ్చరికలు, ప్రమాద సూచికలు, సమాచార బోర్డులు

గుంతకల్లు, జనవరి 14, ప్రభాతవార్త: రహదారులపై నిత్యం జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు ఇటు పోలీసులు, అటు రహదారుల అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా ప్రమాదాల జోరుకు ఏమాత్రం అడ్డుకట్ట పడలేదని నెత్తురోడుతున్న రహదారులు నిరూపిస్తూనే వున్నాయి. కారణం జాతీయ రహదారులపై ఆశాఖ ఇంజనీర్లు, ఇతర అధికారుల పర్యవేక్షణ పడకేసిందన్నది వాస్తవం. 'దేశప్రగతికి జీవనాడులు జాతీయ రహదారుల్లు అన్నారు దేశ తొలిప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ. అభివృద్ధి చెందుతున్న దేశాలకు దీటుగా భారతదేశం ప్రగతివేగాన్ని అందుకోవాలంటే జాతీయ రహదారుల రూపురేఖలు మారాలని పిలుపుతిచ్చారు మరో మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి. ప్రతియేటా కేంద్రం జాతీయ రహదారుల అభివృద్ధికి వేలకోట్ల రూపాయలు కేటాయిస్తోంది. ఈ నిధులతో అధికారులు రహదారులను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు, నూతన రహదారులు, ప్రమాద సూచికలు, వేగనియంత్రికలు (స్పీడ్‌బ్రేకర్లు) నిర్మించి వాటిని సులభంగా డ్రైవర్లు గుర్తించేలా జీబ్రాలైన్లతో పెయింటింగ్ చేయాలన్న కనీస విధినిర్వహణను రహదారుల శాఖాధికారులు విస్మరించారు. జాతీయ రహదారులపై మరమ్మత్తు పనులతోపాటు ప్రమాద సూచికల ఏర్పాటుకు, ఇతర సూచనలతో బోర్డుల ఏర్పాటుకు, స్పీడ్ బ్రేకర్లవద్ద పెయింటింగ్ పనులకు యేటా లక్షల్లో నిధులు వ్యయం చేస్తున్నట్లు కాకిలెక్కలతో అధికారులు జమాలెక్కలు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం జరుగుతున్న ప్రమాదాలకు మాత్రం మేము బాధ్యులం కాదని తప్పుకుని తిరగడంవెనుక పోలీసు అధికారులు, రవాణా శాఖాధికారులు గుర్రుమంటున్నారు. కొత్తగా నిర్మించిత రహదారులపై ఎక్కడా ఎన్.హెచ్.ఎ.ఐ. అధికారులు సూచికలను ఏర్పాటు చేయలేదన్నది వాస్తవమే. మరికొన్నిచోట్ల వాహనాలవేగాన్ని నియంత్రించడానికి హడావుడిగా స్పీడ్‌బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నారేతప్ప నిర్మించిన స్పీడ్‌బ్రేకర్లపై జీబ్రాలైన్ల పెయింటింగ్ వేయించాలన్న నిబంధనలను గాలికి వదిలేయడంతో వేగంగా వెళ్తున్న వాహనాలు ఒక్కసారిగా వేగాన్ని నియంత్రించుకోలేక పట్టుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ ప్రమాదాలలో చేయని నేరానికి ప్రాణాలు కోల్పోతున్నారు అమాయకులు. గుంతకల్లు నియోజక వర్గం పరిధిలో హైదరాబాద్-బెంగుళూరు జాతీయ రహదారితోపాటు, నెల్లూరు-అంకోలా జాతీయ రహదారులు వున్నాయి. నెల్లూరు-అంకోలా జాతీయ రహదారి 63 జిల్లాలో తాడిపత్రి నియోజక వర్గంనుండి ఉరవకొండ నియోజక వర్గం వరకు అంటే సుమారు 160 కి.మీ. పొడవుతో వుంది. నిత్యం వందల సంఖ్యలో భారీ వాహనాలే (లారీలు) కాకుండా వేలసంఖ్యలో నాలుగు చక్రాల వాహనాలు, ద్విచక్ర వాహనాలు ప్రయాణం చేస్తున్నాయి. తాడిపత్రి నియోజక వర్గంనుండి కర్ణాటక సరిహద్దులోని డొనేకల్లు గ్రామంవరకు దాదాపు ప్రతి గ్రామంవద్ద రెండునుండి నాలుగు వరకు మొత్తం 140 వరకు స్పీడ్‌బ్రేకర్లున్నాయి. వీటికి ఎక్కడా జీబ్రాలైన్ల పెయింటింగ్ మచ్చుకైనా కనిపించవు. దీంతో ఎక్కడ స్పీడ్ బ్రేకర్లున్నాయో తెలియకపోవడంతో వేగంగా వెళ్తున్న వాహనాలు స్పీడ్‌బ్రేకర్ల వద్దకు రాగానే ఒక్కసారిగా వేగాన్ని తగ్గించుకునే ప్రయత్నంలో అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు నిత్యం చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలలో అదుపుతప్పిన వాహనాలు ఎదురుగా వస్తున్న వాహానాలను ఢీకొంటున్న కారణంగా పలువురు నెత్తుటి గాయాలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. మరికొందరు తీవ్రగాయాలతో మృత్యువాత పడుతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు



నెల్లూరు-అంకోలా జాతీయ రహదారిపై జీబ్రా పెయింటింగ్ వేయని స్పీడ్‌బ్రేకర్లు

హడావుడిగా రోడ్లపైకి వస్తున్న పోలీసులు, రవాణా శాఖాధికారులు వాహన చోతకులు మితిమీరిన వేగంతో వాహానాలు నడపడంవల్లే ప్రమాదం జరిగిందని గుడ్డిగా కేసులు నమోదు చేయడం లేదా మద్యం సేవించి వాహనం నడిపారంటూ తప్పును డ్రైవర్లమీదనే నెట్టడం పరిపాటిగా మారిందే తప్ప అసలు స్పీడ్‌బ్రేకర్లు కనిపించక పోవడంవల్లే ప్రమాదం జరిగిందని ఏనాడూ రికార్డుల్లో నమోదు చేయలేదన్నది వాస్తవం. గత యేడాదికాలంలో 63 జాతీయ రహదారిపై చిన్నాచితకతో కలిపి సుమారు 156 ప్రమాదాలు జరిగినట్లు పోలీసు రికార్డులు విశదపరుస్తున్నాయి. ప్రమాదం జరిగినవెంటనే రోడ్లపైకి చేరుతున్న పోలీసులు ప్రతివాహనాన్ని నిలిపి డ్రైవర్ మద్యం సేవించాడనో, సీటుబెల్టు పెట్టుకోలేదనో, హెల్మెట్ పెట్టుకోలేదనో కేసులమీద కేసులు నమోదు చేసి జరిమానాలు వసూలు చేస్తూ రాష్ట్రప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్నారే తప్ప స్పీడ్‌బ్రేకర్లకు జీబ్రాలైన్ల పెయింటింగ్ లేదని ఏనాడూ, ఎక్కడా తమ రికార్డుల్లో నమోదు చేసిన పాపాన పోలేదన్నది పచ్చినిజం. గుంతలు పడిన రహదారులకు సకాలంలో మరమ్మత్తులు చేయకుండా రహదారుల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరునుగానీ, ప్రమాద సూచికలు కనిపించడం లేదనిగానీ ఏనాడూ, ఏశాఖా ప్రభుత్వాధికారులు జాతీయ రహదారుల శాఖాధికారులకు సూచించనేలేదు. తప్పంతా వాహనాన్ని నడిపిన డ్రైవర్‌పై నెట్టి అధికారులు తమ పనైపోయిందని చేతులు దులుపు కుంటున్నారే తప్ప అధ్వాన్నంగా వున్న రహదారులు, రహదారులపై ప్రమాద సూచికలు ఏర్పాటు, స్పీడ్‌బ్రేకర్లవద్ద జీబ్రాలైన్ల పెయింటింగ్ లేనికారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పిన అధికారులు లేరు. ఇప్పటికైనా పోలీసు జిల్లా ఉన్నతాధికారులు, రవాణాశాఖ జిల్లా ఉన్నతాధికారులు జాతీయ రహదారుల అధికారులతో రోడ్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి చర్చించి స్పీడ్ బ్రేకర్లవద్ద జీబ్రాలైన్ల పెయింటింగ్‌తో పాటు యాక్సిడెంట్ జోన్లవద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయించి రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహానాల డ్రైవర్లు కోరుతున్నారు

మనుషుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట

అక్రమంగా విదేశాలకు పంపుతున్న ఏజెన్సీలు, కంపెనీలకు టి.సర్కారు చెక్

మహిళలను పెళ్లిల పేరిట వంచించే షేక్‌లు, అడ్డగోలుగా భర్తీలు చేసే సంస్థలకు ఇక కష్టకాలం

విదేశీ ఉద్యోగాలు నిర్వహించే సంస్థలన్నీ " ఇ-మైగ్రేట్" లో నమోదు కావాల్సిందే

హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త: విదేశీ ఉద్యోగాలపై యువతకు వున్న మోజు అందరికి తెలిసిందే. లక్షల్లో జీతం, మంచి సౌకర్యవంతమైన జీవితం అనేక వె సులుబాట్లు వుండడంతో యువత విదేశాల్లో ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. ఇందుకోసం ఎన్ని లక్షల రూపాయలనైనా ఖర్చు చేసేందుకు వెనుకాడడం లేదు. విద్యావం తులే కాదు, అంతంత మాత్రం చదువుకున్న వారు సైతం విదేశీ ఉద్యోగాల కోసం ఎగపడుతుండడం ఇందుకే కనన్నది నిర్వివాదాంశం. సరిగ్గా ఈ ఒక్క కారణంగానే అ మాయకులను కొన్ని సంస్థలు, ఇంకొందరు ఏజెంట్లు నిలువునా మోసం చేస్తూ కోట్లాది రూపాయలతో ఉడాయిస్తున్న ఘటనలు నిత్యం చూస్తూనే వున్నాం. ఇదే సమ యంలో విదేశాలకు ఉద్యోగాలకు వెళుతున్న అనేక మంది తాము వచ్చింది తప్పుడు పత్రాలతోనని ఆలస్యంగా తెలుసుకుని ఆయా దేశాలలోని అధికారులకు పట్టుబడి జైళ్లలో మగ్గుతున్నారు. ఇంకొందరు చాలీచాలని జీతంతో అక్కడి సంస్థల్లో బానిస బతుకులు ఈడుస్తున్నారు. ఇలా జరగడానికి విదేశీ ఉద్యోగాల నిమిత్తం ఏర్పాటైన సంస్థలు కారణమనేది బహిరంగ రహస్యమే అయినా చట్టల్లో వున్న లొసుగుల కారణంగా ఇంత కాలం పోలీసులు ఆయా సంస్థలపై పెద్దగా చర్యలు తీసుకోలేక పోయారు. అయితే ఇటీవల కాలంలో విదేశాల్లో ఉద్యోగాల పేరిట అమాయకులను వంచిస్తున్న సంస్థల ఉదంతాలు ఎక్కువవడంతో వీటిపై కొరడా ఝళిపించేందుకు సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఇక ముందు విదేశాల్లో ఏ రకమైన ఉద్యోగాలకు సంబంధించి భర్తీలు చేసే ఏ సంస్థ అయినా, విదేశాలకు ఇతర కారణాల చేత ఎవరినైనా పంపే కంపెనీలైనా తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన " ఈ-మైగ్రేట్" అనే విభాగంలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాల్సిందే. ఇందుకుగానూ టి.సర్కారు నెల రోజుల గడువు ఇచ్చింది. ఈ లోగా " ఈ-మైగ్రేట్" లో నమోదు కానీ సంస్థలు, కంపెనీలను సర్కారు బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు కేంద్రంతో మాట్లాడి వాటి కార్యకలాపాలను స్తంభింప చేయనుంది. పదే పదే నేరాలు చేసే కంపెనీలు, సంస్థల నిర్వాహకులపై పిడి చట్టం కింద కేసులు నమోదు చేసి జైళ్లకు తరలిస్తారు. టి.సర్కారు తీసుకున్న ఈ నిర్ణయంపై నిపుణులు హర్షం వ్యక్తం చేయసాగారు. దీనివల్ల అడ్డగోలుగా విదేశాలకు పంపుతున్న ఏజెన్సీలకు ఇక చెక్ పడినట్లేనని వారు చెబుతున్నారు. అయితే ఈ విషయంలో సర్కారు వెనుకంజ వేయవద్దని, పోలీసుల పాత్ర కీలకంగా వుండాలని వారంటున్నారు. భారత్ నుంచి ఏటా విదేశాలకు ఉద్యోగాల నిమిత్తం వెళుతున్న వారి సంఖ్య 50 లక్షలకు పైగానే వుంటుందని విదేశాంగ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఇందు లో యూరప్ దేశాలకు వెళుతున్న వారు విద్యావంతులు. కాగా గల్ఫ్ దేశాలకు వెళుతున్న వారు తక్కువగా చదువుకున్న వారుగా తేలింది. ఇతరరాష్ట్రాల విషయం అలా వుంచితే తెలంగాణ నుంచి యూరప్ దేశాలతో పాటు గల్ఫ్ దేశాలకు ఉద్యోగాల నిమిత్తం వెళుతున్న వారి సంఖ్య ఏటా లక్షకు పైగానే వుంటుందని అంచనా. వీరిని ఆ యా దేశాలకు పంపడంలో కొన్ని ఏజెన్సీలు, ఇంకొన్ని కంపెనీల పాత్ర క్రియాశీలకంగా వుంటోంది. అయితే ఇందులో కొన్ని సంస్థలు, ఏజెన్సీలే సవ్యంగా పనిచేస్తుం డగా ఇంకొన్ని నిబంధనలను బేఖాతరు చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. విదేశాలలో ఉద్యోగాల నిమిత్తం వెళ్లాలంటే ఆయా దేశాల్లో వున్న నిబంధనలను అందరు కచ్చితంగా పాటించాల్సిందే. ముఖ్యంగా ఉద్యోగాల కోసం వెళ్లే వారు పాస్‌పోర్టుతో పాటు వర్క్ వీసా ఇతరత్రా పత్రాలు కొన్నింటిని కలిగి వుండా ల్సి వుంది. అయితే చాలా వరకు కంపెనీలు, సంస్థలు కేవలం విజిట్ వీసా, టూరిజం వీసాలతో అనేక మందిని విదేశాలకు పంపుతూ వారిని నిలువునా ముంచుతు న్నాయి. ఈ కారణంగా ఒక్క తెలంగాణ నుంచే ఏటా వేలాది మంది అమాయకులు నిండా మునుగుతుండగా తప్పుడు పత్రాలతో విదేశాలకు వెళుతున్న అనేక మంది అక్కడి అధికారులకు దొరికిపోతూ జైళ్ల పాలవుతున్నారు. విదేశాలకు ఉద్యోగాల నిమిత్తం పంపే సంస్థలు తెలంగాణలో వందకు పైగా వున్నాయని పోలీసుల అంచనా. ఇందులో హైదరాబాద్‌లోనే ఎక్కువగా వున్నాయి. ఈ సంస్థల్లో అనేకం భోగస్‌వే కావడ గమనార్హం. ఈ భోగస్ సంస్థల బారినపడి గడచిన పదేళ్ల కాలంలో మూడు ల లక్షల మందికి పైగా మోస పోవడం లేదా విదేశాల్లో పట్టుబడి జైలు పాలవడం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. ఇలా జరగడానికి భోగస్ సంస్థల కార్యకలాపాలే నని పోలీసులు చెబుతున్నారు. ఉద్యోగాల కోసం భర్తీ చేస్తున్న ఈ సంస్థలు వర్క్ విజిట్ వీసా కాకుండా విజిట్ వీసా, టూరిజం వీసాలతో అమాయకులను విదేశాలకు పంపుతున్నాయని పోలీసుల పరిశీలనలో తేలింది. ఈ విషయాలను భర్తీ సందర్భంగా వచ్చే వారికి ఆయా సంస్థల నిర్వాహకులు చెప్పడం లేదని పోలీసుల పరిశీలన లో తేలింది. మీరు మొదట విదేశాలకు వెళ్లండి....అక్కడ మా వాళ్లు అన్ని చూసుకుంటారు...అని బోగస్ సంస్థలు అమాయకులను నమ్మించి విదేశాలకు పంపుతున్నాయని, తీరా అక్కడకు వెళ్లాక పరిస్థితులు భయానకంగా వుంటున్నాయని పోలీసులు చెబుతున్నారు. కొన్ని సందర్భాలలో అన్ని పత్రాలు సరిగ్గా వున్న వారిని కూడా వి దేశీ కంపెనీలు ముప్పుతిప్పలు పెడుతూ ముందుగా కుదిరిన ఒప్పందం ప్రకారం జీతాలు ఇవ్వకపోగా సరైన బోజనం కూడా పెట్టకుండా బానిసలుగా చూస్తున్నాయని పోలీసుల పరిశీలనలో తేలింది. ఇక మహిళా ఉద్యోగుల పరిస్థితి మరీ దుర్భరంగా వుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అక్కడి ధనవంతుల ఇళ్లలో ఆయాలుగా పనిచేసేందుకు వెళుతున్న మహిళలపై అక్కడ జరిగే అఘాయిత్యాలు అన్నీ ఇన్నీ కావని చెప్పాలి. ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వెళుతున్న మహిళల పరిస్థితి మరీ దయనీయంగా వుంటోంది. గల్ఫ్ దేశాలకు ఉద్యోగాల కోసం వెళుతున్న మహిళలపై వరుసగా అత్యాచారాలు జరుగుతున్న ఉదంతాలు ఇటీవల కాలంలో అనేకం వెలుగు చూ శాయి. వీటన్నింటికి అడ్డగోలుగా భర్తీ చేస్తున్న కంపెనీలు, సంస్థలే కారణంగా చెప్పాలి. ఈ కంపెనీలకు కొందరు నాయకుల మద్దతు వుండడం మరో కారణంగా చెప్పా లి. ఇక అరబ్ షేక్‌ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతున్న విషయం విదితమే. 70 ఏళ్ల అంతకు పైబడి వయస్సు వున్న వృద్ధ జంబుకాలు హైదరాబాద్‌లోని పాతబస్తీకి చెందిన అమాయక యువతులు, మైనర్ బాలికలను వివాహం పేరిట వంచిస్తూ వారి జీవితాలను నాశనం చేస్తుండడం తెలిసిందే. కొన్నిసార్లు తాము వివా హం చేసుకుంటున్న యువతులు, మైనర్ బాలికలను తమ వెంట తీసుకుపోతున్న షేక్‌లు తమ దేశాలకు వెళ్లాక వారిని అంగడి సరుకుగా మారుస్తున్నారు. తమ ఇళ్ల లోనే వ్యభిచారిణులుగా మారుస్తున్నారు. ఈ షేక్‌లకు హైదరాబాద్‌లోని కొన్ని కంపెనీలు సహకరిస్తుండడం అందరికి తెలిసిందే. అయితే ఇటీవల కాలంలో వేలాది మ ంది తెలంగాణ వాసులు విదేశీ ఉద్యోగాల పేరిట మోసపోవడం, అమాయక మహిళలు పెళ్లిల పేరిట సెక్స్ బానిసలుగా మారుతుండడంతో భోగస్ కంపెనీలపై కొరడా ఝళిపించేందుకు టి.సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఇక ముందు విదేశాల్లో ఉద్యోగాలు, నియామకాలకు సంబంధించి భర్తీలు నిర్వహించే కంపెనీలు, సంస్థలు తప్పనిసరిగా " ఈ-మైగ్రేట్" అనే విభాగంలో నమోదు చేయించుకోవాల్సిందే. " ఈ-మైగ్రేట్" లో నమోదు కాని సంస్థలు, కంపెనీల కార్యకలాలను నిషేధించడంతో పాటు వాటిపై పోలీసులు చర్యలు తీసుకుంటారు. ఇదే సమయంలో అమాయకులను వరుసగా మోసం చేసే సంస్థలపై చర్యలు తీసుకోవడంతో పాటు నిర్వాహకులపై పిడి చట్టం కింద కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతారు. ఇదే సమయంలో ఆయా కంపెనీలు, సంస్థలపై ఐదు నుంచి పదేళ్ల పాటు దేశ వ్యాప్తంగా నిషేధం విధిస్తారు. టి. సర్కారు తీసుకున్న ఈ నిర్ణయం వల్ల తెలంగాణలో విదేశీ ఉద్యోగాల నెపంతో భర్తీలు నిర్వహించే భోగస్ కంపెనీలు, సంస్థలకు కష్ట కాలంగా నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ విషయంలో సర్కారు పగడ్బందీగా వ్యవహరించాలని వారు చెబుతున్నారు. గోల్‌మాల్ కార్యకలాపాలు నిర్వహించే సంస్థలపై మొదట్లోనే కఠినంగా వ్యవహరిస్తే అమాయకులు మోసపోకుండా నిలువరించే వీలుంటుందని వారంటున్నారు.

నేటి నుంచి శ్రీవారి ఆలయంలో సుప్రభాతసేవ పునరుద్ధరణ



తిరుమల,జనవరి 14 ప్రభాతవార్తప్రతినిధి: వైఖానస ఆగమం ప్రకారం వైష్ణవాలయాలల్లో ధనుర్మాసంలో స్వామివారికి సుప్రభాతసేవకు బదులు గోదాదేవి తిరుప్పావైప్రవచనం చేస్తారు. ఈమేరకు ప్రతి ఏడాది డిసెంబర్ 16వతేదీ నుంచి జనవరి 15వ తేదీ వరకు ధనుర్మాసం. ధనుర్మాసంలో గోదాదేవికి ఎంతో ప్రీతికరమైన తిరుప్పావైని రోజుకు ఒకతిరుప్పావై లెక్కన 30తిరుప్పావై ప్రవచనాలు అర్చకులు ప్రవచనంచేస్తారు. తిరుమల శ్రీవారికి సాధారణంగా ప్రతిరోజూ తెల్లవారుజామున సుప్రభాతసేవతో అర్చకులు దేవదేవుడ్ని మేల్కొలుపుతారు. గత నెలరోజులు స్వామివారికి సుప్రభాతసేవ రద్దుచేశారు. అలాగే అర్చన,తోమాల సేవలు కూడా ఆలయంలో రద్దుచేశారు. ధనుర్మాసం ముగిసిన మరుసటిరోజు నుంచి జనవరి 16వ తేదీ నుంచి యధావిధిగా సుప్రభాతసేవ మొదలవుతుంది. గృహస్థుభక్తులకు సుప్రభాతసేవ టిక్కెట్లు పొందిన వారిని స్వామివారి సేవకు అనుమతినిస్తారు.

31న శ్రీవారి ఆలయం 10గంటలుమూసివేత

తిరుమల,జనవరి 14, ప్రభాతవార్తప్రతినిధి: చంద్రగ్రహణం కారణంగా ఈనెల 31వతేదీ తిరుమల శ్రీవారి ఆలయం 10గంటలు మూసివేస్తున్నారు. 31వతేదీ ఉదయం 11గంటలనుంచి రాత్రి 9.30 గంటలవరకు ఆలయం మూసివేస్తారు. చంద్ర గ్రహణం కారణంగా ముందుగానే ఆలయాన్ని మూసివేయడం ఆనవాయితీ. సాయంత్రం 5.18గంటలకు గ్రహణం కాలంనుంచి రాత్రి 8.41గంటలకు వీడుతుంది. ఈ సమయంలో ఆలయం మూసివేస్తారు. అలాగే రాత్రి 10.30గంటలకు శుద్ధిఅనంతరం సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు.

రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత



రాష్ట్రస్థాయి ఎడ్ల విజేతవాసి



ఉత్తమ జాకీగా కృష్ణా జిల్లా


కోవూరు జనవరి 14 ప్రభాతవార్త: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరులో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పంద్యాల పోటీలలో ప్రకాశం జిల్లాకు చెందిన పెంద్యాల రాంబాబు జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకొంది. ప్రకాశం కృష్ణా గుంటూర జిల్లాల నుంచి మొత్తం మూడు ఎడ్ల జట్లు ఈ పోటీలలో పాల్కొనగా ప్రకాశం గుంటూ జిల్లాల జట్లు ప్రథమ,ద్వితీయ స్థానాలను కైవసం చేసుకొన్నాయి.ప్రథమ స్థానం పొందిన రాంబాబు జట్టుకు రూ.15,116/-లుతో పాటు వెండి కప్పును కూడా అందజేశారు. ద్వితీయ బహుమతిని సాధించిన గుంటూరు జిల్లా కంకటపాళెం పోలేరమ్మ తల్లి జట్టుకు రూ13,116/-లుతో పాటు వెండి రోలింగ్ కప్పును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊహించని రీతిలో ప్రేక్షకులు హాజరుకావటంతో నిర్వాహకులు ఆనందంతో పొంగిపోయారు.

ఉత్తమ జాకీగా కృష్ణా జిల్లా వాసి


కోవూరు లో నిర్వహించిన ఎడ్ల పంద్యాల పోటీలలో ఉత్తమ జాకీగా కృష్ణా జిల్లా పామూరు మండలం జమ్మిగోచిపల్లి కి చెందన ఎన్.ప్రసాద్‌రావు కు వెండి కప్పు ప్రోత్సాహక నగదు బహుమతిని నిర్వాహకులు మల్లికార్జున రెడ్డి తదితరులు అందజేశారు.

తిరుమలలో పెరిగిన భక్తులు, సర్వదర్శనానికి 12గంటలు

తిరుమల,జనవరి 14 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండపై ఆదివారంసాయంత్రానికి భక్తుల రద్దీ భారీగా వుంది. భక్తుల రద్దీ ఎక్కువగా వుండటంతో భక్తులు వైకుంఠం క్యూలైన్లలో ప్రవేశిస్తే 12గంటలు సమయం పడుతోంది. ఆదివారం సాయంత్రానికి వైకుంఠం-2లో స్వామివారి దర్శనానికి 32క ంపార్టుమెంట్ల లో భక్తులు వున్నారు. సాయం త్రం 6 గంటలవరకు సుమారు 51వేల మంది భక్తులు స్వామి వారిని లఘుదర్శనంలో దర్శించుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు.ప్రతి భక్తునికి 4లడ్డూలు అందుకునేలా టోకెన్లు జారీచేశారు.



దుర్గమ్మ ఆలయంలో సంక్రాంతి సంబరాలు





విజయవాడలో ఆదివారం బోగి మంటలు కాచుకుటున్న ప్రజలు , గంగిరెడ్ల ప్రదర్శన

విజయవాడ (ఇంద్రకీలాద్రి), జనవరి 14, ప్రభాతవార్త: విజయవాడ దుర్గమ్మ ఆలయంలో ఇంద్రకీలాద్రిపై వైభవంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. పాత రాజగోపురం వద్ద ఆదివారం ఉదయం 5 గంటలకు భోగి మంటలు వేసి పండుగ ఉత్సవాన్ని ప్రారంభించారు. కొత్త రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకుంది. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు బొమ్మల కొలువును ఆసక్తిగా వీక్షించారు. గంగిరెడ్ల ప్రదర్శనలో డూడూ బసవన్న చేసిన ప్రదర్శనతో అందరూ ముగ్దులయ్యారు. ఈ సందర్భంగా దుర్గమ్మకు ఆలయ అర్చకులు సంక్రాంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దేశానికి అన్నంపెట్టె రైతన్న రోడెక్కాడు

కోటి ఎకరాలకు సాగునీరు ఏది...

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం...

మొన్న ప్రతిపక్షాలు, నేడు రైతుల అరణ్య రోదన





రాస్తారోకో చేస్తున్న రైతులు, గ్రామస్థులు, భారీగా స్తంభించిన వాహనాలు

ప్రభాతవార్త ప్రతినిధి / రూరల్ పెద్దపల్లి

దేశంలోని ప్రజలకు ఆరు కాలం కష్టపడి, శ్రమించి బుక్కెడు బువ్వపెట్టె రైతన్నలు రోడెక్కారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటిఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పి పంటలు పూర్తిగా వేయకముందే, వేసిన పంటపొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం అయిందని, పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొన్న ప్రతిపక్షాలు రోడ్డుపైకెక్కి రైతులను ఆదుకోవాలని దర్నాలు, రాస్తారోకోలు చేసిన విషయం తెలిసిందే.నేడు నేరుగా రైతన్నలే రోడ్డుపై కెక్కి తమ పంటపొలాలను రక్షించుకునేందుకు సాగునీరు అందించాలని రాస్తారోకోలు, దర్నాలకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం పెద్దపల్లి నుండి మంథని వెళ్లే రహదారిలో రంగాపూర్ గ్రామసమీపంలో రైతన్నలు సాగునీరు అందించాలని రాస్తారోకోకు దిగారు. సాగునీరు అందిస్తే పంటలు పండించుకుంటామని లేనిచో పురుగుల మందే మాకు ముఖ్యమని పేర్కొన్నారు. సుమారు నాలుగు గంటల పాటు రైతన్నలు రాస్తారోకో నిర్వహించడంతో ఇరువైపుల 5 కి.మీల మేర ట్రాఫిక్ స్తంబించింది. సంఘటనా స్థలానికి బసంత్‌నగర్ ఎస్సై విజయేందర్ చేరుకొని రైతన్నలకు ఎంత సముదాయించినా వినకపోవడంతో రైతన్నలు రాస్తారోకోను నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్సారెస్పీ అధికారులు వచ్చి హామి ఇచ్చేంతవరకు విరమించేది లేదని భీష్మించికుర్చున్నారు. సంక్రాంతి పండుగ కావడంతో ఇతర ప్రాంతాలకెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎస్సారెస్పీ డీఈ శ్రీనివాసరావు, సంఘటనా స్థలానికి చేరుకొని 2 రోజుల్లో సాగునీరందేలా చేస్తామని హామి ఇవ్వడంతో రైతన్నలు శాంతించారు. ఈ రాస్తారోకోలో అధికార పార్టీ సర్పంచులే కీలకపాత్ర పోషించడం విశేషం.

అడుగడుగునా ప్రైవేటు బ్యాంకులే

చిరు వ్యాపారులకు అందని చిల్లి గవ్వ

జీరో దందా చీటీలు నిర్వహించు వారిపై ఎందుకు ఉదాసీనత

ప్రజల అవసరాలను సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకోని అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 14,ప్రభాతవార్త : మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల జీవనవిదానాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. అదే స్థాయిలో ప్రజల అవసరాలకు కావలసిన సౌకర్యాలు తీర్చడంలో అతిముఖ్యమైనది డబు ్బకావడంతో సంపన్న వర్గాలు, సంస్థలు తమవద్దనున్న నగదును చెలామణి చేసుకుని సొమ్ము రెట్టింపుకు కార్యచరణ మొదలు పెట్టారు. దీనిలో బాగంగానే బ్యాంకుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ సంస్థలుగా చెలామణి అవుతూ కొన్ని, ప్రభుత్వ ఆదీనంలో కొనసాగుతున్నట్లు మరికొన్ని డిల్లీ నుండి గల్లీ వరకు బ్యాంకులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఖాతాదారులు సమకూరే వరకు కాస్తన్ని నిబంధనలు పక్కనబెడతారు. అనంతరం ప్రభుత్వం పొందుపర్చని సూక్ష్మ నిబందనలను సాకుగా చూపి సామాన్య ప్రజలకు అందనంత దూరానికి ఎత్తులోకి పోతున్నారు. ఇదే అదనుగా జీరో వ్యాపారులు సామాన్య ప్రజలకు చేరువై పేదలను జలగల్లా పీక్కుతింటున్నారు. ఈ జీరో వ్యాపారంలో నల్ల కుభేరులే అగ్రస్థానంలో నిలవడం గమన్వార్వం. ప్రభుత్వ ఉధ్యోగాలు, ప్రభుత్వ అనుబంద సంస్థలుగా కొనసాగే సంస్థలకు చెందిన వ్యక్తులే సూత్రదారులు పాత్రదారులు కావడం కోసమేరుపు. ప్రజావిశ్వాసం పొంది వేల కోట్లు టర్నోవర్ చేస్తున్న ఎల్ఐసీ సంస్థలో పని చేసే ఉద్యోగులే తిరిగి జీరో వ్యాపారం చీటీలు నడుపుతూ కోట్లాది రూపాయలు లావాదేవీలు కొనసాగిస్తున్నారు. అక్కడ ప్రభుత్వ సంస్థ జీవిత భీమా మీ ధీమా అంటూ నమ్మకాలు పలుకుతూ మరోవైపు ప్రైవేట్ చిట్‌ఫండ్స్ నెల చిటీలు వేస్తూ ప్రజల నుండి అధిక వడ్డీ వసూలు చేసి కోట్ల వ్యాపారం కొనసాగిస్తున్న ఎల్ఐసీ సంస్థ కిమ్మనకుండా ఉద్యోగులదే సరైన పనిగా భావిస్తున్నట్టు తెలుస్తుంది. వికారాబాద్ పట్టణంతో పాటు మండల కేంద్రాలలో, గ్రామాలల్లో జీరో ఫైనాన్స్ వ్యాపారం దందా జోరుగా సాగుతోంది. కొంత మంది అయితే ఆఫీసు బోర్డులు కూడా లేకుండా వన్ మ్యాన్ ఫైనాన్స్‌లు ఇచ్చి రోజు సాయంత్రం దర్జాగా వసూలు చేస్తున్నారు. ప్రజల అవసరాలను జీరోవ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. కొన్ని ఫైనాన్స్‌లు అనుమతితో నడుస్తుండగా, మరికొన్ని ఎలాంటి అనుమతి లేకుండానే నడుపుతున్నారు. చిన్న చిన్న వ్యాపారుల నుండి పెద్దపెద్ద వ్యాపారుల వరకు వారి వ్యాపారాల నిర్వాహణకు ఈ జీరో ఫైనాన్స్ వ్యాపారులపై ఆధారపడి నడుపుతున్నారు. మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగే ఈ వ్యాపారంలో 10 నుండి 15 మంది కలిసి సుమారు 10 లక్షల నుంచి కోటి రూపాయలతో చిట్ ఫైనాన్స్‌లను ఏర్పాటు చేసి అప్పులు ఇవ్వడం మొదలు పెడుతున్నారు. చిన్నచిన్న వ్యాపారస్తులు మూడు నెలల పది రోజుల లోపల చెల్లించే విధంగా ఒప్పందం చేసుకొని డబ్బులను చెల్లిస్తుంటారు. చిరు వ్యాపారులు అంటే ముఖ్యంగా ఆటోల డ్రైవర్లు, టీకోట్లు, పాల వ్యాపారులు, రైతులు, పెద్దపెద్ద కిరాణ షాపు వారు, మధ్యతరగతి ప్రజల తదితర వ్యాపారాలు చేసుకునే ప్రజల అవసరాలను గుర్తించి ఫైనాన్స్ వ్యాపారులు అప్పుల వల ఇసురుతుంటారు. అదేవిధంగా మూడు పద్దతుల్లో ఫైనాన్స్ అప్పులు ఇస్తుంటారు. అందులో టిబిడి (టైం బీయింగ్ డిస్కౌంట్), సిడి(క్యాష్ డిస్కౌంట్), ఎస్‌టిబిడి(సాలరీ టైం బీయింగ్ డిస్కౌంట్), అందుకు గాను ప్రామిసరి నోట్లను ఎటువంటి రాతలు లేకుండా ఖాళీగా సంతకాలు తీసుకుంటున్నారు. డబ్బులు చెల్లించిన కొంత మంది ఫైనాన్స్ వ్యాపారులు ప్రామిసరి నోట్లు ఇవ్వడానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రాను రాను ఫైనాన్స్‌ల సంఖ్య విఫరీతంగా పెరిగిపోతున్నాయి. వ్యాపారులే వీటిపై ఆధారపడుతున్నారంటే, ప్రస్తుతం రైతులు కూడా ఫైనాన్స్ న్స్‌లను ఆశ్రయిస్తున్నారు. అదేక్రమంలో టిడిబి పద్దతిలో పదివేల రూపాయలు అప్పుగా ఇస్తే వంద రోజులకు దాదాపు 4 రూపాయల వడ్డీ చోప్పున 1200 వందల రూపాయలు, పేపరు చార్జీలకు 100 రూపాయలు ముందుగానే తీసుకొని 8700ల రూపాయలను ఇస్తారు. ప్రతి రోజు వంద రూపాయల చోప్పున వంద రోజులు చెల్లించాల్సి ఉంటుంది. వందరోజులు దాటితే గనుక లేటు రుసుము కింద ఎలాంటి పద్దతులు పాటించకుండా రోజుకు మరో వంద రూపాయలు కలిపి కటించుకుంటారు. ఎందుకంటే తీసుకున్న డబ్బులు సమయం మేరకు వంద రోజుల్లో కట్టలేదని,అదనంగా చెల్లించాని అప్పుడే ప్రామీసరి నోట్లు ఇస్తామని బుకాయిస్తున్నారు. రోజువారి వంద రూపాయలు చెల్లించన్నట్లైతే ఫైనాన్స్‌కు సంబందించిన వ్యక్తి అప్పుతీసుకున్న దుకాణం దగ్గరకు వెళ్ళి ఆందోళన చేయడం అవసరమైతే దుకాణాన్ని మూసివేస్తారు. వారం రోజుల వరకు డబ్బులు చెల్లించకపోతే చక్ర వడ్డీలతో వసూలు చెస్తారు. దీంతో పలు సందర్భాలలో వ్యాపారికి,వడ్డీవ్యాపారికి మద్య పలు ఘర్షణలు చోటుచెసుకుంటున్నాయి. ఎప్పుడు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే ఈ బడుగు వ్యాపారి ఫైనాన్స్‌లతో గొడవలెందుకులే... అని మళ్ళి వారితో అవసరం ఉంటుందని భావించి సర్దుకుపోతున్నారు. ఈ అవకాశం వడ్డీ వ్యాపారులకు కలిసి వస్తుంది. పెద్దపెద్ద వ్యాపారస్తులు వారు తీసుకునె డబ్బులకు ఎడాదికి ఒక సారి వడ్డీ ఇచ్చేవిధంగా ఒప్పందం చెసుకున్నారు. దీంతో జీరో ఫైనాన్స్ వ్యాపారులు పెట్టిన పెట్టుబడులు రెండు, మూడు సంవత్సరాల్లో రెట్టింపు అవుతున్నాయి. వేలు, లక్షలు ఎన్నైనా ఇవ్వడానికి ఫైనాన్స్ షియర్స్ సిద్ధంగా ఉంటారు. అప్పులు ఇచ్చెముందు తీసుకునె వ్యక్తికి జమనాతుగా ఒక వ్యక్తిని ఉంచమంటారు. అప్పులు ఇవ్వడం, అప్పులు సమయానికి చెలించడం బాగానె ఉన్నప్పటికి ఏమాత్రం ఆలస్యం జరిగినచో అక్కడి నుండి వత్తిడి మొదలైతుంది. రోజుల తేడాతో డబ్బులు చెలించని వారికి చక్రవడ్డీలు వేసి నడిరోడ్డుపై వారి దగ్గర ఉన్నా వాహానాలను లాక్కోవడం వ్యపారులైతె దుకాణాలను ముసివేయడం ఇళ్ళముందు ఘర్షనలు పడుతు డబ్బుల వసూలు చెస్తారు. ఈ డబ్బులను వసూలు చెయడానికి ఫైనాన్స్ వ్యాపారులు ప్రత్యేకంగా మనుషలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతతూ వస్తుంది. వసూలుకు వెళ్లిన వ్యక్తులు అప్పులు తీసుకన్న వారిని నడి వీధుల్లో, ఇళ్ళ మద్య భూతులు తిడుతూ డబ్బులు వసూలు చెస్తారు. మద్య తరగతి ప్రజలను నిలువున దోచుకుంటున్నారు. ఇలాంటి ఫైనాన్స్‌లపై అధికారులు పర్యవేక్ష్యణ కొరవడడం వ్యాపారులకు కలిసి వస్తోంది. ప్రభుత్వం పావలా వడ్డీకి, మరికొందరికి వడ్డీలేని రుణాలను అందిస్తున్న పుట్టగోడుగుల్లా ఫైనాన్స్‌లు పుట్టుకొస్తున్నాయి. ఈ వ్యాపారం గ్రామాల్లో జోరుగా సాగుతుంది. ప్రభుత్వం వడ్డీలేని రుణాలు అందజెస్తున్న సరైన ప్రచారం కొరవడింది . అందరి దృష్టిని ఆకర్షించలేక పలు నిబ్బందనలు అడ్డు వస్తున్నాయి. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే వారు తేలికగా వచ్చె ఈ ఫైనాన్స్‌లు ఉండడం కారణంగా అటువైపే ఎక్కువగా మొగ్గు మూపుతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వ యంత్రాంగం స్పందించి జీరోఫైనాన్స్ వ్యాపారానికి అడ్డుకట్ట వేసి ప్రజలను దోచుకుంటున్న వారినిగట్టెకించి రక్షించాల్సిన అవసరం ఎంతైన ఉందనిప్రజలు కోరుకుంటున్నారు. దీనికి ప్రభుత్వంకూడా పరోక్షంగ కారణమని రైతురుణ మాఫీలో నిడందనలు పారదర్శంగా లేక పోవడం కూడా ఓ కారణమని ఆర్థిక విశ్లేషకులు, రైతులు ఆరోపిస్తున్నారు.



వికారాబాద్ పట్టణంలో ఒకే వీదిలో నాలుగు బ్యాంకులు

దయనీయంగా కౌలు రైతులు

అందని అర్హతా పత్రాలు

రుణం ఇవ్వని బ్యాంకులు

అప్పు పుట్టని అన్నదాతలు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత రబీ సీజనులో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. రుణాలు ససేమిరా ఇచ్చేది లేదంటున్న బ్యాంకుల వైఖరికి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. బ్యాంకుల నుండి సరైన సహకారం అందక పలువురు కౌలు రైతులు వ్యవసాయం చేసేందుకు అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయంలో సుమారు 70 శాతం భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నా, వారి సమస్యలను గూర్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లోన్ ఎలిజబులిటీ పత్రాలు (ఎల్ఇసి) ఇచ్చిన కౌలు రైతులకు కూడా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావడం లేదు. దీంతో సాగుకు పెట్టుబడులు అందక కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు దారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోదనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. అరకొరకగా గుర్తింపు కార్డులు ఇచ్చిన ప్రభుత్వం చేతులు దులుపుకొందని పలువురు కౌలు రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. వీరిలో అధిక శాతం మంది సన్నకారు, చిన్నకారు రైతులు ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కౌలు రైతుల్లో కేవలం 3,39,214 మంది కౌలు రైతులకు ఎల్ఇసిలు ఇచ్చినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ అర్హత పత్రాలు ఇచ్చిన కౌలు రైతులకు కూడా బ్యాంకులు మొండి చెయ్యి చూపించడంతో గత్యంతం లేని పరిస్థితుల్లో అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రబీ సీజను ప్రారంభమై నెలలు కావస్తున్నా వ్యవసాయ పెట్టుబడులకు అవసరమైన రుణాలను బ్యాంకులు ఇవ్వకపోవడంతో ప్రధానంగా కౌలు రైతులు అయోమయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కౌలు రైతుల పేరుతో పాస్ పుస్తకాలు లేకపోవడం కారణంగా వీరికి వ్యవసాయ రుణాలు ఇచ్చేందుకు వాణిజ్య, సహకార బ్యాంకులు ముందుకు రావడం లేదు. దీంతో వీరికి ప్రైవేటు అప్పులే దిక్కవుతున్నాయి. అవసరాన్ని ఆసరాగా చేసుకుని 15 నుండి 25 రూపాయల వరకూ వడ్డీ చెల్లించాల్సిన దీనస్థితి కౌలు రైతులకు తప్పడం లేదు. అయితే ప్రతీ ఏటా ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ విధానాల కారణంగా పంటలు దెబ్బతిని కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పెరిగిపోతున్న అప్పులను తీర్చే పరిస్థితి లేక, గత్యంతరం లేని పరిస్థితుల్లో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో అత్యధిక మంది కౌలు రైతులేననేది అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. కాగా రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం అర్హతా పత్రాలు ఉన్న కౌలు రైతులు లక్ష రూపాయల రుణం పొందేందుకు అర్హులవుతున్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకువెళ్లి కౌలు రైతులకు రుణ అర్హత పత్రాలు ఇవ్వాలని 2011 భూ అధీకృత సాగుదారు చట్టం చెబుతునా ్న దాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఈ చట్టాన్ని రాష్ట్రంలో ఎక్కడా అమలు చేస్తున్న దాఖలాలు లేవని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులు పోరాడిన ప్రాంతాల్లో మాత్రమే రుణ అర్హత పత్రాలను రెవెన్యూ అధికారులు ఇస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో కౌలు రైతులకు ఎటువంటి అర్హతా పత్రాలు ఇవ్వకపోవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కౌలు రైతుల్లో 10 శాతం మందికి కూడా రుణ అర్హత పత్రాలను ఇవ్వ లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు అర్హత పత్రాలు ఇస్తే వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం అవసరమైన రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు ముందుకు వస్తాయి. అంతేకాకుండా విత్తనాలు, ఎరువులుకు సంబంధించి సబ్సిడీ కూడా కౌలు రైతులకు అందుతుంది. వీటితోపాటు పంటలు దెబ్బతిన్న సమయంలో నష్టపరిహారం వారికి ఇచే ్చందుకు అర్హత సాధిస్తారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దీన్ని పూర్తి స్థాయిలో అమలు చేయక కౌలు రైతుల పట్ల తీవ్ర వివక్షత చూపుతోందనే వ్యాఖ్యలు చోటు చేసుకుంటున్నాయి. ఈనేపథ్యంలోఏటా వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం కావాల్సిన రుణాలను లేదు.

జైళ్లలో చిప్పకూడు తిన్నవారే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు!


ఆరిపోయే దీపాలకు వెలుతురెక్కువ, ఓడిపోయే టీఆర్ఎస్‌కు మాటలెక్కువ

తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 14,ప్రభాతవార్త : దశాబ్దకాలం పాటు తెలంగాణ ప్రజల ఆకాంక్షను సొమ్ముచేసుకునేందుకు కొంగజపం చేసిన కేసీఆర్ కోటరీ అధికారంలోకి రాగానే రంగుమారిన ఊసరవెల్లిల ప్రజలకు వెలగబెట్టిందేమిలేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి గడ్డ ప్రసాద్‌కుమార్ అన్నారు. ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ కేసీఆర్ ఉద్యమ సమయంలో ప్రజల నాడిని పసిగట్టి మాటల గారడితో మనతెలంగాన ప్రజలను ఆకటు ్టకొని అధికారంలోకి వచ్చాడని ఆరోపించారు.

గత ఎన్నికల కంటే ముందు ఇచ్చిన హామీలను ఎన్నికల మెనిఫేస్టోను అమలు పర్చడం పక్కనబెట్టిన కేసీఆర్ 2019 ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రజారంజక పథకాలను ప్రవేశపెట్టి ప్రచార ఆర్భాటాలే కానీ వాస్తవికంగా క్షేత్రస్థాయిలో రూపుదిద్దుకోవడం లేదని వాపోయారు. ఏ వర్గాన్ని మెప్పించలేదని రైతులను రాచిరంపాన పెట్టిన గణత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఉద్యమకారులను రెచ్చగొట్టి ఉసూరు తీసిన బిరుదు ఆయనకే దక్కుతుందని ఇచ్చిన మాట తప్పిన మేటి నాయకుడు అనే గౌరవం ఆయనకే చెల్లుతుందని ఇలా చెప్పుకుంటు పోతే భారతదేశంలో ఉన్న అన్ని రంగాల యందు ఇచ్చే గౌరవప్రధమైన బిరుదులెన్ని ఉంటాయే అన్నింటికి సమానంగా అగౌరవ బిరుదులు ఆయనకే అందించే రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయన్నారు. 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 15 సంవత్సరాల క్రితం విద్యుత్ సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాటలు వేసిందని దాని ఫలితాలే నేడు ఆవిష్కృతమవుతున్నాయన్నారు. అర్హులకు పింఛన్లను, నిరుపేదలకు నిత్యవసర సరుకులను అందించిన గణత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలుగా పండుగలు, పబ్బాలు తామే ప్రారంభించి కొనసాగిస్తున్నమని ఆర్భాటాలు చేస్తు ప్రజాధనాన్ని వృధాచేశాడని, కుల రహిత సమాజ నిర్మాణానికి బాటలు వేసి జ్యోతిరావు పూలే, అంబేద్కర్, బస్వేశ్వరుడు వంటి మహనీయుల ఆశయాలను ఆచరించాల్సింది పోయి కుల వ్యవస్తను రెచ్చగొట్టి సమాజాన్ని విడదీసే పరిపాలనను తెలంగాణ ప్రజలపై కేసీఆర్ రుద్దుతున్నారని నిందించారు. జైలులో చిప్పకూడు తిన్నవరికి కూడా సమాధానం చెప్పాలా అంటు బాధ్యతారహితంగా మాట్లాడిన కేటీఆర్ మీరు పాలిస్తున్నది జైలులో చిప్పకూడు తిన్న మహాత్మగాంధీ, బాబసాహెబ్ అంబేద్కర్, వల్లాబాయ్‌పటేల్, భగసింగ్, సుబాష్ చంద్రబోస్ తోపాటు వేలాది మంది నాయకులు చిప్పకూడు తిని సాధించిన స్వాతంత్ర్య దేశంలోనే నీవు బతుకుతున్నావనే విషయాన్న గుర్తెరగకపోవడం అనాలోచిత మాటలకు నిదర్శనంగా ఉందని ఎద్దేవ చేశారు. ఆటంబాబు పేలితే ఒక పరిమితిగల ప్రాతమే ద్వంసమవుతుందని నోటి నుంచి జారేమాట ద్వరా యావత్ ప్రపంచమే ద్వంసమవుతుందని గుర్తెరుగాలని హితవు పలికారు. జైలుకు వెల్లి చిప్పకూడు తిన్నది టీఆర్ఎస్ పార్టీ పన్నిన పన్నాగంలో ఒక భాగమేనని అందులో ప్రధాన సూత్రధారులు, పాత్రధారులు మీ పెద్దలే ఉంటారని భావించి ఆకేసును తప్పుదోవ పటి ్టంచి రేవంత్‌రెడ్డిన బిలి పశువును చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ మాటలకు సీమాంధ్రులు మానసిక క్షోబకు గురయ్యారని రేవంత్‌రెడ్డి మాటలకు కేసీఆర్ దిమ్మతిరగడం కాయమని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిని ఓడించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీఆర్ఎస్ నాయకులు, మంత్రులు చివరకు సీఎం వచ్చి కొడగల్‌లో కూర్చున్నా సిట్టింగ్ సీటింగ్ చిరుతపులి రేవంత్‌రెడ్డి గెలుస్తాడని అక్కడి ప్రజలు ఇప్పటికే వారి నిర్ణయాన్ని ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయి మంత్రులు, మూడు జిల్లాల స్థాయ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు రాత్రి పగలు తిరిగినా ఫలితం దక్కదని అధికార పార్టీ సర్వేలు ఇంటలీజెన్స్ రిపోర్టులు తేటతెల్లం చేయడమే కేసీఆర్ నిరంకుష పాలనకు నిదర్శనమన్నారు.

పెరూలో భూకంపం



ఒకరి మృతి, స్వల్పంగా ఆస్థి నష్టం

7.3గా నమోదైన భూప్రకంపనలు

ముందు జాగ్రత్త చర్యగా సునామీ హెచ్చరికలు

లిమా(పెరూ),జనవరి14,ప్రభాతవార్త:దక్షిణఅమెరికా దేశమైన పెరూలో ఆదివారం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నానం 2.48నిమిషాలకు భూకంపం సంభవించింది. తీర ప్రాంత పట్టణమైన యౌకాలో భవనం కూలిన ఘటనలో ఒకరు మృతి చెండగా 65మందికి గాయాలు అయ్యాయి. పలు రాష్ట్రాలలో జనావాసాలలో భూ ప్రకంపనల వల్ల భవానాల గోడలు బీటలు బారాయాని, ఇంతకు మించి ఇప్పటివరకూ భారీ ఆస్థినష్టం సంభవించినట్లు సమాచారం లేదని అధికారులు తెలిసారు. 7.3గా నమోదైన ఈ భూప్రకంపనల కేంద్రం నైరుతి పెరూ ప్రాంతమైన అకారికి 12కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. పెరూ తీర ప్రాంతమంతటా ముందు జాగ్రత్త చర్యగా సునామీ హెచ్చరికలు జారీ చేసారు. అయితే పొరుగు దేశమైన చీలిలో సునామి హెచ్చరికలు జారీ చేసి తర్వాత ఉప సంహారించుకున్నట్లు సమాచారం.

ఏకకాలంలో సైన్యం-రాజకీయం ఢీకొంటేనే కాశ్మీర్‌లో శాంతి : ఆర్మీ ఛీఫ్

-సైనికచర్యలతో బాటు రాజకీయ పరిష్కారం అవసరం

-ఉగ్రవాదులకు ఊపిరాడకుండా చేస్తున్నాం

-మరింత పటిష్ట వ్యూహాలను పన్నుతాం

న్యూఢిల్లీ,జనవరి14,ప్రభాతవార్త:సరిహద్దులలో నుండి ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడకుండా భారత ఆర్మీ మరింత కఠినంగా వ్యవవహరిస్తుందని, ఎప్పటి కప్పుడు వ్యూహాలను మార్చుతూ జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులను అణచివేయటంలో వెనకాడమని భారత ఆర్మీ ఛీఫ్ జనరల్ బిపిన్‌రావత్ అన్నారు. ఆదివారం ఆయన పిటిఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. 2017లో పాకిస్థాన్ ఇరుదేశాల మధ్య ఉన్న కాల్పుల ఒప్పందాన్ని 860సార్లు సరిహద్దులలో ఉల్లంఘించిందని.. అయితే అందుకు ప్రతిగా భారత్ ధీటుగా స్పందించిందన్నారు. జమ్ముకాశ్మీ ర్‌లోనూ సరిహద్దులలోనూ శాంతి నెలకొనేందుకు సైన్యం ఎల్లవేళా మరింత పటిష్టమైన వ్యూహాలతో ఉగ్రవాదులను తుదముట్టిస్తుందని, అయితే అదే సమయంలో రాజకీయ పరిష్కారానికి కూడా కృషిచేయాలని అన్నారు. కేంద్రం నియమించిన ప్రత్యేక మధ్యవర్తి దినేశ్వర్ శర్మ లోయలో ప్రజల మనోభావాలను,సమస్యలను తెలుసుకుంటున్నారిని అయితే తగిన రాజకీయ పరిష్కారం తోడైతేనే లోయలో శాంతి నెలకొనగలదని అన్నారు. సైన్యం వ్యూహాలు ఎప్పుడూ ఒకేలా ఉందవని లోయలోనూ, సరిహద్దులలోనూ భారత ఆర్మీ సమర్థవంతంగా కొత్త వ్యూహాలతో ఉగ్రవాదులను తుదముట్టిస్తుందన్నారు. పాకిస్థాన్‌కు తరచూ కాల్పుల ఒప్పందాన్ని ఉల్లఘించటం అలవాటని... అందుకు భారత్ సైన్యం కూడా ధీటుగా స్పందిచాల్సి వస్తోందని అన్నారు. భారత్ వైపు నుండి కాల్పుల ఉల్లంఘన ఘటనలు అసలు ఉండవని అన్నారు. అయతే పాక్‌ను కట్టడి చేసేందుకు సరిహద్దులలో భారత్ ఆర్మీ ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని అవసరమైతే క్షణాల్లో దాడికి వెకాడేది లేదని అన్నారు.ఉగ్రవాదులకు ఊపిరి ఆడకుండా సైన్యం స్పందిస్తోందని అన్నారు.



భారత ఆర్మీ ఛీఫ్ జనరల్ బిపిన్‌రావత్

ఓపెన్ స్కూళ్లపై మక్కువ చూపుతున్న విద్యార్థులు

మధ్యలో చదువు మానేసిన వారికి

చక్కని మార్గం

పదవ తరగతి, ఇంటర్మీడియెట్

చదువుకు అవకాశం

హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:చదువును మధ్యలో ఆపేసిన వారే కాకుండా అసలు చదువుకు నోచుకోకున్నా ఉన్నా సరే చదువును ప్రారంభించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇప్పటి వరకు పాఠశాలకు వెళ్ళకపోయినా సరే చదవడంతో పాటు రాయడం తెలిస్తే చాలు ఇక పదవ తరగతలో అడ్మిషన్ పొంది తమ చదువును కొనసాగించవచ్చు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్‌ను ఏర్పాటు చేసింది. ఈ స్కూల్‌లో చదువుకునే వెసులుబాటు ఉంది. పదో తరగతి, ఇంటర్మీడియేట్‌లో ప్రవేశం కల్పించి ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికేట్లను కూడా అందిస్తోంది. ఇందులో చదివిన వారు సాదారణ పదో తరగతి, ఇంటర్‌తో సమానమైన గుర్తింపు పొందుతారు. ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించిన వారు ఆపై తరగతులకు, ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హతను కూడా కలిగి ఉంటారు. ఓపెన్ స్కూల్‌కు సంబంధిం చిన వ్యవహారాలను రాష్ట్రస్థాయిలో డైరెక్టర్ చక్కదిద్దుతారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను ఓపెన్ స్కూల్ డైరెక్టర్ వెంకటేశ్వర శర్మ వెల్లడించారు.

పదవ, ఇంటర్ కోసం 762 కేంద్రాలు:గ్రేటర్ మూడు జిల్లాల పరిధిలో పదవ తరగతితో పాటు ఇంటర్మీడియేట్ కోసం మొత్తం 762 కేంద్రాలున్నాయి, ఇందులో పదవ తరగతికి 261, ఇంటర్మీడియేట్‌కు 401 స్టడీ సెంటర్లు ఉన్నాయి. ఓపెన్ స్కూల్ విధానంలో గత విద్యా సంవత్సరం వరకు 1, 12,806 మంది విద్యార్థులు ప్రవేశం పొందగా 86,945 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సార్వ త్రిక దూర విద్యా విధానం, స్వచ్చయుత విద్యా విధానం పద్దతిలో ఇదులో బోధన కొనసాగుతుంది. దీ నికి సంబంధించిన స్టడీ సెంటర్లల్లో కేవలం సెలవు దినాల్లో మాత్రమే తరగతులను నిర్వహిస్తారు. ప్రవేశం పొందిన వారికి ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందిస్తారు. పదో తరగతి తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, ఒరియా భా షల్లో ఇంటర్‌లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, భాషల్లో బోధన కొనసాగుతుంది.

ప్రవేశానికి అర్హతలివి:పదవ తరగతిలో చేరడానికి కనీస వయస్సు విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి 14 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ట వయో పరిమితి లేదు. చదవడం, రాయడం వచ్చి ఉండాలి,. ఇంటర్‌లో ప్రవేశానికి 15 ఏళ్లు నిండి ఉండాలి. అలాగే గుర్తింపు పొందిన ఏదైనా బోర్డు నుంచి పసదో తరగతి ఉత్తీర్ణలై ఉండాలి. ఓపెన్ స్కూల్లో ప్రవేశం పొందిన విద్యా సంవత్సరం చివరిలో మార్చి, ఏప్రిల్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.



ఓపెన్ స్కూళ్లలో విద్యనభ్యశిస్తున్న విద్యార్థులు

Dwaraka

రైతులకు ఉచితంగా పంపుసెట్లు



రూ.6వేల కోట్లు కేటాయింపు

అన్నదాత సంక్షేమమే నా తొలి ప్రాధాన్యం

ఒక్కో రైతుపై ఏటా రూ.1.57లక్షల వ్యయం

ప్రతి ఇంటికీ తాగునీరు..ప్రతి పొలానికి సాగునీరు లక్ష్యం: ఏపి సిఎం చంద్రబాబు

అమరావతి, జనవరి14 ప్రభాతవార్త: ప్రజలంతా సంతోషంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి. ముఖ్యంగా అన్నదాతలకు అత్యంత ముఖ్యమైన పండుగ, అలాంటే పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నదాతలకు కానుక ఇవ్వాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, రైతులకు సంక్రాంతి శుభకాంక్షలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీస్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్) సహకారంతో విద్యుత్తును ఆదా చేసే రూ.40వేల విలువైన పంపుసెట్లను ఉచితంగా అందజేయ న్నుట్లు వెల్లండించారు.
వ్యవసాయ రంగంలో ఇదో విప్లవాత్మక నిర్ణయ మని చంద్రబాబు అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న ఈపంపుసెట్లను రైతులు ఇంట్లోఉండే ఆన్, ఆఫ్‌చేయొచ్చు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా15లక్షల పాతపంపుసెట్ల స్థానంలో దశలవారీగా ఇంధన సామర్థ్య పంప ుసెట్లను, సోలార్ పంపు సెట్లను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో చేపట్టడం గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. మొబైల్‌తో అపరేట్ చేసేందుకు సిమ్‌కార్డుతో కూడిన స్మార్ట్ ఫ్యానల్ ఉన్న 5స్టార్ రేటింగ్ ఈఈ పంపు సెట్లు అందజేయడం వల్లరైతులకు లబ్ధి కలుగుతుం దన్నారు. ఈ పంపుసెట్లకు 5సంవత్సరాల వరకు ఎటు వంటి నిర్వహణ, మరమ్మతుల ఖర్చులు ఉండవు. పంపుల్లో లోపంతలెత్తితే వెంటనే ఎస్ఎంఎస్ వచ్చే వ్యవస్థ ఉంటుంది. దాదాపు 30శాతం విద్యుత్ ఆదాఅవుతుందని సిఎం చంద్రబాబు అన్నారు. అర్ధరాత్రిళ్లు పొలాలలకు వెళ్లడం, విద్యుత్తు షాక్, పాముకాట్ల వంటి ప్రమాదాలు తప్పుతాయన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా 4లక్షల పాత పంపు సెట్ల స్థానంలో కొత్తవాటిని అమర్చేందుకు డిస్కంలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నా యన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి పొలానికీ సాగు నీరు

రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి పొలానికి సాగునీరు ఇవ్వడమే నా లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్ర ముఖ చిత్రమే మారిపోతుంద న్నారు. అలాగే పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా నదల అనుసంధానంతో సాగునీటి వెతలు తీరిపోయాయని అన్నారు. నదులు, కాలువలు, వ్యవసాయ పంపుసెట్ల ద్వారా పుష్కళంగా నీరు అందిస్తే మన రైతాంగం పంటల దిగుబడిలో అద్భుతాలు సృష్టిసారని, దేశానికి ఆదర్శంగా నిలుస్తారని ముఖ్యమంత్రి అన్నారు.

రూ.55వేలకే సోలార్ పంపుసెట్

భూగర్భ జలాలు75మీటర్లలోపు ఉన్న ప్రాంతాల్లో రైతులకు కొత్తగా సౌర పంపుసెట్లు కూడా అందించనున్నామని తెలిపారు. మొత్తం రూ.3.12 లక్షల ఖర్చయ్యే ఈ కనెక్షన్లకు ప్రభుత్వం రూ.2.57లోక్షలను భరిస్తుంది. రైతులకు కేవలం రూ.55వేలు చెల్లిస్తే సరిపో తుందన్నారు. వీటితో పాటు హై ఓల్టేజీ సరఫరా వ్యవస్థ కలిగిన 9,62,713 పంపుసెట్లను కూడా అందజేయను న్నామని తెలిపారు. వీటి వల్ల ఓల్టేజీ హెచ్చు తగ్గులు లేకపోవడంతోపాటు మోటార్లు కాలిపోయే ప్రమాదం కూడా తప్పుతుందన్నారు. ఇప్పటివరకు 20వేల సోలార్ పంపు సెట్లు అమర్చామని, మరో 10,000పైగా అమర్చు తారని ఇంధనశాఖ మంత్రి కళా వెంకట్రావ్ తెలి పారు.
ఉచిత విద్యుత్ వినియోగంలో భాగంగా ఇప్పటికే ప్రభుత్వం ఒక్కో పంపుసెట్‌పై రాయితీ కింద ఏటా రూ.25వేల వెచ్చిస్తోందన్నారు. కొత్తగా అందించే మౌలిక సదుపాయాల వల్ల ఈ మొత్తం రూ.లక్షలకు చేరుతుందన్నారు. విద్యుత్ రంగంలో ఏటా ఒక్కో రైతులకు రూ.1.60లక్షలకు పైగా ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని సీఎం తెలిపారు. ఈ ఏడాది భూగర్భ జలాలు పెరిగినం దున విద్యుత్తు సంస్థలు రైతులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరాను కొనసాగించాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. పగలు 7గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును ఉచితంగా అందించడంలో డిస్కలు విసయవంతంగా పనిచేస్తున్నామని సిఎం ప్రశంసించారు.

దేశంలో మనమే ఫస్ట్: ఏపి సిఎం చంద్రబాబు

తిరుమల,జనవరి 14 ప్రభాతవార్తప్రతినిధి: ఇలవేల్పు తిరుమల శ్రీవేంకటేశ్వరుస్వామివారి ఆశీస్సులతో నూతన రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరంప్రాజెక్టు,నదుల అనుసం ధానం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధిపథంలో నడిపించేందుకు తనకు శక్తినివ్వాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వున్నభక్తులు శ్రీవారిని దర్శించుకోవడం ఆనవా యితీ అని, అత్యంత శక్తివంతమైన దేవుడు శ్రీవేంకటేశ్వర స్వామి అని పేర్కొన్నారు. సంక్రాంతిపర్వదినం పురస్కరించుకుని నాలుగురోజుల పర్యటనకు చిత్తూరుజిల్లాలోని చంద్రగిరి మండలంలో స్వగ్రామం నారావారిపల్లికి సిఎం చంద్రబాబునాయుడు కుటుంబం చేరుకుంది. ఈ సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున బోగిమంటలువేసిన అనంతరం సిఎం చంద్రబాబునాయుడు కుటుంబసమేతంగా, నందమూరి బాలకృష్ణతో కలసి తిరుమలకు విచ్చేశారు. ఆదివారం ఉదయం వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సతీమణి భువనేశ్వరి, తనయుడు, రాష్ట్రమంత్రి నారాలోకేశ్,కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్, హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు నందమూరి బాలకృష్ణ కుటుంబం, నారారోహిత్‌లకు టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్,తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు స్వాగతం పలికారు. అందరూ కలసి ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శేషవస్త్రంతో సత్కరించారు. టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్,తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, రిసెప్షన్ డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్, ఓఎస్‌డి లక్ష్మీనారాయణ యాదవ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజే శారు. నూతనసంవత్స రంక్యాలెండర్లు, డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంవెలుప లకు వచ్చిన ఎమ్మెల్యే, సినీనటుడు నందమూరి బాలకృష్ణనుచూసి అభిమానులు జైసింహ అంటూ నినాదాలు చేశారు.

త్వరలోనే టిటిడి బోర్డుపాలకవర్గం నియామకం:

త్వరలోనే టిటిడి బోర్డు పాలకవర్గాన్ని నియ మించనున్నట్లు ఈసందర్భంగా సిఎం చంద్ర బాబుతెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రప్రజలు సుభిక్షంగా వుండాలని ప్రార్థించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు.

నేతల సరదాకు మూగజీవాలు బలి

అనంతపురంలో పందుల పందెం - చిత్తూరులో జల్లికట్టు

విజయవాడలో పొటేళ్లు, ఉభయగోదావరిలో కోడిపుంజులు

ఊరూరా సాంప్రదాయం పేరిట మూగజీవాల బలులు







వి.ఎ.నారాయణ /అమరావతి

తెలుగువారికి అత్యంత సాంప్రదాయ పండుగైన సంక్రాంతి అంటే ముగ్గులు, భోగివళ్ళు,పిండివంటకాలు,కొత్త అల్లుళ్ళను అత్తవారి ఇంటికి తీసు ాకళ్ళడం, కొత్త ధాన్యంతో వంటకాలు, గొబ్బిళ్ళు, హరిదాసులు, గంగిరెద్దుల సాంప్రదాయాలతోపాటు పల్నాడులో నాగమ్మ బ్రమ్మానాయుడు పేరిట గత పౌరుషాలకోసం సరదా కోడిపందాలు అనావాయితీ.అయితే సంక్రాంతి ముసుగులో నేతలసరదా, సంపాదన కోసం మూగజీవాలను ఒకేమారు హత మార్చకుండా వాటిని చిత్రహింసలకు గురిచేసి జూదంగా మార్చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కోడిపందెమే సంక్రాంతి సాంప్రదాయమని ఆఊరు,ఈఊరు అనే తారతమ్యంలేకుండా కోడిపందాలు ఏటా యధేచ్ఛగా నిర్వ హిస్తూ చట్టాలను సైతం నేతలు తుంగలో తొక్కుతున్నారు.ఇక ఉభయగోదావరి జిల్లాలో దేశ, విదేశీయులు కోడిపందాలకు తరలి వచ్చి వందలకోట్ల రూపాయాల జూదం కొనసాగిస్తూ పల్నాడు పౌరుషం పేరిట క్రూరత్వంగా కోళ్ళను చంపుతున్నారు.
తాజాగా అనంతపురం జిల్లా తాడిపత్రిలో సంక్రాంతి సాంప్రదా యంగా పందుల పోటీలకు ఆదివారం శ్రీకారం చుట్టారు. అధికార పార్టీనేతలు మరిముందుకొచ్చి ఈ ఆటను విభిన్నంగా నిర్వహిస్తూ రాష్ట్రప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు.ఈ పందుల పోటీలు చైనాతో పాటు ఇతర దేశాలల్లో నిర్వహిస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఆటకు శ్రీకారం చుట్టారు.ఇక జల్లికట్టు తమిళనాడు రాష్ట్రంలో మొదలై ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పాకాయి.తమిళనాడు రాష్ట్రంలో ఆరుమాసాలపాటు నిర్వహిస్తారు.అక్కడ సంక్రాంతి కనుమరోజు బసవన్నలతో తమిళరైతులు, యువ కులు కదంతొక్కిస్తారు.ప్రస్తుతం రాష్ట్రంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరు జిల్లా చంద్రగిరి, రామచంద్రా పురం, వెదురుకుప్పం మండలాల్లో జల్లికట్టు ఆట ప్రారంభమైంది.ఈ సందర్భంగా కోడెగిత్తలు,ఎద్దుల కొమ్ములకు,మెడలకు పలకలు,బెలూన్‌లు,దేవుళ్ళ పటాలు కట్టి వాటిని పెద్దపెద్ద శబ్ధాలతో తరుముతారు.వాటిని యువకులు వెంబడించి పట్టుకొని వాటికి ఉన్న పలకలు, బెలూన్‌లు, దేవునిఫోటోలను లాకో ్కవడం జరుగుతుం ది.ఈ లాక్కోవడంలో పలువురు కింద పడిదెబ్బలు తగిలించుకొని ఆస్పత్రుల పాలైయ్యారు. కోడి గిత్తలను బెదిరించి వాటికి పౌరుషం వచ్చే విధంగా వాటిని బాదుతుండడంతో ఆమూగజీవాలు ఆర్త నాధాలు చేస్తూ రంకేలతో పరుగులు తీసి అడ్డంవచ్చినవారిని కుమ్ము కొంటూ పరుగులు తీసు ్తనా ్నయి.ఈ జల్లికట్టులో పందాలు లక్షల్లోనే కాస్తూ ఈ క్రీడ జూదక్రీడగా మార్చేశారు.ఇక పొట్టేళ్ల పందాలను కూడా రాష్ట్ర రాజధానిలో కంకిపాడు ఈడ్పుగల్లులో ఆదివారం పెద్దఎత్తున ప్రారంభించారు.ఈ పందాలు కూడా జూదంగా మారాయి.సంక్రాంతి సాంప్రదాయ పండుగంటే ఒక కనుమరోజు తమ ఇళ్ళలో ఉన్న పశువులను శుభ్రంచేసుకొని వాటికి చిట్లాకుప్పలవద్దకు తీసు కెళ్లి వాటికి మంటలు వేసి "జిస్టి"తరహాలో వాటిని మంటల వద్ద బెదిరించి అనంతరం ఇళ్ళకు తీసుకొని రావడం అనవాయితీ.అయితే సంక్రాంతి పండుగ ముసుగులో ప్రతి ఆట జూదంగా మారి సాంప్రదాయాలను మంటకలపడంతో వృద్ధులను, సాంప్రదాయ పండితులను బాధిస్తున్నాయి.

నెల్లూరులో ఘోర రోడ్డు ప్రమాదం

ఐదుగురు దుర్మరణం

మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

జాతీయ రహదారిపై లారీని ఢీకొని నుజ్జునుజ్జయిన ఇన్నోవా

ప్రశాంత్ నగర్‌లో ప్రవేట్ బస్సు దగ్ధం, ఇద్దరు మృతి



నెల్లూరు జాతీయ రహదారిపై లారీని ఢీకొన్న ఇన్నోవా కారు

నెల్లూరుక్రైం, జనవరి 14 ప్రభాతవార్త: నెల్లూరు జాతీయ రహదారిలో ఎన్‌టిఆర్‌నగర్‌వద్ద ఆదివారం ఉదయం ఘోర రహదారి ప్రమా దంలో ముగ్గురు మృతి చెందగా, అలాగే ప్రశాంత్ నగర్ వద్ద స్కూటరిస్టులు ఇద్దరిని ప్రైవేటు బస్సు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందారు. జిల్లాలో వేర్వేరు రోడ్డు ప్రమాద సంఘటనలో ఐదు మంది మృతి చెందగా, నెల్లూరు రూరల్ మండలం ఒగూరుపాడులో వేటకు వెళ్లిన సంఘటనలో ఇద్దరు దంపతులు మృతి చెందారు. మొత్తం భోగి పండుగ రోజు ఆదివారం జిల్లాలో ఏడు మంది మృత్యువాతకు గురయ్యారు. వివరాలిలా ఉన్నాయి. నెల్లూరు జాతీయ రహదారి వద్ద ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందగా మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని సింహపురి హాస్పటల్‌కు తరలిం చారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాళెం గ్రామానికి చెందిన ముత్యాల నరసమ్మ, పామంజి మంజులమ్మ, ముత్యాల మల్లికార్జున, ముత్యాల అనిల్, పామంజి పోలమ్మలు, డ్రైవర్ జాఫర్ షరీఫ్‌తో కలిసి నాగూర్ నాగపట్నం వెళ్లే నిమిత్తం ఉదయం 5.30గంటల ప్రాంతంలో ఇన్నోవా కారులో బయలుదేరారు. కారు 7.30గంటల ప్రాంతంలో ఎన్‌టిఆర్‌నగర్ జాతీయ రహదారికు చేరుకోగా పొగమంచు కారణంగా ముందువెళు తున్న బ్రరెల లారీ కనిపించకపోవడంతో వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇన్నోవా కారు నుజ్జు నుజ్జు అయ్యింది. డ్రైవర్ జాఫర్‌షరీఫ్‌తో పాటు ముత్యాల నరసమ్మ, పామంజి మంజులమ్మలు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ముత్యాల మల్లికార్జున, ముత్యాల అనిల్, పామంజి పోలమ్మలను పోలీసులు చికిత్స నిమిత్తం హాస్పటల్‌కు తరలించారు.
ప్రశాంత్ నగర్‌లో ప్రవేట్ బస్సు దగ్ధం, ఇద్దరు మృతి నెల్లూరురూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి ప్రశాంతినగర్ వద్ద ఆదివారం ఉదయం జరిగిన రహదారి ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మరొకరికి గాయాలయ్యాయి. మృతి చెందిన వారు కిసాన్‌నగర్ వాసులుగా పోలీసులు గుర్తించారు. నెల్లూరురూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నగరంలోని కిసాన్‌నగర్‌కు చెందిన సుబ్రమణ్యం, వెంకటే శ్వర్లు, సుబ్రమణ్యం అనే ముగ్గురు వ్యక్తులు మోటార్‌సైకిల్‌పై ధీన్‌దయాల్‌నగర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం సంభవించింది. మోటార్ సైకిల్‌లో కిసాన్‌నగర్‌కు వచ్చేందుకు మలుపు తిరుగుతుండగా కావలి వైపు నుండి గూడూరు వైపు వెళుతున్న కర్నాటకకు చెందిన ప్రవేట్ బస్సు అతివేగంగా వచ్చి ఢీకొంది. ఈ ఘటనలో వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యంలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో సుబ్రమణ్యం తీవ్రంగా గాయపడి ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు పండుగ పూట జరిగిన విషాదాన్ని తలుచుకొని ఆగ్రహానికి గురయ్యారు.

పందెం రాయుళ్లదే పైచేయి

యధేచ్ఛగా కోడిపందాలు, సాంప్రదాయ ముసుగులో పందాలు

వి.ఎ.నారాయణ అమరావతి

సంక్రాంతి పండుగంటే పిండివంటలు,కొత్త ధాన్యాన్ని మరిచి హింసాత్మక కోడిపందాలు, వివిధ రకాల జూదాలు,అసాంఘీక కార్యకలాపా లనే సాంప్రదాయంగా తీసుకొంటున్న పందెపు రాయుళ్లదే పైచేయిగా మారిందని చెప్పవచ్చును. హైకోర్టు,సుప్రీంకోర్టు కోడిపందాలపై ఇచ్చిన ఆదేశాలను రాష్ట్రంలో అధికార,ప్రతిపక్షనేతలు బేఖాతరు చేయగా పైకి డింకీ(కత్తులు)లేకుండా నిర్వహిస్తామని బహిరంగంగా పలు ప్రాంతాల్లో కత్తులతో పందాలు నిర్వమించారనేది జగమెరి గిన సత్యం.ప్రభుత్వ నిబంధనలను, న్యాయస్థా నాల ఆదేశాలను అమలుచేయాల్సి న అధికార యంత్రాంగం చేతులెత్తేయగా జూదం, గుండాట, బెట్టింగ్,అశ్లీలనృత్యాలు,మద్యంకుఅడ్డూ అదుపూ లేకుండా రసవత్తర వాతావరణంలో నిరాటం కంగా కొనసాగాయి.పందాలు నిర్వహించే ప్రాం తాల్లో ఏర్పాటుచేసే బరులను ఇటు అధికార, అటు ప్రతిపక్ష పార్టీనేతలు పోటాపోటీగా నిర్మించారు. కోడిపందాలు జరిగే ప్రాంతాల్లో సినిమా సెట్టింగ్‌లను మైమరపించే తరహాలో ఉభయ గోదావరి జిల్లాలో నిర్మించారు.నేతల ఒత్తిళ్ళ కారణంగా పోలీసు,రెవెన్యూ,ఎక్సైజ్ శాఖాధి కారులు ముందస్తు తూతూ మంత్రంగా చర్యలు తీసుకొని శని,ఆదివారాల్లో కొన్ని ప్రాంతాల్లో 144సెక్షన్లు,కొన్ని ప్రాంతాల్లో 30పోలీసుయాక్టు ప్రకటించగా పందెపు రాయుళ్ళలో కోపం కట్టలుతెంచుకొని యధేచ్ఛగా పందాలను నిర్వహించారు.ఈ పందాల కోసం దేశ,విదేశాల నుంచి వేలాదిమంది తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు తరలివచ్చి అన్నీ లాడ్జీ లలోను, తాత్కాలిక విడిది,రెసిడెన్సీ,హైటెక్ హంగులతో నిర్మించిన ప్రాంతాలకు చేరుకు న్నారు. శనివారం పందాలకు గోదావరి,కృష్ణా, గుంటూరు జిల్లాల్లో శ్రీకారం చుట్టగా ఆదివారం ఉభయగోదావరి జిల్లాల్లో ఊపందుకొంది. సెలబ్రిటీలు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మంత్రులు, నటులు, విఐపీలు,కంట్రాక్టర్లు,క్రికెట్ బెట్టర్లు వేలాదిమంది తరలివచ్చారు.బీమవరం వెంపలో ఉభయగోదావరి జిల్లాలకే తలమాని కంగా జరిగేఆటను ఆదివారం పోలీసులు అడు ్డకోగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకొంది.పందాల నిర్వాహకులను పోలీస్టేషన్‌కు తీసుకెళ్ళగా పెద్ద ఎత్తున ఆప్రాంతీయులు స్టేషన్‌ను ముట్టడించే పరిస్థితి ఏర్పడింది.అధికారపార్టీనేతల జోక్యంతో వారిని పూచీకత్తుపై విడుదలతో ఆ ఆట పక్కకు మళ్ళించారు. కోడిపందాల నిర్వహణపై సుప్రీం కోర్టును ఆశ్ర యించిన పారిశ్రామికవేత్త కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాత్రం తాను సాంప్రదాయాన్ని గౌరవించి తన నివాసం వద్దే డింకీ పందెం నిర్వహిస్తానని ప్రకటించారు. ఆదివారం గుంటూరు జిల్లా చెరుకుపల్లె, ఉభయగోదావరి జిల్లాలోని అల్లవరం,గోడి, గాందెపూడి,అమలాపురం,గోడిలంక,పిఠాపురం,జా లిపూడి,దెందులూరు,ముమ్మడివరం మొర మిల్ల గన్నవరం, ఉప్పలగుప్తం, రాజోలు, తుని, అంబాజీపేట,అచ్చంపేట,ప్రత్తిపాడు,పెద్దాపురం,జ గ్గంపేట,కిర్లంపూడి,ధర్మవరం,బీమవరం,తాడేపల్లిగ ూడెం,ఐ.బీమవరం,ఏలూరు,ఐ.పోలవరం మురమళ్ళ ప్రాంతాల్లో పెద్దఎత్తున కత్తులతో పుంజులను ఆటలో దించారు. ఈ పోటీలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దగ్గరుండి ప్రారంభించారు. చాలా మంది అధికారపార్టీ నేతలు సాంప్రదాయ ఆట అని ఇది పందెం కానేకాదని అంటూ అట్టహా సంగా ప్రారంభోత్సవాలు జరపగా అధికారులకు అన్ని తెలిసీ నోరు మెదపకుండా అక్కడక్కడ నామమాత్రపు కేసులు బనాయించారు.ఇదిలా ఉండగా ఉభయగోదావరి జిల్లాల్లో 1200కుపైగా హైటెక్ హంగులతో బరులను (ప్రాంగణాలను) ఏర్పాటుచేశారు.కృష్ణా,గుంటూరు,ప్రకాశం,రాయలసీ మ జిల్లాల్లో వేళ్ళలో లెక్కపెట్టే తరహాలో బరులను నిర్వహిస్తున్నారు.అయితే పోలీసులు ముందస్తు నామమాత్రంగా తరచూ జూదంకు, కోడిపందాలకు పాల్పడే జూదర్లపై 500కుపైగా బైండోవర్ కేసులు,100మందికి పైగా అరెస్టులు చేసి చేతులు దులుపుకున్నారు.అయితేవేలల్లో జూదర్లు, కోడిపుంజులు ఆటలోదించగా పోలీ సులు ఫికేట్లు, చెక్‌పోస్టులు, ప్రత్యేకపోలీసులు మోహరించి డ్రోన్లను, వీడియోకెమెరాలు,బాడీ కెమెరాలు ఏర్పాటుచేసినా వాటిని పందెపు రాయుళ్ళు ఖాతరు చేయలేదు. ఉభయగోదావరి జిల్లాల్లో 500బరుల్లో ఒక్క ఆదివారం ఒక్కొక్క బరిలో కోటిరూపాయల నుంచి రూ.ఒకటిన్నర కోట్ల బెట్టింగు నిర్వహించినట్లు తెలిసింది.ఈ పందాలు ఆన్‌లైన్,సెల్‌ఫోన్,లోకల్ చానల్స్ ద్వారా కాచినట్లు తెలిసింది.కోడిపందాలు ప్రాంగ ణాల్లో ఎల్‌సీడిలు ఏర్పాటుచేసి టీవీలను వీక్షిం చడం తద్వారా పందెలు కాయడం జరిగింది.ఈ పందాల్లో పాకిస్థాన్ బ్రీడ్ పుంజులనే కాక దేశీయ రకాలు పచ్చకాకి, కాకి, సీతువా, మైలా, కొక్కి రాయి, నల్లనెమలి, పెట్టమారు, తెల్లనెమలి, పిచ్చుక, డేగ, పిచ్చుక, పింగళి,పాలఅబ్రాస్,ఫర్ణి తదితర కోడిపుంజులపై పందెంకాస్తున్నారు. కత్తులు కట్టడం, డింకీ ఆసిలీ మూడురకాల పందాలు జరగడం అనావాయితీ ఉభయ గోదావరిలో మూడు రకాలపై కాకుండా కత్తులపైనే ఆసక్తిగా పందెం నిర్వహిస్తారు. ఒకప్పుడు కోడి పందెం సాంప్రదాయ ఆటకావడంపెద్దలు పూర్వీకులఅల వాట్లను, సాంప్రదాయాలను మరచి పోకుండా సరదాగాపందాలు నిర్వహించడం అనవాయితీ.

మందగించిన దళితుల భూ పంపిణీ

వేగవంతం చేసేందుకు సర్కారు సన్నాహాలు

హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త: దళితుల భూ పంపిణీ పథకాన్ని గాడిన పెట్టేందుకు సర్కారు దృష్టి సారించబోతోంది. ఇందుకు సంబంధించి ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. భూమిలేని నిరుపేద దళితులకు మూడు ఎకరాల సాగుభూమి పంపిణీకి సంబంధించిన ఈ పథకం నత్తనడకన నడుస్తోంది. భూ పంపిణీ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు భూ సేకరణ ప్రధాన సమస్యగా మారింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని ఆశించిన స్థాయిలో ముందుకు తీసుకెళ్లడం లో అధికారులు విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీ పిస్తున్నందున భూ సేకరణ, పంపిణీని వేగవంతం చేయాలని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం ఎస్సి అభివృద్ధి శాఖ కార్యదర్శికి ఆదేశం చింది. దరిమిలా దళితుల భూ పంపిణీ పథకంలో వేగం పెంచేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితుల భూ పంపిణీ పథకం కింద ఇప్పటి వరకు 4,621 మంది లబ్దిదారులకు 12 వేల ఎకరాలకు పైగా ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇందుకు గాను రూ. 51,492 కోట్లు వెచ్చించారు. 2016-17 సంవత్సరంలో 2,569 ఎకరాలు పంపిణీ చేయగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 2298 ఎకరాల భూమిని పంపిణీ చేశారు. ప్రభుత్వం వద్ద భూ సేకరణకు నిధుల సమస్య లేకున్నా మధ్యదళారులు ధరలను పెంచి విక్రయిస్తుండడంతో ప్రధాన సమస్యగా మారింది. రాష్ట్రం ఏర్పడిన మొదటి రెండేళ్ళు పథకం అమలు బాగానే ఉన్నా ఆ తర్వాత నెమ్మదించింది. క్షేత్ర స్థాయిలో ఉన్న ఇబ్బందులు, సమస్యలను అధిగ మించి పంపిణీ ప్రక్రియను మళ్ళీ ఊపందుకునేలా ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకునేలా సర్కారు దిశానిర్దేశం చేస్తోంది. ప్రజా ప్రతినిధుల సహకారం లేకుండా భూసేకరణ సులభంకాదని గుర్తించిన ప్రభుత్వం వారిసహకారంతో భూ సేకరణ సమస్యను అధిగమించేందుకు చర్యలకు పూనుకుంటోంది. నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోనున్నారు. నిరుపేద దళితులకు మూడెకరాల సాగు భూమిని పంపిణీ చేస్తామన్న ఎన్నికల హామిని నిలబెట్టుకునేందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దృష్టిసారించింది. దళితులకు భూ పంపిణీతో పాటు సాగుకు అవసర మయ్యే ఖర్చును కూడా ప్రభుత్వమే భరిస్తుంది. లబ్దిదారులు పంటలు పండించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వ పరంగా చేయాల్సి ఉంది. లబ్దిదారులు పెద్ద సంఖ్యలో ఉండడం, అందుకు తగ్గ భూములు సేకరించి పంపిణీ చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటి వరకు చొరవ తీసుకోలేదు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 10,250 ఎకరాల సాగు భూమిని నిరుపేద దళిత కుటుంబాలకు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు భూసేకరణకు ఎస్సి కార్పొరేషన్ ప్రయ త్నాలు ప్రారంభించింది. అయితే ఆశించిన స్థాయిలో భూములు కొనుగోలు చేయలేక పోయింది. ఇప్పటి వరకు 2 వేల పై చిలుకు ఎకరాల భూమిని మాత్రమే కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన భూమిని పంపిణీ చేయడానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. సాధ్యమైనంత త్వరగా ఈ భూమిని పంపిణీ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా మరో 3 వేల ఎకరాల భూములను కొనుగోలు చేసే ప్రక్రియ కొనసాగుతోంది.

నగరాల్లో ఆర్టీసీ బస్సు ఛార్జీల హేతుబద్ధీకరణ

నేటి నుంచి అమలుకు శ్రీకారం



హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త: తెలంగాణ ఆర్టీసీ బస్సులో చిల్లర సమస్యను పరి ష్కరిం చేందుకు యాజ మాన్యం ప్రత్యామ్నాయ చర్యలకు శ్రీకారం చుట్టింది. ప్రధానంగా సిటీ బస్సుల్లో నెలకొంటున్న ఈ సమస్యను నివారిం చేందుకు ఆర్టీసీ చార్జీల హేతుబద్ధీక రణ చేసింది. 5, 10, 15, 20 రూపాయలుగా ఛార్జీలను హేతుబద్ధీకరించారు. ఈ ఛార్జీల అమలు ప్రక్రియకు సంక్రాంతి ముహూర్తంగా నిర్ణయించారు. సోమవారం ఉదయం మొదటి సర్వీసు నుంచి ఈ ఛార్జీలను అమలు చే స్తున్నట్లు ఎండీ. వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఒక రూపాయి నుంచి పది రూపాయల వరకు వివిధ విలువల్లో ఉన్న సిటీ బస్సు ఛార్జీల వల్ల ప్రయాణికులకు చిల్లర తిరిగి ఇవ్వడం సమ స్యగా మారిందన్నారు. కండక్టర్‌తో పాటు ప్రయాణికుల దగ్గర కూడా తక్కువ విలువ కలిగిన చిల్లర లేకపోవడం వల్ల, సరైన ఛార్జీలు వసూళ్లతో పాటు చిల్లర ఇచ్చే విషయంలో వాదోపవాదాలు జరుగుతున్నా యన్నారు. వీటిపై ప లు ప్రతికల్లో కథనాలు కూడా వెలువడ్డాయని తెలిపారు. దీంతో ఈ సమస్యను పరిష్కరించేందుకు ఛార్జీలను హేతు బద్ధీకరణ చేపట్టినట్లు చెప్పారు. సిటీజన్ వెల్ఫేర్ కౌన్సిల్ సైతం ఒక వినతిపత్రాన్ని అందిం చిందన్నారు. ఈ నేప థ్యంలోనే హేతుబద్ధీకరణ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇందుకోసం విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో అధ్యయనం చేసినట్లు చెప్పారు. 5 రూపాయల ఛార్జీని 5 గణాంకాలకు సవరించినట్లు చెప్పారు. అందువల్ల హైదరా బాద్‌తో పాటు వరంగల్ నగరాల్లో ఛార్జీలను 5 రూపాయలు 5 గణాంకాలకు సవరించినట్లు వివరించారు. దీనివల్ల చిల్లర సమస్యలు తీరి కండక్టర్లు, ప్రయాణికుల మధ్య సత్సంబంధాలు నెలకొంటాయని ఆశిస్తున్నట్లు చెప్పారు.

శతకం వైపు పయనిస్తున్న కోహ్లీ

తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 335కి ఆలౌట్

రెండో రోజు ఆటముగిసే సమయానికి భారత్

తొలి ఇన్నింగ్స్‌లో 5వికెట్లకు 183 పరుగులు



కోహ్లీ

సెంచూరియన్: భారత్-దక్షిణాఫ్రికా రెండో టెస్టులో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు ఐదు వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా జట్టు 335 పరుగులకు ఆలౌట్ కాగా, టీమిండియా మరో 152 పరుగులు వెనుకబడి ఉంది. కెప్టెన్ విరాట్ కోహ్లీ 85 పరుగులతో, హార్థిక్ పాండ్యా 11 పరుగులతో క్రీజులో ఉన్నారు. మూడో రోజు వీరిద్దరూ రాణించడం మీదే ఈ టెస్టులో టీమిండియా భవితవ్యం ఆధారపడి ఉంది. రెండో రోజు లంచ్ విరామానికి కాస్త ముందుగా బ్యాటింగ్ ప్రారంభించిన భారత జట్టు 28పరుగుల వద్ద రాహుల్ (10) వికెట్ కోల్పోయింది. మరుసటి బంతికే ఛటేశ్వర్ పుజారా కూడా అనవసరమైన పరుగుకోసం ప్రయత్నించి రనౌట్ అయ్యాడు. దీంతో భారత జట్టు కష్టాల్లో పడినట్లు కనిపించింది. ఈ దశలో విజయ్, కోహ్లీ జోడి ఆదుకుంది. వీరిద్దరూ మూడో వికెట్‌కు 79 పరుగులు జోడించడంతో టీమిండియా కోలుకుంది. 46 పరుగులు చేసిన విజయ్‌ను మహారాజ్ పెవిలియన్‌కు చేర్చాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన రోహిత్ శర్మ (10) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయాడు. రబాడ బౌలింగ్‌లో ఎల్‌బిగా వెనుదిరిగాడు. సాహా బదులు జట్టులోకి వచ్చిన వికెట్ కీపర్ పార్థివ్ పటేల్ కుదురుకుంటున్న తరుణంలో అవుటయ్యాడు. దీంతో భారత్ 164 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన పాండ్యా మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడటంతో భారత్ 183/5వద్ద రెండో రోజు ఆట ముగించింది. సాహా బదులు జట్టులోకి వచ్చిన వికెట్ కీపర్ పార్థివ్ పటేల్ కుదురుకుంటున్న



డుప్లెసిస్

తరుణంలో అవుటయ్యాడు. దీంతో భారత్ 164 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన పాండ్యా మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడటంతో భారత్ 183/5 వద్ద రెండో ఆట ముగిసింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 335 పరుగులు చేసింది. రెండో రోజు ఆదివారం ఓవర్‌నైట్ స్కోరు 269/6తో ఆట మొదలు పెట్టిన ఆ జట్టు ఇషాంత్ శర్మ (3/46) దెబ్బకు 113.5ఓవర్లకు 335 పరుగులకు ఆలౌటయ్యింది. నైట్ వాచ్‌మన్ కేశవ్ మహారాజ్ (18) చేసి షమి బౌలింగ్‌లో నిష్క్రమించాడు. ఈ క్రమంలో టెయిలెండర్ల సాయంతో సారథి డుప్లెసిస్ (142బంతుల్లో 9ఫోర్లతో 63పరుగులు) అర్ధశతకం సాధించాడు. కాసేపు చక్కని బౌండరీలతో అలరించాడు. అతడికి సహకారం అందిస్తున్న రబాడ (11)ను ఇషాంత్ ఔట్ చేశాడు. అప్పుడు జట్టు స్కోరు 324. ఆ తర్వాత 11 పరుగులకే డుప్లెసిస్, మోర్నీ మోర్కెల్ (6) వెంటవెంటనే పెవిలియన్‌కు చేరిపోయారు.

ఆసీస్‌పై ఇంగ్లండ్ గెలుపు

జాసన్ రాయ్ మెరుపు సెంచరీ



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా పర్యటనలో ఇంగ్లాండ్ ఎట్టకేలకు బోణి కొట్టింది. ఇటీవల ముగిసిన ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌లో ఒక్క విజయం కూడా సాధించలేకపోయిన ఇంగ్లాండ్...ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ వేదికగా జరిగిన తొలి వన్డేలో ఐదు వికెట్ల తేడాతో విజయ సాధించింది. టాస్ ఓడి తొలుగ బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఆరోన్ ఫించ్ (107) సెంచరీ సాధించగా... మిచెల్ మార్ష్(50), స్టోయినిస్ (60) హాఫ్ సెంచరీలతో రాణించడంతో ఆస్ట్రేలియా మూడొందల పరుగుల మైలురాయిని చేరుకుంది. అనంతరం 305 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ జట్టు 48.5ఓవర్లలో ఐదు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇంగ్లాండ్ ఓపెనర్ జాసన్ రాయ్ (180) పరుగులతో ఇంగ్లాండ్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. 151 బంతుల్లో 16 ఫోర్లు, 5 సిక్సుల సాయంతో 180 పరుగులు చేశాడు. జట్టు స్కోరు 60 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయినా.... జాసన్ రాయ్, జోరూట్ (91నాటౌట్)తో కలిసి చక్కటి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 221 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే ఇన్నింగ్స్ 43 ఓవర్‌లో రాయ్ ఔట్‌కావడంతో డబుల్ సెంచరీ చేసే అరుదైన అవకాశాన్ని కోల్పోయాడు. అయితే, ఇంగ్లాండ్ తరుపున అత్యధిక వ్యక్తిగత స్కోరును నమోదు చేసిన ఆటగాడిగా జాసన్ రాయ్ నిలిచాడు. గతంలో అలెక్స్‌హేల్స్ (171) పేరిట ఉన్న రికార్డును జాసన్ రాయ్ ఈవన్డేలో అధిగమించాడు. మెల్‌బోర్న్ గ్రౌండ్‌లో నమోదైన అత్యధిక వ్యక్తిగత స్కోరు కూడా రాయ్‌దే కావడం విశేషం.

100 వికెట్ల మైలురాయిని అందుకున్న షమీ



సెంచూరియన్: భారత పేస్ బౌలర్ మహ్మద్ షమీ టెస్టు క్రికెట్‌లో వంద వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. సెంచూరియన్ టెస్టులో రెండో రోజు ప్రారంభంలోనే కేశవ్ మహారాజ్‌ను పెవిలియన్‌కు చేర్చడం ద్వారా షమీ ఈ ఘనత సాధించాడు. అతి తక్కువ టెస్టుల్లో వంద వికెట్లు తీసిన భారత పేసర్ల జాబితాలో షమీ మూడో స్థానంలో నిలిచాడు. కపిల్ దేవ్ 25 టెస్టుల్లోనే వంద వికెట్లు పడగొట్టగా...28 టెస్టుల్లో ఇర్ఫాన్ పఠాన్ ఈ రికార్డును అందుకున్నాడు. 29 టెస్టుల్లోనే వంద వికెట్ల మార్కుని అందుకున్న షమీ మూడో స్థానంలో నిలిచాడు. ప్రస్తుత భారత పేసర్లలో ఇషాంత్ శర్మ 33 టెస్టుల్లో ఈ మార్క్ అందుకున్నాడు. భారత్ తరుపున ఓవరాల్‌గా ఏడుగురు పేసర్లు మాత్రమే టెస్టుల్లో వంద వికెట్లను పడగొట్టారు. జవగళ్ శ్రీనాథ్ (30 టెస్టులు), కర్షన్ ఘావ్రి (36 టెస్టులు), జహీర్ ఖాన్ (37 టెస్టులు) ఈఘనత సాధించిన ఇతర భారత పేస్ బౌలర్లు.

అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్ బోణీ

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: అండర్ 19 ప్రపంచకప్‌లో యువ భారత్ శుభారంభం చేసింది. న్యూజిలాండ్ వేదికగా జరుగుతోన్న అండర్ 19 ప్రపంచ కప్‌లో భారత యువ జట్టు బోణి కొట్టింది. గ్రూప్-బిలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి మ్యాచ్‌లో యువ జట్టు 100 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు సార్లు ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత్...పటిష్ట ఆసీస్‌పై విజయంతో ఈ టోర్నీలో ఘనంగా శుభారంభం చేసింది. భారత్ బ్యాటింగ్‌లో, బౌలింగ్‌లో తిరుగులేని ప్రదర్శన కనబరచడంతో ఘన విజయాన్ని అందుకుంది. భారత్ నిర్ధేశించిన 329 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా చతికిలపడింది. 42.5 ఓవర్‌లోనే 228 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ఎడ్వర్డ్ 73, హోల్ట్ 39, జొనాథన్ 38, మ్యాక్స్ బ్రాంట్ 29 పరుగులతో రాణించగా...మిగతా బ్యాట్స్‌మెన్ నామమాత్రపు స్కోరుకే పెవిలియన్‌కుచేరారు. గంటకు 140కి.మీ వేగంతో బంతులు విసిరిన భారత్ బౌలర్లు కంగారులను వణికించారు. భారతబౌలర్లలో శివమ్ మావి, నాగర్ కోటి చెరో మూడు వికెట్లు తీయగా... అభిషేక్ శర్మ, సుధాకర్‌రాయ్ తలో వికెట్ తీశారు.



పృథ్వీషా

భారీ స్కోరు చేసిన భారత్

అంతకుముందు టాస్ గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న యువ భారత్... సారథి పృథ్వీషా, మన్‌జోత్,శుభ్‌గిల్ చెలరేగి ఆడటంతో తొలుత బ్యాటింగ్ భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 328 పరుగుల భారీ స్కోరును సాధించింది. తద్వారా అండర్ 19 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియాపై 300కిపైగా పరుగులు చేసిన తొలి జట్టుగా యువ భారత జట్టు రికార్డు సృష్టించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్...కెప్టెన్ పృథ్వీషా, మన్‌జోత్, శుభ్‌మన్ గిల్ అర్థ సెంచరీలతో చెలరేగడంతో భారీ స్కోరు చేసింది.ఓపెనర్లుగా బరిలోకి దిగిన పృథ్వీషా (94), మన్‌జోత్ (86) చెలరేగి ఆడారు.ఆసీస్ బౌలర్లకు చుక్కలు చూపించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 180 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. సెంచరీకి చేరువైన కెప్టెన్ పృథ్వీషా 30వ ఓవర్‌లో సుదర్‌లాండ్ బౌలింగ్‌లో హోల్ట్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరగడంతో తృటిలో సెంచరీ చేజారింది. అనంతరం క్రీజులోకి వచ్చిన శుభ్‌మన్ గిల్ (63)కూడా దూకుడుగా ఆడి స్కోరు బోర్డుని పరుగెత్తించారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన భారత బ్యాట్స్‌మెన్లలో అభిషేక్ శర్మ 23, రాణా 14, నగర్ కోటి 11, శివ సింగ్ 10, జుయల్ 8, రాయ్ 6 పరుగులు చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎడ్వర్డ్ 4 వికెట్లు తీసుకోగా సుదర్‌లాండ్, ఉప్పల్, వా తలో వికెట్ తీసుకున్నారు.

టీ20ల్లో రిషబ్ పంత్ రికార్డు సెంచరీ



రిషబ్ పంత్

సిమ్లా: ఢిల్లీ క్రికెటర్ రిషబ్ పంత్ టీ20ల్లో సరికొత్త రికార్డును సృష్టించాడు. టీ20ల్లో వేగవంతమైన సెంచరీ సాధించిన భారత క్రికెటర్‌గా రిషబ్ పంత్ చరిత్ర సృష్టించాడు. సయ్యద్ ముస్తక్ ఆలీ ట్రోఫీలో 32 బంతుల్లోనే సెంచరీ నమోదు చేసి ఔరాఅనిపించాడు. టోర్నీలో ఆదివారం హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో 12 సిక్సర్లు, 8 ఫోర్ల సాయంతో పంత్ 38 బంతుల్లోనే 116 పరుగులు చేశాడు. కేవలం 32 బంతుల్లోనే సెంచరీని సాధించాడు. తద్వారా టీ20ల్లో వేగవంతంగా ఈ ఘనత సాధించిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ చెలరేగడంతో 144 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన ఢిల్లీ జట్టు పది వికెట్ల తేడాతో ఘన విజయం అందుకుంది. గౌతమ్ గంబీర్ (30 నాటౌట్) రిషబ్‌కు సహకారం అందించడంతో 11.4ఓవర్లలోనే ఢిల్లీలక్ష్యాన్ని ఛేదించింది. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన హిమాచల్ ప్రదేశ్ 143 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 35 బంతుల్లో సెంచరీ సాధించడమే ఇప్పటి వరకు టీ20ల్లో భారత్ తరుపున వేగవంతమైన శతకం. అయితే ఇప్పుడు ఆరికార్డుని రిషబ్ పంత్ అధిగమించాడు. అంతేకాదు టీ20ల్లో రెండో వేగవంతమైన సెంచరీ చేసిన ఆటగాడిగా రిషబ్ పంత్ నిలిచాడు. అండర్ 19 ప్రపంచ కప్‌లో కూడా అత్యంత వేగంగా అర్థ సెంచరీ చేసిన రికార్డు కూడా పంత్ పేరిటే ఉంది. ఇక, టీ20ల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉంది. 2013లో జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో క్రిస్‌గేల్ పుణె వారియర్స‌పై 30 బంతుల్లోనే సెంచరీ సాధించాడు.

విరాట్ - అనుష్కల పెళ్లి చెల్లదట

న్యూఢిల్లీ: గత నెలలో టీమిండియా సారథి విరాట్ కోహ్లీ-బాలీవుడ్ బ్యూటీ అనుష్క శర్మలు ఇటలీలో ఘనంగా పెళ్లి చేసుకున్నారు. అటు తర్వాత ఆ జంట భారత్‌కు తిరిగొచ్చి రెండు వేర్వేరు రిసెప్షన్లు ఏర్పాటు చేసి విందు కూడా ఇచ్చారు. అయితే విరాట్-అనుష్కల పెళ్లికి ఒక చిక్కొచ్చి పడిందట. అది ఇటలీలో చేసుకున్న పెళ్లి కాబట్టి ఇక్కడ చెల్లదంటూ ప్రచారం జరుగుతుంది. దాంతో కోహ్లీ-అనుష్కలు పెళ్లి చేసుకుని నెల రోజులైనా కాకముందే మళ్లీ వారు పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు హోరెత్తుతున్నాయి. దీంతో ఇక్కడ మళ్లీ పెళ్లి చేసుకోవడం ద్వారా మ్యారేజ్ సర్టిఫికెట్‌కు అప్లై చేయాలని భావిస్తున్నారట. ప్రస్తుతం కోహ్లీ దక్షిణాఫ్రికా పర్యటనలో ఉండగా, అనుష్క శర్మ అతని వెంటే వెళ్లింది. ఈ ప్రచారంపై విరాట్-అనుష్కలు ముగింపు ఎలా ఇస్తారో చూడాలి.



సచిన్‌ను గుర్తు తెచ్చిన పృథ్వీషా

మౌంట్ మాంగనూ్య: అండర్ 19 ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై యువ భారత్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్...సారథి పృథ్వీషా (94) మరో ఓపెనర్ మన్‌జోత్‌తో కలిసి చెలరేగి ఆడటంతో 328 పరుగుల భారీ స్కోరును బాటలు వేసింది. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి...వంద బంతుల్లో 8ఫోర్లు, 4 సిక్సర్లతో తృటిలో శతకం చేజార్చుకున్న పృథ్వీషా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అద్భుతమైన ఆటతీరుతో...చూడచక్కటి షాట్లతో ఆసీస్ బౌలర్లను చీల్చి చెండాడి అభిమానుల మనసులను గెలుచుకున్నారు. ఈ మ్యాచ్‌లో భారత్ ఆసీస్‌పై వంద పరుగుల తేడాతో విజయం సాధించింది. షా ఆడిన కొన్ని షాట్లు అయితే క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను గుర్తుచేశాయి. అతను కొట్టిన ఓ షాట్‌ను వర్ణిస్తూ కామెంటరీ బాక్స్ నుంచి....'దట్ ఈజ్ టెండూల్కర్' అంటూ ఇయాన్ బిషప్ పేర్కొన్నాడు. పృథ్వీ ఆటతీరును చూసిన అభిమానులు కూడా అతని ఆటతీరును సచిన్‌తో పోల్చుతూ ట్విట్టర్‌లో కామెంట్లు పెడుతున్నారు. వాటిలో కొన్ని...'మనకు ఒకప్పుడు గవాస్కర్... ఆతర్వాత సచిన్ లభించారు... ఇప్పుడేమో కోహ్లీ ఉన్నాడు. భవిష్యత్ మనకు పృథ్వీషాను అందిస్తుంది. ఒక్కో తరానికి ఒక్కో లెజెండరీ బ్యాట్స్‌మెన్'.సెంచరీ చేరువలో ఔట్ అయిన పృథ్వీ...మనకు ఈ మ్యాచ్‌లో సచిన్‌ను గుర్తు చేస్తున్నాడు.కామెంటేటర్ సచిన్‌తో పోల్చడం...పృథ్వీకి దక్కిన అరుదైన గౌరవం. ఆకవర్ డ్రైవ్‌లు, స్ట్రేట్ డ్రైవర్‌లు...చూస్తుంటే అచ్చం సచిన్‌ను చూస్తున్నట్లే ఉంది.

హార్యానాలో బాక్సర్ దారుణ హత్య



జితేందర్ మన్

న్యూఢిల్లీ: హర్యానుకు చెందిన మాజీ బాక్సర్ జితేందర్‌మన్ (27) శుక్రవారం దారుణ హత్యకు గురయ్యాడు. జెటా సెక్టార్‌లోని ఎవిజె హైట్స్ అపార్ట్‌మెంట్‌లో తన ఇంటిలో శవమై కనిపించాడు. గాయాల కారణంగా ఇటీవలే బాక్సింగ్ నుంచి జితేందర్ రిటైర్మెంట్ తీసుకున్నాడు. అప్పటినుంచి జిమ్ ట్రైనర్‌గా పనిచేస్తున్నాడు. జితేందర్‌ను కలవాడినికి ప్రీతం అనే స్నేహితుడు జితేందర్ స్లాట్ వెళ్లాడు. ఎంతసేపటికి తలపుతట్టినా తీయకపోవడంతో బద్దలు కొట్టి చూడగా రక్తపు మడుగులో పడి ఉన్నాడు. వెంటనే ప్రీతం పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు....శవాన్ని పోస్టుమార్టానికి తరలించి ధర్యాప్తు చేస్తున్నారు. దీనిపై ఎస్‌పి సునీత్ మాట్లాడుతూ జితేందర్ శరీరంపై పలు బుల్లెట్ గాయాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపడంతో మృతి చెందినట్లు ఆయన తెలిపారు.


కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో

జోరుగా కోడి పందేలు

తొలిరోజే రెండొందల కోట్లు దాటిన జూదం

విజయవాడ సిటీ, జనవరి 14, ప్రభాతవార్త: సంక్రాంతి పందేల బరిలో రాజకీయ పుంజు కత్తి దూసింది. కోర్టు ఆదేశాలను భేఖాతరు చేస్తూ పోలీసులు నిబంధనల గేట్లు ఎత్తేయడంతో కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో కోడి పందేలు భోగిపండుగ రోజన ఆదివారం యథేచ్ఛగా నిర్వహించారు. భారీ ఎత్తున బరులు ఏర్పాటు చేసి యథేచ్ఛగా కోడిపందేలు నిర్వహించారు. తొలిరోజే సుమారు రు.200 కోట్ల పైగా కోడిపందేల శిబిరాల వద్ద చేతులు మారినట్లు అంచనా. సాంప్రదాయం, డింకీ పందేల ముసుగులో పందెం రాయుళ్ళు కోర్టు ఉత్తర్వులను, నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా పందెం పుంజులకు కత్తులు కట్టి పందేలు నిర్వహించారు. ఈ పందేల్లో వందల సంఖ్యలో కోడిపుంజులు ప్రాణాలు కోల్పోయాయి. కోర్టు ఆదేశాలున్నాయి. పందేలు నిర్వహిస్తే తాటతీస్తాం. క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. అంటూ పండుగ ముందు రోజు వరకు హెచ్చరికలతో హడావుడి సృష్టించిన పోలీసులు బోగి పండుగ ముందురోజు రాత్రి నుండే గేట్లు ఎత్తేశారు. దీంతో పందెం రాయుళ్ళకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీసులు ఎంత కట్టుదిట్టంగా వ్యవహరించినప్పటికి అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తీవ్రమైన వత్తిడి తీసుకురావడంతో ఖాకీలు సంక్రాంతి బరిలో తోకముడవక తప్పలేదు. అన్ని జిల్లాల్లో ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు సారధ్యం వహిస్తూ కోడిపందేల శిబిరాలు ఏర్పాటుచేశారు. కోర్టు ఆదేశాల మేరకు సాంప్రదాయంగా డిక్కీ పందేలు నిర్వహిస్తున్నామంటూ శిబిరాలు ఏర్పాటుచేసి అక్కడ యథేచ్ఛగా కోళ్ళకు కత్తులు కట్టారు. కోడిపందేలు నిర్వహించారు. ఒక్కొక్క పందెం లక్ష నుంచి పది లక్షల రూపాయల వరకు పందెం నిర్వహించగా వీటి మీద శిబిరం బయట బైట వ్యక్తులు వేలల్లో జూదం ఆడారు. జూద శిబిరాల వద్ద భారీ స్థాయిలో టెంట్లు వేసి పేకాట జూదం కూడా నిర్వహించారు. బెల్టు షాపులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత షాపు యాజమానుల లైసెన్సులు రద్దు చేస్తామని ఎక్సైజ్ శాఖ ప్రకటించినప్పటికి పందేల శిబిరాల వద్ద మద్యం ఏరులై పారింది.

పుజారా గోల్డెన్ డక్



సెహ్వాగ్



పుజారా

సెంచూరియన్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా టాపార్డర్ ఆటగాడు ఛతేశ్వర పుజారా గోల్డెన్ డక్‌గా అవుటయ్యాడు. తాను ఎదుర్కొన్న తొలి బంతికే అనవసర పరుగు కోసం యత్నించి రనౌట్‌గా వెనుదిరిగాడు. భారత్ ఇన్నింగ్స్‌లో భాగంగా మోర్నీమోర్కెల్ వేసిన తొమ్మిదో ఓవర్ నాల్గో బంతిని ఎదుర్కొన్న పుజారా మిడాన్ మీదుగా ఆడాడు. అయితే అదే క్రమంలో రాని పరుగు కోసం ప్రయత్నించాడు. అవతలి ఎండ్ నుంచి మురళీ విజయ్ వద్దని వారిస్తున్నా పరుగు కోసం వెళ్లాడు. పరుగు కోసం నాన్ స్ట్రైకింగ్ వైపు పరుగు పూర్తి చేసే క్రమంలో ఎంగిడి నేరుగా విసిరినత్రో వికెట్లను పడగొట్టడంతో పుజారా భారంగా పెవిలియన్‌కు చేరాడు. తర్వాత ట్విట్టర్ కింగ్‌గా పిలుచుకునే భారత మాజీ ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్ పంచ్ వేశాడు. ఆ రనౌట్ చేసిన లుంగి ఎంగిడిని టార్గెట్ చేస్తూ మన వీరూ సెటైర్ వేశాడు. అద్భుతమైన త్రో విసిరిన లుంగి ఎంగిడి...తను లుంగా డ్యాన్స్ చేస్తాడా...? లేక మన బ్యాట్స్‌మెన్‌తో లుంగీ డ్యాన్స్ చేయిస్తాడా అంటూ ట్వీట్ చేశాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.